
ఆదివారం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
విశాఖపట్నం
fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
8-4-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 66 పేజీలు: 16 వెల: 6.50

పెట్రో, డీజిల్‌పై రూ. 2 ఎక్సైజ్ సుంకం పెంపు
ట్రంప్ దారికొచ్చిన వియత్నాం, తైవాన్? 5లో


సోమవారం యర్రబాలెంలో పట్టాలు అందజేస్తున్న మంత్రి లోకేష్

## అభివృద్ధికి చిరునామాగా 'మంగళగిరి'

### నా పరువును నిలిపిన మీకోసం అహర్నిశలు శ్రమిస్తా: మంత్రి లోకేష్

**మంగళగిరి,ఏప్రిల్7,ప్రభాతవార్త :** భారతదేశంలోనే మంగళగిరిని అభివృద్ధికి చిరునామాగా మారుస్తా, మంగళగిరిని నెం.1గా తీర్చి దిద్దేందుకు ప్రజలందరి సహకారం కావాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మన ఇల్లు - మన లోకేష్ కార్యక్రమంలో భాగంగా యర్రబాలెం డాన్ బాస్కో స్కూలు ఆవరణలో సోమవారం మధ్యాహ్నం తాడేపల్లి మండల పరిధిలోని పెనుమాక, ఉండవల్లి, ఇప్పటం >>2

# అమరావతిలో మెగా మెడ్‌సిటీ

- కేన్సర్ రోగుల్లో మహిళలే అధికం
- ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి
- ఆహారపు అలవాట్లు మార్చుకోవాలి
- వైద్యం, ఆరోగ్యంపై సిఎం చంద్రబాబు పవర్‌పాయింట్

**విజయవాడ.ఏప్రిల్7,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో మెగా హెల్త్ హబ్ ఏర్పాటు చేయబోతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం మీడియాతో సిఎం మాట్లాడుతూ ఎపిలో వైద్యం, ఆరోగ్యంపై చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అలాగే ఎపిలో పెరిగిన వైద్య ఖర్చులు, వివిధ వ్యాధుల వివరాలు వెల్లడించారు. అమరావతిలో మెగా గ్లోబల్ మెడిసిటీ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నామని.. మొత్తం 200 ఎకరాలు ఇందుకు అవసరం అవుతాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇది ఏర్పాటు చేస్తుందన్నారు. అమరావతిలోని హెల్త్ సిటీలో ఏర్పాటు చేస్తామన్నారు. అతి త్వరలో దీనిపైన నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి వెల్లడించారు.ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రులు ఏర్పాటుచేయబోతున్నామని చెప్పారు. 19,264 కోట్లు వైద్యారోగ్యశాఖలో ఖర్చు చేస్తున్నామని.. ఆశించిన ఫలితాలు మాత్రం రావడం లేదన్నారు. ఆసుపత్రుల్లో రూమ్ ఛార్జీలు ఎక్కువ అవుతున్నాయని.. అందుకే ఓ వినూత్నమైన ప్రయోగం చేస్తున్నామని చెప్పారు.

అన్ని నియోజకవర్గాల్లో 100-300 పడకల ఆస్పత్రుల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. ప్రతి నియోజకవర్గంలో మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను పిపిపి విధానంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. అవసరమైతే వయబిలిటి గ్యాప్ ఫండింగ్‌కూడాఇస్తాం. రాష్ట్రంలో ప్రభావితం చేస్తున్న 10ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక అధికారులను నియమిస్తాం. ఇప్పటికే క్యాన్సర్‌కు డాక్టర్ నోరి దత్తాత్రేయుడును నియమించాం. వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఆంధ్రపదేశ్ తమ ప్రభుత్వ లక్ష్యం. అమరావతిలో మెగా గ్లోబల్ మెడిసిటీ ప్రాజెక్టు చేపట్టాలని భావిస్తున్నాం. కేంద్రం దేశ వ్యాప్తంగా 25 గ్లోబల్ మెడిసిటీలను పిపిపి విధానంలో చేపట్టాలని నిర్ణయించింది. మొత్తం 100 ఎకరాల్లో దీనిని నిర్మిస్తాం అని చంద్రబాబు అన్నారు. కోనసీమ, కాకినాడ, ఎన్టీఆర్ జిల్లాల్లో గుండె సంబంధిత ఇబ్బందులు ఎక్కువయ్యాయన్నారు. గుంటూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో డయాబెటీస్ ఎక్కువగా ఉందన్నారు. ప్రకాశం, కర్నూలు అనంతపురంలో రెస్పిరేటరి సంబంధిత వ్యాధులు వ్యాప్తి జరుగుతోందని సిఎం అన్నారు. ఎస్సీడీ సర్వే 2.0 జరిగిందని.. ఇప్పుడు 3.0 జరుగుతోందన్నారు. ఐదేళ్లలో ఆసుపత్రులకు వచ్చిన డేటా ఆధారంగా ఏ జిల్లాల్లో ఏ వ్యాధి ఎక్కువ అనే లిస్ట్ సిద్ధం చేశామన్నారు.8 లక్షల మంది బీపీ, షుగర్ బాధితులు చికిత్స తీసుకోవడం లేదన్నారు. షుగర్ వ్యాధి స్త్రీలు, పురుషులకు సమానంగా వస్తోందని తెలిపారు. ఆహారపు అలవాట్లవల్లే షుగర్ ఎక్కువగా వస్తోందన్నారు. ఆడవాళ్లలో గుండె సబంధిత వ్యాధులు తక్కువ వస్తున్నాయని తెలిపారు.


సోమవారం వైద్యఆరోగ్యంపై మీడియాతో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

క్యాన్సర్ విషయంలో ఆడవాళ్లుఎక్కువగా బాధపడుతున్నారన్నారు. బ్రెస్ట్ క్యాన్సర్‌తో ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారన్నారు. లివర్ సంబంధిత వ్యాధులు మగవారికి ఎక్కువగా వస్తున్నాయని.. దీనికి కారణం లిక్కర్ అనిఅన్నారు. న్యూరలాజికల్ ఇష్యూలు మిడిల్ ఏజ్‌లో ఎక్కువ వస్తున్నాయని చెప్పారు. మగవారికి హైపర్ టెన్షన్ తక్కువ అని.. ఆడవాళ్లకు ఎక్కువన్నారు. మహిళలు ఎక్కువ స్ట్రెస్ తీసుకుంటున్నారన్నారు. ఎక్కడ రైస్ ఎక్కువ తింటారో అక్కడ డయాబెటిక్ >>2

## కుక్కదాడిలో మృతుని కుటుంబానికి రూ. 5 లక్షల పరిహారం

**విజయవాడ,ఏప్రిల్7,ప్రభాతవార్తప్రతినిధి:** గుంటూరు నగరంలో వీధి కుక్క దాడిలో మృతి చెందిన నాలుగేళ్ల బాలుడు కె ఐజక్ కుటుంబానికి సిఎం చంద్రబాబు నాయుడు రూ.5 లక్షల పరిహారం ప్రకటించారు. సిఎం ఆదేశాలతో బాలుడి కుటుంబానికి సోమవారం పరిహారం అందించారు. బాలుడి కుటుంబానికి ముఖ్యమంత్రి సానుభూతి తెలిపారు. మరోవైపు రాష్ట్రంలో రోజురోజుకూ పెరుగుతున్న వీధి కుక్కల సంతాన నియంత్రణ కోసం 4 నెలల్లో స్టెరిలైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో మొత్తం 3.43 లక్షల వీధి కుక్కలు ఉండగా, అందులో 2.03 లక్షల కుక్కలకు స్టెరిలైజేషన్ పూర్తయిందని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్ ముఖ్యమంత్రికి వివరించారు. వీధికుక్కల సంఖ్య పెరగకుండా అదుపు చేసేందుకు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ల ఖాళీల భర్తీని తక్షణం చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు.

# ఆక్వారంగానికి ప్రభుత్వ ప్రోత్సాహం

### అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలి
### వ్యవసాయ మత్స్యశాఖల మంత్రి అచ్చన్నాయుడు


సోమవారం రైతులు, ఆక్వారంగ నిపుణులు, మత్స్యశాఖ సమీక్షలో మంత్రి అచ్చెన్ననాయుడు

**విజయవాడ,ఏప్రిల్7,ప్రభాతవార్తప్రతినిధి:** ఆక్వారంగాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర వ్యవసాయ, సహకారం, మార్కెటింగ్, పశుసంరక్షణ, డెయిరీ డెవలప్ మెంట్, ఫిషరీస్ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. అమెరికా దిగుమతి సుంకాలను పెంచిన నేపథ్యంలో రైతులు, ఆక్వారంగ నిపుణులు, వ్యాపారవేత్తలు, మత్స్యశాఖ ఉన్నతాధికారులతో విజయవాడలోని ఓ ప్రైవేటు హోటల్‌లో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధులుగా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, డిప్యూటి స్పీకర్ రఘురామ కృష్ణ రాజులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ కేవలం విదేశీ ఎగుమతులపైనే ఆధారపడకుండా, స్వదేశీ వినియోగం పెంచేలా పౌల్ట్రీలో నెక్ తరహాలో ఆక్వా రంగంలోనూ రొయ్యి ఉత్పత్తుదారులతో ఓ కమిటీ వేసేందుకు ఆలోచన చేస్తున్నామని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. అమెరికా సుంకాల కారణంగా తీవ్ర భయాందోళనలు చెందుతున్న ఆక్వా రైతులు ఎగుమతిదారులు ప్రస్తుత పరిణామాలకు ఆందోళన చెందాల్సిన పనిలేదని, ఇతరమార్గాల ద్వారా ఆక్వారంగం కోలుకునే విధంగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయడంతోపాటు, ఎక్కువ మంది ఆధారపడిన ఈ రంగానికి అండగా నిలుస్తామన్నారు. ఆక్వా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచేందుకు వీలుగా ఇప్పటికే విద్యుత్తు సబ్సిడీ ప్రకటించిందని, ఆక్వా రైతులకు యూనిట్ రూ.1.50 పైసలకే అందించనున్నట్లు తెలిపారు. ఆక్వా రైతులు ప్రభుత్వం ద్వారా ఎలాంటి ప్రయోజనం పొందాలన్నా తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలనే నిబంధన విధించిందని తెలిపారు. జోన్ నాన్ జోన్ అనే తేడా లేకుండా రిజిస్ట్రేషన్‌లు చేయనున్నట్లు వివరించారు. దాణా ధర తగ్గింపు విషయంలోనూ తయారీదారులతో చర్చిస్తున్నామన్నారు. అమెరికా విధించిన సుంకాల ఉపద్రవాన్ని అవకాశంగా మలచుకుని ఎవరికీ ఎలాంటి నష్టం లేకుండా పరస్పర సహకారంతో ముందుకు వెళ్తామని రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి రఘురామకృష్ణరాజు ఆశాభావం వ్యక్తం చేశారు. ఆరోగ్యానికి రొయ్యల వల్ల కలిగే మేలు గురించి విస్తృతంగా ప్రచారం చేయడంతోపాటు ప్రతి ఒక్కరూ రొయ్యల వినియోగం పెంచేలా చేస్తే ఎగుమతులపై ఆధారపడాల్సిన అవసరం రాదన్నారు.

రాష్ట్రంలోని ఎగుమతిదారులు ఇతర రాష్ట్రాల అసోయేషన్ ప్రతినిధులతో కలిసి కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తున్నామని తెలిపారు.మత్స్యశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్ మాట్లాడుతూ క్రైసిస్ ను ఆపర్చునిటీగా మార్చుకున్నప్పుడే జీవితంలో ఉన్నతంగా రాణించగలమని, అలాగే అమెరికా విధించిన సుంకాల విధింపు అనే క్రైసిస్ ను తట్టుకుని నిలబడటానికి దేశీయ వినియోగం పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు మాట్లాడుతూ రొయ్యల్లో ప్రోటీన్ ఎక్కువగా ఉంటుందని, ప్రోటీన్ ఫుడ్ ఆరోగ్యానికి మంచి చేస్తుందని, ఈ విషయంపై వినియోగదారుల్లో అవగాహన కల్పిస్తే రొయ్య దేశీయ వినియోగం పెరుగుతందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆక్వా రంగంలో ఉపాధి అవకాశాలు ఎక్కువ అని ఈ రంగాన్ని ఆదుకుంటామన్నారు. ఎమ్మెల్యే వేగేశ్న నరేంద్రవర్మ రాజు మాట్లాడుతూ ప్రాసెసింగ్, ఎక్స్‌ఫోర్ట్ వ్యాపారులు, హెచరీస్, ఫీడ్ వ్యాపారులు ఫండ్ ఏర్పాటు చేసుకుని ఎన్ఈసిసి వలే ఎన్‌పిసిసి ఏర్పాటు చేయడంవల్ల భవిష్యత్ బాగుందన్నారు. రొయ్యలు తినటం వలన కలిగే లాభాలు నిపుణులు, వైద్యుల అభిప్రాయాలను సోషల్ మీడియాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారుఅమెరికా తీరుతో ఆక్వారంగం కుదేలయ్యిందని, రైతులు, వ్యాపారులు ఈ నాలుగు రోజుల్లోనే వందల కోట్లు నష్టపోయారని ఆవేధన వ్యక్తం చేశారు. ఈ ఉపద్రవం నుంచి బయటపడే మార్గాలను ప్రభుత్వం కల్పించాలని పలువురు రైతులు కోరారు.

## రాష్ట్ర జిఎస్‌డిపి వృద్ధిరేటు 17.11%

### రాష్ట్ర గణాంకాలు విడుదల చేసిన సర్కారు

**విజయవాడ,ఏప్రిల్7,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ఆర్థిక అంచనాలను, జిఎస్‌డిపి గణాంకాలు ప్రభుత్వం ప్రకటించింది.రాష్ట్రంలో వృద్ధి రేటు పెంచే దిశలో ఈ అంచనాలు రూపొందించారు. అంచనాలకు అనుగుణంగా కార్యచరణ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 2025- 26 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయం, అనుబంధ రంగాల ఆదాయం రూ.6,02,728 కోట్లుగా అంచనా వేశారు. ఇది మొత్తం జిఎస్‌డిపిలో 35.19 శాతంగా ఉంది. పరిశ్రమల రంగానికి వచ్చేసరికి ఆదాయం రూ.3,99,358 కోట్లు (23.32), సేవల రంగానికి రూ. 7,10,714 కోట్లు (41.49 ) ఆదాయం అంచనా వేయగా... మొత్తం జిఎస్‌డిపి రూ. 18,65,704 కోట్లు ఆర్జించే అవకాశం ఉంది. ఈ ఏడాదికి జిఎస్‌డిపి వృద్ధి రేటు 17.11 శాతం సాధించాలనేది లక్ష్యం.. తలసరి ఆదాయంలో 16.81శాతం వృద్ధి సాధించి రూ.3,47,871కు చేరుకోవాలని అంచనా వేశారు. 2028-29 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయం, అనుబంధ రంగాల ఆదాయం రూ. 8,91,331 కోట్లుగా అంచనా వేశారు. ఇది మొత్తం జిఎస్‌డిపిలో 33.09 శాతంగా ఉంది. >>2



## వారంలోనే 18వేల మందికిపైగా అరెస్టు

### అక్రమ వలసదారులను స్వదేశాలకు పంపిస్తున్న సౌదీ

**దుబాయి, ఏప్రిల్ 7:** సౌదీ అరేబియా ప్రభుత్వం అక్రమ వలసదారులపై కొరడాఝుళిపించింది. వారంరోజుల్లోనే సుమారు 18,407మంది అక్రమ వసలదారులను అరెస్టుచేసింది. వీరంతా రెసిడెన్సీ లేబర్ సరిహద్దు భద్రతా నియమాలను ఉల్లంఘించినట్లు అక్కడిప్రభుత్వం పేర్కొంది. మార్చి 27నుంచి ఏప్రిల్ రెండు వరకూ పలు ప్రభుత్వ ఏజెన్సీలు నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో వీరిని అదుపులోని తీసుకున్నారు. ముఖ్యంగా అక్రమంగా నివాసం ఉంటున్నారు. సరిహద్దులు దాటి దేశంలోకి చొరబడిన వారిని టార్గెట్‌చేసి ఈ కార్యక్రమం చేపట్టారు. వీరిలో 12,995 మంది అకనకడి నివాస చట్టాలను, 3512 మంది సరిహద్దు భద్రతా చట్టాలను 1900మంది కార్మిక చట్టాలను ఉల్లంఘించినట్లు ఇంటీరియర్ మినిస్ట్రీ వెల్లడించింది. అరెస్టు అయిన వారిలో అత్యధికంగా 66శాతం మంది ఇథోపియానుంచి వచ్చారు. ఆ తర్వాత 28శాతంమంది యెమెన్ వాసులు అనితేల్చారు. నిబంధనలు ఉల్లంఘించిన మొత్తం 27,288 మందిపై ఆయా దేశాల దౌత్య కార్యాలయాలకు సమాచారం అందించారు. వీరిలో 7523 మందిని నేరుగా డిపోర్టు చేసారు. ఇక అక్రమ వలసదారులకు సాయం చేసేవారిపైనా చర్యలు తీసుకుంటున్నారు. ఈ కోవలోనే 21 మందిని అరెస్టుచేసారు. వీరు ఆశ్రయం కల్పించడం, రవాణాకు సహకరించడం వంటివిచేసారు. అక్రమ వలసదారులకు ఎవరుసాయంచేసినా 15 ఏళ్ల జైలు మిలియన్‌సౌదీ రియాల్స్ జరిమానా, ఆస్తులు, వాహనాలు సీజ్ ఎదుర్కొనాల్సి ఉంటుందని వెల్లడించింది.

# 54 మంది న్యాయమూర్తుల బదలీ

**విజయవాడ,ఏప్రిల్7,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ లోని వివిధ జిల్లాలలో 54 మంది జిల్లా జడ్జిలను అదుపు జిల్లా జడ్జిలను బదలీజేస్తూ రాష్ట్ర హైకోర్టు సోమవారం ఆదేశాలు జారీ చేసింది. ఈ బదలీలను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిజిస్టర్ విజిలెన్స్ సోమవారం రాష్ట్రంలోని జిల్లాలకు విడుదల చేసారు. బదలీ అయిన న్యాయమూర్తులు ఏప్రిల్ 21 తేదీ లోపు చార్జ్ తీసుకోవాలని తీసుకోవాలని ఆదేశాలలో వివరించారు.కృష్ణా జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారికను చిత్తూరు జిల్లా జడ్జిగా బదలీ చేశారు. మచిలీపట్నం మొదటి అదనపు జిల్లా చిన్నంశెట్టి రాజును విశాఖపట్నం జిల్లా జడ్జిగా బదలీ చేశారు. మచిలీపట్నం ఎస్సీ ఎస్టీ కోర్టు న్యాయమూర్తి ఎస్. చిన్న బాబును అనంతపురం పోక్సో కోర్టుకు బదలీ చేశారు. రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శిగా ఉన్న ఎం.భబితను విజయనగరం జిల్లా జడ్జిగా బదలీ చేశారు. అనంతపురం జిల్లా జి.శ్రీనివాసును నెల్లూరు జిల్లా జడ్జిగా బదిలీ చేశారు. అనంతపురం పోక్సో కోర్టు జడ్జి టి. రాజ్యలక్ష్మిమిని ఒంగోలు మొదటి అదనపు జిల్లా జడ్జిగా బదలీ చేశారు. చిత్తూరు జిల్లా జడ్జి ఇ. భీమారావును అనంతపురం జిల్లా జడ్జిగా బదలీ చేశారు. చిత్తూరు పోక్సోకోర్టు ఎన్.శాంతిని కడప ఆరవ అదనపు జిల్లా బదలీ చేశారు. రాజమండ్రి ఐదవ అదనపు జిల్లా డి.విజయ్ గౌతమను విశాఖపట్నం 12వ అదనపు జిల్లా జడ్జిగా బదలీ చేశారు.

పిఠాపురం 12వ అదనపు జిల్లా జడ్జి ఎం. వాసంతిని పశ్చిమగోదావరి జిల్లా నర్సాపూర్ పదవ అదనపు జిల్లా జడ్జిగా బదలీ చేశారు. కాకినాడ జిల్లా మూడవ అదనపు జడ్జి వి కమలాదేవిని కర్నూలు మొదటి జిల్లా జడ్జిగా బదలీ చేశారు. తూర్పుగోదావరి జిల్లా అమలాపురం రెండవ వాదనపు జిల్లా జడ్జి వి. నరేష్‌ను అనకాపల్లి 10వ అదనపు జిల్లా జడ్జిగా బదలీ చేశారు. అనకాపల్లి పదవ అదనపు జిల్లాజడ్జి ఎన్. శ్రీవిద్యను కర్నూలు ఎసిబి కోర్టు జిల్లా జడ్జిగా బదలీ చేశారు. తూర్పు గోదావరి జిల్లా కాకినాడ 6 వ అదనపు జిల్లా నికిత ఆర్ ఓరను నెల్లూరు 6వ అదనపు జిల్లా జడ్జిగా ఫ్యామిలీ కోర్టుకు బదలీ చేశారు. గుంటూరు పోక్సో కోర్ట్ న్యాయమూర్తి ఏ అనితను విజయవాడ ఎంపీ ఎమ్మెల్యేలను విచారణ చేసే కోర్టుకు ప్రత్యేక నియమించారు. ప్రస్తుతం ఆ పోస్టులో ఉన్న ఎస్ శ్రీదేవిని ఏలూరు జిల్లా జడ్జిగా బదలీ చేశారు. కడప ఆరవ అదనపు జిల్లా జడ్జి షేక్ ఇంతియాజ్ అహ్మద్‌ను విజయవాడ 14 వ జిల్లా జడ్జిగా బదలీ చేశారు. విశాఖపట్నం జిల్లా జడ్జి ఆలపాటి గిరిధర్‌ను విశాఖపట్నంలో వ్యాట్ టాక్స్ అప్పలెట్ ట్రిబ్యునల్ జడ్జిగా బదలీ చేశారు.

విశాఖపట్నం జిల్లా వ్యాట్ కోర్ట్ అప్పలెట్ జడ్జిగా ఉన్న జి గోపిని కృష్ణాజిల్లా జడ్జిగా బదిలీ చేశారు. మచిలీపట్నం ఎస్సీ ఎస్టి కేసులు విచారించే పదవ అదనపు జిల్లా జడ్జి ఎస్.చిన్న బాబును అనంతపురం పోక్సో కోర్టు జిల్లా జడ్జిగా బదిలీ చేశారు. కృష్ణా జిల్లా విజయవాడ 12వ అదనపు జిల్లా జడ్జి పి. భాస్కరరావును తూర్పుగోదావరి జిల్లా ఏలూరు మొదటి అదనపు జిల్లా జడ్జిగా బదిలీ చేశారు. విజయవాడ 14వ అదనపు జిల్లాజడ్జి యు ఇందిరా ప్రియదర్శిని ఏలూరు ల్యాండ్ రిఫార్మేన్స్ అప్పలేట్ మరియు రెండవ అదనపు జిల్లాగా బదిలీ చేశారు. విజయవాడ 7వ అదనపు జిల్లా జడ్జి ఎస్. నాగేశ్వరరావును విశాఖపట్నంలో ఖాళీగా ఉన్న ఇండస్ట్రియల్ ట్రిపునల్ చైర్మన్‌గా >>2



## నేడు పాపిరెడ్డి పల్లికి వైఎస్ జగన్

### బెంగళూరు నుంచి హెలికాప్టర్‌లో రాక
### హత్యకు గురైన కురుబ లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించనున్న జగన్

**అనంతపురం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త బ్యూరో:** టిడిపి నేత, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రాతినిధ్యం వహిస్తున్న రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం పాపిరెడ్డిపల్లి గ్రామానికి వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి మంగళవారం వస్తున్నారు. ఉదయం 9 గంటలకు బెంగళూరు నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో రామగిరి మండలం కుంటిమద్ది గ్రామానికి చేరుకుని అక్కడి నుంచి 3 కిలోమీటర్లు దూరంలో ఉన్న పాపిరెడ్డిపల్లికి రోడ్డు మార్గాన వెళ్లనున్నారు. పాపిరెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల ఎంపిపి ఎన్నికల సమయంలో హత్యకు గురైన వైసిపి కార్యకర్త కురుబ లింగమయ్య కుటుంబాన్ని వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పరామర్శించనున్నారు.

లింగమయ్య కుటుంబాన్ని పరామర్శిం చిన తర్వాత అక్కడే మీడియాతో జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల ఎంపిపి ఎన్నికలు జరిగాయి. చనిపోయిన ఎంపిపిల స్థానంలో వివిధ కారణాలవల్ల ఎంపిపి పోస్టులకు ఎన్నికలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో రాప్తాడు నియోజకవర్గం రామగిరి ఎంపిపి ఎన్నిక కోరం లేక వాయిదా పడింది. రెండు సార్లు ఎన్నికలు నిర్వహించిన అందరు సభ్యులు హాజరు కాకపోవడంతో ఇప్పటికీ ఎన్నికలు పూర్తిగా వాయిదా పడ్డాయి. రామగిరి మండలంలో 8 ఎంపిటిసిలకు గాను 7 మంది వైసిపి వారు ఎన్నిక కాగా ఒకరు టిడిపి వారు ఎన్నికయ్యారు. ఎంపిపి ఎన్నిక సమయంలో వైసిపి వారు క్యాంపు రాజకీయాలు నిర్వహించాల్సి వచ్చింది. ఎన్నిక రోజు, ముందు రోజు టిడిపి, వైసిపి వర్గాల మధ్య గొడవలు, వాహనాల ధ్వంసం జరిగాయి. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించి వైసిపి ఎంపిటిసిలను అడ్డుకున్నారని పోలీసులే వీడియో కాల్స్ ద్వారా వైసిపి ఎంపిటిసిలతో మాట్లాడించి బెదిరింపులకు పాల్పడ్డారన్న ఆరోపణలు ఉన్నాయి. వైసిపి ఎంపిటిసిలను క్యాంపుకు తీసుకెళ్లిన పాపిరెడ్డి పల్లిలోని ఓ వైసిపి నాయకుని ఇంటిపై టిడిపి వారు రెండు రోజులురాళ్లు, కర్రలతోదాడి చేశారని, ఆ సమయంలో అడ్డు చెప్పాడన్న కారణంతో వైసిపి కార్యకర్త కురుబ లింగమయ్యను టిడిపి వారు హత్య చేశారని, మాజీఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి చెబుతున్నారు. అయితే ఇది క్షణికావేశంతో అనుకోని హత్య అని ఇది రాజకీయాలతో సంబంధం లేదని, ఎమ్మెల్యే పరిటాల సునీత చెబుతున్నారు.

ఈ పరిస్థితుల్లో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి సారి ఉమ్మడి అనంతపురం జిల్లా పర్యటనకు వస్తుండటం పాపిరెడ్డిపల్లిలో లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించడం రాజకీయాలు వేడెక్కాయి. వైసిపి రాష్ట్ర కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలసీల రఘురామ్, రాయలసీమ వైసిపి కోఆర్డినేటర్ వేంపల్లి సతీష్‌రెడ్డి తదితర వైసిపి నేతలు జగన్ పర్యటనకు సంబంధించి హెలీప్యాడ్ ఏర్పాట్లను సోమవారం >>2

# దక్షిణ బంగాళాఖాతంలో అల్పపీడనం!

**విజయవాడ,ఏప్రిల్7,ప్రభాతవార్తప్రతినిధి:** దక్షిణ బంగాళాఖాతంలో ఉపరితర ఆవర్తనం ప్రభావంతో మంగళవారం నాటికి అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణశాఖ వెల్లడించింది. ఇది తీరానికి సమాంతరంగా కదులుతూ బంగ్లాదేశ్ లేదా మయన్మార్ వైపు పయనిస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. దీని ప్రభావం రాష్ట్రంపై పెద్దగా ఉండకపోవచ్చని, అల్పపీడనం ఏర్పడిన తర్వాత దీనిపై స్పష్టత వస్తుందని చెబుతున్నారు. రాబోయే నాలుగు రోజుల్లో రాష్ట్రంలోని కొన్ని చోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని ఐఎమ్‌డి. తెలిపింది. మంగల రాయలసీమలో 40 నుంచి 42 డిగ్రీలు, ఉత్తరాంధ్రలో 39 నుంచి 41 డిగ్రీలవరకూ ఉష్ణోగ్రతలు నమోదయ్యే

### నాలుగు రోజులపాటు ఒక మోస్తరు వర్షాలు

అవకాశాలున్నట్లు విపత్త నిర్వహణ సంస్థ వెల్లడించింది.ఏప్రిల్ నుంచి జూన్ వరకు రాష్ట్రంలో అనంతపురం, వైఎస్సార్ మినహా మిగిలిన అన్ని జిల్లాల్లోనూ వడగాలుల తీవ్రత అధికంగా ఉంటుందని సీజనల్ అవుట్‌లుక్‌లో ఐఎండి ప్రకటించింది. ప్రస్తుత వేసవిలో ఏప్రిల్‌జూన్ మధ్య ఎండలు సాధారణం కంటే ఎక్కువగా ఉంటాయని భారత వాతావరణ విభాగం (ఐఎండి) అంచనా వేస్తోంది. మధ్య, తూర్పు ప్రాంతాల్లో, వాయవ్య రాష్ట్రాల్లో ఎక్కువరోజులు వడగాలులు వీస్తాయని హెచ్చరించింది. ఎక్కువ ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు

8-4pg2exHMNWJQE.qxd:8-4pg2exHMNWJQE.qxd 1/1/02 7:46 AM Page 1





రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పోర్చుగల్ రాజధాని లిస్బన్‌లో స్వాగతం పలుకుతున్న ఆదేశ ప్రతినిధులు

# పోటాపోటీ మ్యాచ్‌లో ఆర్సీబీదే విజయం

## 12పరుగుల తేడాతో ముంబయి ఇండియన్స్ ఓటమి

**ముంబయి, ఏప్రిల్ 7:** ఐపిఎల్ 2025 సీజన్‌లో పోటాపోటీగా జరిగిన 20వ మ్యాచ్‌లో గెలుస్తారనుకున్న ముంబయి ఇండియన్స్‌పై ఆర్సీబీ 12 పరుగుల తేడాతో గెలిచింది.సోమవారం వాంఖడేస్టేడియంలో ముంబయి ఇండియన్స్, రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరుమధ్య జరిగిన మ్యాచ్‌లో 222 పరుగుల లక్ష్యాన్ని ముంబయి ఇండియన్స్ ఛేదించలేకపోయింది. 20 ఓవర్లలో 9 వికెట్లు నష్టపోయి 209 పరుగులుమాత్రమే ఛేదించింది. దీంతో 12 పరుగుల తేడాతోముంబయి ఇండియన్స్ ఓటమి చవిచూసింది. మ్యాచ్‌లో టాస్ గెలిచిన ముంబయి కెప్టెన్ హార్దిక్ ఆర్సీబీని బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. దేవ్‌దత్‌పడిక్కల్ (22 బంతుల్లో 37 పరుగులు) విరాట్‌కోహ్లీ 42 బంతుల్లో 67 పరుగులు, కెప్టెన్‌రజత్‌పటీదార్ 32 బంతుల్లో 64 పరుగులు, జితేశ్‌శర్మ 19 బంతుల్లో 40 పరుగులుచేయడంతో ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 221 పరుగులు స్కోరుచేసింది. ముంబయి ఇండియన్స్ బౌలర్లలో ట్రెంట్‌బౌల్ట్ రెండు, హార్ధిక్ పాండ్యా 2, విగ్నేష్ పథుర్ ఒక వికెట్‌తీసారు. తర్వాత భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ముంబయి ఇండియన్స్ ధాటిగా ఇన్నింగ్స్ ప్రారంభించింది. ఉన్నంతసేపు అలరించిన రోహిత్‌శర్మ తొమ్మిది బంతుల్లో రెండుఫోర్లు ఒకసిక్స్‌తో 17 పరుగులుచేసి ఔట్ అయ్యాడు. విల్‌జాక్స్ 18 బంతుల్లో 22 పరుగులు, సూర్యకుమార్ యాదవ్ 26 బంతుల్లో 28 పరుగులుచేసినా తీవ్రంగా ఇబ్బందిపడ్డారు. దీనితో ముంబయి పరుగులు పెంచడంలో ఇబ్బందులు పడింది. ఈదశలో తిలక్‌వర్మ 29 బంతుల్లో 56 పరుగులు, హార్దిక్‌పాండ్యా 15 బంతుల్లో 42 పరుగులు మ్యాచ్‌ను మలుపు తిప్పారు. మ్యాచ్‌ను చివరి ఓవర్‌వరకూ తీసుకెళ్లారు. చివరి రెండు ఓవర్లలో 28 పరుగులు అవసరమైన దశలో హేజిల్‌వుడ్ అదరగొట్టాడు. 19వ ఓవర్‌లో హార్ధిక్ పాండ్యానౌట్‌చేయడంతోపాటు 9 పరుగులుమాత్రమేఇచ్చాడు. చివరి ఓవర్‌లో కృనాల్‌పాండ్యా మూడు వికెట్లు తీసి ఆరు పరుగులుమాత్రమేచేసాడు. దీనితో ఆర్సీబీ 12 పరుగుల తేడాతో విజయం సాధించి టోర్నీలో మూడో విజయం రాబట్టింది.

# క్షమించాలి అబ్బాయిలూ మీకు సాయం చేయలేకపోతున్నా

## 'ఎక్స్'లో మంత్రి లోకేష్ ఆసక్తికర వ్యాఖ్యలు

**విజయవాడ,ఏప్రిల్7,ప్రభాతవార్తప్రతినిధి:** గంజాయి, మద్యం మత్తులో అసాంఘిక కార్యకలాపాలకు దిగే ఆకతాయిల ఆట కట్టించడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు పోలీసులు డ్రోనులు వినియోగిస్తున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న యువకులను డ్రోన్ ద్వారా గుర్తించి కేసు నమోదు చేశారు. దీనికి సంబంధించిన వీడియోను పోలీసులు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఆపోస్ట్‌ను మంత్రి లోకేశ్ రీపోస్ట్ చేస్తూ ఆసక్తికర కామెంట్స్ జత చేశారు. 'క్షమించాలి. అబ్బాయిలు,నేను మీకు ఏమీ సహాయం చేయలేకపోతున్నా'నంటూ ఆయన తన వ్యాఖ్యానంలో పేర్కొన్నారు. ఇటీవల గుడివాడ పరిధిలోని ఓ ఇంజినీరింగ్ కళాశాల వెనక మద్యం సేవిస్తున్న ఇద్దరు యువకులను పోలీసులు గుర్తించారు. బహిరంగ ప్రదేశంలో లిక్కర్ సేవిస్తున్నారంటూ వారిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. యువకులు మద్యం తాగుతున్న దృశ్యాలను కృష్ణా పోలీసులు డ్రోన్ ద్వారా చిత్రీకరించారు. ఆ వీడియోకి మన్మథుడు సినిమాలోని బ్యాగ్రౌండ్ మ్యూజిక్ జోడించి ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దానిపై మంత్రి నారా లోకేశ్ స్పందిస్తూ రీపోస్ట్ చేశారు. 'సారీ గాయ్స్ నేను మీకు ఎలాంటి హెల్ప్ చేయలేకపోతున్నా. ఎందుకంటే ఎపి పోలీసులు వారి విధులు నిర్వర్తిస్తున్నారు' అని మంత్రి తెలిపారు. ఎపిలో డ్రోన్లు ఎక్కడ కనిపించిన మందుబాబులు పరుగులు తీస్తున్నారు. వాటి కంటపడకుండా వాగులు, వంకలు, ఏటి గట్లు, రైల్వే ట్రాక్ లపై మత్తుదిగేదాక పరుగెత్తుతున్నారు. ఇంతకి డ్రోన్లంటే మందుబాబులకు ఎందుకు అంత భయం అనుకుంటున్నారా? రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి నేరాల నియంత్రణతో పాటు గంజాయి, మాదక ద్రవ్యాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వంటి వాటిని నివారించేం దుకు వీటిని ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చింది. దీంతో పోలీసులు సైతం డ్రోన్ల పర్యవేక్షణతో శివారు ప్రాంతాల్లో గాలిస్తున్నారు.ఈ క్రమంలోనే కృష్ణా జిల్లా వ్యాప్తంగా డ్రోన్ కెమెరాలతో నేరాల నియంత్రణకు పోలీసులు పటిష్ఠ చర్యలు చేపడుతున్నారు.

# అనుమానంతో భార్య హత్య

## జగ్గయ్యపేట మండలం తిరుమలగిరిలో దారుణం

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** ప్రేమించుకున్నారు. పెళ్ళిచేసుకున్నారు. పన్నెండేండ్లుగా కలిసి కాపురం చేస్తున్నారు. భార్యపై అనుమానం కలిగి ఇల్లు వదిలి వెళ్లిపోయాడు. మూడు నెలల తర్వాత వచ్చాడు. తెల్లవారుఝామున రోకలిబండతో నిద్రిస్తున్న భార్యపై దాడిచేశాడు. అంతే ఏమి జరుగు తుందో గ్రహించేలోపు రక్తసిక్తమై ప్రాణంవిడిచింది. ఎన్‌టిఆర్‌జిల్లా జగ్గయ్యపేటమండలం తిరుమల గిరిలో ఈ దారుణంజరిగింది. ఆంధ్రాకు సరిహద్దులోగల తెలంగాణాలోని మధిర సమీపంలోగల ఒక పల్లెలో మురళీకృష్ణ ఎలక్ట్రీషియన్‌గా జీవిస్తున్నాడు. సమీప బంధువులు ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం తిరుమలగిరిలో ఉండటంతో అప్పుడప్పుడు వస్తున్న మురళీకృష్ణకు ఆ గ్రామంలోని మంగమ్మ పరిచయం అయ్యింది. అప్పటికే ఇరువురికి పెళ్లి కాగా ఇద్దరూ రెండో పెళ్లి చేసుకున్నారు. మంగమ్మకు ఇరువురు కుమారులు ఉన్నారు. వీరి కాపురం 12 సంవత్సరాలుగా కొనసాగుతోంది. ఈనేపథ్యంలో భార్య ప్రవర్తనపై మురళీకృష్ణకు అనుమానం కలి గింది. తరచూ గొడవలు పడుతున్నారు. ఇంటిలో చెప్పకుండా మూడు నెలల క్రితం మురళీకృష్ణ ఎటో వెళ్లిపోయాడు. ఐదు రోజుల క్రితం తిరిగి వచ్చాడు. సోమవారం తెల్లవారుఝామున రోకలిబండతో భార్యపై దాడిచేసి తలపై బలంగా కొట్టటంతో ఆమె అక్కడికక్కడే మంచంలో మృతి చెందింది. నందిగామ ఎసిపి తిలక్ పర్యవేక్షణలో సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో చిల్లకల్లు ఎస్‌ఐ టి సూర్య శ్రీనివాస్ కేసు నమోదుచేసి దర్యాప్తు జరుపుతున్నారు.




బీహార్ బెగుసరాయ్ జిల్లాలో జరిగిన ఎన్ఎస్‌యుఐ ర్యాలీలో పాల్గొన్న ఎంపి రాహుల్ గాంధీ

# చిరునామాగా 'మంగళగిరి'

>>ప్రజలకు పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... నివసిస్తున్న ప్రాంతంలోనే పట్టాలు ఇవ్వాలన్నది దశాబ్దాలుగా మీ అందరి కల,ఇవన్నీ చూసి మీకు పట్టాలిప్పిస్తానని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చాఅన్నారు.ఇక్కడ మూడురకాల భూములున్నాయి. తొలివిడతలో 3వేలమంది పట్టాలిస్తున్నామని, 2వ విడతలో ఎండోమెంట్, రైల్వే భూముల్లో నివసించేవారికి పట్టాలిస్తామన్నారు.అలాగే అటవీ, ఇరిగేషన్ భూములకు కొంత టైం పడుతుందన్నారు. 3వవిడతలో పట్టాలు అందజేస్తాం. ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన 10నెలల్లోనే గౌరవంగా మీకు ఇంటిపట్టాలు అందజేస్తున్నా మన్నారు. ఇచ్చిన మాట ప్రకారం 3వేలమందికి బట్టలుపెట్టి మరీ పట్టాలను అయిదురోజులపాటు నిలబడి ఇస్తున్నా, అది మీపై నాకున్న చిత్తశుద్ధి, కమిట్ మెంట్ అని చెప్పారు.

**ఆ నిర్ణయమే నా జీవితాన్ని మార్చేసింది..**

ఒక నిర్ణయం జీవితాన్ని మార్చేస్తుందని పెద్దలు అంటారు, నా జీవితాన్ని కూడా ఒక నిర్ణయం మార్చేసింది. ఆ నిర్ణయమే మంగళగిరిలో పోటీచేయడం. 2019 ఎన్నికల్లో 21రోజుల ముందు టిడిపి అభ్యర్థిగా మీ ముందునిలబడ్డా... ఒకరినొకరు అర్థం చేసుకునేలోపే ఎన్నికలైపోయాయి, 5300 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యా... మొదటిరోజు బాధ కలిగింది. రెండోరోజు నుంచి నాలో కసి పెరిగింది. మంగళగిరి ప్రజలకు సేవచేయాలి, మంగళగిరి ప్రజల మనసు గెల్చుకోవాలన్న లక్ష ్యంతో ఆనాటి నుంచి పనిచేశా, మంగళగిరి లో 26 సంక్షేమ కార్యక్రమాలు చేశానన్నారు.

**భారీ మెజారిటీ వల్లే చర్చ లేకుండా ఆమోదం..**

రచ్చబండలో మీ అందరికీ చెప్పా, నేను ఓడిపోయిన సంఖ్యలో పదిరెట్ల మెజారిటీ 53వేలతో గెలిపించండి, మీ కోసం పోరాడతాను, మీరిచ్చే మెజారిటీ కొండంత బలం ఇస్తుందని చెప్పా. మంగళగిరి అభివృద్ధి కోసం బాబు, పవనన్న తో పోరాడతానని హామీ ఇచ్చా. భారీ మెజారిటీతో గెలిపించబట్టే ఈరోజు నేను తీసుకెళ్లే ప్రతిపాదనలకు ఎటువంటి చర్చలేకుండా ఆమోదం తెలుపుతున్నారు. 2వ కేబినెట్ మీటింగ్ లోనే వందపడకల ప్రభుత్వాసుపత్రి నిర్మాణానికి అప్రూవల్ వచ్చింది, ఈనెల 13వతేదీన ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నాంమని చెప్పారు.

**నెం.1గా మార్చేందుకు ప్రజల సహకారం కావాలి..**

స్వచ్ఛ మంగళగిరి పేరుతో కార్యక్రమం చేపట్టాం. ప్రతిరోజు పారిశుధ్య కార్మికులు ప్రతిగడపకు వచ్చి చెత్తను ఎప్పటికప్పుడు తొలగిస్తున్నారు. ఎంటిఎంసి పరిధిలో వెయ్యిటన్నుల చెత్త బయటకువచ్చింది. చెత్త రోడ్లపై వేయొద్దని ప్రజలను కోరుతున్నా. స్వచ్ఛతలో మంగళగిరి నెం.1 కావాలి. ఒక ఏడాది ఓపికపడతా., ఆ తర్వాత నేను చెత్తవేసినవారిని ఇంటికివెళ్లి చెత్తఎత్తుతా. అన్నిరంగాల్లో మంగళగిరిని నెం.1గా మార్చేందుకు ప్రజల సహకారం కావాలి. మీకోసం అహర్నిశలు కష్టపడతా, ఆదర్శంగా తీర్చిదిద్దుతా. నా గౌరవం నిలబెట్టారు, పరువు కాపాడారు. అందుకే మంగళగిరి ప్రజలను నా గుండెల్లో పెట్టుకొని చూసుకుంటా, మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడతానని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# 54 మంది న్యాయమూర్తుల బదలీ

>> లేబర్ కోర్టుకు నియమించారు. విజయవాడ ఐదవ అదరపు జిల్లా జడ్జి పి. రాజ రామ్ ని విశాఖపట్నం ఫ్యామిలీ కోర్టు జిల్లా జడ్జిగా బదిలీ చేశారు. కర్నూలు ఒకటవ అదనపు జిల్లా జడ్జి జి. భూపాల్ రెడ్డి ని విజయవాడ ఎసిబి కోర్టుకు బదలీ చేశారు. విజయవాడ ఎసిబి కోర్టు జిల్లా జడ్జి బి.సత్య వెంకట హిమబిందును అమరావతి రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శిగా బదలీ చేశారు. కర్నూలు జిల్లా నంద్యాల మూడవ అదనపు జిల్లా జడ్జి పి వాసును కర్నూలు ఎస్సీ ఎస్టీ కేసులువిచారించే ఆరోఅదనపు జిల్లా జడ్జిగా బదిలీ చేశారు. కర్నూలు ఎస్సీఎస్టీ కేసు విచారించే ఆరో అదనపు జిల్లా పి. పాండురంగా రెడ్డిని కృష్ణాజిల్లా 10వ అదనపు జిల్లా జడ్జిగా మచిలీపట్నం బదలీ చేశారు. నెల్లూరు జిల్లా జడ్జి సి. యామినీని కడప జిల్లా బదలీ చేశారు. కడప జిల్లా జడ్జి జి. శ్రీదేవిని అనంతపురం ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ లేబర్ కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. నెల్లూరు జిల్లా ఆరోఅదనపు జిల్లా జడ్జి కె వెంకట నాగ పవన్‌ను నెల్లూరు జిల్లా గూడూరులో అదనపు జిల్లా జడ్జిగా బదిలీ చేశారు. నెల్లూరు జిల్లా గూడూరులోని ఏడవ అదనపు జిల్లా జడ్జి షమ్మీ పర్వీన్ సుల్తానా బేగంను గుంటూరు పోక్సో జడ్జిగా బదిలీ చేశారు. ఒంగోలు మొదటి అదనపు జిల్లా జడ్జ్ దోవారి అమ్మనరాజాను కర్నూలు 2వ జిల్లా జడ్జిగా నంద్యాల బదిలీ చేశారు విశాఖపట్నం ఫ్యామిలీ కోర్టు జడ్జ్ కే వాణిశ్రీ ని ఏలూరు మోక్షకోర్టు జడ్జిగా బదిలీది చేశారు విశాఖపట్నం 12 జిల్లా పి గోవర్ధన్ ను కాకినాడ ఆరో వాదనపు జిల్లా జడ్జిగా బదిలీ చేశారు.

విశాఖపట్నం మోక్షకోర్టు జడ్జి అన్నా నిధిని కాకినాడ రెండో వాదనపు జిల్లా జడ్జిగా బదిలీ చేశారు విజయనగరం జిల్లా జడ్జి బి సాయి కళ్యాణ్ చక్రవర్తిని గుంటూరు జిల్లా జడ్జిగా బదిలీ చేశారు ఏలూరు బాక్సా కోడ్ జడ్జ్ ఎస్ ఉమా సునందను రాజమండ్రి ఎస్సీ ఎస్టీ కేసు విచారించే పదవ జిల్లా అధ్యక్షుడిగా బదిలీ చేశారు రాజమండ్రి ఎస్సీ ఎస్టీ కేసు విచారించే పదవ వదనపు జిల్లా శ్రీలతను ఖాళీగా ఉన్నావ్ చిత్తూరు జిల్లా మదనపల్లి 7 అదనపు జిల్లా జడ్జిగా బదిలీ చేశారు ఏలూరు ల్యాండ్ రిఫార్మ్స్ అప్లోడ్ ట్రిబ్యునల్ చైర్మన్‌గా ఉన్న పి. మంగ కుమారిని విశాఖపట్నం మోక్ష కోర్టు జడ్జిగా బదిలీ చేశారు ఏలూరు ఐదవ అదనపు జిల్లా జడ్జిజి రాజేశ్వరుని విజయవాడ ఐదవ జిల్లా బదిలీ చేశారు పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం పదవ జిల్లా పి విజయ దుర్గను ఖాళీగా ఉన్న విశాఖపట్నం సిబిఐ కోర్టు జడ్జిగా బదిలీ చేశారు ప్రకాశం జిల్లా ఒంగోలు మూడో అదనపు జిల్లా జడ్జి బి.రాములను గుంటూరు ఇండస్ట్రియల్ క్రిమినల్ చైర్మన్‌గా బదిలీ చేశారు గుంటూరు ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ చైర్మన్ డి తిరుమలరావును శ్రీకాకుళం జిల్లా లక్ష్మీపేట ఐదవ అదొక జిల్లా జడ్జిగా బదిలీ చేశారు కృష్ణాజిల్లా విజయవాడ కోపరేటివ్ ట్రిబ్యునల్ చైర్మన్ టి వెంకటేశ్వర్లను విజయవాడ 4వ వదినకు జిల్లా జడ్జిగా ఫ్యామిలీ కోర్టుకు బదిలీ చేశారు విజయవాడ 4వ అదనపు జిల్లా జడ్జి కే సునీతను విజయవాడ కోపరేటివ్ ట్రిబ్యునల్ చైర్మన్గా బదిలీ చేశారు అనంతపురంజిల్లా గూటిలోని ఆరవదనపు జిల్లా జడ్జఎం శ్రీహరిని తూర్పు గోదావరి జిల్లా పిఠాపురం 12వ అదనపుజిల్లా జడ్జిగా బదిలీ చేశారు అనంతపురం నాలుగవ అదనపు జిల్లా అధ్యక్షుడు ఎం శోభారాణిని ఖాళీగా ఉన్న కర్నూలు సిబిఐ కోర్టుకు బదిలీ చేశారు చిత్తూరు జిల్లా మదనపల్లి జిల్లా జడ్జ బందెల అబ్రహంను విజయవాడ ఏడవ వదినకు జిల్లా జడ్జిగా బదిలీ చేశారు చిత్తూరు ఆరవ అదనపు జిల్లా బి బాబు నాయుడు మచిలీపట్నంలో ఎస్సీ ఎస్టీ కేసును విచారం చేసే పదవ అదనపు జిల్లాజడ్జిగా బదిలీచేశారు రాజమండ్రి ఎసిబికోర్టు జడ్జి పివిఎస్ సూర్యనారాయణ మూర్తి చిత్తూరు జిల్లా మదనపల్లి 2 అదనపు జిల్లా జడ్జిగా బదిలీ చేశారు తూర్పు గోదావరి జిల్లా రామచంద్రాపురం అదనపు జిల్లా జడ్జి ఎం శంకర్రావును చిత్తూరు మోక్షకుడిగా బదిలీ చేశారు మచిలీపట్నం ఆరవ అదనపుజిల్లా అధ్య క్షుడు ఏ పూర్ణిమాను ప్రకాశం జిల్లా ఒంగోలు మూడవ అదనపు జిల్లా జడ్జిగా బదలీ చేశారు కర్నూలు ఐదవ అదనపు జిల్లా జడ్జి ఆర్ వి వి ఎస్ మురళీకృష్ణను ఏలూరు మహిళా మహిళా కోర్టు ఐదవ జిల్లా బదిలీ చేశారు ఏలూరు మొదటి అదనపు జిల్లా జడ్జ్ ఎం సునీల్ కుమార్ ను విజయవాడ 12 జిల్లా జడ్జిగా బదిలీ చేశారు.

# అమరావతిలో మెగా మెడ్‌సిటీ

>> ఉందన్నారు. వెనుకబడిన జిల్లాల్లో డయాబెటిక్ తక్కువగా ఉందని తెలిపారు. ఎపిలో మన్యం జిల్లాలో వ్యాధులు తక్కువగా ఉన్నాయని.. మంచి వాతావరణం, సాంప్రదాయ ఆహారం అందుకు కారణమని చెప్పుకొచ్చారు.

టాప్ టెన్ డిసీజెస్ కంట్రోల్‌కు ప్రపంచం ఏం చేస్తుందో చూశామన్నారు. నలుగురు ఉన్న ఫ్యామిలీ 600 మిల్లీ గ్రాములు సాల్ట్.. 3 కిలోల పంచదార వాడాల్సి ఉంటుందన్నారు. రోజుకు ఆరు, ఏడు సార్లు స్మాల్ మీల్ ప్రాక్టీస్ బావుంటుందన్నారు. స్వీడన్‌లో 25 తక్కువ ఉప్పు వేస్తే హార్ట్‌ఎటాక్స్ 40 తగ్గుతోందని తెలిపారు.నలుగురు ఉన్న కుటుంబంలో నెలకు 600 గ్రాముల ఉప్పు వాడితే ఆ కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది. వంటనూనె నెలకు 2 లీటర్లు, చక్కెర 3 కేజీల కన్నా ఎక్కువ వినియోగించకుండా చూసుకోవాలి. వీటిని అధిక మొత్తంలో తీసుకుంటే ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ప్రతి ఒక్కరూ తక్కువ ఆహారం ఎక్కువ సార్లు తీసుకోవడానికి ప్రయత్నించాలి. ఉప్పు వినియోగం తగ్గిస్తే 40 శాతం మేర గుండెపోట్లు తగ్గుతాయి. కేరళ ప్రభుత్వం షుగర్ ఫ్రీ స్కూల్ మీల్స్ ప్రకటించింది. తమిళనాడులో రేషన్ షాపుల్లో గ్లూకోజ్ టెస్టులకు స్ట్రిప్స్ ఉచితంగా ఇస్తున్నారు. ఏపీలో క్లీన్ కుక్ స్టవ్ పంపిణీ కింద అంగన్వాడీలకు గ్యాస్ స్టవ్ ఇచ్చాం. డెంగ్యూ ప్రూఫ్ హౌసింగ్ మోడల్ కింద సింగపూర్‌లో అక్కడి ప్రభుత్వం ఇళ్లకు ప్రత్యేక పెయింట్ వేసి దోమల బెడద లేకుండా చేస్తోంది. దోమలను నివారిస్తే వ్యాధులను నియంత్రించవచ్చు. ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున న్యూట్రిఫుల్ యాప్ డెవలెప్ చేశాం. దీనికి స్కాచ్ అవార్డు కూడా వచ్చింది. ప్రస్తుతం 4 లక్షల మంది ఈ యాప్‌ను అనుసరిస్తున్నారు. క్యాన్సర్ విషయంలో స్కూల్ స్టేజ్‌లో 90 కవర్ చేశారన్నారు. సాల్ట్, షుగర్, ఆయిల్ కంట్రోల్ చేస్తే మంచిదన్నారు. రోజుకు అరగంట వాకింగ్ చేయాలని సూచించారు. ఇటీవలే ఏఐతో కూడిన న్యూట్రిషనల్ యాప్ తయారు చేశామని.. యాప్‌కు స్కోచ్ అవార్డు కూడా వచ్చిందని తలెపారు. ఇప్పటి వరకు 4 లక్షల మంది డౌన్‌లోడ్ చేసుకుని వినియోగిస్తున్నారన్నారు.

పొగాకు, ఆల్కహాల్, డ్రగ్స్ దూరంగా ఉంటే మంచిదన్నారు. మిల్లెట్స్, బ్రౌన్ రైస్ ఎక్కువగా అలవాటు చేసుకోవాలని తెలిపారు. పంజాబ్ క్యాన్సర్ క్యాపిటల్ అయిందని.. దీని కౌంటర్ కోసం నేచురల్ ఫార్మింగ్ చేస్తున్నామన్నారు. ఫుడ్ యాజ్ ఏ మెడిసిన్.. కిచెన్ యాజ్ ఏ ఫార్మసీ అని.. దీని వల్ల ప్రభుత్వ బడ్జెట్ కూడా తగ్గుతుందన్నారు. హ్యాపీగా ఉండాలంటే మంచి అలవాట్లు అవసరమన్నారు. స్కూల్ ఎడ్యుకేషన్ నుంచే పిల్లలకు ఫుడ్ హ్యాబిట్స్‌పై అవగాహన కల్పించాలని సూచించారు.ఆహారం ఔషధం, వంటగదే ఔషధశాల అనే సూత్రాన్ని నేను బలంగా నమ్ముతాను. అప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు. తద్వారా ప్రభుత్వాలు హెల్త్‌పై చేసే వ్యయం తగ్గుతుంది. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందన్నది వాస్తవం. త్వరలోనే ఏపీ వ్యాప్తంగా ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులు రూపొందిస్తాం. ప్రస్తుతం పైలట్‌గా కుప్పంలో డిజిటల్ హెల్త్ నర్వ్ సెంటర్‌ను ఏర్పాటు చేశాం. త్వరలో చిత్తూరు జిల్లాలో చేయబోతున్నాం. ఆ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా డిజిటల్ హెల్త్ రికార్డులు తయారు చేస్తాం. అదేవిధంగా త్వరలో పిల్లల హెల్త్ రికార్డులను కూడా డిజిటల్ లాకర్‌లో పెడతామని చంద్రబాబు అన్నారు. ఎపిలో అందరికీ ఆభా (ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్) ఐడీ కార్డులు జారీ చేస్తామని చంద్రబాబు వెల్లడించారు. రియల్ టైంలోనే ప్రజల ఆరోగ్యం పర్యవేక్షించాలని భావిస్తున్నామని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో మొబైల్ వ్యాన్ ఇళ్ల వద్దకే వెళ్లి వైద్య పరీక్షలు చేస్తుందని తెలిపారు. మొత్తం 27 పరీక్షలు దీని ద్వారా నిర్వహించేందుకు ఇప్పటికే కార్యాచరణ చేశామన్నారు. ఈ వ్యవస్థల రూపకల్పనకు టాటా సంస్థతో పాటు, బిల్‌గేట్స్ ఫౌండేషన్, ఏపీ మెడ్‌టెక్ పార్క్ సహకరిస్తాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

ఈ క్రమంలోనే ఏపీ ఆర్థిక అభివృద్ధి అంచనాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజెంటేషన్ ఇచ్చారు. వృద్ధి రేటు సాధనలో కృషి చేసిన పీయూష్ కుమార్ సహా ప్రణాళికా విభాగం అధికారులను సీఎం అభినందించారు. వారికి అరకు కాఫీ ఇచ్చి సత్కరించారు. 2025 2026 ఆర్థిక సంవత్సరంలో రూ.3,11,004 లక్షల తలసరి ఆదాయం పెరుగుతుందని అంచనా వేశారు. వ్యవసాయం 16.47 శాతం,పరిశ్రమలు 17.32, సేవల రంగం 16 శాతం మేర పెరుగనున్నట్లు చెప్పారు. మొత్తంగా రూ.18.35 లక్షల కోట్ల జీఎస్డీపీ నమోదవుతుందని సీఎం అంచనా వేశారు. కుప్పంలో డిజిటల్ నర్వ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఫేజ్ 2లో చిత్తూరులో 30 మండలాల్లో అమలు చేస్తామన్నారు. తరువాత స్టేట్ మొత్తం అమలు చేస్తామని తెలిపారు. హెల్త్ రికార్డులను డిజిటల్ లాకర్‌లో ఉంచుతామన్నారు. గ్లోబల్ నాలెడ్జ్ అంతా టైం టూ టైం అందుబాటులో ఉంటుందన్నారు. మానిటరింగ్, అలెర్ట్‌లు ఎప్పటికప్పుడు ఇచ్చేలా ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. జూన్ 15కు కుప్పంలో పైలెట్ ప్రాజెక్టు ప్రారంభించి.. అనంతరం ఏపీ వ్యాప్తంగా విస్తరిస్తామన్నారు. అన్ని నియోజకవర్గాల్లో కలిపి 70 చోట్ల మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఉన్నాయన్నారు. మిగిలిన చోట్ల పిపిపి మోడ్‌లో ఏర్పాటు చేస్తామని చెప్పారు. రైతులు పంటలకు పురుగు మందుల వినియోగం తగ్గించాలి. వీటి వాడకం వల్ల పంజాబ్ రాష్ట్రం క్యాన్సర్ కేపిటల్ అయింది. దేశానికి అన్నం పెట్టిన రాష్ట్రం నేడు పురుగు మందుల వినియోగంతో అనారోగ్యంపాలైంది. అందుకే మన రాష్ట్రంలోని రైతుల్లో చైతన్యం తెచ్చి ప్రకృతి సేద్యానికి ప్రాధాన్యత ఇస్తున్నాం. పాఠశాల విద్య నుంచే ఆహారపు అలవాట్లపై చైతన్యం తెచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నాం.

## వారం - వర్జ్యం

తేది : 08-04-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
శుక్ల ఏకాదశి రా.9.16
ఆశ్లేష ఉ.7.56
వర్జ్యం రా.8.57-రా.10.41
దు.ఉ.8.27-9.17, రా.11.20-రా.12.10
శుభసమయం : ఉ.6.15-6.45
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

**వృషభం :** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఉద్యోగులకు ఆకస్మిక బదిలీలు వుంటాయి.

**మిథునం:** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**కర్కాటకం :** కీలక నిర్ణయాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. పనులు నిదానంగా పూర్తిచేస్తారు.

**సింహం:** నూతన మిత్రులు పరిచయమై కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ధనలాభం పొందుతారు.

**కన్య:**చిన్ననాటి మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. కొత్త ఉద్యోగాలు లభిస్తాయి.

**తుల :** దూరప్రాంతాల నుండి శుభ వార్తలు అందుకుంటారు. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. నూతన ప్రయత్నాలు అనుకూలిస్తాయి, వస్తు లాభం.

**ధనుస్సు:** ఆకస్మిక ప్రయాణాలలో తొందరపాటు వద్దు. బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు.

**మకరం:** సంఘంలో ఆదరణ పొందుతారు. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు. వస్తులాభం.

**కుంభం:** భాగస్వామ్య వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఖర్చులు పెరుగుతాయి.

**మీనం:** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ప్రముఖుల నుండి కీలక సమాచారం అందుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రాష్ట్ర జిఎస్‌డిపి వృద్ధిరేటు 17.11%

>> పరిశ్రమల రంగానికి వచ్చేసరికి ఆదాయం రూ.6,32,748 కోట్లు (23.49), సేవల రంగానికి రూ. 11,69,728 కోట్లు (43.42) ఆదాయం అంచనా వేయగా... మొత్తం జిఎస్‌డిపి రూ. 29,29,402 కోట్లు ఆర్జించే అవకాశం ఉంది. 2028-2029 నాటికి జిఎస్‌డిపి వృద్ధి రేటు 16.28 శాతం సాధించాలనేది లక్ష్యం. అలాగే తలసరి ఆదాయం రూ. 5,42,985గా అంచనా వేశారు.

**2047-48 ఆర్థిక సంవత్సరం అంచనాలు**

2047-48 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయం, అనుబంధ రంగాల ఆదాయం రూ. 52,56,052 కోట్లుగా అంచనా వేశారు. ఇది మొత్తం జిఎస్‌డిపిలో 18.61 శాతంగా ఉంది. పరిశ్రమల రంగానికి వచ్చేసరికి ఆదాయం రూ. 74,00,83 కోట్లు (26.20 ), సేవల రంగానికి రూ. 155,88,891 కోట్లు (55.19 ) ఆదాయం అంచనా వేయగా... మొత్తం జీఎస్‌డీపీ రూ. 308,11,722 కోట్లు ఆర్జించే అవకాశం ఉంది. 204748 నాటికి జిఎస్‌డిపి 2014 నుంచి 2019 వరకు జిఎస్‌డిపిలో అనూహ్య వృద్ధి రేటు నమోదు చేశాం. 13.49 శాతం వృద్ధితో జిఎస్‌డిపిని 8.74 లక్షల కోట్లకు తీసుకువెళ్లాం. అదే సమయంలో జాతీయ జిడిపి వృద్ధి రేటు కేవలం 10.98 శాతం మాత్రమే ఉండేది. 2019లో అధికార మార్పిడి తర్వాత... ఆ ఐదేళ్ల అసంబద్ధ పాలన వల్ల 10.32 మాత్రమే జిఎస్‌డిపిలో వృద్ధి కనపడింది. 201419తో పోలిస్తే వృద్ధి రేటు పడిపోవడం వల్ల ఆ ఐదేళ్ల సుమారు రూ. 7లక్షల కోట్ల జిఎస్‌డిపి నష్ట పోయాం. అలాగే రాష్ట్రానికి రూ.76,195 కోట్ల రెవెన్యూ నష్టం జరిగింది. వృద్ధి రేటు 11.97 శాతం సాధించాలనేది లక్ష్యం, తలసరి ఆదాయం రూ. 54,60,748గా అంచనా వేశారు.

**గత ప్రభుత్వంలో పడిపోయిన జిఎస్‌డిపి వృద్ధి**

2014 నుంచి 2019 వరకు జిఎస్‌డిపిలో అనూహ్య వృద్ధి రేటు నమోదు చేశాం. 13.49 శాతం వృద్ధితో జిఎస్‌డిపిని 8.74 లక్షల కోట్లకు తీసుకువెళ్లాం. అదే సమయంలో జాతీయ జిడిపి వృద్ధి రేటు కేవలం 10.98 శాతం మాత్రమే ఉండేది. 2019లో అధికార మార్పిడి తర్వాత... ఆ ఐదేళ్ల అసంబద్ధ పాలన వల్ల 10.32 మాత్రమే జిఎస్‌డిపిలో వృద్ధి కనపడింది. 2014-19తో పోలిస్తే వృద్ధి రేటు పడిపోవడం వల్ల ఆ ఐదేళ్ల సుమారు రూ. 7 లక్షల కోట్ల జిఎస్‌డిపి నష్ట పోయాం. అలాగే రాష్ట్రానికి రూ.76,195 కోట్ల రెవెన్యూ నష్టం జరిగింది. 2014-2019 మధ్య తలసరి ఆదాయం వృద్ధి ఆంధ్రప్రదేశ్‌లో 13.21 శాతం ఉంటే... జాతీయ వృద్ధి 9.74 శాతమే ఉండేది. అదే గత పభుత్వ హయాంలో 2019-2024 మధ్య వృద్ధి 9.18 శాతానికి తగ్గింది. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత తలసరి ఆదాయం వృద్ధిలో పెరుగుదల కనిపించింది.

# నేడు పాపిరెడ్డి పల్లికి వైఎస్ జగన్

>> కుంటిమద్దిలో పరిశీలించారు. కుంటిమద్ది గ్రామం నుంచి పాపిరెడ్డిపల్లి 3 కిలోమీటర్ల దూరంలో ఉంది, ఇందులో భాగంగా కుంటిమద్ది నుంచి పాపిరెడ్డిపల్లికి భారీ జన సమూహంతో తరలి వెళ్లాలని వైసిపి నాయకుల ఆలోచన. ఇదే సమయంలో అన్ని ప్రాంతాల నుంచి వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలి రావాలని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఇదే సమయంలో రాప్తాడు నియోజకవర్గం సికెపల్లి మండల కేంద్రంలో హెలీప్యాడ్‌కు వైసిపి నాయకులు అనుమతి కోరారు. అయితే సికెపల్లి నుంచి రామగిరి మండలం దూరంగా ఉండడంతో సికెపల్లి నుంచి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రోడ్డు మార్గాన వస్తే ఆ జన సమూహాన్ని కంట్రోల్ చేయడం కష్టం అనే భావనతో సికెపల్లిలో హెలీప్యాడ్‌కు అనుమతి ఇవ్వలేదని తెలియవచ్చింది. కుంటిమద్ది నుంచి భారీ జన సమూహం మధ్య పాపిరెడ్డిపల్లికి చేరుకోవాలని పిలుపునివ్వడం చర్చనీయాంశంగా మారింది. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రామగిరి మండలానికి వస్తున్న నేపథ్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే పరిటాల సునీత సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవడం గమనించ దగ్గ విషయం. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ.. వైసిపి అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని తాము అడ్డుకుంటామని వైసిపి నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని అది వాస్తవం కాదని, తమ నేత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తమకు ఆ సంస్కృతి నేర్పలేదని స్పష్టం చేశారు. అనుకోకుండా క్షణికావేశంలో జరిగిన హత్య సంఘటనను రాజకీయంగా మల్చుకునేందుకు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఇక్కడికి వస్తుండటం దురదృష్టకరమన్నారు. పాపిరెడ్డిపల్లిలో చనిపోయిన లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించి ఏదైనా సాయం చేసి వెళ్లాలని అంతేకాని రాజకీయం చేయడం మానుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# దక్షిణ బంగాళాఖాతంలో అల్పపీడనం!

>> సాధారణ స్థాయికి మించి నమోదవుతాయని, కనిష్ఠ ఉష్ణోగ్రతలు కూడా పలుచోట్ల సాధారణం కంటే ఎక్కువగా ఉంటాయని ఐఎండి అధిపతి మృత్యుంజయ్ మహాపాత్ర సోమవారం ఆన్‌లైన్‌లో విలేకరుల సమావేశంలో తెలిపారు. రాబోయే మూడు నెలలపాటు అనేక ప్రాంతాల్లో సాధారణం కంటే రెండు నుంచి నాలుగు రోజులు ఎక్కువగా వడగాలులు వీస్తాయన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, రాజస్థాన్, ఉత్తర్‌ప్రదేశ్, హర్యానా, బిహార్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో సాధారణం కంటే ఎక్కువగా వడగాలుల రోజులు కొనసాగే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా ఏప్రిల్‌లో దేశంలో చాలా ప్రాంతాల్లో ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వివరించారు. ఇక మంగళవారం పార్వతీపురం మన్యం జిల్లాలో 10 మండలాలు, విజయనగరంలో 6, శ్రీకాకుళంలో 6, అల్లూరి సీతారామరాజులో 3, తూర్పుగోదావరిలో ఒక మండలంలో వడగాలులు వీచే అవకాశముందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ కూర్మనాథ్ తెలిపారు. సోమవారం నంద్యాల జిల్లా గోస్పాడులో 40.3, కర్నూలు జిల్లా కమ్మరచేడులో 40.2, అనంతపురం జిల్లా నాగసముద్రంలో 40 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

08-04Pg3exHMNWJQE.qxd:08-04Pg3exHMNWJQE.qxd 1/1/02 6:57 AM Page 1



# 11న ఒంటిమిట్టలో సీతారాముల కళ్యాణం

## - శ్రీరామ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు రామ్ నారాయణ రెడ్డి, రాంప్రసాద్ రెడ్డి, సవిత



కోదండరాముని సన్నిధిలో మంత్రులు

**రాజంపేట అర్బన్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** అత్యంత ప్రాచీన విశిష్టత ఉన్న ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయంలో ఏప్రిల్ 11న శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాన్ని ఎలాంటి లోటుపాట్లు లేకుండా అంగరంగ వైభవంగా నిర్వహిస్థామని రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా ఇంచార్జ్ మంత్రి ఎస్. సవిత లు సంయుక్తంగా పేర్కొన్నారు. సోమవారం ఒంటిమిట్ట టిటిడి కళ్యాణ మండపం సమీపంలోని పరిపాలన భవన సమావేశ మందిరంలో... జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకురి, ఎస్పీ అశోక్ కుమార్, టీటీడీ జెఈఓ వీరబ్రహ్మం, టిటిడి విజిలెన్స్ ఎస్పీ విష్ణువర్ధన్ రాజు, జేసీ అదితి సింగ్ డిఆర్వో విశ్వేశ్వర నాయుడులతో కలిసి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు, కళ్యాణోత్సవ ఏర్పాట్లపై జిల్లా అధికారులు, టీటీడీ అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించి దిశా నిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ... శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 11వ తేదీన సీతారాముల కల్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగనుందని, అందుకు సంబంధించి ఇప్పటికే దాదాపు అన్ని పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం లేకుండా జిల్లా అధికారులు, టీటీడీ అధికారులు సంయుక్తంగా, సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని మంత్రులు కోరారు. 121 గ్యాలరీలలోకి వచ్చే దాదాపు 80 వేల మంది భక్తులకు సంతృప్తికరంగా 47,770 ప్యాకెట్ల అన్న ప్రసాదాలు అందజేసేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజా భద్రత కోసం సుమారు 150 కి పైగా సిసి కెమెరాల నిఘా, డ్రోన్ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే కడప, రాజంపేట వైపు నుంచే ఆర్టీసీ బస్సులకు పార్కింగ్, అలాగే ఇతర జిల్లాల నుంచి ఎన్ని బస్సులు వస్తున్నాయో తెలుసుకుని పక్కాగా ప్లాన్ రూపొందించుకుని పార్కింగ్ ఏర్పాట్లు చేసుకోవడం జరిగిందన్నారు. ఒకవేళ పార్కింగ్ దూరంగా ఉంటే అక్కడి నుంచి కళ్యాణవేదిక వద్దకు భక్తులను తీసుకువచ్చేందుకు ఉచిత బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వాహనాల పార్కింగ్ వద్ద టోయింగ్ వాహనాలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. మంత్రి సవిత మాట్లాడుతూ... ముఖ్యంగా కళ్యాణోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులతో పాటు ప్రముఖులు, అత్యంత ప్రముఖులు రావచ్చనే అంచనాతో అన్ని రకాల ఏర్పాట్లకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఆ మేరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జిల్లా యంత్రాంగం, టీటీడీ, పోలీస్ అధికారులు సంయుక్తంగా, నిర్దిష్ట ప్రణాళికలతో విధులను నిర్వర్తించామన్నారు. రాములవారి కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు కళ్యాణవేదిక ముందు గ్యాలరీలను క్రమబద్ధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎక్కడా కూడా జనం తొక్కిసలాట జరుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రసాదం కౌంటర్ల వద్ద ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రతిఒక్కరికీ తాగునీరు, అన్న ప్రసాదం కొరత లేకుండా అందేలా చర్యలు చేపట్టామన్నారు. కళ్యాణోత్సవానికి హాజరయ్యే భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా, ఒక మధుర స్మృతిగా భక్తులు గుర్తుంచుకునేలా కల్యాణ వేదిక ప్రాంగణాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. టీటీడీ జెఈవో వీరబ్రహ్మం మాట్లాడుతూ టిటిడిలోని అన్ని విభాగాలు, జిల్లా యంత్రాంగం, పోలీసులు సమిష్టి కృషి చేసి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని అధికారులను కోరారు.

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి గ్యాలరీ వద్ద శ్రీవారి సేవకులను నియమిస్తామన్నారు. ఎక్కడా, ఎలాంటి చిన్న పొరపాటుకు కూడా అవకాశం లేకుండా.. ఈ ఏడాది కోదండరామస్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు టిటిడి తరపున సంపూర్ణ సహకారాలు అందిస్తామన్నారు. అంతకు మునుపు రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణ రెడ్డి,

జిల్లా ఇంచార్జి మంత్రి సవితా, రాష్ట్ర రవాణా శాఖామంత్రులు, జిల్లా కలెక్టర్, ఎస్పీలు.. ఒంటిమిట్ట కోదండరామస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అధికారులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి.. ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం సమీపంలోని శ్రీకోదండరామ స్వామి కల్యాణ వేదికను వారు పరిశీలించారు.

# తిరుమల సమాచారం

## వేడుకగా శ్రీరామపట్టాభిషేకం

**తిరుమల,ఏప్రిల్ 7 ప్రభాతవార్తప్రతినిధి:** త్రేతాయుగంలో సాక్షాత్తు శ్రీరామచంద్రమూర్తి కలియుగంలో శ్రీవేంకటేశ్వరస్వామిగా అవతరించడంతో తిరుమల ఆలయంలో సోమవారం రాత్రి వేడుకగా శ్రీరామపట్టాభిషేక మహోత్సవం నిర్వహించారు. సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత ఆలయ అర్చకులు శ్రీసీతాలక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్సవర్లను ఆనంద నిలయంలోని బంగారువాకిలిచెంత కొలువు దీర్చారు. రాత్రి 8గంటల నుంచి 9గంటల వరకు బంగారువాకిలిలో ఆలయ అర్చకులు శ్రీరామపట్టాభిషేక ఆస్థాన మహోత్సవం శాస్త్రోక్తంగా జరిపించారు. ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమాల్లో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, పారుపత్తేదార్ హిమత్‌గిరి, అర్చకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రుల పట్ల ప్రజల్లో బలపడిన సానుకూలత

## తాజా సర్వేలో వెల్లడి : సిఎం చంద్రబాబు



సమీక్షలో సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఏప్రిల్7,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలుగత మూడు నెలల్లో ప్రభుత్వాసుపత్రుల పట్ల పలు అంశాల్లో ప్రజల్లో సానుకూలత మరింతగా బలపడినట్లు తాజా ఐ.వి.ఆర్.యస్ సర్వే వెల్లడించిందని.ఏపీ సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఈ ఏడాది జనవరి 27,ఫిబ్రవరి 7, మార్చి5, తాజాగా ఏప్రిల్ 7న ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ప్రభుత్వాసుపత్రుల పట్ల ప్రజాభిప్రాయంపై ఐ.వి.ఆర్.యస్ సర్వేఫలితాలను ఆర్టీజీఎస్, పర్సెప్షన్ పై సీఎం చంద్రబాబు సోమవారం సమీక్షించారు. డి.యమ్.ఇ పర్యవేక్షణలో ఉన్న 32, డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ పరిధిలో ఉన్న 242 ప్రభుత్వాసుపత్రులకు సంబంధించి జనవరి నుంచి ఐ.వి.ఆర్.యస్ ద్వారా నాలుగు సార్లు ప్రజాభిప్రాయసేకరణ జరిగింది. డి.యమ్.ఇ ఆసుపత్రిలలో జనవరి సర్వేలో 66 శాతం ప్రజలు డాక్టర్, సిబ్బంది అందుబాటులో ఉన్నారని తెలపగా తాజా సర్వే నాటికి ఈ విషయంలో ప్రజాభిప్రాయం 12.33 శాతం అదనంగా బలపడి సానుకూలత 74.14 శాతానికి పెరిగింది. డాక్టర్ వ్రాసిన మందులు ఇచ్చే అంశంపై సానుకూలత 57 శాతం నుండి 18.65 శాతం పెరిగి తాజాగా 67.63 శాతంగా నమోదు అయింది. జనవరి సర్వేలో ఆసుపత్రులలో అవినీతి ఉందన్న ప్రజలు 63 శాతం నుండి 34 శాతానికి పైగా తగ్గగా తాజా సర్వేలో 41.17 శాతం మాత్రమే అవినీతిని గమనించామని వెల్లడించారు. సెకండరీ ఆసుపత్రులకు సంబంధించి కూడా పై విషయాల్లో సానుకూలత పెరిగింది. డాక్టర్, సిబ్బంది అందుబాటుపై జనవరి సర్వేలో 58 శాతం మాత్రమేసానుకూలంగా స్పందించగా తాజా సర్వే నాటికి అది 27 శాతం పెరిగి 74 శాతం ప్రజలు సానుకూలంగా స్పందించారు. అవినీతిని గమనించమన్నవారి సంఖ్య 61 శాతంనుండి 41 శాతానికి పడిపోయింది. డాక్టర్ వ్రాసిన మందులు ఇస్తున్నరన్నా వారి సంఖ్య 59 శాతం నుండి తాజాగా 79 శాతానికి పెరిగింది. అయితే డి.యమ్.ఇ మరియు సెకండరీ ఆసుపత్రులలో పారిశుధ్యంపై ప్రజలు పెదవి విరిచారు. డి.యమ్.ఇ ఆసుపత్రులలో పరిశుభ్రత బాగానే ఉందన్నవారు జనవరి సర్వేలో 60 శాతం ఉండగా తాజాగా అది 49 శాతానికి పడిపోయింది. సెకండరీ ఆసుపత్రులకు సంబంధించి ఇది 67 శాతం నుండి 50 శాతానికి పడిపోయింది.



# మద్యం కొనుగోళ్ల కేసులో వైఎస్సార్సీ ఎంపి మిథున్‌రెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట

**విజయవాడ,ఏప్రిల్7,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కొనుగోళ్ల కేసులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపి మిథున్‌రెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. మద్యం కొనుగోళ్ల వ్యవహారంలో ఆంధ్రప్రదేశ్ సిఐడి ఎంపి మిథున్‌రెడ్డిపై కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం ఇటీవల మిథున్‌రెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు.. తదుపరి విచారణ వరకు మిథున్‌రెడ్డిని అరెస్టు చేయవద్దని ఎపి పోలీసులకు ఆదేశాలిచ్చింది. ఇక మిథున్‌రెడ్డికి మధ్యంతర రక్షణ కల్పిస్తూ సుప్రీంకోర్టు ఉత్తర్వులిచ్చింది. కోర్టులో మిథున్‌రెడ్డివైపు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వి వాదనలు వినిపించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బేబీ పార్దివాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌ల ధర్మాసనం విచారణ చేపట్టింది. గతంలో మిథున్‌రెడ్డి ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ విచారణ సమయంలో.. సిఐడి తరపు న్యాయవాది ఈ కేసు దర్యాప్తు తొలి దశలోనే ఉందని.. దీంతో మిథున్‌రెడ్డినే నిందితుడిగా పేర్కొనలేమని కోర్టుకు తెలిపారు. దీంతో హైకోర్టు అతని బెయిల్‌ను రద్దు చేసింది.

# గిరిజన ప్రాంత అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## రూ. 1005 కోట్లతో 1069 కిలోమీటర్లు రోడ్డు నిర్మాణం - పర్యాటక పరంగా యువత ఉపాది పొందాలి: డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్

**డుంబ్రిగుడ,రూరల్, ఏప్రిల్ 07ప్రభాత వార్త :** ఏజెన్సీ ప్రాంతంలో కూటమి ప్రభుత్వానికి ఓట్లు పడకపోయినా గిరిజన ప్రాంత అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి చిత్తశుద్ధితో పనిచేస్తుందని పవన్ కళ్యాణ్ చెప్పారు. మండలంలో ఆయన సోమవారం పర్యటించారు. ముందుగా పెదపాడు పీవీటి జి గ్రామంలో సందర్శించారు. ఆ గ్రామస్తులు ఆయనకు దింసా నృత్యం ప్రదర్శిస్తూ ఘనంగా స్వాగతం పలికారు. ఆ గ్రామంలోని గర్భిణీలు బాలింతలకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. ఆ గ్రామస్తులతో ముఖాముఖి ద్వారా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల భవనం ,అంగన్వాడి భవనం, డ్రైనేజీ, తాగునీరు, వంతెన, సామాజిక భవనం, రచ్చబండ తోపాటు పని సమస్యలను విన్నవించగా సమస్యలను పరిష్కరిస్తానని హామీని ఇచ్చారు. ఆ గ్రామస్తులు పండించిన చిరుధాన్యాల తో పాటు ఉత్పత్తులను స్టాల్స్ గా ఏర్పాటు చేసి డిప్యూటీ సీఎంకు వివరించారు. అనంతరం అక్కడినుంచి మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో సందర్శించి అడవి తల్లి బాట కార్యక్రమం ద్వారా పీఎం జన్మన్ పి ఎం జి ఎస్ వై ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పి ఆర్ ఆర్ టిఎస్పి పథకాల ద్వారా రూ 1005 కోట్లతో 1069 కిలోమీటర్లు మారుమూల గ్రామాల్లో రోడ్లు నిర్మాణం కు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ గిరిజన మారుమూల గ్రామంలో రోడ్లు లేక ఆదివాసి గిరిజనులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, అనారోగ్యాలకు గురైన గర్భిణీలు ప్రసవాలు చేయించుకోవాలన్నా డోలిమోతలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని దీన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కష్టాలను తీర్చడానికి మారుమూల గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పచ్చటి అడవి తల్లికి నమ్ముకుంటే బువ్వ పెడతాదని గిరిజన ప్రాంత అభివృద్ధికి "అడవి తల్లి బాట"పేరుతో శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. గిరిజనుల జీవనశైలి మారాలి అంటే రోడ్డు లేని గ్రామాల్లో రోడ్డు సౌకర్యం కచ్చితంగా కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. గత వైసిపి ఐదేళ్ల పాలనలో కేవలం రూ 99 కోట్లు మాత్రమే రోడ్లకు ఖర్చు పెట్టారని విమర్శించారు. మన్యం ప్రాంతంలో కూటమి ప్రభుత్వానికి ఓట్లు పడకపోయినా పార్టీలకు సంబంధం లేకుండా రోడ్డు నిర్మించడంతోపాటు పలు అభివృద్ధి పనులు చేస్తున్నామని చెప్పారు. ఏజెన్సీ మన్యం వ్యాప్తంగా సుమారు 1170 గ్రామాలకు ప్రస్తుతం రోడ్లు లేవని దశలవారీగా ఆ గ్రామాలన్నింటికీ రోడ్లు నిర్మిస్తామన్నారు. గిరిజనుల నమ్మకాన్ని కొమ్ముచేయమని, మీకు గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని చెప్పారు.

అరుకు ప్రాంతంలో టూరిజం బాగా అభివృద్ధి చెందాలి గిరి యువత కూడా టూరిజం పరంగా పెట్టుబడులు పెట్టి ఉపాధి పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలని యువతకు సూచించారు. యువత గంజాయి వ్యసనాలకు బానిసలై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, గంజాయిని సామాజిక ఆర్థిక సమస్యగా చూస్తామన్నారు. ఈ జోలికి యువత వెళ్లకుండా ఉండేందుకుగాను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వికాస్ కార్యక్రమం పేరిట అవగాహన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా లక్ష ఎకరాల్లో కాఫీ పంట సాగు చేయడానికి కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తానని చెప్పారు. కాఫీ పంట సాగుతో కూడా నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తుందన్నారు.

# వేసవి సాగుకు ప్రత్యామ్నాయ పంటలకు ప్రోత్సావాం :ఢిల్లీ రావు

**విజయవాడ,ఏప్రిల్ 7,ప్రభాత వార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వారి ఆదేశాల మేరకు కొన్ని ప్రాంతాలలో రబీ తరుణంలో వేసవి పంటల సాగుకు ప్రత్యామ్నయ పంటలను ప్రోత్సాహిస్తామని వ్యవసాయశాఖ సంచాలకులు డిల్లీ రావు తెలిపారు. వేసవిసాగు ద్వారా నేలలోని తేమ ,పోషకాలను పూర్తి స్థాయిలో వినియోగంపై రైతులకు అవగాహనకల్పించాలన్నారు. వేసవి అపరాల సాగులో మినుము, పెసర , పిల్లిపెసర లో వాటి వేర్ల ద్వారా ,రాలిపోయిన ఆకులు నేలలో కుళ్ళటం ద్వారా మరింత సేంద్రీయ పదార్థం నేలకు అందే అవకాశం ఉందన్నారు. వేసవి పంట సాగుకు అనువైన స్వల్పకాలిక అపరాలు గా మినుము ,పెసర ; పచ్చిరొట్ట పైర్లుగా జనుము పిల్లిపెసర; గడ్డి కోసం నేపియర్ గడ్డి ,కాకి జొన్న మరియు నూనె గింజలలో నువ్వులు అనుకూలమైనవి , అంతే కాకుండా నేలబారు పంటలుగా నేలలను కప్పివుంచి ,సూర్యరశ్మి ,ఎండ ప్రత్యక్షముగా నేలలకు తగలకుండా ,నేలలోని తేమ ఆవిరి అవ్వకుండా భూములను రక్షిస్తుంటాయని తెలిపారు ఆదునీకరించిన కొత్త వెర్షన్ 4 ఈ పంట అప్లికేషన్ ద్వారా ఈ నెల 3 వ తారీకు నుండి అమలులోఉన్న వేసవి పంటల ఈ పంట నమోదులో కొత్తగా ప్రకృతి వ్యవసాయం లోని పి యం డి యస్ శీలీదీళీ తొలకరి ఋతుపవనాలకు ముందే విత్తే పంటలను కూడా చేర్చడం జరిగిందని తెలిపారు . వ్యవసాయ మరియు రెవెన్యూ జాయింట్ యాజమాయిషీ లో నమోదవుతున్న ఈ పంట కు మార్గదర్శకాలు గత రబీ సీజన్ కు సంబంధించిన వాటిని అనుసరించ వలసినదిగా తెలిపారు . మార్చి నెల నుండి ఏప్రిల్ మొదటి వారంలో విత్తుకుని ,

ఈ వేసవిలోనే పంట కాలం ముగించుకునే పంటలను మాత్రమే ఈ విధానములో నమోదు చేయాలని, మరియు ఈ నెలాఖరుకు నమోదు ప్రక్రియ ముగించాలని ఆదేశించారు .వేసవి పంట సాగు లో ఈ పంట నమోదు ద్వారా వాటి సాగు విస్తీర్ణం ,దిగుబడి అంచనాలు పంటల సాగు విధానములో వరుస పంటల సరళి పై అధ్యయనానికి ,గణాంకముల సేకరణకు దోహద పడుతుందని తెలిపారు.

# ఆక్వారంగం తీవ్ర సంక్షోభంలో ఉంటే నిద్రపోతున్నారా?: మాజీ సిఎం జగన్



**విజయవాడ,ఏప్రిల్7,ప్రభాతవార్తప్రతినిధి:** ఆక్వారంగం తీవ్ర సంక్షోభంలో ఉంటే నిద్రపోతున్నారా? అమెరికా టారిఫ్‌ల దెబ్బ ఒకటైతే, ఆపేరు చెప్పి మీ పార్టీకి చెందిన వ్యాపారులంతా సిండికేట్ అయి రైతులను దోచుకుతింటుంటే ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారు? అని వైకాంగ్రెస్‌పార్టీనేత, మాజీసీఎం వైఎస్ జగన్ ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని ప్రశ్నించారు. ఎక్స్ వేదికగా ఆయన ఏపీ సీఎం చంద్రబాబుపై పలు ఆరోపణలు చేసారు. రోజు రోజుకూ ధరలు పతనం అవుతున్నా ప్రభుత్వం ఎందుకు జోక్యం చేసుకోవడం లేదు? ప్రభుత్వ స్థాయిలో ఒక రివ్యూ చేసి, గట్టి చర్యలు ఎందుకు తీసుకోవడంలేదు? రైతులంతా గగ్గోలు పెడితే, మీడియా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిలదీస్తే కేంద్రానికి ఒక లేఖ రాసి చేతులు దులుపుకోవడం ఎంతవరకు సమంజసం? ఇక ప్రభుత్వం ఉండీ ఏం లాభం? 100 కౌంట్ రొయ్యల ధర అకస్మాత్తుగా రూ.280 నుంచి దాదాపు రూ.200కి పడిపోయింది. ఈ ధరలు ఇంకా తగ్గుతున్నా, క్రాప్ హాలిడే తప్ప వేరే మార్గం లేదని రైతులు కన్నీళ్లు పెడుతున్నా ఈ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు? 2. చంద్రబాబుగారూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది మొదలు ధాన్యం, పత్తి, పొగాకు, మిర్చి, కంది, పెసలు, మినుము, అరటి, టమోటా ఇలా ప్రతి పంటకూ గిట్టుబాటు ధర లేకుండా పోయింది. దళారులు రైతుల కష్టాన్ని దోచుకుతింటున్నా ప్రభుత్వం పట్టిం చు కోవడం లేదు. సమస్య లను ప్రస్తావిస్తే మీ ప్రభుత్వం ఎదురుదాడి చేసి తప్పించు కుం టోంది తప్ప ఎక్కడా బాధ్యత తీసుకోవడంలేదు. ఇప్పుడు ఆక్వా విషయంలోనూ అంతే. 3. ఎగుమతుల్లోనూ, అలాగే విదేశీ మారకద్రవ్యాన్ని ఆర్జించడంలోనూ రాష్ట్ర ఆక్వారంగం దేశంలోనే నంబర్ వన్. అలాంటి రంగాన్ని మరింతగా ఆదుకోవడానికి ఆక్వా కల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీని మా హయాంలో ఏర్పాటు చేశాం. ఆక్వా సీడ్, ఫీడ్ ధరలను నియంత్రించడంతోపాటు నాణ్యత పాటించేలా ప్రత్యేక చట్టాలు తీసుకువచ్చాం. సిండికేట్‌గా మారి దోపిడీచేసే విధానాలకు చెక్ పెడుతూ రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా రొయ్యలకు ధరలు నిర్ణయించాం. కోవిడ్ సమయంలో దాదాపు ఐదేళ్ల క్రితం 100 కౌంట్‌కు, ఆ రోజుల్లో కనీస ధరగా రూ.210లు నిర్ణయించి రైతులకు బాసటగా నిలిచాం. మూడుసార్లు ఫీడ్ ధరలు తగ్గించాం. ఇప్పుడు ఫిష్ ఆయిల్, సోయాబీన్ సహా ముడిసరుకుల దిగుమతులపై సుంకం దాదాపు 15 నుంచి 5 తగ్గినా ఈ కూటమి ప్రభుత్వంలో ఫీడ్ ధరలు ఒక్కపైసా కూడా తగ్గలేదు. మేం ఏర్పాటు చేసిన నియంత్రణ బోర్డు అందుబాటులో ఉన్నాసరే రేట్లు తగ్గడంలేదు. 4. గతంలో చంద్రబాబు హయాంలో ఆక్వాజోన్ పరిధిలో కేవలం 80 90వేల ఎకరాలు ఉంటే, మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ జోన్ పరిధిలోకి 4.22 లక్షల ఎకరాలు తీసుకువచ్చాం. ఆక్వా రంగంలో మొత్తం 64వేల విద్యుత్ కనెక్షన్లు ఉంటే అందులో జోన్ పరిధిలో ఉన్న 54వేల కనెక్షన్లకు రూ.1.50కే యూనిట్ కరెంటు అందించాం.

# రాష్ట్రంలో ఆరోగ్యశ్రీని చంద్రబాబు ప్రభుత్వం నిర్వీర్యం చేసింది

## - ఎపిసిసి చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి

**విజయవాడ,ఏప్రిల్7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఆరోగ్యశ్రీని చంద్రబాబు ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ఆరోపణ చేసారు సోమవారం నుంచి ఆరోగ్యశ్రీపరిధిలోని కొన్ని నెట్వర్క్ ఆస్పత్రుల్లో వైద్య సేవలు నిలిచిపోవడంపై ఆమె స్పందించారు. ఆరోగ్యశ్రీ సేవలకు సంబంధించి కూటమి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఆరోగ్య శ్రీ బకాయిలు విడుదల చేయకుండా వైద్య సేవలు ఆపేదాకా చూశారని ఫైర్ అయ్యారు. పేదోడికి వైద్యం అందని ద్రాక్ష అయ్యిందని, ఆరోగ్య శ్రీ అనారోగ్య శ్రీగా మారిందంటూ విమర్శలు గుప్పించారు. పేరుకు రైజింగ్ స్టేట్.. కానీ వైద్య సేవలకు దిక్కులేదంటూ వ్యాఖ్యలు చేశారు. పేదోడి ఆరోగ్యానికి రాష్ట్రంలో భరోసా లేదన్నారు. ప్రజారోగ్యంపై కూటమి ప్రభుత్వానిది అంతులేని నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. ఆరోగ్య శ్రీ సేవల కింద రూ.3500 కోట్లు పెండింగ్ పెట్టడం నిజంగా సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 9 నెలలుగా పూర్తి స్థాయిలో బకాయిలు విడుదల చేయకుండా వైద్య సేవలు ఆపేదాక చూడటం అంటే ఆరోగ్యశ్రీపై సర్కారుకున్న చిత్తశుద్ధి ఏంటో అర్థమౌతోందన్నారు.

# రాష్ట్రంలో ఈదురు గాలులతో వర్షాలు

**విజయవాడ,ఏప్రిల్7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సోమవారం పలు జిల్లాలో సోమవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసాయి. దీంతో వేసవి కాలం దెబ్బకు ఎండలు మండిపోతున్నాయి. అటువంటి పరిస్థితుల్లో భారీగాలులతో .మెరపులతో కురిసిన వాన ప్రజలకు కొంత ఉపశమనంగా ఉన్నా, గాలులకు చెట్లు కొమ్మలు విరిగిపడటం. రేకులు ఎగిరిపడటంతో ప్రజలు ఇబ్బందిపడ్డారు. వేసవి తీవ్రతను అధికంగా చవిచూస్తున్న ఉమ్మడి కృష్ణాజిల్లాలోని పలు ప్రాంతాల్లో సోమవారం ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. రెడ్డిగూడెం, మైలవరం, తిరువూరు, ఇబ్రహీంపట్నం మండలాల్లో ఈదురు గాలులు వీచాయి. వీటికి తోడు భారీ వర్షం కురిసింది. దీంతో ఆ యా ప్రాంతాల్లోని మామిడి తోటల్లోని కాయలు నెల రాలిపోయాయి. దీంతో మామిడి పంటకు అపార నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో మామిడి రైతులతోపాటు వ్యాపారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈదురుగాలుల ధాటికి పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మరోవైపు ఇబ్రహీంపట్నం, కొండపల్లి ప్రాంతాల్లో సైతం ఈదురు గాలులు వీచడంతో.. థర్మల్ కేంద్రంలో బూడిద ఆ యా ప్రాంతాల్లో ఎగిసిపడింది. దీంతో ఆ పరిసర ప్రాంతాలన్నీ ఈ బూడిదతో నిండి పోయాయి. రాబోయే మూడు గంటల్లో ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో పలు చోట్ల పిడుగులతో కూడిన మోస్తరు వర్షం పడే అవకాశముందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ సోమవారం వెల్లడించారు. పిడుగులు పడే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో చెట్లు కింద నిలబడ వద్దని ప్రజలకు ఆయన సూచించారు. అలాగే అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఆయన స్పష్టం చేశారు. గుంటూరు. ఏలూరు. ఒంగోలు, బాపట్లలపై ఈదురు గాలుల ప్రభావంతో చెట్లు విరిగిపడ్డాయి.

# రోడ్డు ప్రమాదంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మృతిపై ముఖ్యమంత్రి సంతాపం

**విజయవాడ, ఏప్రిల్ 7,ప్రభాతవార్తప్రతినిధి:** రోడ్డు ప్రమాదంలో అన్నమయ్య జిల్లా హంద్రీనీవా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుగాలి రమ మృతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంతాపం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో భాగంగా పీలేరు నుంచి రాయచోటి కలెక్టర్ గ్రీవెన్స్ సెల్‌కు హాజరయ్యేందుకు వెళ్తుండగా సంబేపల్లె మండలం యర్రగుంట్ల దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో రమ తీవ్రంగా గాయపడ్డారు. రాయచోటి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. రమ మృతి దురదృష్టకరమని కుటుంబసభ్యులకు ముఖ్యమంత్రి సానుభూతి తెలిపి, ధైర్యంగా ఉండాలన్నారు. ప్రమాదంలో గాయపడిన మరో నలుగురికి అత్యవసర వైద్య చికిత్సలు అందించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

# తెలుగు రాష్ట్రాల రైల్వే జోన్‌కు రూ.20వేల కోట్ల రెవెన్యూ



**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 4,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే జోన్ 2024-25ఆర్థిక సంవత్సరంలో అత్యుత్తమ పనితీరును కనబరిచి రూ.20.452కోట్ల స్థూల ఆదాయాన్ని అర్జించి రికార్డు నమోదు చేసింది. 2023-24లో నమోదైన మునుపటి రికార్డులను సైతం అధిగమించింది. మొట్టమొదటిసారిగా సరుకు రవాణాలో 144.10మిలియన్ టన్నుల సరుకు లోడింగ్‌ను చేయడం ద్వారా రూ.13,825కోట్ల రెవెన్యూను నమోదు చేసింది. ఇది 2023-24ఆర్థిక సంవత్సరం కంటే రెండో శాతం అధికం. కొత్త రైలు సర్వీసులను ప్రవేశపెట్టడంతో పాటు, ప్రత్యేక రైలు సర్వీసులను నడపడం, ప్రయాణికుల డిమాండ్ మేరకు అదనంతా 10వేల రైలు బోగీలను ఏర్పాటు చేయడం ద్వారా 263.2మిలియన్ల ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చడం ద్వారా పాసింజర్ రెవెన్యూను రూ.5,710కోట్లను అర్జించింది. రైళ్ల నిర్వహణ నిష్పత్తిని 86.70శాతాన్ని పెంపొందించడంతో పాటు 2024-25లో సరుకు రవాణాలో ప్రధానంగా బొగ్గు 70.147మిలియన్ టన్నులు రవాణా చేయగా, సిమెంటు(క్లింకర్‌తో పాటు) 37.604 మిలియన్ టన్నులు వీటితో పాటు ఎరువులు, ఆహార ధాన్యాలు, ఉక్కు కర్మాగారాలకు ముడి పదార్థాలు, ఇనుప ఖనిజం 5.892 మిలియన్ టన్నులు, కంటైనర్లు 2.547మిలియన్ టన్నులు, పెట్రోలియం ఉత్పత్తులు 1.23మిలియన్ టన్నులు, ఇతర వస్తువులు 7.638మిలియన్ టన్నులు రవాణా చేసింది. ఇతర కోచింగ్ ఎర్నింగ్స్ అయిన పార్సిల్, టిక్కెట్ చెకింగ్‌ల రెవెన్యూ 513.6కోట్లు, పార్కింగ్, క్యాటరింగ్, వివిధ వాణిజ్య ప్రకటనలు ద్వారా మరో రూ.402కోట్ల ఆదాయాన్ని అర్జించింది.

వార్త

మీరు చేయబోయే పని ఆధారంగా పేరు ప్రఖ్యాతులు పొందలేరు. చేసిన పని ద్వారా మాత్రమే.

-హెన్రీఫోర్డ్

# పారదర్శకత అంటే ఇదే!


ప్రస్తుత దేశ కాలమాన పరిస్థితులు రీత్యా ఎంతటి వారికైనా కూడా తమ ఆస్తులు బహిరంగపరచడం తప్పదనిపిస్తుంది. ఎందుకంటే పొద్దుటే గుమ్మం ముందు వాలే పాల పాకెట్ల నుంచి తపాలా ఆఫీసు నుంచి వచ్చే ప్రతి పాకెట్టూ సందేహ స్పందమే! ఈ నేపథ్యంలోనే ఒకటి రెండు ఉదంతాలు న్యాయవ్యవస్థను కలచి వేసినా అవి చివరాఖరికి క్లీన్‌చిట్‌లతో బయట పడుతుండటం తెలిసిందే. అప్పుడెప్పుడో 17ఏళ్ల నాడు ఒక న్యాయమూర్తి పై వచ్చిన అభియోగంపై సుదీర్ఘకాల విచారణానంతరం క్లీన్ చిట్ వచ్చింది. కానీ అప్పట్లోనే ఎక్కడో ఏదో జరగకూడనిది జరిగిపోయిందనే అపవాదుతో, ఎన్నో అనుమానాలు రేకెత్తాయి. తాజాగా సుప్రీం జడ్జీలు తమ ఆస్తుల వివరాలు వెల్లడి చేసేందుకు సిద్ధమయ్యారనే చెప్పాలి. ఎన్నికలలో పోటీ చేసే రాజకీయ నాయకులు తాము పోటీ చేయగలమనుకున్న ప్రతీ ఎన్నికలలోనూ ఆస్తికి సంబంధించిన వివరాలతో అఫిడవిట్‌ను సమర్పించాల్సి ఉంటుంది. అందులో పూర్తిగా లేకపోయినా, కొన్నిఆస్తులు తప్పించినా ప్రత్యర్థుల రాజకీయ కేళిలో చిక్కుకుంటారు. తాజా స్వరూపంలో బినామీ పేర్ల మీద ఉన్నాయనుకున్న, ఉన్న ఆస్తులు ప్రకటించకపోయినా పీక పట్టుకుంటుంది. రాను రాను జ్యుడిషియరీలో పనిచేస్తున్న వారు కూడా కళంకితు లౌతున్నారన్న ఆరోపణల మధ్య న్యాయవ్యవస్థ మొత్తం నవ్వుల పాలవుతోంది. నిన్న గాక మొన్న న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో నోట్ల కట్టల వివాదం మళ్లీ యావత్తు సమాజాన్నీ ఆకట్టుకుంది. ఔరా! విస్మయం కలిగించిన సంఘటన. అయిందేదో అయిందిలే అని సరిపెట్టుకునే విషయం కాదు. అవినీతి మరక అంటని వ్యవస్థగా మనగలిగినప్పుడే సామాన్యుడికి సైతం న్యాయం అందుతుంది. ఇది అసలు సిసలైన న్యాయ సూత్రం. న్యాయవ్యవస్థ ఈ సిద్ధాంతం పరిధిలోనే పని చేయాలి. ఇలాంటి అతి పవిత్రమైన న్యాయ సూత్రాలతో నడపాల్సిన వ్యవస్థకి మరకలంటితే అంతకన్నా ఆత్మహత్యా సదృశ్యమైన సంఘటన మరొకటి ఉండదు. న్యాయవ్యవస్థలోని లోపాలు, పాపాలు, అవినీతిలో కూరుకుపోయిన న్యాయమూర్తుల వ్యవహారాలు అతి స్వల్పమే అయినా, అవి మళ్లీ జనం స్మృతిపథంలో మెదులుతున్నాయి. ఈ నేపథ్యంలో మరి కాస్తో కూస్తో నిజాయితీయే శ్రీరామ రక్షగా భావించేవారు కూడా భుజాలు తడుముకోవాల్సి వస్తోంది. అదివారి తప్పుకాదు. సమాజ సహజ లక్షణం అంతే. కడివెడు పాలల్లో చిన్న ఉప్పు కళిక పడితే ఏమోతుందో. అదే అన్ని వ్యవస్థలకు అంటుకుంటుందని నమ్మేసే జనం ఉన్నారు. బహిరంగంగా చెప్పలేరు. తమ కేసులో తాము అనుకున్న న్యాయం సిద్ధించకపోయేసరికి ముందుగా సందేహించేది వ్యవస్థనే. కానీ దేశవ్యాప్తంగా న్యాయం కోసం కోర్టుకెక్కిన ప్రతి కక్షిదారునికీ తాను అనుకున్న తీర్పు పొందలేనప్పుడు, అప్పటికే వాయిదాలతో విసుగెత్తిన అతగాడికి ముందుగా ఆగ్రహంతో నోటంట వచ్చే తొందరమాట జడ్జి గారిని మేనేజ్ చేసి ఉంటారు అని. ఆ తర్వాత ఆగ్రహం తగ్గే వరకు గతంలో వినవచ్చిన వివిధ ప్రాంతాల జడ్జిల వ్యవహారాలను తవ్వి బయటకి తీస్తుంటారు. ఇప్పుడూ అదేజరిగింది. జడ్జి యశ్వంత వర్మ వ్యవహారంలో అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ ఏకంగా నిరసన వ్రతమే చేపట్టింది. జడ్జి ఇంట్లో కోట్లాది రూపాయలు కరెన్సీ నోట్ల కట్టలు దగ్ధమై బయటపడిన విషయాన్ని ఎవరు మాత్రం ఊరుకుంటారు. చిలువలకు పలువలు చేర్చి చర్చించుకుంటారు. జడ్జి వర్మ వ్యవహారం బయటకు రాగానే కొలీజియం కలుగ చేసుకొని ఆఘమేఘాల మీద ఆ జడ్జిని అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసింది. దాంతో అలహాబాద్ హైకోర్టు చెత్త బుట్ట ఏమీకాదని, తమ దగ్గరికి జడ్జి వర్మను పంపవద్దని, బదిలీ రద్దు చేయాలని అలహాబాద్ బార్ అసోసియేషన్ ఏకంగా సుప్రీంకోర్టుకే అల్టిమేటం ఇచ్చింది. అయినా యశ్వంత్ వర్మ అలహాబాద్ న్యాయమూర్తిగా చేరిపోయారు. ఇవన్నీ క్రోడీకరించుకొని అత్యున్నత ధర్మాసనం న్యాయవ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లిపోకుండా చూసే పనిలో పడింది. ముందుగా తమ చేతిలో ఉన్న విషయాన్నీ పరిగణనలోకి తీసుకున్నట్లుంది. సుప్రీంకోర్టు జడ్జీలు తమ ఆస్తులను బహిర్గతం చేయాలని సర్వోన్నత న్యాయ స్థానం నిర్ణయించింది. ఈ మేరకు ఇటీవల జరిగిన ఫుల్‌కోర్టు సమావేశంలో ఈ ప్రతిపాదనకు న్యాయమూర్తులంతా ఏకగ్రీవంగా అంగీకరించారు. ఏప్రిల్ 3 వ తేదీన సుప్రీం కోర్టు న్యాయమూర్తులంతా సమావేశమై తమ ఆస్తులకు సంబంధించిన వివరాలను కోర్టు వెబ్ సైట్‌లో అప్లోడ్ చేసేందుకు సుముఖత వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఇది ఒక ముందడుగుగానే భావించాలి. ఎప్పటికప్పుడు న్యాయవ్యవస్థ పారదర్శకతను జనానికి చెప్పుకుంటూనే ఉండాలి. అప్పుడే ప్రజల్లో న్యాయవ్యవస్థ గురించి గౌరవ భావం పెరుగుతుంది. ఇప్పటికే ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా సహా 30 మంది జడ్జీలు తమ ఆస్తులకు సంబంధించి డిక్లరేషన్లను సమర్పించారు. వీటిని త్వరలోనే సుప్రీంకోర్టు వెబ్‌సైట్లో పొందుపర్చనున్నారు. అయితే ఇదంతా స్వచ్ఛందంగా జరుగుతున్న ప్రక్రియే. ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం సుప్రీం కోర్టు జడ్జీలు ప్రమాణ స్వీకారం చేయగానే తమ ఆస్తుల వివరాలను ప్రధాన న్యాయమూర్తికి సమర్పించాలి. అయితే వాటిని బహిర్గతం చేయాలన్న తప్పనిసరి నిబంధనేదీ లేదు. తాజా నిర్ణయంతో త్వరలోనే సుప్రీం న్యాయమూర్తుల ఆస్తుల వివరాలు బహిర్గతం కానుండడం స్వాగతించదగిన పరిణామం.

క్రమశిక్షణ నుంచే జీవితం తన విలువను పొందుతుంది. కాబట్టి జీవితపు క్రమశిక్షణ అన్నది జీవితం కంటే చాలా అమూల్యమైనది.



తిరుక్కురళ్

పనిని ఎందుకు తప్పుగా చేశారో తెలియచేయడానికి పట్టే కాలం కంటే ఆ పనిని సరిగ్గా చేయడానికి తక్కువ సమయం పడుతుంది.



లాంగ్‌ఫెలో

# సంకటమొకటి! సందేహమొకటి!!

**మైనార్టీ వెల్ఫేర్ హెడ్స్ ఈ బిల్లును వ్యతిరేకించడానికి కలిసిపోరాడేందుకు నిశ్చయించుకున్నారు. నాన్ ముస్లిం ప్రాతినిధ్యం బోర్డులో మెజార్టీగా ఉండదు. కాబట్టి భయపడాల్సిన అవసరం లేదని యూనియన్ మైనార్టీ ఎఫైర్స్ మంత్రి కిరణ్ రిజిజు హామీ ఇవ్వటం విశేషం. మొత్తానికి ఎన్.డి.యే కూటమి బిజెపి ఆధ్వర్యంలో వక్ఫ్‌బోర్డు, ఎమెండ్‌మెంటు బిల్లునూ రెండు సభలలోనూ ఆమోదింపచేసుకొని విపక్షాలపై విజయాన్ని సాధించుకున్నట్లుగా పరిగణించవచ్చు. కానీ ప్రత్యేకంగా డీలిమిటేషన్ విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు లోక్‌సభలో ప్రాతినిధ్యం తగ్గుతుందని, తగ్గని పక్షంలో ఉత్తరాది సభ్యులస్థాయిలో బహుళ సంఖ్యలో పెరగదన్న అభిప్రాయం. ముస్లింవర్గాలకు వక్ఫ్‌బోర్డు ఎమెండ్‌మెంటుచట్టం అన్యాయం చేస్తుందన్న అనుమాన నివృత్తిలో కేంద్రం ఏవిధంగా తీరుస్తుందో ఇప్పుడే ఎవరూ అంచనా వేయలేదు. కూటమి ప్రభుత్వానికి ఈ రెండు సమస్యలు పెద్దవి కాకుండా చూసుకోక తప్పదు.**



రావులపాటి సీతారాంరావు

కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన రెండు విషయాలు దేశంలోని ఇతర రాష్ట్రాల మాటేమోకాని రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలకు, విమర్శలకు దృష్టిలో సంకట పరిస్థితులు కల్పించాయి. మొదటిది డీలిమిటేషన్ ఎక్స్‌ర్‌సైజ్‌కు సంబంధించినది. రెండవది వక్ఫ్ బిల్లు. కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్‌కు సంబంధించిన ఎక్స్‌ర్‌సైజ్ ప్రారంభం నుంచి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనుకూలతనే ప్రదర్శించారు. తమిళనాడు సి.యం, ఎం.కె స్టాలిన్, దాదాపు దక్షిణాది ప్రాంతాల తరపున అన్నట్లుగా వ్యతిరేకతను ప్రదర్శించి, అవిరామ పోరాటాన్ని సాగించారు. అయితే ఈ డీలిమిటేషన్‌కు అనుకూలత తెలుపుతూనే, డీలిమిటేషన్ జనాభా ఆధారంగా లోక్‌సభ సీట్లను నిర్ణయించే అవకాశం ఉన్నందున, ఇంతకుమునుపు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, 'పాపులేషన్ ఎక్స్‌ప్లోజన్'ను గురించి విస్తృతంగా జనబాహుళ్యంలో ప్రచారం చేసి ఉండటం వల్ల ఇప్పుడున్న ఎన్.డి.ఏ అనుబంధంతో 'పాపులేషన్ గ్రోత్'ను గట్టిగా సమర్థించడంతోపాటు, అనుకూలతను ప్రదర్శించడం విశేషం. రాజకీయ నైపుణ్యంతో ముఖ్యమంత్రి రెండింటిలోని మంచిని వెలికితెచ్చే ప్రయత్నం చేశారు. దీనివల్ల కేంద్రాన్ని, ఎన్.డి.ఏ మెంబరుగా తెలుగుదేశం పార్టీ ఎన్.డి.ఏ స్టాండ్‌ను సమర్థించడంతోపాటు, జనాభా పెరుగుదల సాధించడానికి, ఫామిలీ ప్లానింగ్' అవసరం ఎంత మాత్రం ఆచరణీయం కాదు. జనాభా పెరుగుదల అవశ్యం అని చెప్పకనే చెప్పినట్లయింది. ఆ సంకేతం ఎక్కువ అధికారికంగా ఇవ్వడం వల్ల రాజకీయంగా ఎక్కువ నష్టపోని పరిస్థితిని కల్పించుకోగలిగారు. అంతేకాదుదక్షిణాది రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్‌తోసహా వయసు మళ్లినవారి సంఖ్య ఎక్కువగా ఉండే సమస్యను ఎదుర్కొంటున్నారు. యువత తగ్గిపోతున్నది. ఉత్తరాది రాష్ట్రాలతో పోల్చుకుంటే అందుకే జనాభా పెరుగుదలను ప్రోత్సహిస్తున్నట్లుగా, చంద్రబాబు చెప్పారు. ఈమధ్య జరిగిన అసెంబ్లీ సమావేశాలలో 2026 సెన్సస్ తర్వాత డీలిమిటేషన్ ప్రాసెస్ పూర్తయితే, అసెంబ్లీలో మహిళా రిజర్వేషన్ దామాషా ప్రకారం 75 సీట్లు పెరుగుతాయి. ఆడవారికి సీట్లు అసెంబ్లీలో ఎక్కువవుతాయని కూడా చెప్పడం జరిగింది. అయితే బీహార్, యుపితో సమానంగా తెలుగు రాష్ట్రాల లోక్‌సభ సీట్లు పెరుగుతాయన్న నమ్మకం చాలా మందికి కలగటం లేదు. ఎంతో కొంత పెరుగుతాయన్న నమ్మకంతో ఎన్‌డిఏలో ఉండటం చేత టి.డి.పి ఈ ప్రతిపాదనను రాజకీయంగా సమర్థించక తప్పటం లేదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జనాభా పెంపుదల చర్యకు అనుగుణంగా చాలా సంవత్సరాల నుంచి అమలులో ఉన్న నిబంధన) ఇద్దరుకంటే ఎక్కువగా పిల్లలువున్న లోకల్ బాడీ ఎన్నికలలో పోటీ చేయడం డిస్క్వాలిఫై అయ్యే రూల్ ఇప్పుడు తీసేసారు. వక్ఫ్‌బిల్లు విషయానికి వస్తే ఆ ఎమెండ్‌మెంట్ బిల్లు రాజ్యసభలో 14 గంటల డిబేట్ తర్వాత (4 ఏప్రిల్ నాడు) ఆమోదించబడింది. లోక్‌సభ ఆమోదంఅంతకు ముందే లభించింది. 128 మంది అనుకూలంగా 95మంది వ్యతిరేకంగా ఈ బిల్లుకు ఓటేశారు. ప్రభుత్వం ఈ బిల్లు ముస్లింలకు వ్యతిరేకంగా తేవటంలేదని, కేవలం వక్ఫ్‌ఆస్తుల విషయంలో పారదర్శకత పాలనాపరంగా తేవడానికే అని స్పష్టపర్చింది. అయితే 'ముస్లింలు మాత్రం సెకెండ్ రేట్ సిటిజన్స్'గా మార్చటానికే అని బిల్లు వారికి ఆమోదయోగ్యం కాదని విమర్శించింది.




ఈ బిల్లుచట్టంగా ఆమోదించబడితే తెలుగు రాష్ట్రాలలో ముస్లింలు ఏ రాజకీయ పార్టీని విశ్వసిస్తారనే చర్చవిస్తృతంగా జరుగుతూనే ఉంది. ముస్లింలు రెండు రాష్ట్రాలలో గణనీయంగా ఉండటం చేత వారి ఓటు బ్యాంక్ ఎటువైపు మొగ్గుతుంది రాబోయే ఎన్నికలలో అన్నదే ఆసక్తికరంగా ప్రస్తుతం జరిగిన లోక్‌సభ రాజ్యసభ బిల్లును పాస్ చేయటంతో మారింది. ఎ.పిలో కూటమిలోని పార్టీలు బిల్లు కోసం తేడాలేకుండా ఓటువేశారు. బిల్లు పార్లమెంటులో తెచ్చినది అధికారంలో ఉన్న ఎన్డీయే కూటమి అవసరం చేత! అయితే అటు తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, ఇటు విపక్షంగా ఉన్న బి.ఆర్.ఎస్ ముస్లిం ఓటర్లు తమ వైపే మొగ్గాలని తాపత్రయపడుతున్నారు. కాంగ్రెస్ బిల్లుకు వ్యతిరేకంగా ఉండటం చేత తెలంగాణలోని అధికార పక్షానికి ఇబ్బంది లేదు. అదే విధంగా మజ్లీస్ ఒవైసీ పార్టీకి కూడా ఆ పార్టీ ముస్లింలకు అనుకూలంగా ఎల్లవేళలా పనిచేసే పార్టీ కావడంతో వారి ఓటు బ్యాంక్ ఎప్పుడూ చెక్కుచెదరలేదు. కానీ బి.ఆర్.యస్‌తోపాటు ఇతర పార్టీలకు ఇబ్బంది కలిగించే విధంగా ఓట్లు పోలింగప్పుడు చెదిరిపోయాయని పరిశీలకులు భావిస్తున్నారు. సంఖ్యాపరంగా రాజ్యసభలో సభ్యుల ఓట్లు పార్టీలపరంగా పడ్డట్లు లెక్కలలో కనపడటం లేదు. 128 మంది బిల్లుకు అనుకూలంగా, 95మంది వ్యతిరేకంగా ఓట్లు వినియోగించుకున్నారు. ఇది విపక్షానికి ఆశ్చర్యం కలిగించే పరిణామమే. ఇండియా బ్లాక్‌కు 81 మంది మాత్రమే ఉన్నారు. బిజెపి 98 మెంబర్లకంటే తక్కువ. ఆరుగురు వారివారి కారణాల వల్ల ఓటింగ్‌లో పాల్గొనలేదు. బిల్లుకు వ్యతిరేకంగా ఎఐఎడియంకే, బిఆర్‌యస్, వైఎస్ఆర్‌సిపి, బిజెడిసభ్యులు వేసి ఉండవచ్చు. లోక్‌సభలో వక్ఫ్‌బోర్డు సపోర్టు విషయంలో వివిధ పార్టీలు భిన్నమైన తీరు కనపర్చాయి. జనతాదళ్(యు) శివసేన పూర్తి సపోర్టుఇచ్చింది. లోక్ జనశక్తిపార్టీ (రామ్‌విలాస్) జాగ్రత్తగా సపోర్టు ఇస్తే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రభుత్వాలకు వక్ఫ్‌బోర్డు కంపోజిషన్ విషయంలో కొంత వెసులుబాటు కల్పిస్తే బాగుంటుందని అభిప్రాయపడింది. ముస్లింలకు కూటమిలోని పార్టీలు ఏవిధంగా ఇంతకు పూర్వం సహాయపడింది కూడా లోక్‌సభలో ఈ పార్టీలు ప్రస్తావించడం జరిగింది. రామ్‌విలాస్ (యల్.జె.పి) ప్రభుత్వాన్ని పొగడకుండా బిల్లులో పారదర్శకత, బాధ్యత ఉండటం వల్లసపోర్టు చేస్తున్నట్లు చెప్పారు. అయితే మెజార్టీ ముస్లిం ఎంపీలు, వక్ఫ్‌బోర్డులో నాన్ ముస్లింలకు ప్రాతినిధ్యం కల్పించడాన్ని వ్యతిరేకించారు. అసదుద్దీన్ ఓవైసీ రాజ్యాంగ విధానాలను ఈబిల్లు వ్యతిరేకిస్తుందని అభిప్రాయపడ్డారు. కొందరుటిటిడి (తిరుమల బోర్డు) ప్రస్తావన కూడా తెచ్చి ఆబోర్డులో ముస్లింలకు ప్రాతినిధ్యం లేదుకదా మరి ఈబోర్డులో నాన్ ముస్లింలకు ప్రాతినిధ్యం ఎందుకని తప్పుపట్టారు. కాంగ్రెస్ ఎంపిలు, డియంకే ఎంపిలు, సుప్రీంకోర్టుకు న్యాయం కోసం ఈ బిల్లుకు వ్యతిరేకంగా వెళ్తామని చెప్పారు. మైనార్టీ వెల్ఫేర్ హెడ్స్ ఈబిల్లును వ్యతిరేకించడానికి కలిసిపోరాడేందుకు నిశ్చయించుకున్నారు. నాన్‌ముస్లిం ప్రాతినిధ్యం బోర్డులో మెజార్టీగా ఉండదు. కాబట్టి భయపడాల్సిన అవసరంలేదని యూనియన్ మైనార్టీ ఎఫైర్స్ మంత్రి కిరణ్ రిజిజు హామీ ఇవ్వటం విశేషం. మొత్తానికి ఎన్.డి.యే కూటమి బిజెపిఆధ్వర్యంలో వక్ఫ్‌బోర్డు, ఎమెండ్‌మెంటు బిల్లునూ రెండు సభలలోనూ ఆమోదింపచేసుకొని విపక్షాలపై విజయాన్ని సాధించుకున్నట్లుగా పరిగణించవచ్చు. కానీ ప్రత్యేకంగా డీలిమిటేషన్ విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు లోక్‌సభలో ప్రాతినిధ్యం తగ్గుతుందని, తగ్గనిపక్షంలో ఉత్తరాది సభ్యులస్థాయిలో బహుళ సంఖ్యలో పెరగదన్న అభిప్రాయం. ముస్లింవర్గాలకు వక్ఫ్ బోర్డు ఎమెండ్‌మెంటుచట్టం అన్యాయం చేస్తుందన్న అనుమాన నివృత్తిలో కేంద్రం ఏవిధంగా తీరుస్తుందో ఇప్పుడే ఎవరూ అంచనా వేయలేదు. కూటమి ప్రభుత్వానికి ఈ రెండు సమస్యలు పెద్దవి కాకుండా చూసుకోక తప్పదు. •

# దేశాభివృద్ధిలో వైద్యరంగం పాత్ర

**డి జె మోహన రావు**

దేశాభివృద్ధి ప్రజల ఆరోగ్యంమీద ఆధారపడి ఉంటుంది. ఆదాయ అసమానతలు, పేదరికం, విద్య, సామాజిక చైతన్యం, వైద్యుల అందుబాటు, నివసించే ప్రదేశం, భౌతిక వాతావరణం, పర్యావరణం, కాలుష్యం, సామాజిక పరిస్థితులు, ప్రకృతి విపత్తుల్లాంటి అనేక అంశాలు ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి. ఆరోగ్యం అంటే కేవలం ఎటు వంటి ఆరోగ్య సమస్యలు లేకపోవడమేకాదు. మనిషి శారీర కంగాను, మానసికంగాను, సామాజికంగాను, ఆర్థికంగాను, తను ఉన్న పరిసరాలలో హాయిగా జీవించడాన్ని ఆరోగ్యం అంటారు. నానాటికీ దేశవ్యాప్తంగా కోట్లాది ప్రజల ఆరోగ్య హక్కుకు ముప్పు పెరుగుతోంది. కాలుష్యం వాతావరణ సంక్షోభానికి, స్వచ్ఛమైన గాలిని పీల్చుకునే హక్కును దూ రం చేస్తోంది. వాయుకాలుష్యం ప్రతి ఐదు సెకన్లకు ఒక ప్రాణాన్ని తీస్తోంది. ప్రపంచంలో 140దేశాలు తమ రా జ్యాంగంలో ఆరోగ్యాన్ని మానవ హక్కుగా గుర్తించాయి. చాలా దేశాలు తమ ప్రజలు ఆరోగ్య సేవలను పొందేందుకు అర్హులని నిర్ధారించడానికి చట్టాలను ఆమోదించడం లేదా ఆచరణలో పెట్టడం గానీలేదు. నాణ్యమైన ఆరోగ్య సేవలు, సురక్షితమైన తాగునీరు, స్వచ్ఛమైనగాలి, మంచి పోషకాహారం, నాణ్యమైన నివాసం, మంచి పని పర్యావరణ పరిస్థితులు, స్వేచ్ఛను పొందే హక్కు ప్రతి ఉంది. మనదేశంలో రాజస్థాన్ ప్రభుత్వం ఆరోగ్య హక్కు బిల్లును ఆమోదించిన తొలి రాష్ట్రంగా నిలిచింది. ఇది రాష్ట్రంలో ఉన్న ప్రతీ ఒక్కరికీ అన్ని ప్రజారోగ్య సౌకర్యాలలో ఉచిత సేవలను పొందే హక్కును కల్పిస్తుంది. పశ్చిమ్ బంగా ఖేత్ మజ్దూర్ సమితీ కేసులో సుప్రీంకోరు సంక్షేమ రాజ్యంలో ప్రజల సంక్షేమాన్ని కాపాడటం ప్రభుత్వ ప్రాథమిక కర్తవ్య మని, ప్రజలకు తగిన వైద్య సదుపాయాలను అందించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొంది. అలాగే పర్మానంద్‌కటారా వెర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో బాధితుడు అమాయకుడైనా, నేరస్థుడైనా సరే తగిన నైపుణ్యంతో ప్రాణాలను రక్షించడం వైద్యుని వృత్తిపరమైన బాధ్యత అని తెలి పింది. రాజ్యాంగంలో ఆర్టికల్ 21 జీవించే హక్కును కల్పిం చింది. అలాగే ఆర్టికల్స్ 38, 39, 42, 43, 47లలో రాష్ట్రాలు ప్రజలకు కల్పించవలసిన ఆరోగ్యానికి సంబం ధించిన బాధ్యతలను తెలుపుతున్నాయి. భారత్‌లో దాదాపు గా దేశ జనాభాలో 11.4శాతం మధుమేహంతో జీవిస్తు న్నారని 'లాన్సెట్' తెలిపింది. దాదాపు 13.6 కోట్ల మందికి ప్రీడయాబెటిస్ ఉందని కేంద్ర ఆరోగ్య శాఖ అధ్యయనాలు తెలుపుతున్నాయి. వీటికి సాధారణ డయాబెటిస్ అదనం. గ్రామీణ ప్రాంతాలతో పోల్చితే పట్టణప్రాంతాల్లోనే మధుమే హం ఎక్కువ. దేశంలో క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయి. పౌష్టికాహార లోపం మరోసవాలు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం 5సంవత్సరాలలోపు వయస్సు ఉన్న పిల్లలలో 35.5శాతం మంది వయసుకు తగ్గ ఎత్తులేరు. 19.3 శాతం మంది ఎత్తుకుతగిన బరువులేరు. 32.1 శాతం మంది వారి వయస్సుకు తగ్గబరువు లేరు. 3శాతం మంది అధిక బరువుతో బాధపడుతున్నారు. 15 నుండి 49 మధ్య వయస్సు గల వారిలో 18.7 శాతం మందిలో పోషకాహం లోపం ఉంది. రక్తహీనత కూడా ఎక్కువ మందిలో ఉంది. ప్రపంచం లో తలసరి పడకల సంఖ్య తక్కువగా ఉన్న దేశాల్లో భారతదేశం ఒకటి. ప్రతీ పదివేల జనాభాకు 15 పడకలు అందుబాటులో ఉన్నాయి. ఆరోగ్యం పై పెట్టుబడి పెట్టడం, వ్యాధులను నివారించడం, మంచి ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం, సాంకేతికతను మరింత అందుబాటులోకి తీసుకు రావడంద్వారా ఆరోగ్య సంరక్షణను మెరుగుపరచాలి అనిజాతీయ ఆరోగ్య విధానం 2017 తెలిపింది. ఇది 2025 నాటికి క్యాన్సర్, హృదయ సంబంధ వ్యాధులు, దీర్ఘకాలిక శ్వాసకోశవ్యాధులు, మధుమేహం, అకాల మరణాలను 25 శాతం తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది. •

# ప్రజావాక్కు



## ట్రంప్ సుంకాల ధంకా?

**తమతో** వాణిజ్య లావాదేవీలున్న దేశాలన్నింటిపైనా అమెరికాఅధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ సుంకాలధంకా మోగించారు. ఆ దేశం, ఈదేశం అనిలేదు. పేద దేశాలనీ చూడలేదు. పెద్ద దేశాలనూ వదల్లేదు. అమెరికాకు దిగుమతి అయ్యే ప్రతీ వస్తువు పైనా కనిష్టంగా 10 శాతం నుంచి గరిష్టంగా 49శాతం దాకా సుంకాలను విధించారు. మన భారతదేశంపై 26శాతంతో విరుచుకుపడ్డారు. ఐరోపా దేశాలపై 20శాతం, చైనాపై 34 శాతం విధించారు. అయితే మన భారతదేశంపై 27శాతం సుంకాలు అదనంగా అమల్లోకి వస్తాయని శ్వేతసౌధంపత్రాల్లో ఉన్నట్లుగా పత్రికల్లో వస్తున్న కథనాలు ఆందోళన కలిగిస్తున్నాయి. మరోపక్క అమెరికా విధించిన ఈ సుంకాలపై ప్రపంచ దేశాలన్నీ మండిపడుతున్నాయి.

-దాసం వెంకటరెడ్డి, పశ్చిమ గోదావరి జిల్లా

## ఉపాధి దొరకని గ్రామాలు

**ఈమధ్య** కాలంలో పురపాలికల్లో ఎక్కువ గ్రామాలు విలీనం కావడం వల్ల ఉపాధి హామీ ఆ పురపాలికల చుట్టూ పక్కల గ్రామాలలో ఉండడం లేదు. అయితే పట్టణాలలో జానాభా శాతంపెరుగుతున్న నేపథ్యంలో తాగునీటికి ఇబ్బంది ఫామ్ అయ్యే అవకాశం ఉంటుంది. అయితే పట్టణాలలో కూడా పెద్ద నీటి కుంటల ఏర్పాటు చేయాలి. అలాగే ప్రభుత్వం సెర్ప్ ఆధ్వర్యంలో నైపుణ్యశిక్షణ సెంటర్స్ ఫామ్ చేసి యువతకు అందులో శిక్షణ ఇస్తూనే రోజు వారి కూలి చెల్లించాలి తరవాత వారిని స్వయం యజమానులుగా రూపాంతరం చెందించే విధంగా తయారు చేయాలి.

-భారత అవినాష్, జనగామ

## ఉపాధ్యాయులకు ప్రోత్సాహం

**కాస్త** ఆదాయం బాగుండే కుటుంబాలు వారి బిడ్డలు కేవలం ప్రైవేట్ కార్పొరేట్ బడులలోనేఎక్కువ శాతం మార్కులు తెగలరని, వృత్తివిద్యా కోర్సులకు కార్పొరేట్ సంస్థలు చేసేవిపరీత ప్రచారానికి మొగ్గుచూపుతున్నారు. ఒక విద్యార్థి తన క్రమశిక్షణ, చదువుపై శ్రద్ధ, ఉపాధ్యాయుల నుండి ఎన్నో విషయాలు నేర్చుకొనే తత్వం ఉన్నప్పుడు పోటీ పరీక్షల విషయంలో ఉన్నత ర్యాంక్ పొందగలరు. అజమాయిషీ, ఉపాధ్యాయులకు కూడా తగిన గుర్తింపు, ఉత్సాహం పెంచితే ప్రయోజనాలు సాధించవచ్చు.

- బొల్లోజు మేఘానధ్, విశాఖపట్నం

## వక్ఫ్‌బిల్లుకు ఎపి ఆమోదం

**వక్ఫ్‌బిల్లు** సవరణ చట్టానికి దక్షిణాది రాష్ట్రాలు తమ వ్యతిరేకతను ఓటింగ్ ద్వారా తెలియజేయగా ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాత్రం తన ఆమోద ముద్రను వేసింది. ఆలాగే పార్లమెంటు సీట్ల డిలిమిటేషన్ విషయంలోనూ తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌నిర్వహించిన సమావేశానికిఆంధ్రప్రదేశ్ హాజరు కాలేదు. కాదు కూడా. కేంద్ర ప్రభుత్వం ఏ చర్య తీసుకున్నా, ఏ చట్టం చేసినా తప్పక ఒప్పుకోక తప్పదు. తెలుగుదేశం ప్రభుత్వం బి.జె.పి.తో కూడిన ఎన్.డి.ఎ. భాగస్వామి. తెలుగు రాష్ట్రం విడిపోయిన తరువాత ఎ.పి. దేశంలోనే అతి బీద రాష్ట్రం అయిపోయింది. రాష్ట్రం గత దశాబ్ద కాలంగా ఏ రంగంలోనూ అభివృద్ధి చెందలేదు. రాజధాని లేదు. పరిశ్రమలు లేవు. పోలవరం ప్రాజెక్టు అలానే ఉంది. రోడ్లు, వంతెనలు మొదలైనవి ఇంకా ప్రారంభ దశలోనే ఉన్నాయి. ఇవన్నీ పూర్తి చేయాలంటే కోట్లాది రూపాయలు కావాలి. రాబడి లేదు. ఖర్చు విపరీతం. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లడానికి అనేక దారులు పరిశీలిస్తున్నారు.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## గురుకులాలలో డిప్యూటేషన్ రద్దు చేయాలి

**గురుకులాలలో** టీచర్స్ పోస్టులను గత సంవత్సరంలో 9210 పోస్టులను భర్తీ చేయడం జరిగింది. సంవత్సరం పూర్తి కాకముందే మళ్లీ డిప్యూటేషన్ అని అధికారులు అంటున్నారు ఈ విధానానికి స్వస్తి పలకాలి. సాంక్షన్ అయిన పోస్టులను కూడా విధులు నిర్వహిస్తున్నవారిని వేరే ప్రాంతానికి డిప్యూటేషన్ అని పంపించడంసరికాదు. ఈవిధానాన్ని రద్దుచేయాలి. డిప్యూటేషన్ విధానం వలన వికలాంగులైన టీచర్స్ లెక్చరర్స్, మహిళా టీచర్స్ లెక్చరర్స్ ఇబ్బందులు పడుతున్నారు. కనుక వీరికివచ్చే విద్యాసంవత్సరం డిప్యూటేషన్ రద్దుచేసి ఎక్కడ పోస్టులుంటే అక్కడనే ఉండేవిధంగా చూడాలి.

- రాపాక, రవీందర్ జనగాం

## భూములను అమ్ముకుంటున్న ప్రభుత్వాలు!


**భారతదేశంలో** మధ్యభాగంలోని నివసిస్తున్న ముస్లింలు వారికి కేటాయించబడిన, వారుసంపాదించుకున్న భూములపై రాజ్యాంగ సవరణ పేరుతో ఇబ్బంది పెట్టడం మంచిదికాదు. తెలంగాణ రాష్ట్రంలో సెంట్రల్ యూనివర్సిటీ హైదరాబాద్ యూనివర్సిటీ భూము లను అమ్ముకోవడానికి ప్రస్తుత ప్రభుత్వం చూస్తున్నది. పూర్వం భూములను వ్యక్తులు అమ్ముకునేవారు ఇప్పుడు ప్రభుత్వాలు ప్రభుత్వాధి నేతలేచేస్తున్నారు.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

# చదువు భారం కాదు.. భవిష్యత్తుకు భరోసా

**జి. అజయ్ కుమార్**

పేదవాడు అయినా, ధనికుడు అయినా తమ పిల్లలకు ఇవ్వాల్సిన సంపద మంచి చదువు. చదువంటే పుస్తకాలు, మార్కులు, ఉద్యోగాలు మాత్రమే కాదు నిన్ను నువ్వు సంస్కరించుకునే సాధనం, నీ మీదనీకు నమ్మకాన్ని కలిగించే ఆయుధం, విలువలను నేర్చుకునే అస్త్రం. సమాజంలో నిన్ను నువ్వు ఉన్నంతగా తీర్చిదిద్దుకోవడానికి వున్న అవకాశం. చదువు అనేది వ్యక్తి జీవితాన్ని, వ్యక్తిత్వాన్ని మార్చే అత్యంత ప్రభావశీలమైన సాధనం. అయితే, సమకాలీన పరిస్థితుల్లో, విద్యార్థులు చదువును భారంగా భావిస్తున్నారు. అలా భావించడానికి అనేక కారణాలు ఉన్నాయి. మార్కుల పోటీ, ర్యాంకుల ఒత్తిడి, సామాజిక, కుటుంబ ఒత్తిళ్లు, ప్రస్తుత విద్యావిధానం వీటిలో కొన్ని. కానీ, చదువు అసలు ఉద్దేశం ఇదికాదు. చదువు ఉన్నతమైన భవిష్యత్తును నిర్మించే అత్యంత శక్తివంతమైన మార్గం. నిన్ను ఉన్నస్థితిని నుండి ఉన్నతస్థితికి మార్చగలిగే ఒకే గొప్ప సాధనం. పేదరికాన్ని, సమాజంలో అసమానతలను తగ్గించగలిగే ఆయుధం. అలాంటి విద్య భారం కాకుండా ఉన్నతమైన భవిష్యత్తును నిర్మించే దిక్సూచిగా మారాలంటే వ్యవస్థలో కొన్ని మార్పులు రావాలి. విద్యార్థులపై తల్లిదండ్రులు, సమాజం, స్కూళ్లు అధికంగా ఒత్తిడి పెడుతున్నారు. ప్రతిభను అభివృద్ధి చేయడానికి మద్దతు ఇవ్వాల్సిన వారు, మార్కులు, ర్యాంకుల కోసం విద్యార్థులపై విపరీతమైన ఒత్తిడిని పెంచుతున్నారు. ఇది విద్యార్థుల్లో చదువు పట్ల అనాసక్తిని భయాన్ని పెంచుతుంది. విద్యార్థుల ప్రతిభను కేవలం మార్కుల రూపంలో మాత్రమే కొలవడం వల్ల వారిలో సహజమైన ప్రతిభను నైపుణ్యాన్ని నేర్పును అవగాహన చేసుకునే అవకాశం తగ్గిపోతుంది. మన విద్యావిధానం బోధనా పద్ధతులు ఇంకా పాత పద్ధతుల్లోనే ఉన్నాయి. విద్యార్థులు గ్రహించేందుకు, అర్థం చేసుకునేందుకు సులభంగా ఉండేవిధంగా ప్రయోగాత్మక విద్యను అందించడంలో లోపంఉంది. బట్టీ చదువులు, విద్యార్థిని ఒత్తిడిలో నెడుతున్నాను, కాన్సెప్ట్ అర్థం కాక చదువంటే భయంగా మారే పరిస్థితి వచ్చింది. విద్యార్థుల వ్యక్తిగత అభిరుచులకు విరుద్ధంగా, కోర్సులను లేదా విద్యావిధానాన్ని ప్రేరేపించడం, వారికి ఇష్టమైన కోర్సులలో కాకుండా తల్లిదండ్రుల ఇష్టాలను పిల్లలపై రుద్దడం వల్ల తెలియకుండానే విద్యార్థులు ఒత్తిడికిలోనై చదువులో రాణించలేక తీవ్ర మనో వేదనకు గురవుతున్నారు. విద్య అంటే కేవలం పుస్తకాల పరిధిలోనే కాదు, ఇది జీవిత నైపుణ్యాలను, మానసిక స్థైర్యాన్ని, సామాజిక అవగాహనను కూడా అందించాలి. కానీ మన వ్యవస్థలో దీనికి తగిన ప్రాముఖ్యత ఇవ్వడం లేదు. మంచి విద్యవల్ల మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. చదువు పూర్తయిన తర్వాత స్థిరమైన ఆదాయం పొందే అవకాశం పెరుగుతుంది. సమాజంలో గౌరవం హోదా లభిస్తాయి. చదువుద్వారా విశ్లేషణాత్మక ఆలోచనా విధానం పెరుగుతుంది. సమస్యలను పరిష్కరించగలిగే నేర్పు పెరుగుతుంది. జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనే ధైర్యం వస్తుంది. అలాగే ఏదైన సాధించగలమనే ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. చదువు ద్వారా ప్రజల్లో సమానత్వం, అవగాహన, బాధ్యతలు పెరుగుతాయి. ఒక సమర్థమైన పౌరుడిగా ఎదగడానికి ఇది తోడ్పడుతుంది.



మంచి విద్య ద్వారా వ్యక్తి తన జీవితాన్ని స్వతంత్రంగా నిర్ణయించుకునే సామర్థ్యాన్ని పొందగలడు. భావవ్యక్తీకరణ పెరుగుతుంది, మంచి ఏదో చెడు ఏదో నిర్ణయించుకునే పరిస్థితి ఏర్పడుతుంది. ఒక మంచి విద్యతో ఎదిగిన వ్యక్తి తన కుటుంబాన్ని, సమాజాన్ని అభివృద్ధి చేసేందుకు తోడ్పడతాడు. తద్వారా సమాజంలో మెరుగైన జీవన ప్రమాణాలు విలువలు ఏర్పడతాయి. వారి వారసత్వం కూడా ఉన్నత విలువలతో సమాజాభివృద్ధికి తోడ్పడే అవకాశం వుంది. విద్యార్థులకు పాఠశాల స్థాయిలోనే ప్రాక్టికల్ లెర్నింగ్‌ను అందించాలి. పరిశోధనాత్మకంగా విద్యను రూపొందించడం వల్ల వారు ఇష్టంగా నేర్చుకుంటారు. వారికి సులభంగా అర్థమవుతుంది. విద్యార్థులను ర్యాంకుల కోణంలో కాకుండా, వారి సామర్థ్యాలను అభివృద్ధి చేసేవిధంగా ప్రోత్సహించాలి. వారిలోని సహజ నైపుణ్యాలను గుర్తించి అందులో ఎదిగేలా తోడ్పాటును అందించాలి. ప్రతివిద్యార్థిలోని ప్రత్యేకతను గుర్తించి, వారి అభిరుచులకు అనుగుణంగా విద్యను అందించాలి. వినూత్న పద్ధతిలో వారికి అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలి. దాని వలన విద్యార్థులలో నేర్చుకోవాలనే ఆసక్తి మరింత పెరుగుతుంది. పిల్లలపై ఒత్తిడిని తగ్గించి, వారి అభిరుచులను ప్రోత్సహించేలా తల్లిదండ్రులు మారాలి. వారికి ఎందులో ఇష్టం ఉందో తెలుసుకొని ఆ దిశగా ప్రోత్సహించాలి. అంతేకానీ తమ ఇష్టాలను పిల్లలపై బలవంతంగా రుద్దడం చేయకూడదు అది చాలా ప్రమాదం. గ్రామీణ ప్రాంతాల్లో విద్యనుఅందుబాటులోకి తేవాలి. ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు విద్యార్థులకు కావాల్సిన వనరులను అందించాలి. విద్యార్థులు చదువుతోపాటు కళల్లో, క్రీడల్లో నైపుణ్యాలను పెంపొందించుకునేలా అవకాశాలు ఇవ్వాలి. నేడు చదువు కార్పొరేట్ కబంధహస్తాలలో వ్యాపారంగా మారింది. ఎంతోమంది తల్లిదండ్రులు తమ పిల్లలను గొప్పగా చదివించాలని స్తోమతకు మించి అప్పులు చేసి మరి కార్పొరేట్ విద్యాలయాలలో చదివిస్తున్నారు. అది చాలావరకు పిల్లలపై ఒత్తిడిని తల్లిదండ్రులపై అప్పులను పెంచుతుంది. చివరికి తల్లిదండ్రుల అంచనాలు అందుకోలేక పిల్లలు తీవ్రమైన నిర్ణయాలు తీసుకుని కన్నవారికి, ఆత్మీయులకు తీవ్రమైన శోకాన్ని మిగిలిస్తున్నారు. కాబట్టి ప్రభుత్వాలు వాటిపై దృష్టి పెట్టి సర్కారుబడులలో నాణ్యమైన విద్యను అందించి అలాగే కార్పొరేట్ విద్య కూడా మధ్యతరగతి వారికి అందుబాటులో ఉండేలా చూస్తే నాణ్యమైన, విలువలతో కూడిన చదువు అందరికి అందే అవకాశం ఉంటుంది. డబ్బు ఎలాగైనా సంపాదించవచ్చు కానీ సమాజంలో గౌరవం, హోదా, విలువలు, సంస్కారం వంటివి మంచి నాణ్యమైన చదువుతోనే సాధ్యమవుతుంది అనేది అక్షర సత్యం. చదువును విలాసవంతమైన వస్తువుగా మారకుండా నిత్యావసర వస్తువులా అందరికి అందుబాటులో వుండేలా చూడాలి అప్పుడే వ్యవస్థలో మార్పువస్తుంది. అది భవిష్యత్తును తీర్చిదిద్దే వరం. విద్యార్థులు ఆనందంగా నేర్చుకోవడానికి ఒక అనువైన పర్యావరణాన్ని కల్పించాలి. విద్యాపరంగా, మానసికంగా, సామాజికంగా అభివృద్ధి చెందే విధంగా విద్యా విధానాన్ని మార్చాలి. చదువును భయపడే అంశంగా కాకుండా, ఆసక్తిగా నేర్చుకునే అంశంగా మార్చినప్పుడు, అది నిజమైన అభివృద్ధికి దారితీస్తుంది. విద్యార్థులు చదువును ఒత్తిడిగా కాకుండా, ఉన్నతమైన భవిష్యత్తును నిర్మించేఆయుధంగా చూడాలి మార్కుల ఫలితాలు, ర్యాంకుల ఆధారంగా చదువును చూడకూడదు, పరీక్షల్లో ప్రతికూల ఫలితాలు వచ్చినా పిల్లలకు తల్లిదండ్రులు, సమాజం, విద్యాలయాలు మద్దతుగా నిలవాలి. అప్పుడే వారిలో ఒత్తిడి తగ్గి సరైన దారిలో నడిచే అవకాశం ఎక్కువగా వుంటుంది. తల్లిదండ్రులు పిల్లలకు ఇవ్వాల్సిన అసలైన సంపద విలువలతో కూడిన విద్య సంస్కారంతో కూడిన చదువు మాత్రమే. అదే వారి పిల్లలను ఉన్నత శిఖరాల వైపు మళ్లిస్తుంది. •

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpagevaarta@gmail.com)

8-4Pg5exHMNWJQERP.qxd:8-4Pg5exHMNWJQERP.qxd 1/1/02 5:54 AM Page 1



# పెట్రో,డీజిల్‌పై రూ.2 ఎక్సైజ్ సుంకం పెంపు

## రిటైల్ ధరలపై ఎలాంటి ప్రభావం ఉండదన్న కేంద్రం



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 7:** కేంద్ర ప్రభుత్వం పెట్రోలు, డీజిల్‌పై రెండురూపాయలు చొప్పున ఎక్సైజ్ సుంకం పెంచింది. లీటరుకు రెండురూపాయలు చొప్పునపెరుగుతుంటే రిటైల్‌ధరలు కూడా ఆమేరకు పెరుగుతాయన్న భయాందోళనలను కేంద్రం కొట్టివేసింది. ఇది సుంకాల్లో పెంపు మాత్రమేనని రిటైల్‌ధరల్లో ఎలాంటి మార్పులు ఉండవని ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు స్పష్టం చేసాయి. అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా ఈసుంకాలు సర్దుబాటు అవుతాయని వెల్లడించింది. ఇప్పటివరకూ చూస్తే పెట్రోలుపై లీటరుకు 13రూపాయలు, డీజిల్‌పై పదిరూపాయల వరకూ పెంచింది. మంగళవారం నుంచి కూడా పెంచిన ధరలు అమలులోకి వస్తాయని ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ప్రకటించాయి. పన్నుల్లోను, సుంకాల్లోను ఎలాంటి మార్పులు వచ్చినా అవి వినియోగదారులపైనే భారం పడుతోంది. అయితే కేంద్రం మాత్రం ఈ పెంచిన ధరలు వినియోగదారులపై ఎలాంటి ప్రభావం ఉండదని, అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా మార్పులు ఉంటున్నందున కస్టమర్లకు భారం కాబోదని చెపుతున్నాయి. అంతర్జాతీయంగా ముడి చమురుధరలు 2021 ఏప్రిల్‌నుంచి కూడా భారీగానే తగ్గాయి. అమెరికా, చైనాలు మాంద్యం భయాలతో ఉండటంతో చమురు డిమాండ్ కూడా తగ్గుతుందన్న అంచనాలున్నాయి. బ్రెంట్ ఫ్యూచర్స్‌లో కూడా 2.43లేదా 3.7 శాతంచొప్పున తగ్గి బ్యారెల్‌కు 63.15డాలర్లుగా నిలిచాయి. సోమవారం యుఎస్ టెక్సాస్ ఇంటర్మీడియేట్ ముడిచమురు ఫ్యూర్స్ 2.42 డాలర్లుకాన లేదా 3.9 శాతంగాని తగ్గి 59.57 డాలర్లుగా నిలిచినట్లు కేంద్రం ప్రకటించింది. దేశంలోని చమురు అవసరాలన్నీ కూడా భారత్ దిగుమతులపైనే ఆధారపడి ఉందన్న సంగతి తెలిసిందే. అయితే పెరిగిన ధరలు రిటైల్ మార్కెట్‌పై ప్రభావం ఉండదని ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ప్రకటించాయి. 11 ఏళ్ల మోడీ పాలనలో ఎక్సైజ్ సుంకాన్ని అంతర్జాతీయ ధరలు తగ్గినపుడల్లా పెంచుతూ వచ్చింది. 2014 నవంబరునుంచి 2016 జనవరివరకూ చూస్తే ఎక్సైజ్‌సుంకం పెంచుతూ వచ్చింది. తొమ్మిదిసార్లు సుంకం పెంచింది. ఈ తొమ్మిది సార్లలో పెట్రోలోరేటు 11.77 రూపాయలు పెరిగితే డీజిల్ 13.47 రూపాయలు పెరిగింది. దీనితో ఎక్సైజ్ సుంకాల వసూళ్ల ద్వారా 2.42 లక్షలకోట్లుగా 2016-17లో సమకూరింది. అలాగే 2017 అక్టోబరులో కేంద్రం ఎక్సైజ్‌సుంకం రెండురూపాయలు తగ్గించింది. ఆ తర్వాత 1.50 రూపాయలు చొప్పున తగ్గించింది. ఆ తర్వాత 2019 జులైలో లీటరుకు రెండురూపాయలు పెంచింది. 2020 మార్చి 2020 మేనెలల్లో వరుసగా 13 రూపాయలు 16 రూపాయలు చొప్పున పెంచింది. ఆ తర్వాత కాలంలో రూ.13, రూ.16 చొప్పున తగ్గిస్తూ వచ్చింది. ప్రస్తుతంఢిల్లీలో లీటరుపెట్రోలు రూ.94.77లు, డీజిల్ లీటరు రూ.87.67గా కొనసాగాయి.





## బద్లాపూర్ ఎన్‌కౌంటర్‌పై హైకోర్టు ఆగ్రహం

**ముంబయి, ఏప్రిల్ 7:** మహారాష్ట్రలోని ఠాణెజిల్లా బద్లాపూర్‌లోని ఓ పాఠశాలలో ఇద్దరు చిన్నారులపై గత ఏడాది సెప్టెంబరులో జరిగిన లైంగిక దాడికేసు సంచలనం అయింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు అక్షయ్‌షిండే ఆ తర్వాత పోలీస్ ఎన్‌కౌంటర్‌లో మృతిచెందాడు. దీనిపై ముంబయి హైకోర్టు సోమవారం కీలక ఆదేశాలు జారీచేసింది.కాల్పుల్లో పాల్గొన్న ఐదుగురు పోలీసులపై రెండురోజుల్లోగా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని మహారాష్ట్ర సర్కారును ఆదేశించింది. ఎన్‌కౌంటర్‌పై దర్యాప్తునకు సిట్ ఏర్పాటు చేయాలని క్రైమ్‌బ్రాంచ్ జాయింట్ పోలీస్‌కమిషనర్‌కు సూచించింది.జస్టిస్ రేవతి, మోహిత్‌దేరే, డాక్టర్ నీలగోఖలేతో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలిచ్చింది. ఈకేసులో ఇప్పటివరకూ రాష్ట్రప్రభుత్వం ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడంపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇలాంటి చర్యలు రాష్ట్ర చట్టబద్ధతను, నేర న్యాయవ్యవస్థపై సామాన్యుల విశ్వాసం దెబ్బతింటుందని ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రభుత్వం తరపు న్యాయవాది అమిత్‌దేశాయ్ దీనిపై వివరణ ఇస్తూ ఈ కేసును ఇప్పటికే సిబిఐ దర్యాప్తు చేస్తోందన్నారు. విస్తృతదర్యాప్తునకు అలహాబాద్ హైకోర్టు రిటైర్డ్ చీఫ్‌జస్టిస్ నేతృత్వంలో ప్రభుత్వం ఒక కమిషన్ ఏర్పాటుచేసిందన్నారు. హైకోర్టు ఆదేశాలపై స్టే ఇవ్వాలన్నారు. అయితే ఇందుకు హైకోర్టు బెంచ్ నిరాకరించింది. రెండురోజుల్లోగా సిట్‌కు అన్ని పేపర్లను సిఐడి అందచేయాలని ఆదేశించింది.



## విమానం గాలిలో ఉండగా ప్రయాణీకురాలి మృతి

### అత్యవసరంగా ఇండిగో విమానం లాండింగ్

**ఔరంగాబాద్, ఏప్రిల్ 7:** విమానంలోప్రయాణిస్తున్న ఒక వృద్ధురాలు అస్వస్థతకు గురికావడంతో ఆ విమానాన్ని అత్యవసర పరిస్థితుల్లో ల్యాండింగ్‌చేయాల్సి వచ్చింది. ఆదివారం రాత్రి ముంబయినుంచి వారణాసికి బయలుదేరిన ఇండిగో ఎయిర్‌లైన్స్ విమానంలో ఇలాంటి పరిస్థితి ఏర్పడింది. విమానంలోప్రయాణిస్తున్న సుశీలాదేవి(89) అస్వస్థతకు గురయింది. ఈమె ఉత్తరప్రదేశ్‌లోని మీర్జాపూర్ నివాసి. కొద్దిసేపటికే ఆమె ఆరోగ్యపరిస్థితి విషమించడంతో విమాన సిబ్బంది వెంటనే స్పందించారు. అక్కడికి సమీపంలోని ఛత్రపతి సంభాజీ నగర్‌లోని చికల్దానా విమానాశ్రయంలో అత్యవసర ల్యాండింగ్ చేసారు. ఆదివారం రాత్రి 10 గంటలసమయంలో విమానం ల్యాండ్ అయింది. వైద్యబృందం సుశీలాదేవిని పరీక్షించింది. అప్పటికే ఆమె మరణించినట్లు వారు నిర్ధారించారు. విమానాశ్రయ అధికారి వివరాలప్రకారం ఆమె అస్వస్థతకు గురయినపుడు విమానం గాలిలో ఉంది. సిబ్బంది ఆమెకు సాయం చేయడానికి ప్రయత్నించినప్పటికీ ఫలితంలేకపోయింది. అత్యవసర ల్యాండింగ్ తర్వాత స్థానిక పోలీస్‌స్టేషన్ అధికారులు ఇతర ప్రభుత్వపరంగా అన్ని చర్యలు పూర్తిచేసారని, తర్వాతనే మా ఇండిగో విమానం వారణాసివైపుప్రయాణం కొనసాగించిందన్నారు. సుశీలాదేవి మృతదేహాన్ని ఛత్రపతి సంభాజీనగర్‌లోని ప్రభుత్వ వైద్యకళాశాలకు తరలించారు.

# గాజాపై ఇజ్రాయెల్ వైమానిక దాడి: 32 మంది మృత్యువాత



**టెల్అవీవ్, ఏప్రిల్ 7:** ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య యుద్ధం కొనసాగుతోంది. ఇజ్రాయెల్ వరుసదాడులతో పాలస్తీనా పౌరులు ప్రాణాలు కోల్పోతున్నారు. తాజాగా గాజాస్ట్రిప్‌పై టెల్అవీవ్ వైమానిక దాడులు చేసింది. ఈ దాడుల్లో 32 మంది పాలస్తీనియన్లు మృతి చెందినట్లు పాలస్తీనా వైద్య అధికారులు వెల్లడించారు. మృతుల్లో ఎక్కువమంది చిన్నారులు, మహిళలే ఉన్నారని తెలిపారు. ప్రతిగా ఇజ్రాయెల్ నగరాలపై హమాస్ రాకెట్లతో దాడులు చేసినట్లు పేర్కొన్నారు. ఈ దాడిలో పలు భవనాలు ధ్వంసమైనట్లు తెలుస్తోంది. ఇజ్రాయెల్ వరుస దాడుల వల్ల గాజాలో ఆహార, ఔషధ నిల్వలు తగ్గుతున్నాయని రోజురోజుకు పరిస్థితులు నిరాశాజనకంగా మారుతున్నాయని ఐక్యరాజ్య సమితి ఏజెన్సీ ఆందోళన వ్యక్తం చేసింది.

ఈ వారంలో గాజా, సిరియాపై ఇజ్రాయెల్ చేసిన వైమానిక దాడుల్లో 64 మంది మృతి చెందారు. గాజాలోనే 55 మంది పాలస్తినియులు మరణించారని ఆస్పత్రి వర్గాలు పేర్కొన్నాయి. తాజా వైమానిక దాడుల్లో మరణించిన వారిలో ఒక కుటుంబానికి చెందిన 9 మందితోపాటు ఐదుగురు పసిపిల్లలు, నలుగురు మహిళలు కూడా ఉన్నారని తెలిపాయి. హమాస్‌తో 17 నెలలుగా కొనసాగుతున్న పోరులో ఈ యేడాది జనవరి నుంచి కాల్పుల విరమణ అమలులో ఉన్నా, ఇజ్రాయెల్ దాడులు కొనసాగిస్తోంది. ఒప్పందంలో మార్పులు చేయడానికి హమాస్ తిరస్కరించడంతో దాడులకు పాల్పడాలని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తమ సైన్యాన్ని ఆదేశించినట్లు తెలుస్తోంది. కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగింపునకు హమాస్ అంగీకరించని కారణంగానే దాడులకు ఆదేశించినట్లు ఇటీవల ఆయన ప్రకటించారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సోమవారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కలవనున్న నేపథ్యంలో గాజాపై టెల్అవీవ్ వరుస దాడులకు పాల్పడుతుండడం గమనార్హం. ట్రంప్‌తో భేటీలో భాగంగా నెతన్యాహు హమాస్‌పై ఇజ్రాయెల్ యుద్ధం, బందీల విడుదల, ఇరాన్ అణుసంక్షోభం, తమ దేశంపై విధించిన 17 శాతం టారిఫ్‌లపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గాజాలో యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి నెతన్యాహు వాషింగ్టన్ పర్యటనకు వెళ్లడం ఇది నాలుగోసారి.

## విరాళాల్లో ఎక్కువ బిజెపికే..

### నివేదికలు బయటపెట్టిన ఎడిఆర్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 7:** జాతీయ పార్టీలు 2023-24 సంవత్సరంలో సాధించిన విరాళాలను అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్(ఎడిఆర్) బయటపెట్టింది. ఈప్రకారం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి అత్యధిక విరాళాలు అందాయి. ఆ పార్టీకి రూ.2243కోట్లు సమాకూరాయి. ఇక అన్నిపార్టీలకు వచ్చిన విరాళాల మొత్తం రూ.2544.28 కోట్లుగా ఉంది. గత ఏడాది ఈసంఖ్య రూ.12,547 కోట్లుగా ఉంది. ఈ ఏడాది వచ్చిన మొత్తం వారళాల్లో ఒక్క కాషాయపార్టీయే 88శాతం వరకూ వచ్చాయి. విరాళాల్లో 211 శాతంపెరుగుదల కనిపించింది. ఇక ఆ తర్వాత రూ.281 కోట్లతో కాంగ్రెస్ రెండోస్థానంలో ఉంది. ఆమ్ ఆద్మీపార్టీ, సీపీఎం నేషనల్ పీపుల్స్ లాంటిపార్టీలకు తక్కువ మొత్తంలో విరాళాలు వచ్చాయి. ఇక బిఎస్పీ మరోసారి తమకు ఎలాంటి విరాళాలు రాలేదని ప్రకటించింది.

# ట్రంప్ టారిఫ్‌ల దెబ్బతో అమెరికాకు తగ్గనున్న భారత్ ఎగుమతులు



**వాషింగ్టన్, ఏప్రిల్ 7:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల దెబ్బ భారత్‌పై భారీగానే ఉండబోతోంది. ఈ ప్రభావంతో ఆ దేశానికి ఈ యేడాది భారత్ నుంచి ఎగుమతుల విలువ తగ్గనుందని ప్రముఖ డేటా అనాలసిస్ సంస్థ గ్లోబల్ ట్రేడ్ రిసెర్చ్ ఇనిషియేటివ్ అంచనా వేసింది. అమెరికా సుంకాలు పెరగడం వల్ల సముద్ర ఉత్పత్తులు, బంగారం, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ తదితర రంగాల నుంచి భారత్ చేసే ఎగుమతుల విలువ ఈ యేడాది 5.76 బిలియన్ డాలర్ల మేర తగ్గే అవకాశం ఉందని వెల్లడించింది. అయితే ఎంపిక చేసిన ఉత్పత్తి విభాగాల్లో భారత్‌కున్న పోటీతత్వం కొన్ని నష్టాలు తగ్గించడంలో సహాయపడుతుందని పేర్కొంది. స్వల్ప లాభాలు సాధించగల రంగాల్లో వస్త్ర తయారీ, దుస్తులు, సిరామిక్ ఉత్పత్తులు, అకర్బన రసాయనాలు, ఫార్మా ఉత్పత్తులు ఉన్నట్లు వెల్లడించింది. ప్రతీకార సుంకాల చర్యల్లో భాగంగా భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 26 శాతం టారిఫ్‌లు విధించిన విషయం తెలిసిందే. 'వివరణాత్మక వాణిజ్య డేటా, టారిఫ్ షెడ్యూళ్ల ప్రకారం.. 2025లో భారత్ నుంచి అమెరికాకు ఎగుమతుల్లో 5.76 బిలియన్ డాలర్లు లేదా 6.41 శాతం క్షీణత నమోదవుతుందని అంచనా వేస్తున్నాం' అని గ్లోబల్ ట్రేడ్ రిసెర్స్ ఇనిసియేటివ్ (జిటిఆర్ఐ) వెల్లడించింది. 2024లో అమెరికాకు భారత ఎగుమతుల విలువ 89.81 బిలియన్ డాలర్లుగా ఉంది. అనేక కీలక ఉత్పత్తి రంగాల ఎగుమతుల్లో తగ్గుదల కనిపించే అవకాశం ఉందని జిటిఆర్ఐ అంచనా వేసింది. చేపలు, ఇతర సముద్ర ఉత్పత్తుల ఎగుమతులు 20.2 శాతంచ ఇనుము, ఉక్కు ఎగుమతులు 18 శాతం, వజ్రాలు, బంగారం ఉత్పత్తుల ఎగుమతులు 18 శాతం, వజ్రాలు, బంగారం ఉత్పత్తులు 15.3 శాతం, వాహనాలు, విడిభాగాల ఎగుమతులు 12.1 శాతం, ఎలక్ట్రికల్, టెలికాం, ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల ఎగుమతులు 12 శాతం మేర తగ్గే అవకాశం ఉందని వివరించింది.

## సిఎం పదవిపై స్పష్టత ఇస్తేనే కెపిసిసి వదిలేస్తా..

### హైకమాండ్‌కు స్పష్టం చేసిన డికె శివకుమార్



**బెంగళూరు, ఏప్రిల్ 7:** కర్ణాటక కాంగ్రెస్‌లో మరో కుమ్ములాట రేగింది. కర్ణాటక పిసిసి అధ్యక్షపదవి వీడేందుకు డికెశివకుమార్ ససేమిరా అన్నారు. కాంగ్రెస్ హైకమాండ్‌కు ఆయన తేల్చి చెప్పారు. రెండురోజుల ఢిల్లీపర్యటన తర్వాత ఆయన బెంగళూరుకు తిరిగివచ్చారు. ఢిల్లీ పర్యటనలతో శివకుమార్‌తోపాటు సీఎం సిద్ధరామయ్య ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ, ఎఐసిసి పెద్దలను కలిసారని సమాచారం. తనకు సీఎం పీఠం విషయంలో స్పష్టమైన హామీ ఇచ్చేవరకూ కెపిసిసి అధ్యక్షపదవిని వీడేదిలేదని అధిష్టానానికి డికె స్పష్టంచేసినట్లు పార్టీ వర్గాలు చెపుతున్నాయి. దీనితో ఈ ఏడాది చివరిలో జరగనున్న జిల్లాపరిషత్, తాలూకా పంచాయితీల ఎన్నికలు ముగిసేవరకూ కెపిసిసి నాయకత్వ మార్పులేనట్లేనని సీఎం సిద్ధరామయ్య ఆతని వర్గం మంత్రులకు ఎఐసిసి పెద్దలు తెలియజేసారు. కెపిసిసి అధ్యక్షుడిగా డికె పొడిగింపు ఇవ్వనున్నట్లు పరోక్షంగా సిద్ధరామయ్య మంత్రులకు ఢిల్లీపెద్దలు సంకేతాలిచ్చినట్లు తెలిసింది. డికెఎస్‌ను పిసిసి పదవినుంచి తప్పించాలని పలువురు మంత్రులు కొంతకాలంగా డిమాండ్ చేస్తున్నారు. సీఎం పీఠానికి పోటీగా మారిన డీకేకు చెక్‌పెట్టేందుకు సిద్ధరామయ్య వారికి పరోక్షంగా మద్దతు తెలుపుతున్నట్లు సమాచారం. సిద్ధరామయ్యకు సన్నిహితుడైన మంత్రి కెఎన్ రాజన్న ఒక వ్యక్తి ఒక పదవి అనే పార్టీ విధానాన్ని ఈసందర్భంగా ప్రస్తావిస్తున్నారు. అయితే హనీట్రాప్ వివాదంలో చిక్కుకోవడంతో రాజన్న ఈ మధ్య వెనక్కి తగ్గారు. ఈ పదవిని ఆశిస్తున్న మంత్రి సతీశ్‌జర్కిహోళి కూడా బాహాటంగానే కెపిసిసి అధ్యక్షమార్పుపై వ్యాఖ్యలు చేస్తున్నారు. కెపిసిసి చీఫ్‌పదవిని వదిలేందుకు డికే సుముఖంగా లేరని తెలుస్తోంది. మొదటినుంచి తాను ఆశిస్తున్న సీఎం పీఠం దక్కక ఉన్న పదవికూడా ఊడిపోతే పార్టీలోప్రభుత్వంలో తన పరపతి తగ్గిపోతుందని ఆయన భావిస్తున్నట్లు పార్టీ వర్గాల సమాచారం.



## మహానగరాల్లో తరచూ జరుగుతాయ్.. జాగ్రత్తగా ఉండాలి

### లైంగిక వేధింపులపై కర్ణాటక హోంమంత్రి వ్యాఖ్యలపై రగడ

**బెంగళూరు, ఏప్రిల్ 7:** లైంగిక వేధింపుల పరంగా కర్ణాటక హోంమంత్రి జి.పరమేశ్వర చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు ఇపుడు రచ్చకెక్కాయి. ఇటీవల బెంగళూరునగరంలో ఒకయువతిపై లైంగిక దాడిజరిగిన విషయంపై మాట్లాడుతూ బెంగళూరు వంటి పెద్దపెద్దనగరాల్లోని వీధుల్లో మహిళలపై ఇటువంటి ఘటనలు తరచుగా జరుగుతుంటాయని ఆయన అన్నారు. అయితే ఆ యువతిపై లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తిని పోలీసులుఅదుపులోకి తీసుకున్నారని తెలిపారు. ఆతడిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈఘటనపై ఇప్పటికే కమిషనర్‌తో మాట్లాడినట్లు పరమేశ్వర చెప్పారు. ఇలాంటిఘటనలు మళ్లీ జరక్కుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని బహిరంగప్రదేశాల్లో నిరంతరం పోలీసులుపెట్రోలింగ్ కొనసాగించాలని హోంమంత్రి ఆదేశించారు. అయితే మంత్రిచేసిన వ్యాఖ్యలపై నెటిజన్లు అభ్యంతరం వ్యక్తంచేస్తున్నారు. మహిళలను వేధిస్తున్న ఆకతాయిపై కఠినచర్యలు తీసుకో కుండా అత్యున్నతస్థానంలో ఉన్న వ్యక్తులు ఈవిధమైన వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని మండిపడుతున్నారు. సుద్ద గుంటెపాల్య ప్రాంతంలోని ఒక వీధిలో ఇద్దరు యువతులు నడుచుకుంటూ వెళుతుండగా ఒక వ్యక్తి ఒక్కసారిగా వెనకనుంచి వచ్చి వారిలో ఓ యువతిని అసభ్యంగా తాకి అక్కడినుంచి పరారయ్యాడు. ఏంజరుగుతుందో తెలియక షాక్ అయిన యువతులు భయంతో అక్కడి నుంచి వెళ్లిపోయారు. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయనప్పటికీ ఈ సంఘటన విడియో సోషల్ మీడియాలో వైరల్‌కావడంతో మొత్తం వెలుగులోకివచ్చింది. బెంగళూరులో గతంలోనూ ఇలాంటిఘటనలు జరిగాయని అటువంటి ఆకతాయిలకు పోలీసులు తగిన బుద్ధి చెప్పాలని నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. విడియో ఆధారంగా పోలీసులు కేసునమోదు చేసి నిందితులను అదుపులోకి తీసుకున్నామని ప్రకటించారు.

# యువతకు ఇస్తామన్న ఉద్యోగాలేవీ..

### భయపడి పారిపోతున్న సంకీర్ణ సర్కార్ బీహార్ ఎన్ఎస్‌యుఐ ర్యాలీలో రాహుల్ గాంధీ



**బెగుసరాయ్(బీహార్), ఏప్రిల్ 7:** బీహార్‌లోని సంకీర్ణ ప్రభుత్వం యువతకు ఇస్తామన్న ఉద్యోగాలేవీ, భయపడి పారిపోకండి యువతకు ఉపాధిచూపించాలని ఎఐసిసి నాయకుడు రాహుల్‌గాంధీ పిలుపునిచ్చారు. ఎన్ఎస్‌యుఐ నేషనల్ ఇన్‌ఛార్జి కన్హయ్యకుమార్ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ బీహార్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. యువతకు ఉద్యోగాలు ఎప్పుడిస్తారని ప్రశ్నించారు. బీహార్‌ప్రభుత్వ అధికారులు, రాజకీయ నేతలు పారిపోవద్దని యువతకు ఉద్యోగాలివ్వాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వంచేస్తున్న తప్పుడు ప్రచారాలు విని ప్రజలు ఇకపై మోసపోరన్నారు. తమ భవితవ్యాన్ని తాము రాసుకోడానికి బీహార్ యువత సిద్ధంగా ఉన్నారన్నారు. ఈకార్యక్రమానికి ముందు ఆదివారం రాహుల్ మీడియాతో మాట్లాడుతూ బీహార్‌లో నిర్వహిస్తున్న వైట్ టీషర్ట్ ఉద్యమంలో యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. విద్యార్థులు ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లడం ఆపాలని అందరం కలిసి రాష్ట్రంలో పెరుగుతున్న ద్రవ్యోల్బణం నిరుద్యోగం, ప్రైవేటీకరణ పేపం లీక్‌లు మొదలైన సమస్యలపై పోరాటంచేద్దామని పిలుపునిచ్చారు. రాహుల్‌మాటలపై బిజెపి స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీకి మరో పరాజయం రాబోతోందని ఎద్దేవాచేసారు. ఇప్పటివరకూ జరిగిన ఎన్నికల్లో రాహుల్‌గాంధీ మొత్తం కాంగ్రెస్ ఓడను ముంచేసారు. బీహార్‌లో కూడా అదే జరుగుతుందన్నారు. ఆయన ఎక్కడికి వెళితేఅక్కడ కాంగ్రెస్ మునిగిపోతుంది. ఛత్తీస్‌గఢ్ హరియాణా రాజస్థాన్, మధ్యప్రదేశ్; మహారాష్ట్ర ఢిల్లీ ఎన్నికల్లో ఆ విషయం ఇప్పటికే స్పష్టం అయిందని బీహార్‌లోకూడా కాంగ్రెస్‌ను ముంచేయడానికి బయలుదేరారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు దిలీప్‌జైస్వాల్ దుయ్యబట్టారు. ఈ ఏడాదిచివరిలో బీహార్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇటీవల రాష్ట్రంలో 40సంస్థాగత జిల్లాలకు కొత్త అధ్యక్షులను ప్రకటించింది. బీహార్‌లో అయినా గెలుపొందాలని కాంగ్రెస్‌నేతలు కొత్త వ్యూహాలు రచిస్తున్నారు. మళ్లీ అధికారం దక్కించుకోడానికి ఎన్డీయే ప్రభుత్వం సిద్ధం అవుతోంది.

## నేను బతికున్నంతకాలం అర్హులెవ్వరికీ నష్టం జరగదు

### టీచర్ల ఉద్యోగాలపై బెంగాల్ సిఎం మమతా బెనర్జీ



**కోల్‌కత్తా, ఏప్రిల్ 7:** పశ్చిమబెంగాల్‌లో ప్రభుత్వ, ఎయిడెడ్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న 25,753 మంది టీచర్లు, ఇతర సిబ్బంది నియామకం చెల్లుబాటుకాదంటూ సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుపై మమతా బెనర్జీ స్పందించారు. న్యాయస్థానం ఇచ్చిన తీర్పు విని శోకంతో తన గుండె బండరాయిగా మారిందన్నారు. తాను ప్రాణాలతో ఉన్నంతవరకూ అర్హులెవరూ తమ ఉద్యోగాలు కోల్పోలేరని హామీ ఇచ్చారు. ఆ తీర్పు ఆమోదయోగ్యంగా లేదు. ఇలా మాట్లాడుతున్నందుకు నన్ను జైల్లో పెట్టే అవకాశం లేకపోలేదు. ఎవరైనా నాకు సవాల్ విసిరితే వారికి జవాబు చెప్పగలను. అర్హులు ఉద్యోగాలు కోల్పోవడాన్ని తాను ఎంతమాత్రం భరించలేనని తానుప్రాణాలతో ఉన్నంతవరకూ వారి ఉద్యోగాలను కాపాడతానని టీచర్లతో సమావేశం అయిన దీదీ అన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వం, ఎయిడెడ్‌పాఠశాలల్లోపనిచేస్తున్న 25,753 మంది టీచర్లు సిబ్బంది నియామక ప్రక్రియలు యావత్తూ కళంకపూరితంగా అక్రమాలతో కూడుకుని ఉన్నదని సుప్రీంకోర్టు ఇటీవల ప్రకటించింది. టీచర్లు, ఇతర సిబ్బంది నియామకాన్ని రద్దుచేస్తూ కోల్‌కత్తా హైకోర్టు గత ఏడాది ఏప్రిల్‌లో వెలువరించిన తీర్పును సుప్రీంకోర్టుప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్‌ఖన్నా, జస్టిస్ సంజయ్‌కుమార్‌లతో కూడిన ధర్మాసనం సమర్థించిన సంగతి తెలిసిందే. భారీ స్థాయిలోమోసాలకు పాల్పడ్డారంటూ ధర్మాసనం పేర్కొంది. హైకోర్టు ఆదేశాలను కొన్ని మార్పులతో యథాతథంగా ఉంచుతున్నట్లు ప్రకటించింది. మానవీయ కారణాల రీత్యా కొందరు దివానయంగులకు, తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నవారికి ఈ కోర్టు తన తీర్పునుంచి మినహాయింపునిచ్చింది. వారు ఉద్యోగాల్లోనే ఉంటారని స్పష్టంచేసింది. ఈతీర్పుపై స్పందించిన టిఎంసి ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేస్తోంది. దీనిపై మరోసారి దీదీ స్పందించి తానుండగా ఎవ్వరికీ ఏమీ కానీయబోనని భరోసా ఇచ్చారు.

# ట్రంప్ దారికొచ్చిన వియత్నాం, తైవాన్?



**వాషింగ్టన్, ఏప్రిల్ 7:** అమెరికా భారీగా విధించిన సుంకాల దెబ్బకు వియత్నాం, తైవాన్ డొనాల్డ్ ట్రంప్ దారికొచ్చినట్లు కథనాలు వెలువడుతున్నాయి. ఉభయ దేశాలు యుఎస్ వస్తువులపై జీరో టారిఫ్‌లను ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. ప్రతీకార సుంకాలు ప్రకటించిన 5 రోజుల్లో దాదాపు 50 దేశాల నుంచి శ్వేతసౌధానికి ఫోన్‌కాల్స్ వెళ్లినట్లు తెలుస్తోంది. వియత్నాం, తైవాన్ కూడా ట్రంప్ ప్రతీకార సుంకాల బాధిత దేశాల జాబితాలో ఉన్నాయి. అన్ని రకాల పన్నులను తొలగించేందుకు నిర్ణయించాయి. దీనిని వాణిజ్య చర్చలకు ప్రాతిపదికగా పేర్కొన్నట్లు సమాచారం. ఇటీవల వియత్నాంపై అమెరికా 46 శాతం సుంకాలను విధించింది. దీంతో ఆ దేశాధినేత టూ లామ్ అమెరికా అధ్యక్షుడితో చర్చలు జరిపారు. తర్వాత మాట్లాడుతూ ఫోన్‌కాల్ చర్చల్లో చాలా పురోగతి సాధించినట్లు వెల్లడించారు. అమెరికాతో తాము ఓ ఒప్పందం చేసుకోగలిగితే.. ఆ దేశ వస్తువులపై సుంకాలను జీరో చేస్తామని చెప్పారు. ఇప్పటికే చాలా రకాల సుంకాలను అమెరికా వస్తువులపై నుంచి తొలగించింది. మరోవైపు ద్వీప దేశమైన తైవాన్ కూడా వియత్నాం బాటలోనే ప్రయాణించాలని నిర్ణయించింది. తైపీపై అమెరికా 32 శాతం సుంకాలను విధించింది. దీంతో ఆ దేశాధ్యక్షుడు లాయ్ చింగ్ తె ఆదివారం కీలక సమావేశం నిర్వహించి.. అమెరికాతో వాణిజ్యానికి ఉన్న అడ్డంకులను తొలగించాలని నిర్ణయించారు. తైవాన్‌కు చెందిన టిఎస్ఎంసి సంస్థ అమెరికాలో 100 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. మరోవైపు భారత్, ఇండోనేసియాలు ట్రంప్ పన్నులకు ప్రతిస్పందించకూడదని నిర్ణయించాయి. చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని భావిస్తున్నాయి. ఇండోనేసియా ఆర్థిక మంత్రి దీనిపై మాట్లాడుతూ ఇరు పక్షాలకు లాభదాయకంగా ఉండే పరిష్కారం కోసం చూస్తున్నట్లు వెల్లడించారు.

## రాజస్థాన్‌లో సూర్యుడి ప్రతాపం: 1998 ఏప్రిల్ రికార్డు బద్దలు

**జైపూర్, ఏప్రిల్ 7:** రాజస్థాన్‌లో భానుడు భగ్గున మండుతున్నాడు. దాంతో జనం ఇళ్ల నుంచి అడుగు బయట పెట్టాలంటేనే భయంతో వణికిపోతున్నారు. ముఖ్యంగా జైసల్మేర్, బర్మేర్ పట్టణాల్లో ఎండలు మండిపోతున్నాయి. రాన్ను రెండు మూడు రోజులు కూడా ఎండలు మరింత పెరిగే అవకాశం ఉందని జైపూర్‌లోని వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. బర్మేర్‌లో అత్యధిక గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం 45.6డిగ్రీల సెల్సియన్ ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయని, సీజనల్ సగటు కంటే ఇది 6.8 డిగ్రీల సెల్సియన్ అధికమని చెప్పారు. బర్మేర్‌లో 1998 ఏప్రిల్ మొదటి వారంలో 45.2 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని, ఈ ఏప్రిల్ తొలి వారంలో అంతకంటే 0.4 డిగ్రీలు ఎక్కువగా 45.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వెల్లడించారు. అయితే బర్మేర్‌లో పగటి ఉష్ణోగ్రతలు మాత్రమే కాకుండా రాత్రి ఉష్ణోగ్రతలు కూడా గత వారం రోజులుగా ఎక్కువగానే నమోదవుతున్నాయని వాతావరణ అధికారులు తెలిపారు. సోమవారం 28.8 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని, ఇది కూడా సగటు కంటే 6.4 డిగ్రీల సెల్సియస్ అధికమని చెప్పారు. జైసల్మేర్‌లో కూడా 45 డిగ్రీల కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని అన్నారు. రాజస్థాన్‌లోని మొత్తం 21 నగరాల్లో 40 డిగ్రీల కంటే అధిక ఉష్ణోగ్రతలే రికార్డవుతున్నాయని చెప్పారు.

# సకాలంలో అర్జీలను పరిష్కరించాలి

**పి.జి.ఆర్.ఎస్ కు జిల్లా అధికారులు తప్పక హాజరవ్వాలి**

**జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్**

అనకాపల్లి, ఏప్రిల్ 7, (ప్రభాత వార్త) :

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి.జి.ఆర్.ఎస్.) కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పక హాజరు కావాలని హాజరుకావాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో నిర్వహించిన పి.జి.ఆర్.ఎస్. కార్యక్రమంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, జాయింట్ కలెక్టరు ఎమ్. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, ప్రత్యేక డిప్యూటీ కలెక్టరు ఎస్.వి.ఎస్. సుబ్బలక్ష్మి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుండి తీసుకున్న అర్జీల గుర్చి వెంటనే సంబంధిత అధికారులకు వివరాలు అడిగి తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం జిల్లా అధికారులతో పెండింగు అర్జీలపై సమీక్ష నిర్వహిస్తూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని తెలిపారు. పిజిఆర్ఎస్ కార్యక్రమానికి జిల్లా అధికారులు మాత్రమే హాజరుకావాలని, దిగువస్థాయి సిబ్బందిని పంపించకూడదని ఆదేశించారు. అదేవిధంగా డివిజను, మండల, గ్రామస్థాయిలలో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి సంబంధిత అధికారులు తప్పక హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కారం అయ్యే సమస్యలను పరిష్కరించి ధరఖాస్తుదారునికి తెలియజేయాలని, పరిష్కారం కాని ధరఖాస్తుల గుర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా తెలియజేయడం ద్వారా అర్జీలు రీఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలని, ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించాలని సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖకు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేయాలని, గడువులోపల చర్యలు తీసుకోవాలన్నారు. విభిన్న ప్రతిభావంతులు, వృద్ధులైన అర్జీదారుల నుండి ప్రత్యేక డిప్యూటీ కలెక్టరు ఎస్.వి.ఎస్. సుబ్బలక్ష్మి నేరుగా వారి వద్దకు వెళ్లి ఫిర్యాదులు స్వీకరించారు. అర్జీల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని విభిన్న ప్రతిభావంతులు, వృద్ధుల సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు.

## నర్సీపట్నం టౌన్‌లో 12 పనులకు శంకుస్థాపన

విశాఖపట్నం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

స్పీకర్ అయ్యన్న చొరవతో నర్సీపట్నం టౌన్ కొత్త రూపు సంతరించుకుంది. నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలో గబ్బాడ వీధి 26వ వార్డులో ఒక వర్కు, పీఎంపాలెం 1వ వార్డు, బీసీ కాలనీ 2వ వార్డులో 8 వర్కులు, 28వ వార్డులో 3 వర్కులు కలిపి మొత్తం 12 వర్కులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించబడింది. స్పీకర్ అయ్యన్నపాత్రుడు సతీమణి చింతకాయల పద్మావతి , టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రతి వార్డులో మహిళలు హారతులతో వీధి వీధికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడిన చింతకాయల విజయ్ గత పాలకుల పట్టించుకోని 28వ వార్డు వరకు అభివృద్ధి స్ఫూర్తితో ముందుకు సాగుతోంది. గతంలో పాలకులు మట్టి రోడ్డే మిగిల్చారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 నెలల వ్యవధిలోనే 28వ వార్డుకు 1.8 కోటి రూపాయలు, ఒకటి రెండు వార్డులకు రూ.1.50 కోట్లతో 8 వర్కులకు, శంకుస్థాపన చేయగలిగాం అని అన్నారు. మట్టిరోడ్లకు బదులుగా అన్ని సిసి రోడ్లు మరియు డ్రైనతో అభివృద్ధి పనులు చేపడుతున్నాం," అని అన్నారు. అలాగే, "నర్సీపట్నం మొత్తం మట్టిరోడ్లు లేకుండా చేయడమే లక్ష్యంగా ముందడుగు వేస్తున్నాం అని అన్నారు. రూ.4.50 కోట్లతో పెద్ద చెరువును హైదరాబాద్ ట్యాంక్‌బండ్ తరహాలో అభివృద్ధి చేయనున్నాం. టౌన్ మొత్తానికి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. కూటమి ప్రభుత్వంలో అమరావతి, పోలవరం తో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తుంది," అని పేర్కొన్నారు. "గత ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటీని పట్టించుకోలేదు. ప్రజలు వివరించిన సమస్యలను పట్టించుకోకుండా విస్మరించారు" అని అన్నారు. వార్డు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం," అని చెప్పారు. చింతకాయల పద్మావతి గారు మాట్లాడుతూ %-% "26వ వార్డు కౌన్సిలర్ గా నాలుగేళ్లలో వీధి లైట్ వేసే స్థితి లేకపోయింది. స్వంత నిధులతో కొంత అభివృద్ధి చేశాం. చివరకు గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారి సహకారంతో రూ.40 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాం అని అన్నారు. మిగిలిన అన్ని పనులు మూడు నెలల్లో పూర్తవుతాయి," అని స్పష్టం చేశారు. వారు ఆస్పత్రిలో పోస్ట్‌మార్టం గదిని మెరుగుపరిచే విషయాన్ని కమిటీ సమావేశంలో ప్రస్తావించినున్నట్టు తెలిపారు. ప్రస్తుతం మిగిలిన అన్ని పనులు సకాలంలో పూర్తి చేయాలని పథకం సిద్ధం చేసినట్లు వెల్లడించారు. మున్సిపాలిటీ అభివృద్ధిలో 8 నెలల్లో రూ.20 కోట్ల మేరకు పలు పనులు చేపట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. రానున్న ఐదు సంవత్సరాల్లో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే లక్ష్యమని పద్మవతి గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో 28వ వార్డు కౌన్సిలర్ డబ్బీరు శ్రీకాంత్, ఒకటో వార్డ్ కౌన్సిలర్ లాలం వరహాలమ్మ, రెండవ వార్డ్ టిడిపి ఇన్చార్జ్ లాలం మురళీకృష్ణ, టిడిపి నాయకులు, కౌన్సిలర్లు, పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కలసిన సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త


కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ జనసేన పార్టీ విశాఖపట్నం నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అమెరికా లోని డల్లాస్ లో మంత్రి నివాసం లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విశాఖ నగర పరిధిలో అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు..

## డాక్టర్ మాల్యదను అభినందించిన ఎంపీ శ్రీభరత్

విశాఖపట్నం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉగాది పురస్కారం అందుకున్న గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ ఫ్యాకల్టీ సభ్యురాలు డాక్టర్ మాల్యద ను గీతం అధ్యక్షుడు, విశాఖ ఎంపీ ఎమ్.శ్రీభరత్ అభినందించారు. సోమవారం గీతం విశ్వవిద్యాలయం ద్వారా భారతీ కళారూపాలపై యువతలో మరింత అవగాహన పెంచాలని, భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకోవాలన్న ఆకాంక్షను శ్రీభరత్ వ్యక్తం చేశారు. కూచిపూడి నృత్యకళా కారిణి కూడా ఐన డాక్టర్ మాల్యద శాస్త్రీయ నృత్య రీతులపై పరిశోధనలకు అన్నామలై విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ ను అందుకున్నారు, అలాగే రేవా విశ్వవిద్యాలయం నుంచి భారతీయ సంస్కృతి పై ముఖ్యంగా పురాణాలు, దేవాలయ శిలాశాసనాలు మరియు క్లాసికల్ గ్రంథాల ఆధారితంగా జరిపిన పరిశోధనలకు డాక్టరేట్ అందుకున్నారు.

## ఏది వాస్తవం ..!



(7వ పేజీ నుంచి తరువాయి)

కారణంగా పరీక్షకు సకాలంలో హాజరు కాలేక పోయినట్లుగా విద్యార్థుల తల్లిదండ్రులు ఆక్రోశిస్తున్నారు. పోలీస్ వర్గాలు మాత్రం ఈ ఆరోపణలో నిజం లేదని తోసిపుచ్చుతున్నారు. ఉదయం 7 గంటలకే పరీక్షా కేంద్రాలకు పరీక్షార్థులు హాజరు కావాల్సి ఉందని, సమయం ప్రకారం పరీక్ష హాలు గేట్ మూసివేయడం తో ఆలస్యంగా పరీక్ష హాలు వద్దకు వచ్చిన వారు పరీక్షకు సమయం మీరిపోయినందున నిబంధనల ప్రకారం అనుమతించబడలేదన్నారు. దీన్ని వక్రీకరించి సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు.

**పోలీసుల వివరణ ఇలా ఉంది:**

పెందుర్తిలోని చిన ముషిడివాడలోని ఐయాన్ డిజిటల్ జోన్ భవనంలో ఉన్న రెండు పరీక్షా కేంద్రాలకు 1వ షిఫ్ట్ (రోజువారీ పరీక్షలు 2 షిఫ్టలలో జరుగుతాయి) జరుగుతాయన్నారు. కొంతమంది జెఈఈ (మెయిన్స్) పరీక్ష అభ్యర్థులు ఆలస్యంగా రావడానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటన కాన్వాయి కారణం కాదన్నారు. జేఈఈ పరీక్షల అడ్మిట్ కార్డ్ ప్రకారం, ప్రతీ అభ్యర్థి ఉదయం 7 గంటలకు రిపోర్ట్ చేయాలన్నారు. పరీక్షా కేంద్రం గేట్ ఉదయం 8:30 గంటలకు మూసివేయబడుతుందనీ,. అయితే డిప్యూటీ సీఎం కాన్వాయ్ ఉదయం 8:41 గంటలకు సదరు జంక్షన్ గుండా వెళ్ళిందన్నారు. కాబట్టి, ఉదయం 8:41 గంటలకు ఆ ప్రాంతం గుండా డిప్యూటీ సీఎం కదలికకూ, ఉదయం 7:00 గంటలకు రిపోర్ట్ చేయాల్సిన విద్యార్థులు ఆలస్యంగా రావడానికి ఎటువంటి సంబంధం లేదని స్పష్టంగా తెలుస్తుందన్నారఅంతేకాకుండా, ఏప్రిల్ 02న ఈ పరీక్షలు ప్రారంభమైనప్పటి నుండి ప్రతి పరీక్ష రోజున మొదటి షిఫ్ట్ పరిశీలిస్తే కేంద్రంలో 81,65,76,61 మంది గైర్హాజరైన అభ్యర్థుల సంఖ్య (ఆలస్యంగా వచ్చిన వారితో సహా) ఉందన్నారు. అంటే గైర్హాజరైన విద్యార్థుల సంఖ్య (ఆలస్యంగా వచ్చిన వారితో సహా) సోమవారం తక్కువగా ఉందన్నారు. పరీక్షార్థులు సర్వీస్ రోడ్డు పక్కన ఉన్న పైన పేర్కొన్న పరీక్షా కేంద్రానికి స్వేచ్ఛగా వెళ్లేలా చూసేందుకు ఉదయం 08:30 గంటల వరకూ బిఆర్‌టిఎస్ రోడ్డు, గోపాలపట్నం - పెందుర్తి సర్వీస్ రోడ్లలో ట్రాఫిక్‌ను నిలిపివేయలేదనీ స్పష్టం చేశారు.

**తల్లి దండ్రులు చెప్పిన వివరణ మరోలా ఉంది:**

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కారణంగా జేఈఈ అడ్వాన్స్ పరీక్షలను విద్యార్థులు రాయలేకపోయానేది తల్లిదండ్రులు చేసిన ఆరోపణ. పెందుర్తి విద్యార్థులకు అయాన్ డిజిటల్ జేఈఈ పవన్ కాన్వాయ్ అడ్డుగా వచ్చిందనీ, దీంతో పరీక్షా కేంద్రానికి విద్యార్థులు పరీక్షా కేంద్రానికి ఆలస్యంగా వెళ్లారనేది వీరి ఆరోపణ. పరీక్ష రాయకుండానే 23 మంది విద్యార్థులు వెనుదిరిగారనీ , పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. పెందుర్తిలో జేఈఈ అడ్వాన్స్ ఎగ్జామ్ ఉదయం 8.30 జరగనుండగా పవన్ కాన్వాయ్ కారణంగా పరీక్షా కేంద్రానికి 8.32కి వచ్చారని వీరు చెప్పిన వివరణ. ఆ రెండు నిమిషాలు కూడా పవన్ వస్తున్నారని పోలీస్ అధికారులు ట్రాఫిక్ నిలిపి వేశారని, లేదంటే పరీక్షా కేంద్రానికి సమయానికి చేరుకునే వారమని విద్యార్థులు చెప్పారు. పవన్ కళ్యాణ్ వస్తున్న మార్గంలోనే ఎగ్జామ్ సెంటర్ ఉందని, పవన్ వస్తున్నారనే కారణంతో ప్రొటోకాల్ దృష్ట్యా పోలీసులు ట్రాఫిక్ నిలిపివేశారనేఆరోపణ వీరు చేశారు. కాబట్టే రెండు నిమిషాలు ఆలస్యంతో పరీక్షా కేంద్రానికి వచ్చామని, ఆలస్యమైందని అధికారులు తమని పరీక్ష రాసేందుకు అనుమతి ఇవ్వలేదని చెప్పారు. ఈ విషయంలో పవన్ జోక్యం చేసుకుని ఆ 23 మంది విద్యార్థులకు జేఈఈ అడ్వాన్స్ పరీక్ష నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు.

# సింహాద్రి అప్పన్న కళ్యాణం చూద్దాం రారండి

## కళ్యాణానికి సర్వం సిద్ధం



సింహాచలం ఏప్రిల్ 7 ప్రభాత వార్త

ఉత్తరాంధ్ర ఆరాధ దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక కల్యాణం అత్యంత వైభవంగా జరగనుంది. సింహాచలంలో కొలువుదీరిన శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారికి వార్షిక కళ్యాణం మహోత్సవాన్ని నేడు చైత్ర శుద్ధ ఏకాదశి రోజున అంగరంగ వైభవంగా జరుగును. ఈ కార్యక్రమానికి నాందిగా సోమవారం ఆలయ కార్యనిర్వహణాధికారి కె.సుబ్బారావు ఆధ్వర్యంలో స్థానాచార్యులు డాక్టర్ టి పి రాజగోపాల్ ప్రధాన అర్చకులు శ్రీనివాసచార్యులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రాజు ఇంజనీరింగ్ అధికారులు తో కలిసి రథసారథి లక్ష్మణ్ రావు ,సిబ్బందితో రథం సిద్ధం చేశారు .వార్షిక కళ్యాణం ఉత్తర రాజగోపురం నకు ఎదురుగా గల కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసే భారీ వేదిక మీద పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారము వైదికులు శాస్త్రోత్తముగా ఈ కళ్యాణాన్ని నిర్వహిస్తారు .గోవిందరాజు స్వామి శ్రీదేవి భూదేవిల ఉత్సవ మూర్తులను శోభయమానముగా అలంకరించి వేదికపై అధిష్ఠంపచేసి విష్వక్సేన పూజ పుణ్యా వచనము యజ్ఞోపవీతాధారణ జీలకర్ర బెల్లం మాంగల్య ధారణ తలంబరాలు తదార ఘటాలు ఈ ఉత్సవంలో భక్తులకు ఆనందాన్ని కల్పిస్తాయి అంతకుముందు కొట్నాల ఉత్సవము ద్వారా వీధుల్లో రథోత్సవాన్ని నిర్వహిస్తారు ఈ రథోత్సవానికి దేవస్థానం అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు ఆలయ కార్యనిర్వహణాధికారి కె .సుబ్బారావు స్థానాచార్యులు శ్రీ మాన్ టీ పి రాజగోపాల్ ప్రధాన అర్చకులు శ్రీనివాసచార్యులు ఇతర అధికారులు వైదిక పెద్దలు పెద్ద ఎత్తున భక్తులు ఈ కళ్యాణములో పాలుపంచుకుంటారు.

కళ్యాణము తిలకించే భక్తుల కోసం వివిధ ప్రదేశాల్లో ఎల్ ఈ డి స్క్రీన్ లను ఏర్పాటు చేశారు.

ఎదుర్కోలు ఉత్సవము జోడు భద్రములు వద్ద జరుగును. ఉత్సవము రాత్రి 6:30 నుండి 7:30 వరకు జరుగును .రథోత్సవము ఎదురు సన్నహోత్సవం పూర్తయిన పిదప స్వామివారి అలంకరణ పూర్తి చేసుకుని రాత్రి 8:30 నుండి సాంప్రదాయ పద్ధతిన రథోత్సవమును ప్రారంభమగును .

రథోత్సవంలో పాల్గొనే భక్తులు బారికెడల వెలుపల నుండి వీక్షించాలని ఈవో తెలిపారు.

వివిధ ప్రదేశాల్లో చలువ పందిర్లు , మంచినీరు, మజ్జిగ ,ఏర్పాటు చేశారు. శ్రీ స్వామివారి కల్యాణం రోజున భక్తులను కొండ దిగువ నుండి కొండపైకి , కొండపైనుండి కొండ క్రింద కు తీసుకొని వెళుటకు కళ్యాణం పూర్తయి రాత్రి సుమారు ఒంటిగంట వరకు నిరంతరము దేవస్థానం బస్సులు అందుబాటులో ఉంటాయని ఆలయ కార్య నిర్వహణ అధికారి తెలియజేశారు. మంగళవారంఉ?

4-00 గం?లకు : సుప్రభాత సేవ, ఆరాధన, విశేష హొమములు, బాలభోగము, బలిహరణం, మంగళాశాసనం

ఉ 7-30 గం?లకు దర్శనములు

ఉ 11-30 గం౹ఎల నుండి మ 12-30 గంల వరకు మహా రాజభోగము (దర్శనములు నిలుపుదల చేయబడును)

మ 2-30 గం౹ఎల నుండి మ 3-00 గంల వరకు మధ్యాహ్న విరామం

మ 3-00 గం౹ఎల నుండి మ 3-30గంల వరకు కొట్నాల ఉత్సవం

సా 4-00 గంల నుండి రా 6-30గంల వరకు ఆరాధనం, విశేష హొమములు, గ్రామ బలిహరణం, ధ్వజారోహణం రా? 6-30 గంల నుండి రా 7-30 గంల వరకు

: ఎదురు సన్నాహ మహోత్సవం, బంగారు తోళిక్కినియాన్ పై తిరువీధి సేవ, ముత్యాల పల్లకిలో అమ్మవార్ల సేవ రా? 7-30 గంల నుండి రా 8-00 గం?ల వరకు రథం పై శ్రీ స్వామివారి అలంకరణం

రా 8-15 గంల నుండి రా 9-30 గం?ల వరకు : రథోత్సవం

10-30 : శ్రీ స్వామివారి తిరుకళ్యాణ మహోత్సవము ప్రారంభం.



## జీవీఎంసీని వీడని.. అవినీతి జాడ్యం

(7వ పేజీ నుంచి తరువాయి)

అదుపులోకి తీసుకున్నారు. ఈనెల ఒకటో తేదీన మద్రిపాలెంలో రైల్వే ట్రాక్ వద్ద ఆర్పిఎఫ్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు దుర్మరణం చెందారు. దీనికి సంబంధించి మరణ ధ్రువీకరణ పత్రం కోసం డేటా ఎంట్రీ ఆపరేటర్ చంద్రశేఖర్, అవుట్ సోర్సింగ్ సూపర్ వైజర్ వెంకటరమణ కలిసి రూ 50వేలు డిమాండ్ చేశారు. అంత ఇవ్వలేమని చెప్పి రూ. 20వేలు బేరం కుదుర్చుకున్నారు. ఈ నేపథ్యంలో శ్రీనివాసరావు కుటుంబీకులు అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్రయించారు. ఈ తరుణంలో సోమవారం సాయంత్రం మృతుడు శ్రీనివాసరావు కుమారుడు భాను ప్రకాష్ నుండి రూ.20వేలను డేటా ఎంట్రీ ఆపరేటర్ చంద్రశేఖర్, అవుట్ సోర్సింగ్ సూపర్ వైజర్ వెంకటరమణ లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. పట్టుబడును వీరిద్దరిని ఏసీబీ కోర్టులో హాజరు పరిచయం ఉన్నారు. ఈ దాడుల్లో ఏసీబీ డీఎస్పీలు నాగేశ్వరరావు,రమ్య, సీఐలు కిషోర్ కుమార్, శ్రీనివాసరావు, లక్ష్మణరావు,సుప్రియ, పాల్గొన్నారు.

## భూ సంబంధిత సమస్యలపై నిశిత పరిశీలన అవసరం

(7వ పేజీ నుంచి తరువాయి)

నాటి భూసేకరణకి చెందిన ఫిర్యాదులు ప్రస్తుతం వస్తున్నాయని, వాటికి సంబంధించి అన్ని అంశాలు లోతుగా పరిశీలించి పారదర్శకంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. న్యాయ పరమైన వాటిని మినహా మిగిలిన ఫిర్యాదులు, వినతులు గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. బాధితుల సమస్యలు స్వయంగా విని ఆయా అంశాలపై సంబంధిత అధికారులకి పలు సూచనలు చేశారు. సోమవారం ప్రజా దర్బార్ కి మొత్తం ఫిర్యాదులు- వచ్చాయి. వీటిలో - పరిపాలన విభాగం -8 , ప్లానింగ్ -10 , ఎస్టేట్ - 3, గణాంక - 1 విభాగాలకు సంబంధించిన ఫిర్యాదులు అందాయి. ఈ ప్రజాదర్బార్ లో జాయింట్ కమిషనర్ కె రమేశ్ , కార్యదర్శి మురళీకృష్ణ, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, ఎస్టేట్ అధికారి దయానిధి ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## కూటమితోనే గిరిజన ప్రాంతాభివృద్ధి

భవనం, రచ్చబండ తోపాటు పని సమస్యలను విన్నవించగా సమస్యలను పరిష్కరిస్తానని హామీని ఇచ్చారు. ఆ గ్రామస్తులు పండించిన చిరుధాన్యాల తో పాటు ఉత్పత్తులను స్టాల్స్ గా ఏర్పాటు చేసి డిప్యూటీ సీఎంకు వివరించారు. అనంతరం అక్కడినుంచి మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో సందర్శించి అడవి తల్లి బాట కార్యక్రమం ద్వారా పీఎం జన్మన్ పి ఎం జి ఎస్ వై ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పి ఆర్ ఆర్ టిఎస్పి పథకాల ద్వారా రూ 1005 కోట్లతో 1069 కిలోమీటర్లు మారుమూల గ్రామాల్లో రోడ్లు నిర్మాణం కు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ గిరిజన మారుమూల గ్రామంలో రోడ్లు లేక ఆదివాసి గిరిజనులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, అనారోగ్యాలకు గురైన గర్భిణీలు ప్రసవాలు చేయించుకోవాలన్నా డోలిమోతలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని దీన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కష్టాలను తీర్చడానికి మారుమూల గ్రామాల్లో రోడ్లు నిర్మాణానికి కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పచ్చటి అడవి తల్లికి నమ్ముకుంటే బువ్వ పెడతాదని గిరిజన ప్రాంత అభివృద్ధికి "అడవి తల్లి బాట"పేరుతో శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. గిరిజనుల జీవనశైలి మారాలి అంటే రోడ్డు లేని గ్రామాల్లో రోడ్డు సౌకర్యం కచ్చితంగా కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. గత వైసిపి ఐదేళ్ల పాలనలో కేవలం రూ 99 కోట్లు మాత్రమే రోడ్లకు ఖర్చు పెట్టారని విమర్శించారు. మన్యం ప్రాంతంలో కూటమి ప్రభుత్వానికి ఓట్లు పడకపోయినా పార్టీలకు సంబంధం లేకుండా రోడ్డు నిర్మించడంతోపాటు పలు అభివృద్ధి పనులు చేస్తున్నామని చెప్పారు. ఏజెన్సీ మన్యం వ్యాప్తంగా సుమారు 1170 గ్రామాలకు ప్రస్తుతం రోడ్లు లేవని దశలవారీగా ఆ గ్రామాలన్నింటికీ రోడ్లు నిర్మిస్తామన్నారు. గిరిజనుల నమ్మకాన్ని కొమ్ముచేయమని, మీకు గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని చెప్పారు. అరుకు ప్రాంతంలో టూరిజం బాగా అభివృద్ధి చెందాలి గిరి యువత కూడా టూరిజం పరంగా పెట్టుబడులు పెట్టి ఉపాధి పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలని యువతకు సూచించారు. యువత గంజాయి వ్యసనాలకు బానిసలై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, గంజాయిని సామాజిక ఆర్థిక సమస్యగా చూస్తామన్నారు. ఈ జోలికి యువత వెళ్లకుండా ఉండేందుకుగాను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వికాస్ కార్యక్రమం పేరిట అవగాహన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా లక్ష ఎకరాల్లో కాఫీ పంట సాగు చేయడానికి కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తానని చెప్పారు. కాఫీ పంట సాగుతో కూడా నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. మూఢనమ్మకాలను నమ్మి చట్టన్ని ఏ ఒక్కరూ చేతుల్లో తీసుకోవద్దని సూచించారు. పర్యావరణానికి, టూరిజానికి ఇబ్బంది కలగకుండా ఉండేవిధంగా చాపరాయి జలపాతంలో బ్రిడ్జి నిర్మిస్తామని రెండు నెలల్లో పనులు ప్రారంభిస్తామని స్పష్టం చేశారు.వచ్చే ఎన్నికల్లో మన్య ప్రాంతమంతా కూటమి పార్టీ జెండాలు రెపరెపలాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర విభజనతో రాష్ట్రం చాలా నష్టపోయిందని మూడు పర్యాయాలు కూటమి ప్రభుత్వానికి అధికారమిస్తే రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తామని చెప్పారు. అధికారం ఇచ్చిన మీకోసం ఒళ్ళుంచి పనిచేస్తామని, మీ ఆశీస్సులు మాకు ఎప్పుడూ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ సుభద్ర, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ,మాజీ మంత్రి మణికుమారి, ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, జిసిసి చైర్మన్ శ్రవణ్ కుమార్, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోనల్ చైర్మన్ దున్నదొర, ఎంపీపీ జడ్పీటీసీలు సిహెచ్ జానకమ్మ,,బి ఈశ్వరి, జిల్లా శాఖ అధికారులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డల్లాస్ లో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో పాల్గొన్న విశాఖ సౌత్ ఎమ్మెల్యే శ్రీనివాస్

విశాఖపట్నం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ అమెరికాలో పర్యటనలో భాగంగా డల్లాస్ లో జనసేన ఎన్ఆర్ఐ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ గత తొమ్మిది నెలల కాలంలో ఏపీలో ఎన్డీఏ కూటమి చేసిన అభివృద్ధిని తెలియపరిచారు .విశాఖపట్నం తో పాటు భోగాపురం ఎయిర్పోర్ట్ , పలు సంస్థలు విశాఖపట్నంలో పెట్టుబడి పెట్టడం గురించి వివరించారు. ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఏపీలో పలు ప్రాంతాల్లో భారీ పెట్టుబడులు పెట్టడానికి దిగ్గజ కంపెనీల ముందుకు వచ్చాయని వివరించారు .ఎమ్మెల్సీగా 4 సంవత్సరాలు అవకాశం ఉన్న ప్పటికీ వైసిపి పార్టీ రాజీనామా చేశానని, జగన్ వైఖరి నచ్చక వైసీపీ గుడ్ బై చెప్పానని అన్నారు. జనసేన పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ సౌత్ అభ్యర్థిగా ఆకాశం కల్పించారని, 65 వేల భారీ మెజారిటీతో గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు . అనంతరం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎన్నారై ప్రతినిధులు ,జనసేన పార్టీ శ్రేణులు, విద్యావంతులు, ప్రముఖులు, వివిధ రంగాల లో నిష్ణాతులైన పెద్దలు పాల్గొన్నారు...

## ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా అధికారులు కృషి చేయాలి..

**అత్యంత ప్రాధాన్యతతో విచారణ చేపట్టి అర్జీలు పునరావృతం కాని విధంగా అధికారులు పరిష్కరించాలి.**

**అర్జీలు పునరావృతం అయితే అధికారులదే బాధ్యత.**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో 447 విజ్ఞప్తులు**

**జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్**

విశాఖపట్నం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్" లో వచ్చిన అర్జీలకు అత్యంత ప్రాధాన్యతతో తక్షణమే ఓపెన్ చేసి, అర్జీల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత నివ్వడంతో పాటు అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, పునరావృతం కాని విధంగా సంతృప్తి కరమైన, నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన ఫిర్యాదుదారుల నుంచి అర్జీలు స్వీకరించి వారితో స్వయంగా మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకుని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ తో పాటు.... జిల్లా జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి భవానీ శంకర్, జి వి ఎమ్ సి అడిషనల్ కమిషనర్ వర్మ వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి విచ్చేసిన అర్జీదారుడు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందేలా సత్వర, శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాస్థాయి అధికారులు తప్పకుండా అర్జీదారులతో మాట్లాడి, సమస్య పూర్వాపరాలు తెలుసుకొని సరైన పరిష్కారం చూపాలని, అందువల్ల అర్జీలు పునరావృతం కాకుండా ఉంటాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.

**అధికారులతో సమీక్ష సమావేశం.**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రారంభానికి ముందుగా అధికారులతో జిల్లాకలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ నకు అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నారు. సీఎంఓ కార్యాలయం నుంచి వచ్చే అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపడం లో అధికారుల పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాస్థాయి అధికారులు అత్యంత ప్రాధాన్యతతో తక్షణమే అర్జీదారులతో మాట్లాడి శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతిరోజు కనీసం గంటపాటు అధికారులు శాఖాపరమైన సమీక్ష నిర్వహించి, పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ లో వచ్చిన అర్జీలకు శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అదేవిధంగా అర్జీలు ఎక్కువగా వస్తున్నట్లయితే ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసి అర్జీల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

జిల్లాలో వివిధ శాఖలలో పెండింగ్ లో ఉన్న అర్జీల పై సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీదారులతో స్వయంగా మాట్లాడి ఖచ్చితమైన సమాచారాన్ని అందించి, ఎటువంటి పొరపాట్లకు తావులేని విధంగా పరిష్కరించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అర్జీ పునరావృతం అయ్యిందంటే జిల్లా అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన గ్రీవెన్స్ లలో ఇంకా పరిష్కారం కాని దరఖాస్తుల వివరాలు అధికారులను అడిగి తెసుకుని పరిష్కారానికై దిశా నిర్దేశం చేశారు. పరిష్కరించిన అర్జీదారుల వద్దకు వెళ్లి వారి యొక్క ఫీడ్ బ్యాక్ ను సేకరించి మొబైల్ యాప్ ఫీడ్ బ్యాక్ కలెక్షన్ రిపోర్ట్ నందు నమోదు చేయాలని అధికారులను కలెక్టర్ అదేశించారు. వివిధ శాఖలలో పెండింగ్ లో ఉన్న కోర్టు కేసులపై సమీక్షించి, అధికారులు ప్రత్యేక దృష్టితో పెండింగ్ లేకుండా చూసుకోవాలని కలెక్టర్ అదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొత్తం 447 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు చెందినవి 235 ఉండగా, పోలీసు శాఖకు సంబంధించి 28, జీవీఎంసీ సంబంధించి 107 ఉన్నాయి. అలాగే ఇతర విభాగాలకు సంబంధించి 77 వినతులు వచ్చాయి.వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు

## ప్రియుడి మరణాన్ని జీర్ణించుకోలేక ప్రియురాలు ఆత్మహత్య

**- గోపాలపట్నం,చంద్రానగర్ లో ఘటన**

( విశాఖ క్రైమ్ /గోపాలపట్నం - ప్రభాత వార్త )

ప్రేమించిన వ్యక్తి చనిపోయాడనే మనస్తాపంతో ప్రియురాలు ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన గోపాలపట్నం గోపాలపట్నం పోలీస్ స్టేషన్ పరిధి చంద్రేనా నగర్ లో మంగళవారం జరిగింది . పోలీసుల సమాచారం మేరకు గోపాలపట్నం ,చంద్రానగర్ కు చెందిన గేదెల సుజాత (25) మద్రిపాలెంలోని ఓ ఏసీ మెకానిక్ షో రూమ్ లో పనిచేస్తుంది .ఆరిలోవ కు చెందిన కేజీహెచ్ మార్చురీ లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేసే ప్రశాంత్ కుమార్ ,సుజాత లు ప్రేమించుకొంటున్నారు. ఈ మేరకు ఏం జరిగిందో తెలియదు గానీ ప్రియుడు ప్రశాంత్ వాటర్ ట్యాంక్ లో పడిపోవడంతో అతనికి ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.. ఈ విషయం తెలుసుకొన్న ప్రియురాలు సుజాత ఆసుపత్రికి వెళ్లి ప్రియుడి మృతదేహానికి చూసి తట్టుకోలేక పోయింది.. తీవ్ర మనస్థాపానికి గురైన ఆమె ఇంటికి వెళ్లి గదిలో గడియ పెట్టుకొని ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొంది .. కుటుంబ సభ్యులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు.గోపాలపట్నం పోలీసులు ఘటన స్థానికి చేరుకొని మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం కేజీహెచ్ కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు .

## విశాఖ పోలీస్ కమిషనర్ పిజిఆర్ఎస్‌కు 102 ఫిర్యాదులు

(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)



విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 102 ఫిర్యాదులు వచ్చాయి . సీపీ శంఖబ్రత ప్రత్యక్షముగా పోలీసు కాన్ఫరెన్స్ హాల్ లో ఉండి, నగర సబ్-డివిజన్ ఏ.సి.పి లు , పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొనీ, ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాదిదారులతో మాట్లాడి, సమస్యలను తెలుసుకొన్నారు. తర్వాత సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి, సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.







## నర్సీపట్నం టౌన్‌లో 12 పనులకు శంకుస్థాపన

అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు
8 నెలల్లో అభివృద్ధి జోరు
అయ్యన్న చొరవతో టౌన్‌కు కొత్త రూపు - శంకుస్థాపనలతో పండుగ వాతావరణం
మట్టిరోడ్లకు గుడ్‌బై - నర్సీపట్నంలో అభివృద్ధికి శ్రీకారం

6 లో..

## జీవీఎంసీని వీడని.. అవినీతి జాడ్యం

**డెత్ సర్టిఫికెట్ జారీకి రూ. 40 వేలు లంచం**
**జీవీఎంసీ జ్ఞానాపురం జోన్ కార్యాలయంలో ఏసీబీ దాడులు**
**మరణ ధ్రువ పత్రం కోసం లంచం అడిగిన ఎంట్రీ ఆపరేటర్, అవుట్ సోర్సింగ్ సూపర్వైజర్**
**రూ.20 వేలు లంచం తీసుకుంటూ చిక్కిన ఉద్యోగులు**

గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) లో అవినీతికి అడ్డూఅదుపు లేకుండా పోతోంది. చిన్నస్థాయి సిబ్బంది నుంచి అధికారుల వరకు పనికో ధర నిర్ణయించి డబ్బులు దండుకోవడం నిత్యకృత్యంగా మారింది. కొందరు ఉద్యోగులు లంచం లేనిదే పని చేయడం లేదు.. సామాన్య జనం పనుల కోసం వెళ్తే ఉద్యోగులు చుక్కలు చూపిస్తున్నారు. ఉన్నవాళ్లు లంచం ఇచ్చి పనులు చేయించుకుంటున్నారు.లేనివాళ్లు కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతూ విసిగివేసారి పోతున్నారు.ధ్రువీకరణ పత్రాల జారీకి ముడుపులు ఇవ్వాల్సిందే. ఇవ్వకపోతే సంతకాలు చేయకపోవడంతో పాటుగా ఇచ్చిన అర్జీ పత్రాలు మాయమైపోతాయి.. ఈ నేపథ్యంలో జీవీఎంసీ ఉద్యోగులపై వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో అవినీతి నిరోధక శాఖ దృష్టి సారించింది .. మహా విశాఖ పట్నం జ్ఞానాపురం జీవీఎంసీ జోనల్ కార్యాలయంలో సోమవారం దాడులు నిర్వహించి డెత్ సర్టిఫికెట్ కోసం లంచం తీసుకున్న ఇద్దరు అవినీతి ఉద్యోగులను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొన్నారు.



(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)
విశాఖలోని మరో రెండు అవినీతి చేపలు ఏసీబీ అధికారులకు చిక్కాయి. మహా విశాఖ పట్నం జ్ఞానాపురం జీవీఎంసీ జోనల్ కార్యాలయంలో సోమవారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రూ. 20వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు డేటా ఎంట్రీ ఆపరేటర్ చంద్రశేఖర్, అవుట్ సోర్సింగ్ సూపర్వైజర్ వెంకటరమణను

తరువాయి 6లో..



## 'కూటమి'తోనే.. గిరిజన ప్రాంతాభివృద్ధి

- అడవి బిడ్డలకు అండగా కూటమి ప్రభుత్వం
- ఓట్లు, సీట్లు మాకు ముఖ్యం కాదు - గిరిజనుల సంక్షేమమే మా ప్రభుత్వ ఆశయం
- మూడు నెలల క్రితం రోడ్ల అభివృద్ధికి మళ్లీ వస్తానన్న మాటతో "అడవితల్లి బాట"తో మీ ముందుకే వచ్చాను
- అడవితల్లి రుణం తీర్చుకునేందుకే "అడవితల్లి బాట"
- వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో ఏజెన్సీ అభివృద్ధి కోసం రూ. 92 కోట్లు ఖర్చు చేసింది
- కూటమి ప్రభుత్వం ఏడాదిలోపే రూ. 1,005 కోట్లు మంజూరు చేసింది
- గిరిజన ప్రాంతాల యువత గంజాయి సాగు వీడి పర్యాటకం వైపు దృష్టి పెట్టండి
- అరకు నియోజకవర్గం, డుంబ్రీగూడలో "అడవితల్లి బాట" మొదటి దశ కార్యక్రమం ప్రారంభించి, ప్రసంగించిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్




డుంబ్రిగుడ,రూరల్, ఏప్రిల్ 07 ప్రభాత వార్త : ఏజెన్సీ ప్రాంతంలో కూటమి ప్రభుత్వానికి ఓట్లు పడకపోయినా గిరిజన ప్రాంత అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి చిత్తశుద్ధితో పనిచేస్తుందని పవన్ కళ్యాణ్ చెప్పారు. మండలంలో ఆయన సోమవారం పర్యటించారు. ముందుగా పెదపాడు పీవీటి జి గ్రామంలో సందర్శించారు. ఆ గ్రామస్తులు ఆయనకు దింసా నృత్యం ప్రదర్శిస్తూ ఘనంగా స్వాగతం పలికారు. ఆ గ్రామంలోని గర్భిణీలు బాలింతలకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు.ఆ గ్రామస్తులతో ముఖాముఖి ద్వారా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల భవనం ,అంగన్వాడి భవనం, డ్రైనేజీ, తాగునీరు, వంతెన, సామాజిక

6 లో





## ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా అధికారులు కృషి చేయాలి



- అత్యంత ప్రాధాన్యతతో విచారణ చేపట్టి అర్జీలు పునరావృతం కాని విధంగా అధికారులు పరిష్కరించాలి.
- అర్జీలు పునరావృతం అయితే అధికారులదే బాధ్యత.
- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో 447 విజ్ఞప్తులు
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

6 లో



## డల్లాస్‌లో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో పాల్గొన్న విశాఖ సౌత్ ఎమ్మెల్యే శ్రీనివాస్

6 లో

## భూ సంబంధిత సమస్యలపై నిశిత పరిశీలన అవసరం

**సాధ్యమైనంత మేరకు సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి**



విశాఖపట్నం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త
వి ఎం ఆర్ డి ఎ ప్రజాదర్బార్ కి వచ్చే వినతులు ఎక్కువగా భూ సంబంధితమైనవి వస్తున్నాయని, వీటి పరిష్కార విషయంలో నిశిత పరిశీలన అవసరమని, న్యాయబద్దంగా ఉన్నవాటిని వెంటనే పరిష్కరించాలని వి ఎం ఆర్ డి ఎ చైర్ పర్సన్ ఎం వి ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటిన్ కమిషనర్ విశ్వనాధన్ లు అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం వి ఎం ఆర్ డి ఎ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కి బాధితుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ ప్రజా దర్బార్ లో వి ఎం ఆర్ డి ఎ చైర్ పర్సన్ ఎం వి ప్రణవ్ గోపాల్, కమిషనర్ విశ్వనాధన్ లు పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన వినతులు సాధ్యమైనంత వరకు వెంటనే పరిష్కరించే దిశగా పని చేయాలని సూచించారు. ఒకసారి వినతి ఇచ్చిన వారు పదే పదే కార్యాలయం చుట్టూ తిరగకూడదని, బాధితులకు సత్వర న్యాయం చేయాలని సూచించారు . వినతుల పరిష్కారంలో అలసత్వం వహిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చాలా కాలం

తరువాయి 6లో..



## సకాలంలో అర్జీలను పరిష్కరించాలి

పి.జి.ఆర్.ఎస్ కు జిల్లా అధికారులు తప్పక హాజరవ్వాలి
జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

వివరాలు 6లో..

## డాక్టర్ మాల్యదను అభినందించిన ఎంపీ శ్రీభరత్



వివరాలు 6లో..

## తెలుగు భాష మన తల్లి లాంటిది

3వ ప్రపంచ తెలుగు మహాసభల లోగో ఆవిష్కరణలో
శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు

11 లో





**విశాఖ పార్లమెంట్ టీడీపీ మహిళ అధ్యక్షురాలు అనంతలక్ష్మి పై కేసు నమోదు**
-సీసీ ఫూటేజ్ ఆధారంగా కేసు నమోదు

- మిగతా 11 లో..

## కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కలసిన సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

6 లో





## సింహాద్రి అప్పన్న కళ్యాణం చూద్దాం రారండి

కళ్యాణానికి సర్వం సిద్ధం



- వార్త 6లో..

## ఏది వాస్తవం ..!

**డిప్యూటీ సీఎం పవన్ వల్లనే మా పిల్లలు జేఈఈ పరీక్షకు లేట్ అయ్యారు: పేరెంట్స్**
**7 గంటలకు రిపోర్ట్ చెయ్యాలి.. లేటయ్యి మిస్ అయ్యారు: పోలీస్ వర్గాలు**



(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)
ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రెండు రోజుల విశాఖ, అల్లూరి సీతారామరాజు జిల్లాల పర్యటన ఆయనకు అపప్రదని తెచ్చిపెట్టింది. సూర్య నమస్కారాల కార్యక్రమం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ తెచ్చిపెట్టాలి. కానీ 23 మంది విద్యార్థులు పవన్ కల్యాణ్ కాన్వాయ్

తరువాయి 6లో..




# నేటి నుండి దుర్గమ్మకు చైత్రమాస బ్రహ్మోత్సవాలు



# ఆర్థిక వృద్ధిలో రాష్ట్రం రెండోస్థానంపై ముఖ్యమంత్రి సంతోషం

- అధికారులకు బహుమతిగా అరకు కాఫీ గిఫ్ట్ ప్యాక్‌లు



ఆర్థిక శాఖాధికారులతో సీఎం చంద్రబాబు

# అమెరికా సుంకాలతో ఆక్వా రంగ సమస్యలపై ఆందోళన చెందకండి

- సీఎం చంద్రబాబు

# మధుమేహం, హైపర్‌టెన్షన్‌లే ఎక్కువ రాష్ట్రంలో ప్రబలుతున్న వ్యాధుల డేటా విడుదల

# గ్రావెల్ మాఫియాకు అడ్డాగా మారిన డి.వి.సత్రం

అధికారుల అండదండలతోనే ఎర్రమట్టి మాఫియా చెలరేగుతునట్టు స్థానికుల ఆరోపణలు

# మూడు నెలల క్రాప్ హాలిడేకు ఆక్వా రైతులు సిద్ధం

పూలపల్లి వద్ద భారీగా ఆక్వా రైతుల ధర్నా

100 కౌంట్ రొయ్యను రూ.250-లుకు కొనుగోలు చేయాలి.

# ఉపాధ్యాయుల గొంతును శాసన మండలిలో వినిపిస్తా

టీచర్ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి

# మొక్కజొన్న కొనుగోళ్లకు 341 సెంటర్లు

23.31 లక్షల టన్నుల దిగుబడి

# డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కాన్వాయ్ వల్ల జెయియి పరీక్షకు ఆలస్యంగా విద్యార్థులు

తల్లిదండ్రుల ఆరోపణలు: వాస్తవం కాదంటున్న పోలీసులు


# అభాగ్యుల అభ్యున్నతిలో తెలంగాణ రోల్‌మోడల్

సామాజిక న్యాయసాధనలో ప్రతిపైసా ఖర్చు చేస్తున్నాం

డెహ్రాడూన్ 'చింతన్ శిబిర్'లో పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క

# కాంగ్రెస్‌లో గుప్పుమన్న గ్రూపు తగదాలు

ఓ గ్రూప్‌పై మరో గ్రూపు దాడి

## కార్పొరేషన్ రుణాల కోసం ఇంటర్వ్యూలు



గొలుగొండ ఏప్రిల్ 7 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన కార్పొరేషన్ రుణాలు మంజూరు కొరకు ఆన్ లైన్ నమోదు చేసుకున్న దరఖాస్తుదారులకు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీడీవో మేరీ రోజ్ ఆధ్వర్యంలో బీసీ కార్పొరేషన్ కొల్లేటికుర్తి రమేష్, బ్యాంక్ అధికారులు దరఖాస్తుదారులను ఇంటర్వ్యూ నిర్వహించారు. ఆన్‌లైన్‌లో 216 దరఖాస్తులు నమోదు కాగా ఇంటర్వ్యూలకు 198 మంది దరఖాస్దారులు హాజరయ్యారని ఎంపీడీవో తెలిపారు. మండలానికి కార్పొరేషన్ ద్వారా 61 రుణాలు బిసి, ఓసి 15 రుణాలు మంజూర య్యాయన్నారు. అందిన దరఖాస్తులన్నీ సంబంధిత బ్యాంకులకు పంపించడం జరుగుతుందని తెలియజేశారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంక్, గ్రామీణ బ్యాంక్,యూనియన్ బ్యాంక్ అధికారులు సీనియర్ అసిస్టెంట్ జ్యోతి కూటమి నాయకులు చిటికెల తారక వేణుగోపాల్, రవివర్మ, గౌరినాయుడు పాల్గొన్నారు.

## ఏఎల్ పురంలో బిజెపి 45వ ఆవిర్భావ దినోత్సవం



గొలుగొండ, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం మండల పార్టీ అధ్యక్షుడు చందక గౌరినాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బస్ స్టాండ్ ఎదురుగా పార్టీ జెండాను ఆవిష్కరించి పార్టీ సిద్ధాంతాలపై నినాదాలు చేశారు. అనంతరం చలివేంద్రాన్ని ప్రారంభించి పాదచారులకు ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మోడీ నాయకత్వంలో భారతదేశం మరింత అభివృద్ధి చెందుతుందని ప్రతి ఒక్కరికి సురక్షితమైన పాలన అందుతుందన్నారు. దేశ అభివృద్ధికి ప్రజలు బిజెపికి మరింత తోడ్పాటును అందించాలని ఈ సందర్భంగా కోరారు. ప్రధానకార్యదర్సులు చిక్కిరెడ్డి రామదాసు, నెల్లూరి సాంబశివ, ఉపాధ్యక్షులు అంకంరెడ్డి దుర్గాప్రసాద్, యక్కల నాగేశ్వరరావు మాజీ ప్రధాన కార్యదర్శి రమణ యాదవ్ కోశాధికారి కొల్లి దుర్గాప్రసాద్, అల్లూరి జిల్లా బిజెపి పార్టీ ఉపాధ్యక్షుడు చంద్రరావు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చోద్యం గొలుగొండలో స్మశాన వాటికి నిర్మాణ పనులు

గొలుగొండ ఏప్రిల్ 7,ప్రభాతవార్త



మండలంలో చోద్యం గొలుగొండ గ్రామాలకు స్మశాన వాటిక నిర్మాణ పనులను ప్రారంభ మయ్యాయి. చోద్యంలో సర్పంచ్ ఆధపరెడ్డి గోపాలకృష్ణ ప్రారంభించారు. గొలుగొండలో మాజీ సర్పంచ్ పారేపల్లి నాగేశ్వరరావు బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పుల్లేటికుర్తి రమేష్ పనులను ప్రారంభించారు స్పీకర్ చింతకాయలు అయ్యన్న పాత్రుడు చెరువుతో రోజు స్మశాన వాటిక పది లక్షల రూపాయలు మంజూరు కాగా గొలుగొండలో స్మశాన వాటికకు నిధులు మంజూరయ్యాయనిని తెలిపారు. గ్రామాల అభివృద్ధిలో భాగమే స్మశాన వాటికలు కూడా అందంగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు కృషి చేస్తున్నారని తెలిపారు. భూమి పూజ కార్యక్రమంలో టిడిపిమండల బీసీ సెల్ అధ్యక్షులు దేవాడ శేషు, వైస్ ఎంపీపీ సుర్ల ఆది నారాయణ(బాబ్జి), టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు అడిగర్ల స్వామి నాయుడు, సీనియర్ నాయకులు కొరుకురోలు ధర్మరాజు, మాకిరెడ్డి చెన్నారెడ్డి, మాజీ బీసీ సెల్ రాష్ట్ర డైరెక్టర్ బొందల రాజబాబు, బి సి సాధికారత సమితి జిల్లా అధ్యక్షుడు గండేపల్లి రాము పంచాయతీ కార్యదర్శి సాధనాల అప్పారావు పాల్గొన్నారు.

## మదర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్ర ప్రారంభం



సబ్బవరం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

సబ్బవరం మండలంలో మూడు రోడ్ల సమీపంలో గల మదర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంస్థ అధినేత గంగరాజు నేతృత్వంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి సబ్బవరం సర్పంచ్ డి.ప్రసాదరావు ముఖ్య అతిథిగా పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ 2014 సంవత్సరం నుండి మదర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత గంగరాజు ఎన్నో స్వచ్ఛంద సేవ కార్యక్రమాలను నిర్వహించి ప్రజల మన్ననలను పొందరన్నారు. పేదవారికి వస్త్రాలు పంపిణీ, భోజనం పంపిణీ వంటి కార్యక్రమాలతో పాటు మహిళలకు కుట్టు శిక్షణ ద్వారా వారి జీవనోపాధికి బాటలు వేశారన్నారు. అంతేగాక ఉన్నత విద్యను అభ్యసించిన గంగరాజు పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం సహాయసహకారాలను అందించడంఅభినందనీయం అన్నారు.రానున్న రోజుల్లో మదర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆయన అనేక సేవా కార్యక్రమాలను జరపాలని వారికి చేదోడుగా సబ్బవరం పంచాయతీ సర్పంచ్‌గా తాను సహకారాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మామిడి శంకర్రావు, మాజీ సర్పంచ్ డి శ్రీనివాసరావు, తెలుగుదేశం నాయకులు బర్ల రమణ, బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ శ్రీనివాసరావు, గొంప అశోక్ కుమార్, పళ్ళ సత్యనారాయణ, ట్రస్ట్ సభ్యులు ,మహిళలు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 42 ఫిర్యాదులు

### దివ్యాంగుల ఫిర్యాదుపై నేరుగా వారి వద్దకే వెళ్లి సమస్యలు విన్న జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



అనకాపల్లి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో మొత్తం 42 ఫిర్యాదులు అందాయి. వీటిలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు, మోసపూరిత వ్యవహారాలు మొదలైన సమస్యలు ఉన్నట్లు గుర్తించారు. కోటవురట్ల మండలం, ఎండపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగులు గుడివాడ వరలక్ష్మి, కుమార్, వెంకట్ ల ఫిర్యాదుపై ప్రత్యేకంగా స్పందించిన జిల్లా ఎస్పీ నేరుగా వారి వద్దకే వెళ్లి సమస్యలు విన్నారు. కోటవురట్ల మండలం, అన్నవరం గ్రామానికి చెందిన నిందితుడు నక్క మాణిక్యం, జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేసి రూ.10,50,000 కాజేశాడని బాధితులు ఫిర్యాదు చేశారు. దీనిపై తక్షణమే కేసు నమోదు చేసి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఎస్పీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో, జిల్లా ఎస్పీ స్వయంగా ఫిర్యాదుదారుల నుంచి అర్జీలు స్వీకరించి, వారితో ముఖాముఖిగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులన్నింటిపైనా చట్టపరంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు. అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు, ఎస్సై డి.వెంకన్న పాల్గొన్నారు.

## పిఎస్ పేట స్వాగత ముఖ ద్వారానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు

చోడవరం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



చోడవరం మండలంలో చోడవరం పంచాయతీ శివారు పిఎస్ పేట స్వాగత ముఖ ద్వారానికి చోడవరం ఎమ్మెల్యే రాజు సోమవారం ఉదయం శంకుస్థాపన చేశారు ఎప్పటినుంచో పి ఎస్ పేట ప్రజలు ఆకాంక్ష నెరవేరింది స్థానిక పెద్దలు ప్రజలు చందాలు వేసుకొని తొమ్మిది లక్షల 50 వేలు తో నిర్మాణ పనులు ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ ప్రజలు తీసుకున్న నిర్ణయం హర్షనీయమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు, ఎక్స్ ఎంపీపీ పెదబాబు, మాజీ ఎంపీటీసీ కోటేశ్వరరావు మాస్టారు, ఎంపీటీసీ పుత్రేవు శ్యామ్, పిఎసిఎస్ అధ్యక్షులు దన్నిన వెంకటరావు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు బొడ్డపాటి లక్ష్మణరావు, కిలపర్తి శ్రీను, ముఖ్య నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## నీటి తొట్ల నిర్మాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



చోడవరం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా పశువుల త్రాగునీటి తోట్ల నిర్మాణ కార్యక్రమం ప్రారంభించారు. దానిలో భాగంగా సోమవారం చోడవరం మండలం దుడ్డుపాలెం గ్రామంలో నీటి తొట్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు ప్రారంభోత్సవం చేశారు. వేసవిలో పశు పక్షాదులు నీరు సేవించి సేదా తీసుకునే విధంగా తొట్ల నిర్మాణం జరగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చోడవరం మండల ఎంపిడిఓ ఆంజనేయులు, రాష్ట్ర గవర కార్పోరేషన్ డైరెక్టర్ బొడ్డేడ గంగాదర్, జెడ్పీటీసీ కే మచ్చిరాజు, దుడ్డుపాలెం సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరమైన విద్యుత్ వైర్లని మార్చాలని విద్యుత్ కార్యాలయం వద్ద నిరసన



చోడవరం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:

చోడవరం పంచాయతీ పరిధిలో గల ఐ.టి.ఐ .కాలనీ లో విద్యుత్ వైర్లు మార్చాలని కోరుతూ సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో స్థానికులు నిరసన తెలిపారు. గతంలో కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సమస్యల పైన పర్యటన చేస్తున్న సందర్భంగా విద్యుత్ వైర్లు ఇంటిపై నుండి ప్రమాదకరంగా ఉన్నాయని, విద్యుత్ అధికారులకు తెలియజేసిన తూతూ మంత్రంగా పరిశీలించి నిర్వాసితుల్ని ఎస్టిమేషన్ చార్జీలు పెట్టుకోవాలన్నారు. లేనిపక్షంలో మే%శీ% ఏమి చేయలేము అన్నారన్నారు. చార్జీలు చెల్లిస్తేనే విద్యుత్ వైర్లు మారుస్తామని విద్యుత్తు ఏ.ఈ .చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. పారిశుధ్య పనులు చేసుకుంటూ చాలీచాలని జీతాలతో జీవనం గడుపుతా ఉంటే వాళ్ళు నివాసం ఉంటున్న ఇంటిపైన కరెంటు వైర్లు వెళ్తున్నాయని తెలియజేస్తే నిర్లక్ష్యమైన సమాధానంతో మేము ఏమీ చేయలేమని చెప్పడాన్ని భారత్ కమ్యూనిస్టు పార్టీ అనకాపల్లి జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు తీవ్రంగా ఖండించారు. ఏదైనా ప్రమాదం జరిగితే దానికి పూర్తిగా విద్యుత్ అధికారులే బాధ్యులని ఈ విషయాన్ని పై అధికారులు తెలియజేస్తామని హెచ్చరించారు. నిర్వాసితులు జలగడుగులు అప్పలరాజు, పొట్నూరు అరుణ, గణేష్, శివ పాల్గొన్నారు.

## టీడీపీ వర్సెస్ జనసేన..ఏఎంసీ చైర్మన్ పదవిపై కూటమిలో వర్గపోరు



అనకాపల్లి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

కూటమిలో ఐక్యంగా ఉండాల్సిన పార్టీలు సిగపట్లు పడుతున్నాయి. కలిసి కూర్చుని సామరస్య వాతావరణంలో పరిష్కరించుకునే సమస్యలను కూడా జఠిలం చేసుకుంటున్నారు. తెలుగు దేశం పార్టీ కి కంచుకోటగా ఉన్న అనకాపల్లి నియోజకవర్గంలో పొత్తు తో జత కట్టిన జనసేన ఇపుడు నియోజకవర్గం పై పూర్తి పట్టును సంపాదించింది. తెలుగు దేశం పార్టీలో చీలికలు తీసుకువచ్చి ఒక వర్గాన్ని తనకు అనుకూలంగా ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మార్చుకున్నారని, ఆయన మైండ్ గేమ్ కు దేశం పార్టీ నాయకులు కొందరు బొక్క బోర్లా పడ్డారని సీనియర్ నాయకులు కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ పదవి వాస్తవానికి తెలుగు దేశం పార్టీ కి కేటాయించాలి. నియోజకవర్గంలో కీలకమైన నామినేటెడ్ ఉత్సవ కమిటీ చైర్మన్ పదవి ముందు తెలుగు దేశం పార్టీదేనని అంతా అనుకున్నారు. అయితే దేశం నాయకుల మధ్య ఐక్యత లేకపోవడం, జిల్లా పార్టీ అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు కూడా నామినేటెడ్ పదవులపై దృష్టి పెట్టకపోవడంతో ఈ అవకాశాన్ని ఎమ్మెల్యే కొణతాల తనకు అనుకూలంగా మార్చుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అమ్మవారి ఉత్సవ కమిటీ చైర్మన్ పదవి తాము తీసుకుని తెలుగు దేశం పార్టీ కి ఏఎంసీ చైర్మన్ పదవిని ఇస్తూ ఎమ్మెల్యే కొణతాల చాలా ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. మూడు నియోజకవర్గాలకు సంబంధించిన ఏఎంసీ చైర్మన్ పదవి గొప్పదా ? ఉత్సవ కమిటీ చైర్మన్ పదవి గొప్పదా ? ఇక్కడే ఒక ట్విస్ట్ ఉంది. ఏఎంసీ చైర్మన్ ను ఎవరు ఎంపిక చేయాలి ? తెలుగు దేశం పార్టీ శ్రేణులు సమావేశం జరుపుకుని ఏకాభిప్రాయం తో చైర్మన్ ను ఎన్నుకోవాలి. మెజార్టీ శాతం దేశం పార్టీ శ్రేణులు ఒక నాయకున్ని ఎంపిక చేయగా ఎమ్మెల్యే కొణతాల మాత్రం ఒక దేశం పార్టీ నాయకుని పేరు తెరమీదకు తీసుకురావడం విశేషం. పైగా ఏఎంసీ పరిధిలో గల అనకాపల్లి, పెందుర్తి, ఎలమంచిలి నియోజకవర్గాల ఎమ్మెల్యేలు బలపరుస్తున్నారంటూ కలరింగ్ ఇస్తున్నారు. దీంతో తెలుగు దేశం పార్టీ శ్రేణులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. ఎందుకంటే బరిలో ఉన్న అభ్యర్థులిద్దరూ ఒకరు అనకాపల్లి మండలానికి చెందిన వారు కాగా మరొకరు కశింకోట మండలానికి చెందిన వారు. ఇద్దరూ కూడా దీర్ఘకాలంగా పార్టీ లో. ఉన్న సీనియర్ నాయకులు. దీంతో బాహటంగా నాయకులు తమ అభిప్రాయం వ్యక్తం చేయలేని పరిస్థితి నెలకొంది. నిజంగా ఎమ్మెల్యే కొణతాల కు చిత్తశుద్ధి ఉంటే తెలుగు దేశం, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి ఏకాభిప్రాయం తో అభ్యర్థి ని ఎంపిక చేయాలి. కాని అలా ఎందుకు చేయలేదు ? విభజించు ...పాలించు సూత్రంతో ఎమ్మెల్యే మాలో చీలికలు తీసుకువస్తున్నారని, మాలో కొందరు సొంత లాభాల కోసం ఆయనకు మద్దతు ఇస్తున్నారని, ఈ మైండ్ గేమ్ రాజకీయాల కారణంగా అనకాపల్లిలో తెలుగు దేశం కనుమరుగు అయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయని, అధినాయకులు ఇప్పటికైనా కళ్లలు తెరవకుంటే పార్టీ గల్లంతు అవుతుందని సీనియర్ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందుకే రాష్ట్ర వ్యాప్తంగా రెండు విడతలలో నామినేటెడ్ పదవుల జాబితా విడుదల అయినా అనకాపల్లి మాత్రం పెండింగ్ లో ఉంది. కశింకోట మండలంలో తెలుగు దేశం పార్టీ నాయకునికి ఈ పదవి కట్టబెట్టి తర్వాత మెల్లగా జనసేనలోకి తీసుకోవాలనే కుట్ర జరుగుతోందనే సందేహాలను కూడా దేశం పార్టీ శ్రేణులు వ్యక్తం చేస్తున్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన రాజయ్యపేట కూటమి నాయకులు



అనకాపల్లి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ ను రాజయ్యపేట కూటమి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి గ్రామంలో ప్రధాన సమస్యను వివరించారు. ఎల్.పి. సి.లు కొరకు గ్రామ రెవెన్యూ సర్వే నెంబర్ 289.290. లలో గత 100 సంవత్సరాలుగా వేలాది మంది మత్స్యకారులు, కమ్మల ఇల్లు, తరువాత కాలంలో పెంకుటిల్లు, డాబా ఇల్లు కట్టుకున్నారని 2009 కాంగ్రెస్ గవర్నమెంట్, 2014 టిడిపి గవర్నమెంట్ వరకు ఎల్పీసీలు ఇచ్చారని అన్నారు. వైసీపీ గవర్నమెంట్ వచ్చిన తర్వాత నిలిపివేశారని, ఈ పరిస్థితులలో గ్రామంలో పెరుగుతున్న ప్రజలకి సొంతగా ఇల్లు నిర్మించుకొనుటకు అనుమతులు అధికారులు ఇవ్వలేనందున ఎటూ కానీ దిక్కు తోచని పరిస్థితుల్లో గ్రామ ప్రజలు ఉన్నారని అన్నారు. కూటమి గవర్నమెంట్ హౌసింగ్ స్కీం 120 మంది లబ్ధిదారులను గుర్తించి హౌసింగ్ లిస్ట్ మంజూరు చేసి ఉన్నారని, 289.290. సర్వే నెంబర్లు నందు ఎల్. పి. సి.లు ఇప్పించి తగు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పిక్కి సత్తియ్య, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి కోదండరావు, వాసపల్లి శివాజీ, మడదా రాంబాబు, చేపల రామకృష్ణ. పిక్కి గోపి తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోండి



నక్కపల్లి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

మండలంలోని చీడిక కొత్తూరు గ్రామంలో ఇటీవల ఈదురు గాలులకు అరటి తోటలు విరిగి పోయి తీవ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ సోమవారం అనకాపల్లి కలెక్టర్ కు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా స్పందించిన కలెక్టర్ జిల్లా ఉద్యానవన శాఖ అధికారులను వెంటనే క్షేత్ర స్థాయిలోకి వెళ్లి అరటి పంట నష్టాన్ని అంచనా వేసి రిపోర్ట్ పంపమని ఆదేశించారు. ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి అరటి పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటామని తెలిపారు.

## పదో తరగతి విద్యార్థిని ఆత్మహత్యకు కారణమైన ముద్దాయి అరెస్టు

కసింకోట, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

కసింకోట మండలం నర్సింగబిల్లి పంచాయితీ జంగాల కాలనీకి చెందిన పిల్లి బోయిన బ్యూలా (15) శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ ఉక్కుకు చీరతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుందని ఎస్ఐ పి.మనోజ్ కుమార్ చెప్పారు. ఎస్సై మనోజ్ కుమార్ అందించిన వివరాలు గా ఉన్నాయి.అదే ప్రాంతానికి చెందిన పెయింటర్‌గా పనిచేస్తున్న ఒక యువకుడు తనను ప్రేమిస్తున్నానని తరచూ వేధించడంతో ఆ బాలిక తీవ్రమనస్థాపం చెంది ఈ ఘాతుకానికి పాల్పడినట్లు తండ్రి వరహాల రావు పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారని, ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కశింకోట పోలిస్ స్టేషనులో కేసు నమోదు చేసినట్లు చెప్పారు. నిందితుడు ఆచూకీ కోసం పోలీసులు రెండు బృందాలుగా గాలింపు చర్యలు చేపట్టగా, సోమవారం ముద్దాయి అయిన ఒమ్మి జయకృష్ణ అలియాస్ నాని ను ఎస్ఐ పి. మనోజ్ కుమార్ గారు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు.

## ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

ఎలమంచిలి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్ ప్లస్‌లో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు సోమవారం నోట్ బుక్‌లను పంపిణీ చేశారు. ప్రధానో పాధ్యాయులు వి.హిమబిందు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు ఆడారి ఆది మూర్తి విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. హిమబిందు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి సారించిందని విద్యార్థులకు అవసరమగు పాఠ్యపుస్తకాలే కాకుండా నాణ్యమైన విద్య అందించేందుకు కొత్త ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. లెక్చలర్లు సత్య నారాయణ, పద్మాకర్, శ్రీనివాస్, రాంబాబు విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్రదర్ బాగున్నావా.. శివదత్‌ను పలకరించిన జనసేన అధినేత పవన్



నక్కపల్లి, ప్రభాతవార్త

విశాఖ, అల్లూరి జిల్లాల్లో పర్యటించేందుకు వచ్చిన ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వచ్చిన సందర్భంగా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ డైరెక్టర్, జనసేన పార్టీ కార్యదర్శి బోడపాటి శివదత్ విశాఖ విమానాశ్రమంలో స్వాగతం పలికారు. పవన్ బ్రదర్ శివదత్ బాగున్నావా అంటూ పలకరించారు. ఆ సందర్భంలో కొన్ని విషయాలు అడిగి తెలుసుకున్నారు.



























## ఇటుక బట్టీ కార్మికుల పిల్లలకు వేసవి బడి ఏర్పాటు



ఆనందపురం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:

మండలంలోని బోని గ్రామంలో ఇటుక బట్టీలలో పని చేస్తున్న కుటుంబాల పిల్లలు కోసం విద్యాశాఖ వేసవి బడిని ఏర్పాటు చేసింది. ఒడిశా, ఛత్తీస్ ఘడ్ ప్రాంతాల నుంచి బోని శివారు గ్రామాలలో ఇటుక బట్టీలలో పనిచేయడానికి వలస వచ్చిన కుటుంబాలలో సుమారు 70 మంది బడి ఈడు పిల్లలను ఇటీవల గుర్తించారు. వారికి వేసవిలో విద్యాబుద్ధులు నేర్పడానికి ఇటుక బట్టి యాజమాన్యం సహకారంతో ఒక వాలంటీర్ ను నియమించి అక్షయ పాత్ర సౌజన్యంతో మధ్యాహ్నం భోజనానికి మండలం విద్యాశాఖ ఏర్పాట్లు చేసింది. ఈ కార్యక్రమం ఏప్రిల్ 23 వరకు కొనసాగుతుందని మండల విద్యాశాఖాధి కారులు వి.జోగేంద్రనాథ్, కె. గంగరాజు(2) తెలిపారు.

## సత్య డిగ్రీ కాలేజీలో నేడు క్యాంపస్ డ్రైవ్

మాధవధార :ఏప్రిల్ 07ప్రభాతవార్త:

సత్య డిగ్రీ,పీజీ కళాశాలలో మంగళవారం హెటిరో ల్యాబ్ లిమిటెడ్ పూల్ క్యాంపస్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు కళాశాల యాజమాన్యం తెలిపారు.ప్రొడక్షన్ విభాగంలో బిఎస్సి అన్ని గ్రూప్ ల వాళ్ళు, బికాం,బి ఏ పాసయిన మరియు ప్రస్తుతం డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న ఐదవ సెమిస్టర్ వరకు బ్యాక్ లాగ్స్ లేని అబ్బాయిలు 18 నుంచి 26 సంవత్సరముల వయస్సు గల వారు మాత్రమే అర్హులన్నారు.క్యూ సి మరియు క్యూ ఏ విభాగం లో ఎంఎస్సి ఆర్గానిక్ కెమిస్ట్రీ పాసయిన మరియు ప్రస్తుతం ద్వితీయ సంవత్సరం చదువుతున్న మూడవ సెమిస్టర్ వరకు బ్యాక్ లాగ్స్ లేని 26 సంవత్సరములు వయస్సు లోపున ఉన్న అబ్బాయిలు మాత్రమే అర్హులన్నారు.ఫిట్టర్ మరియు ఎలక్ట్రికల్ విభాగంలో ఐటిఐ 2021 నుంచి 2024 వరకు పాసైన అబ్బాయిలు అర్హులన్నారు.అర్హత ఉన్న అభ్యర్థులు 8-4-20025 ఉదయం 9 గంటలకు సత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో విద్య అర్హత ధ్రువపత్రాలతో హాజరు కావాలన్నారు.రిజిస్ట్రేషన్ కొరకు సంప్రదించాల్సిన ఫోన్ 70132 93316,90327 72661,99630 69332, 70137 87725 ఈ నెంబర్ లో సంప్రదించాలన్నారు.

## ముగిసిన శ్రీరామ పట్టాభిషేక ఉత్సవాలు

జగదాంబ ఏప్రిల్ 7 ప్రభాతవార్త



దేవాదాయ ధర్మాదాయశాఖ శ్రీ రుక్మిణి సమేత శ్రీ ప్రసన్న పాండురంగ స్వామివారి దేవస్థానం ఆవరణలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న శ్రీరామనవమి ఉత్సవాలు సోమవారం శ్రీరామ పట్టాభిషేకంతో ముగిసాయి. ఈ సంధర్భంగా సాయి సురేఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ స్కూల్ ఆఫ్ కూచిపూడి సంస్థ ఆధ్వర్యంలో 50 మంది విద్యార్థినిలు శ్రీరామదాసు సంకీర్తనలకు, అన్నమాచార్య సంకీర్తనలకు, కూచిపూడి నృత్య ప్రదర్శనలు చేసి అందర్నీ ఆకట్టుకున్నారు . ఈ కార్యక్రమంలో ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎ. దేవుళ్ళు , ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ , ఆలయ అర్చకులు శ్రీరామమూర్తి , సంస్థ అధినేత్రి ఏ భానురేఖ, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, భక్తులు పాల్గొన్నారు .

## ఇంటింటికీ హనుమాన్ ధ్వజం పంపిణీ

జగదాంబ ఏప్రిల్ 7 ప్రభాతవార్త

నగరంలోని మత్స్యకార గ్రామమైన జోడుగుళ్ళపాలెంలో శ్రీరామ నవమి పర్వదినం పురస్కరించుకుని రామభక్తులు ఇంటింటికీ హనుమాన్ ధ్వజం పంపిణీ చేశారు. శ్రీరామ సేవా సమితి విశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు, స్థానికులు పాలుపంచుకున్నారు. ఈ సందర్బంగా సమితి కన్వీనర్ గున్న యోగచంద్ర వివేక్ మాట్లాడుతూ నేటి యువత పాశ్చాత్య నాగరికతకు లోనై భారతదేశ సనాతన ధర్మానికి దూరమవుతోందన్నారు. ఫలితంగా జీవితం, కుటుంబ వ్యవస్థ అవస్థల పాలవుతోందని, వ్యక్తి ప్రవర్తన, జీవితం గొప్పగా ఉండాలంటే ఆధ్యాత్మిక మార్గమే శరణ్యమన్నారు. యువత, సమాజంలో భక్తిభావం పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. స్థానికుల నుంచి మంచి స్పందన లభించిందని, ప్రతీ ఒక్కరూ స్వచ్ఛందంగా వచ్చి, ధ్వజాలు స్వీకరించి, తమ ఇళ్ళపై కట్టారని చెప్పారు. స్థానిక భక్తురాలు సుజాతరాజు, మహిళలతోపాటు రామభక్తులు లక్ష్మణ్, ఎల్లాజీ, అచ్చుతరావు, సత్యన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## పి-4 సేవలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

### పీసీసీ ప్రధాన కార్యదర్శి మూల వెంకటరావు

మాధవధార : ఏప్రిల్ 07 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి-4 సేవలలో బిసిలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చెయ్యాలని ఓబిసి డిపార్ట్మెంట్ ఇన్చార్జ్ పిసిసి ప్రధాన కార్యదర్శి మూల వెంకట్రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన పి4 కార్యక్రమంలోని ముఖ్యాంశాలు కేంద్ర ప్రభుత్వం లక్ష్యాలలోనివేనని,దేశంలో టాప్ 500 కంపెనీలు కోటి మంది పేదలకు ఉపాది చూపాలని ప్రధానమంత్రి మోది ఆయా కంపెనీ యాజమాన్యాలకు నిర్దేశించడంతో ఆ కార్యక్రమం కేంద్ర స్థాయిలో ఇప్పటికే కొనసాగుతుందని వెల్లడించారు. కాని దాతృత్వంతో సమాజం మారదని, పేదరికం తగ్గాలంటే పేదల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచాల్సి ఉందని పేర్కొన్నారు. మానవుడు ఆనందంగా ఉండటానికి కేవలం సంపద సృష్టిస్తే సరిపోదు, పేదల భద్రతకు చర్యలు చేపట్టాలని సూచించారు.ఇటీవల గ్రామాల్లో చేపట్టిన నైపుణ్య సర్వేలో గుర్తించిన అంశాలను పరిగణనలోకి తీసుకుని ఆయా రంగాలలో వారిని ప్రోత్సహించాలన్నారు. కులవృత్తులను ప్రోత్సహించడం ద్వారా ఆయా సామాజిక వర్గాల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచవచ్చునని తెలిపారు.వాస్తవంగా పేదలంటే లెక్క లేనితనం రాష్ట్రంలో అడుగడుగునా కన్పిస్తోందని, నేటికీ రెవెన్యు కార్యాలయాలలోకి చాలామంది పేదలు అడుగుపెట్టలేని పరిస్థితులు ఉన్నాయన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు కార్యాలయాలలో పేదలు ఎదుర్కొంటున్న అవమానాలు లెక్కలేనన్ని ఉన్నాయని, ముందుగా వాటిని పారదోలాలని డిమాండ్ చేశారు. పి 4 సర్వేలో అందరి సలహాలు సూచనలు తీసుకోవాలనుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం స్వాగతించదగ్గ పరిణామం అని, అయితే అదే ఆలోచనతో బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. గతంలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా మాయావతి పి3 విధానాన్ని అమలు చేసి బీసీలకు అణగారిన వర్గాలకు రిజర్వేషన్ అమలు చేసి ఆయా వర్గాలకు ఎంతో మేలు చేశారని అదే స్ఫూర్తితో రాష్ట్రంలో పి 4 విధానాన్ని అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు రాష్ట్రంలోని బీసీల తరపున విజ్ఞప్తి చేస్తున్నట్లు మూల వెంకటరావు ప్రకటించారు.


## ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

తగరపువలస ఏప్రిల్ 7 ప్రభాత వార్త



స్థానిక జీవీఎంసీ ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బంగారం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య సంస్థ మరియు ఇతర సంబంధిత సంస్థల సహకారంతో ప్రపంచ ఆరోగ్య అవగాహన దినోత్సవంగా 1948లో ప్రపంచ ఆరోగ్య సంస్థ మొదటి ప్రపంచ ఆరోగ్య సభను నిర్వహించిందని, 1950 నుండి ప్రపంచ ఆరోగ్య దినోత్సవంగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7 ను జరుపుకోవాలని అసెంబ్లీ నిర్ణయించిందని, ప్రపంచ ఆరోగ్య సంస్థ స్థాపనకు గుర్తుగా ప్రపంచ ఆరోగ్యదినోత్సవంను నిర్వహిస్తున్నారని, ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని వివిధ ప్రభుత్వాలు, ప్రభుత్వేతర సంస్థలు ప్రజా ఆరోగ్య సమస్యలపై ఆసక్తితో వివిధ కార్యకలాపాలను నిర్వహిస్తారని, ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించిన ఎనిమిది అధికారిక ప్రపంచ ఆరోగ్య ప్రచారాలలో ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం, ప్రపంచ రోగనిరోధక వారోత్సవం, ప్రపంచ మలేరియా దినోత్సవం, ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం, ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం, ప్రపంచ రక్తదాత దినోత్సవం, ప్రపంచ హెపటైటిస్ దినోత్సవంతో పాటు ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని కూడా చేర్చారని బంగ్లా మిట్ట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు రెడ్డిపల్లి. అప్పలరాజు డిమాండ్ చేశారు. అనంతరం రెండవ తరగతి విద్యార్థులతో కలిసి నినాదాలుచేస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించి ఆరోగ్యం మనిషికి గొప్ప వరమని అనారోగ్యంతో బాధపడుతున్న వారికే దాని విలువ తెలుస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు .

## ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని యువత అలవరుచుకోవాలి



గాజువాక,ఏప్రిల్ 7,ప్రభాతవార్త:

ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని యువత ఆచరించాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ప్రముఖ నర్సింగ్ అధ్యాపకురాలు,జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి ఎన్.నదియా అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాల లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె ముఖ్య వక్తగా మాట్లాడుతూ - ప్రపంచ ప్రజలందరి ఆరోగ్యాన్ని పెంపొందించడానికి, వ్యాధులను నిర్మూలించడానికి, ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడానికి ఆరోగ్య అవగాహన ఎంతో అవసరం అని అన్నారు. ప్రతి ఒక్కరూ తగినంత శారీరక వ్యాయామం చేయాలని, పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, ఒత్తిడిని అధిగమించడానికి సామాజిక సేవా కార్యక్రమాలను, లలిత కళలను ఆశ్రయించాలని అన్నారు. సానుకూల దృక్పథం, ఇతరులతో సత్సంబంధాలు మనిషిని సంపూర్ణ ఆరోగ్యవంతుడిగా తీర్చి దిద్దుతాయని ఆమె అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ- చిన్న వయసు నుండి ఆరోగ్యవంతమైన అలవాట్లను ఏర్పరచుకున్నప్పుడే భవిష్యత్తు ఆశాజనకంగా ఉంటుందని అన్నారు. అనంతరం శారీరక, మానసిక ఆరోగ్యాలపై శ్రీమతి ఎ.ఆదిలక్ష్మి, యోగ పై ఎ. సంధ్యారాణి, వ్యక్తిగత పరిశుభ్రతపై సీనియర్ ప్రోగ్రాం అధికారి వై. అనసూయా దేవి, పరిశుభ్ర వాతావరణం పై వి. అంజలి దేవి, రక్తహీనత పై శ్రీమతి సుధ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ధనలక్ష్మి, సలోమి, రాజకుమారి, శిరీష మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని నిర్వహించిన వారిని సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ కాస్లీన్ అభినందించారు.

# తెలుగు భాష మన తల్లి లాంటిది

### 3వ ప్రపంచ తెలుగు మహాసభల లోగో ఆవిష్కరణలో శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు



ఆరిలోవ , ఏప్రిల్ 7, ప్రభాతవార్త

తెలుగు భాష మన తల్లి లాంటిది అని తెలుగు భాషను మనమందరం గౌరవించాలని శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ముడసర్లోవ ఈస్ట్ పాయింట్ గల్ఫ్ క్లబ్ లో 3వ ప్రపంచ తెలుగు మహాసభల లోగో ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసన సభాపతి అయ్యన్నపాత్రుడు హాజరై ఆయన చేతుల మీదుగా లోగో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2026 జనవరి 3 ,4 , 5 తేదీలలో సుమారు 50 ఎకరాలలో గుంటూరు జాతీయ రహదారి, సాయి బొమ్మిడాల నగర్ సత్యసాయి స్పిర్చువల్ సిటీ గ్రౌండ్స్ లో జరిగే మహాసభలకు దేశ విదేశీయుల నుండి తెలుగువారు తో పాటు ముఖ్యంగా ఈ కార్యక్రమానికి అన్ని రంగాల సినీ ప్రముఖులు , వివిధ రాష్ట్రాల నుండి రాజకీయ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరుగుతుందన్నారు. సుమారుగా 4 లక్షల మందికి పైగా ఈ మహాసభలకు హాజరవుతున్నారని తెలిపారు. తెలుగు వాడు అన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఈ మహాసభలకు హాజరై విజయవంతం చెయ్యడం తెలుగువాడిగా మనందరి బాధ్యత అని తెలిపారు. తన రాజకీయ జీవితానికి పునాది వేసింది స్వర్గీయ నందమూరి తారక రామారావు అని, తెలుగు వారి గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అని తెలిపారు. తెలుగు వారి కోసం పెట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ... తెలుగు వాడి గుండె చప్పుడు నుండి తెలుగుదేశం పార్టీ పుట్టిందని తెలిపారు. అతనితో కలిసి పనిచేయడం తన అదృష్టమని , చిన్నతనములోనే తనకు రాజకీయ భవిష్యత్తుకి పునాది వేసింది స్వర్గీయ ఎన్టీఆర్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గజల్ శ్రీనివాస్, పి రామచంద్ర రాజు, వాసిరెడ్డి విద్యాసాగర్, రెడ్ క్రాస్ చైర్మన్ వై డి రామారావు , శ్రీనివాస్ చౌదరి, ఎం ఎస్ ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ రుణాలు మంజూరుకు ఇంటర్వ్యూలు



ఆనందపురం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:

ఆనందపురంమండలంలోని వివిధ గ్రామాల నుంచి కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూలకు 450 మంది దరఖాస్తుదారులు హాజరయ్యారు. ఇంటర్వ్యూలలో ఎంపీడీవో వి.జానకి, ఈవోపిఆర్డి బి. సత్యనారాయణ, ఏపీజీవీబీ( సొంట్యాం, వేములవలస), బ్యాంక్ ఆఫ్ బరోడా (వేములవలస), బ్యాంక్ ఆఫ్ ఇండియా (గిడిజాల), ఇండియన్ బ్యాంక్ (గంభీరం), స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ( సొంట్యాం, వెల్లంకి), యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆనందపురం) బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు. ఆనందపురం మండలంలోని వివిధ గ్రామాలు నుంచి కార్పొరేషన్ రుణాల కోసం ఆన్లైన్ ద్వారా మొత్తం 848 దరఖాస్తులు రాగా 653 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారని ఎంపీడీవో వి.జానకి తెలిపారు.

## ఘనంగా మూలకుద్దు సుత్తమ్మ తల్లి 15వ వార్షికోత్సవం

భీమునిపట్నం ఏప్రిల్ 7 ప్రభాత వార్త



భీమునిపట్నం మండలం మూలకుద్దు ఆరాధ్య దైవం సత్తెమ్మ తల్లి 15వ వార్షికోత్సవం వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఆలయ కమిటీ అధ్యక్షులు కే. అప్పల శెట్టి, గ్రామ సర్పంచ్ కె. చిట్టి రామకృష్ణారెడ్డి, నగిరెడ్డి రమణ, కె. గోపీనాథ్, కే.అప్పలనరసయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో భాగంగా ముందుగా అమ్మవారికి పాలాభిషేకం కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడికి విచ్చేసిన భక్తులకు ఆలయ ప్రాంగణంలో అన్న సంతర్పణ చేశారు. సాయంత్రం వేళ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో భక్తులు వెలిగించిన దీపారాధన తో ఆలయ ప్రాంగణం అంతా వెలుగులతో కన్నుల పండుగగా ఈ ఉత్సవం జరిగింది.

# మెడికవర్‌లో మిస్సో రోబోట్ ప్రారంభం



ఆరిలోవ, ఏప్రిల్ 7 , ప్రభాతవార్త

రోబోటిక్ విధానం ద్వారా మోకాళ్ళ సమస్యలను నయం చేసే మిస్సో ఆర్థోసర్జికల్ రోబోట్ ను నగరంలోని మెడికవర్ హాస్పిటల్ లో ప్రారంభించారు. పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు పి.జి.వి.ఆర్.నాయుడు (గణబాబు) ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై వినాయకుని పూజతో జ్యోతి ప్రజ్వలన చేసి మిస్సో రోబోట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ రోబోటిక్స్ వైద్య విధానం ద్వారా రోగులకు ఎంతో స్వాంతన చేకూరుతుందని ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. డాక్టర్ ఏ. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటి వరకు మోకాళ్ళ మార్పిడి ద్వారా వైద్య ప్రక్రియను కొనసాగిస్తున్నామని, తాజాగా ప్రారంభించిన రోబోటిక్ విధానం తో 24 గంటల్లోనే రోగి కోలుకుంటారని వివరించారు. మోకాళ్ళ మార్పిడి చేపట్టిన సందర్భంలో కొందరు భయపడతారని, నొప్పి అధికంగా ఉంటుందని, వృద్ధాప్యంలో ఎటువంటి సమస్యలు ఉంటా యోనని మానసికంగా కూడా కలత చెందుతారని..అయితే రోబోటిక్ విధానం వలన అటువంటి కలత ఉండదని తెలిపారు. డాక్టర్ యస్.ప్రవీణ్, మరియు డాక్టర్ యన్.వి.యస్.వినయ్ మాట్లాడుతూ రోబో ని ఉపయోగించడం వలన ఖచ్చితత్వం, తక్కువ రక్త స్రావం, త్వరితంగా కోలుకోవడం వంటి ప్రయోజనాలు వున్నాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ రీజనల్ హెడ్ పద్మజ, సెంటర్ హెడ్ అరుణ్ పాల్గొన్నారు.

## విశాఖ పార్లమెంట్ టీడీపీ మహిళ అధ్యక్షురాలు అనంతలక్ష్మి పై కేసు నమోదు

### -సీసీ పుటేజ్ ఆధారంగా కేసు నమోదు


గాజువాక,ఏప్రిల్ 6,ప్రభాతవార్త:



విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మిపై ఆదివారం గాజువాక పోలీసులు కేసు నమోదు చేసారు. కేసు పై గాజువాక సీఐ పార్థసారథి తెలిపిన వివరాలు ప్రకారం....అక్కిరెడ్డిపాలెం నకు చెందిన కొత్తూరు నరేంద్ర ఫైనాన్స్ వ్యాపారంతో పాటు హైదరాబాద్ లో ఓ సాఫ్ట్వేర్ కంపెనీలో పనిచేస్తున్నారు. ఆర్టీసీలో ఉద్యోగాలిప్పిస్తానని నరేంద్ర తమ వద్ద రూ.40 లక్షలు తీసుకుని మోసం చేశారని విశాఖ తెదేపా మహిళా విభాగం అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి మార్చి నెల 2వ తేదీన గాజువాక పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో నరేంద్రను గాజువాక ఎస్ ఐ రవికుమార్ గాజువాక స్టేషన్కు పిలిచి విచారిస్తున్నారు. విషయం తెలుసుకున్న సర్వసిద్ధి అనంతలక్ష్మి అక్కడకు చేరుకుని తన కాలి చెప్పుతో నరేంద్రను స్టేషన్లోనే కొట్టారు. ఆ తర్వాత రూ. 40 లక్షలు తీసుకున్నారనే అభియోగంపై అనంతలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అతన్ని అరెస్టు చేశారు. ఆ తర్వాత బెయిల్ మీద విడుదలయ్యారు. అయితే హృద్రోగంతో బాధపడుతున్న తనను చెవిలో రక్తం కారేలా అనంతలక్ష్మి చెప్పుతో కొట్టారంటూ బాధితుడు నరేంద్ర ఇటీ వల నగర సీపీ శంఖబ్రత బాగ్చీ దృష్టికి తీసుకెళ్లారు. సీపీ ఆదేశాల మేరకు స్టేషన్లో సీసీ ఫుటేజీ పరిశీలించి దాని ఆధారంగా ఆదివారం ఆమెపై కేసు పెట్టారు. ఇలా కొట్టడం తప్పని సీఐ పార్థసారథి చెబుతుంటే నా సంగతి మీకు తెలియదని ఇక్కడి నుంచి ట్రాన్స్ఫర్ చేయిస్తానంటూ సీఐను కూడా ఆమె బెదిరించినట్లు స్టేషన్ వర్గాలు తెలిపాయి. తనను హెచ్చరించిన విషయం వాస్తవమేనని సీఐ తెలిపారు. దాడి చేసి కొట్టినం దున ఆమెపై కేసు నమోదు చేసినట్లు సి.ఐ. తెలిపారు. కాగా దీనిపై అనంతలక్ష్మి ని వివరణ కోరగా.... తాను సి ఐ పై ఎటువంటి దూషణ చేయలేదని,నరేంద్ర తనను మోసం చేయడంతో పాటు తనపై స్టేషన్ లోనే ఎస్ ఐ ముందు అసభ్య పదజాలంతో దాడిచేసాడని ఆత్మ రక్షణ కోసం ఒక మహిళగా తాను అలా ప్రవర్తించవలసి వచ్చిందని తెలిపారు. నిందుతులను స్టేషన్ లో కూర్చోబెట్టి వారికి వత్తాసు పలకడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. మహిళగా తనపై అసభ్య పదజాలం తో దాడి చేసిన నరేంద్రకు రాచ మర్యాదులు చేయడం అన్యాయమని,జిల్లా తెలుగు మహిళ విభాగం అధ్యక్షురాలుగా ఉన్న తనకే స్టేషన్ లో రక్షణ లేదని ఇక సామాన్య ప్రజలకు ఏమి రక్షణ ఉంటుందని ఆవేదనను వ్యక్తం చేసారు. నరేంద్ర చాలా మందిని మోసం చేసాడని, ఫేక్ కంపెనీ పెట్టి అమాయకుల వద్ద కోట్ల రూపాయలు కొల్లగొట్టాడని న్యాయం జరిగే వరకు పోరాడుతానని,తన దగ్గర ఫోన్ కాల్స్, వీడియో రికార్డ్స్ ఉన్నాయని తనకు అన్యాయం చేసిన వారిపై న్యాయ పోరాటం చేస్తానని తెలిపారు.

## జాతీయ స్థాయి వినియోగదారుల హక్కుల సంస్థ సేవలు అభినందనీయం

### మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు



గాజువాక,ఏప్రిల్ 7,ప్రభాతవార్త:

న్యూఢిల్లీ కాన్స్యూస్టనల్ క్లబ్ ఆఫ్ ఇండియా సమావేశ మందిరంలో జాతీయ స్థాయి వినియోగదారుల హక్కుల సంస్థ 15వ వార్షికోత్సవ సమావేశం జరిగింది. ముఖ్య అతిధిగా మాజీ ఎంపి జీవీఎల్ నరసింహారావు , నీతి అయోగ్ సభ్యులు రమేష్ చంద్ర,మాజీ కేంద్ర మానవవనరుల శాఖ మంత్రి సంజయ్ పాశ్వాన్,పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా సిఆర్.ఓ సంస్థ దేశ వ్యాప్తంగా ఎంతో మంది వినియోగదారులకు ఉచితంగా సేవలు అందించడం అభినందనీయం అని అన్నారు. దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన ప్రతినిధుల సేవలను వారు కొనియాడారు. అనంతరం వినియోగదారులు హక్కుల సంస్థ రాష్ట్ర అధికార ప్రతినిధి,గాజువాక బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ,రాష్ట్ర అధ్యక్షులు గొర్లె శ్రీనివాసునాయుడు ఎంపి జీవీఎల్ నరసింహారావుకి కృతజ్ఞతలు తెలిపారు. సాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో బొత్స దిలీప్ కుమార్,నవీన్ ,నాయుడు, తదితరులు పాల్గొన్నారు .

# చిరంజీవుడు ఆ యువకుడు

### ఐదుగురు జీవితాలకు కొత్త వెలుగులు నింపిన ఆశిష్ చౌల్ సింగ్

ఆరిలోవ , ఏప్రిల్ 7 , ప్రభాతవార్త



మరణించి కూడా ఆ యువకుడు చిరంజీవిలా జీవిస్తున్నాడు... ఆ యువకుడి కుటుంబం తీసుకున్న నిర్ణయం వలన మరో ఐదుగురు జీవితాల్లో వెలుగులు నింపారు. చేతికి అంది వస్తున్న యువకుడు తమకు దూరం అయ్యాడు అనే తీవ్ర బాధలో కూడా వేరే కుటుంబాల్లో ఆనందం ఆకాంక్షిస్తూ వారిలోని మానవత్వాన్ని చాటుకున్న ఆ యువకుడు కుటుంబ సభ్యులనుకు అందరూ కొనియాడుతున్నారు. వివరాల్లోకి వెళ్తే .. కోరా పుట్ ఒడిస్సాలో సోనా పేడలో నివాసం ఉన్నటువంటి ఆశిష్ చౌల్ సింగ్(22) ఈ నెల ఏప్రిల్ 2 తేదీన బ్రెయిన్ స్ట్రోక్ లక్షణాల తో విశాఖలో ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో జాయిన్ అయ్యాడు. ఆసుపత్రి వైద్య బృందం తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ ఆ యువకుడి ఆరోగ్యం రోజురోజుకు క్షీణించింది. దీనితో ఏప్రిల్ 7న బ్రెయిన్ డెడ్ గా వైద్య బృందం ప్రకటించింది. ఆ తర్వాత అవయవదానం పై వైద్య బృందం యువకుడి కుటుంబ సభ్యులు, బంధువులకు అవగాహన కల్పించడంతో వారు అంగీకారం తెలిపారు. ఈ విషయాన్ని జీవన్ దాన్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ కే రాంబాబు దృష్టికి తీసుకొని వెళ్లారు. ఆయన యువకుడి నుంచి అవయవాలను సేకరించేందుకు అనుమతులను జారీ చేశారు. అనంతరం 2 కిడ్నీలు (మూత్రపిండాలు), లీవర్, పాంక్రియాస్ ,స్మాల్ బౌల్ తీశారు. వాటిని జీవన్ దాన్ ప్రోటోకాల్ ప్రకారం సీనియార్టీ ఆధారంగా అవయవాలను కేటాయించారు.చనిపోతూ మరో ఐదుగురు జీవితాల్లో వెలుగులు నింపినందుకు గర్వంగా ఉందని మృతిని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా అవయవ దానంపై అవగాహన కల్పించిన వైద్య బృందానికి.. అవయవ దానం కు ముందుకొచ్చిన కుటుంబ సభ్యులకు జీవన్ దాన్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ కే రాంబాబు అభినందించారు. అలాగే గ్రీన్ ఛానల్ ద్వారా అవయవాలను ఇతర ఆస్పత్రులకు తరలించడంలో సహకరించిన పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు ఐదు అర్జీలు

భీమునిపట్నం ఏప్రిల్ 7 ప్రభాత వార్త

భీమునిపట్నం జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంకు ఐదు అర్జీలు వచ్చినట్లు భీమిలి జోనల్ కమీషనర్ ప్రేమ ప్రసన్నవాణి తెలిపారు. అందులో పట్టణ ప్రణాళిక విభాగానికి 3, ఇంజనీరింగ్ విభాగానికి 1, యుసిడి విభాగానికి 1, రెవెన్యూ విభాగానికి 2 వచ్చినట్లు ఆమె తెలిపారు. తదుపరి చర్యలకు సంబంధిత శాఖాధిత శాఖలకులకు ఆదేశాలు పంపినట్లు ఆమె తెలిపారు.

## పెంటమాంబ అమ్మవారి వార్షికోత్సవ పండగ కరపత్రం విడుదల



గాజువాక,ఏప్రిల్7,ప్రభాతవార్త:

జీవీఎంసీ59వవార్డ్ హిమాచల్ నగర్ గ్రామదేవత శ్రీ పెంటమాంబ అమ్మవారి 43వ వార్షికోత్సవ పండగ సందర్భంగా సోమవారం కరపత్రం విడుదల చేశారు. ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మే నెల 15వ తేదీ నుంచి ఐదు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమానికి ధర్మకర్త అచ్చియమ్మ కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పుర్రె సురేష్ యాదవ్, ముంగర నరేంద్ర నారాయణ రాజు, నమ్మి గౌరీశ్వరరావు తదితరులు హాజరయ్యారు.

## భీమిలి కేజిబివిలో సమగ్ర శిక్ష అభియాన్ : ప్రిన్సిపాల్ గంగా కుమారి

భీమునిపట్నం ఏప్రిల్ 7 ప్రభాతవార్త

భీమిలి కేజిబివి పాఠశాలలో 6వ తరగతికి, ఇంటర్మీడి యటికి విద్యార్థినుల నుండి దరఖాస్తు చేయుటకు సమగ్ర శిక్ష కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపల్ గంగా కుమారి అభియాన్ నోటిఫికేషన్ ఇచ్చిందనీ, అదేవిధంగా 7,8,9 తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లకు కూడా దరఖాస్తు చేసుకొనుటకు అవకాశం కల్పించారని ఆమె అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే బాలికల కొరకు ప్రత్యేకంగా బడి ఈడు ఉన్న బాలికలకు, మధ్యలో బడి మానేసిన బాలికలకు, నిరుపేద కుటుంబాలకు చెందిన బాలికలకు, వెనుకబడిన కుటుంబాలకు చెందిన వారికి, సమాజంలో బాలికల అక్షరరాస్యత శాతాన్ని పెంచాలనే దృక్పధంతో కేజిబివి పాఠశాలలను అమలులో తెచ్చారని, మార్చి 22 నుండి దరఖాస్తు చేసుకోవటానికి అవకాశం ఇస్తూ ఏప్రిల్ నెల 11 వరకు గడువు ఉందని, విశాఖపట్నం జిల్లాలో భీమిలి, ఆనందపురం, పద్మనాభంలో కేజిబివి పాఠశాలలు ఉన్నాయని, ఆహ్లాదకరమైన వాతావరణం, ఉచిత విద్య, వసతి సౌకర్యం, విషయ విజ్ఞానం అందించే పుస్తకాలు, గ్రంధాలయం, శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించుటకు అనువైన సైన్స్ లేబలేటరీ ఈ పాఠశాల ప్రత్యేకతనీ మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి లో జరిగిన క్రీడల్లో విద్యార్థినులు రానించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో బహుమతులు, మెడల్స్, సర్టిఫికెట్లు సాధించడం వంటివి మరో ప్రత్యేకతనీ ఆమె చెప్పారు. పదవతరగతిలో శతశాతం ఉత్తీర్ణత, ట్రిపుల్ ఐటిలో ప్రత్యేక శిక్షణ ఇవ్వబడుననీ, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ భీమిలి కేజిబివి పాఠశాలను సందర్శించి పూర్తిస్థాయి సంతృప్తి వ్యక్తం చేసారనీ, ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొని మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తల్లిదండ్రులుగా మీరు శ్రీకారం చుట్టాలని కోరుకుంటున్నాననీ, పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించి ప్రభుత్వం నిర్దేశిం చిన మెనూను ఎక్కడ మిస్ కాకుండా చూడటం మా బాధ్యతఅనీ ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు.

## ఆనందపురం సామూహిక కుంకుమ పూజలు



ఆనందపురం ఏప్రిల్ 7, ప్రభాతవార్త:

ఆనందపురం గ్రామములో శ్రీరామనవమి పురస్కరించుకొని సీతారామ దేవాలయంలో ఆలయ ధర్మకర్త ఏచూరి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సోమవారం సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు భారీగా పాల్గొని పూజలు చేసారు. గత 18 ఏళ్లుగా ఏచూరి లక్ష్మీనారాయణ దంపతులచే మహిళలకు ఉచితంగా పూజ సామాగ్రి అందించి పూజలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు చక్రవర్తిల ఉదయ్ కుమార్ శర్మ, స్థానిక స్వచ్ఛంద సేవకులు కొట్యాడ లక్ష్మణమూర్తి, సత్యమూర్తి, చందక త్రినాధరావు పాల్గొన్నారు.

## వీధి కుక్కలకు వ్యాక్సినేషన్ వేయండి

### జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి.నరేష్ కుమార్



విశాఖపట్నం ఏప్రిల్ 7 ప్రభాతవార్త:

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ పరిధిలోని స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వీధి కుక్కలకు యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ వేయాలని జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి.నరేష్ కుమార్ జీవీఎంసీ వెటర్నరీ డాక్టర్లను ఆదేశించారు. సోమవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో జీవీఎంసీ సిటీ వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ ఎన్. కిషోర్ తోపాటు ఇతర వెటర్నరీ డాక్టర్ల తో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన వైద్యాధికారి మాట్లాడుతూ గుంటూరులో వీధి కుక్కల దాడిలో బాలుడు మరణించాడని, ఇటువంటి సంఘటనలు జరగకుండా మన విశాఖ నగరంలో వీధి కుక్కల నియంత్రణకు తగు చర్యలు చేపట్టాలని, రేపటి నుండి ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వీధి కుక్కలు అధికంగా ఉన్న ప్రదేశాలను గుర్తించి వాటి నియంత్రణకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ లతోపాటు యాంటీ రాబిస్ వ్యాక్సినేషన్ వేయాలని జీవీఎంసీ వెటర్నరీ డాక్టర్లను ఆయన ఆదేశించారు.

## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త):

కడుపు నొప్పి తాళలేక ఓ వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొన్న ఘటన పిఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల సమాచార మేరకు మధురవాడ ,రెవెన్యూ లే అవుట్ లో చిట్టిలూరి అప్పారావు(32) తన అక్క గోపిశెట్టి రమణమ్మ(34) కుటుంబంతో కలిసి ఉంటున్నాడు. అతను మధురవాడలో డి. ఆర్ ఫుడ్ లో కుక్ గా పనిసిగేస్తున్నాడు. ఈ మేరకు ఈ నెల 6వ తేదీ రాత్రి భోజనం చేసి నిద్రపోతానని చెప్పి రూమ్ లోకి వెళ్ళాడు ,, మరుసటి రోజు ఉదయం ఎంతకీ అప్పారావు గది నుండి బయటకు రాకపోవడంతో అనుమానం వచ్చి స్థానికుల సహాయంతో తలుపులను తెరచి చూసేసరికి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొని విగత జీవిగా కనిపించాడు. దీంతో అతని అక్క రమణమ్మ పీఎంపాలెం పోలీసులకు ఫిర్యాదు చేసింది. గత కొన్ని రోజులుగా తన తమ్ముడు కడుపు నొప్పితో బాధపడుతున్నట్టు చెప్పారు. ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం కేజీహెచ్ మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్టు పిఎంపాలెం పీఎస్ సీఐ బాలకృష్ణ తెలిపారు .

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 16 మందికి జరిమాన

అగనంపూడి ప్రభాత వార్త.

డ్రింక్ అండ్ డ్రైవ్ లో 16 మందికి జరిమానా విధించినట్లు సౌత్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె వెంకటరావు తెలిపారు. వివరాలకు వెళితే దువ్వాడ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ 16 మంది పట్టుకోవడం జరిగినది. వీరిని ఫస్ట్ స్పెషల్ జుడీషియల్ కోర్టు సెకండ్ క్లాస్ లో హాజరు పరచగా 14 మందికి 140000 రూపాయలు చొప్పున, ఒక్కరికి పది రోజులు రిమాండ్ విధించారు. వీరి నుంచి లక్ష నలభై వేలు రూపాయలు వసూలు చేసినట్లు సి ఐ తెలిపారు.

## శేషుకుమార్‌కు ఘన నివాళి అర్పించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు



మాకవరపాలెం ఏప్రిల్ 7 ప్రభాతవార్త

మాకవరపాలెం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ జడ్పిటిసి సభ్యులు రుత్తల శేషుకుమార్ చిత్రపటానికి స్పీకర్ అయ్యన్న పాత్రుడు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి ఘన నివాళి అర్పించారు. ఈ మేరకు సోమ వారం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన టిడిపి సీనియర్ నాయకులు రుత్తల శేషుకుమార్ సంస్మరణ సభ మాకవరపాలెంలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్‌బాబు, అయ్యన్న సతీమణి పద్మావతి శేషు కుమార్ చిత్రపటం వద్ద ఘన నివాళి అర్పించారు. సంస్మరణ కార్యక్రమానికి కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన అయ్యన్నపాత్రుడు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. శేషుకుమార్ అకాల మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటని అయ్యన్నపాత్రుడు అన్నారు. మండల కేంద్రం మాకవరపాలెం సర్పంచ్‌గా మాకవరపాలెం జడ్పిటిసి సభ్యుని గా, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా శేషు కుమార్ పార్టీకి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నామినేట్ పదవులలో నర్సీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా శేషు కుమార్ పేరును బలపరిచిన విషయం సందర్భంగా అయ్యన్నపాత్రుడు గుర్తు చేశారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ మాట్లాడుతూ సీనియర్ నాయకులు శేషుకుమార్ మృతి పార్టీకి తీరనిలోటన్నారు. నర్సీపట్నం మున్సిపాలిటీ కౌన్సిలర్ స్పీకర్ అయ్యన్నపాత్రుడు సతీమణి పద్మావతి శేషుకుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారిని ఓదార్చారు. టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కాశీ నాయుడు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆర్.వై.పాత్రుడు, టిడిపి సీనియర్ నాయ కులు అల్లు రామునాయుడు మాకవరపాలెం సర్పంచ్ అల్లంపల్లి శిరీష, ఉప సర్పంచ్ లాలం రాము, టిడిపి నాయకులు వబ్బలరెడ్డి గోవింద, సబ్బవరపు వెంకటరమణ, రుత్తల నాని, రుత్తల జోగిపాత్రుడు, కోసూరు శ్రీను, సిద్ధ బత్తుల శ్రీను అల్లంపల్లి వెంకట రమణ చిరంజీవిరాజు, శేషుకుమార్ సంస్మరణ కార్యక్రమానికి నర్సీపట్నం నియోజకవర్గంలోని నాలుగు మండలాల చెందిన ముఖ్య నాయకులు ఆయన అభిమానులు తరలివచ్చారు.

## ఉపసర్పంచ్ యువ నాయకుడు వరహాలు ప్రమాణ స్వీకారం

వి.మాడుగుల ఏప్రిల్ 7, ప్రభాతవార్త



మాడుగుల గ్రామపంచాయతీ ఉప సర్పంచుగా సోమవారం వైఎస్ఆర్సిపి యువ నాయకుడు ప్రమాణ స్వీకారం చేశారు. బాధ్యతలు చేపట్టిన జవ్వాది వరహాలను పలువురు అభినందించారు. మాడుగుల ఎంపిపి తాళ్లపురెడ్డి వెంకటరాజారామ్. మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సేనాపతి కొండలరావు. జడ్పిటిసి కిముడు రమణమ్మ, జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు శ్రీనాధు శ్రీనివాసరావు. సర్పంచ్ ఎడ్ల కళావతి. వైకాపా పట్టణ అధ్యక్షులు బొమ్మిశెట్టి శ్రీను, ఎంపీటీసీలు పొలిమేర విజయలక్ష్మి. కుక్కర. మహేశ్వరి, కో–ఆప్షన్ సభ్యురాలు షేక్ అహ్మద్ ఉన్నిసా, ఈవో కే.మూర్తి బాబు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు కార్యాలయ సిబ్బంది సాలువ కప్పి ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులను పొందాలని ఆకాంక్షించారు.

## దేవాలయాలలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను వినియోగించాలి :జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

అనకాపల్లి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



దేవాలయాలలో నైవేద్యం, ప్రసాదాల తయారీకి ప్రకృతి వ్యవసాయ విధా నంలో పండించిన వ్యవసాయ ఉత్పత్తులను వినియోగించాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. సోమవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మంది రంలో వ్యవసాయ అధికారులు, విశాఖపట్నం మరియు అనకాపల్లి జిల్లాల దేవాదాయశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టరు దేవాలయాలలో వినియోగిస్తున్న ఆహార వస్తువులు వివరాలు, వాటి సేకరణ విధానాలు, ప్రస్తుతం జిల్లాలో ప్రకృతి వ్యవసాయ విధానం పండిస్తున్న పంటలు, వాటి లభ్యత వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమా వేశంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలలో గల దేవాలయా లలో నైవేద్యం, ప్రసాదాల తయారీకి ప్రకృతి వ్యవసాయ విధానంలో పండించే నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తు లను మాత్రమే వినియోగించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్స హించాలని, వారు పండించే సరుకులకు మార్కెటింగు సదుపాయం కల్పించాలన్నారు. ఈ విధానం అమలు తొలిదశలో దేవాలయాలలో నైవేద్యం, ప్రసాదాలకు కావలసిన సరుకులు ప్రకృతి వ్యవసాయ ఉత్ప త్తులు మాత్రమే కొనుగోలు చేయ్యాలని, అందుకుగాను అవసరమైన ప్రతిపాదనలు సిద్దంచేయాలని దేవా దాయశాఖ అధికారులకు ఆదేశించారు. ఏ దేవాలయానికి ఏ వ్యవసాయ రైతు సంఘం ద్వారా సరుకులు సరఫరా చేయా లనే విషయం మ్యాపింగు చెయ్యాలని, అదేవిధంగా సరుకులు సరఫరా చేయ్యాలని తెలిపారు. నూరుశాతం ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలను మాత్రమే సరఫరా అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని, పర్యవేక్షణ చేయాలని వ్యవసాయ అధికారులకు తెలిపారు. ప్రకృతి వ్యవసాయ విధానంపై రైతులకు అవగాహన కల్పించాలని, భవిష్యత్తులో దేవాలయాలకు కావలసిన సరుకులన్నింటిని సరఫరా చేయుటకు వ్యవసాయ అదికారులు ప్రణాళిక సిద్దంచేసుకోవాలని, సాగును పెంచాలని జిల్లా కలెక్టరు తెలిపారు. ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రోజెక్టు అధికారి సిహెచ్. లచ్చన్న, జిల్లా వ్యవసాయ అధికారి బి.మోహనరావు, జిల్లా దేవాదాయశాఖ అధికారి కె.ఎల్.సుధారాణి, ఇతర దేవాలయాల ఎగ్జిక్యూటివ్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ర్యాలీ

రాజవొమ్మంగి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

సోమవారం జడ్డంగి గ్రామంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా పి.హెచ్. సి వైద్యాధికారి డా. నాగార్జున ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది, ఆశ వర్కర్లు ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా డా. నాగార్జున మాట్లాడుతూ మన ఆరోగ్యం మనం తీసుకునే ఆహారం మీద ఆధారపడి ఉంటుందన్నారు. మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండాలంటే ప్రకృతి మనకు సహజ సిద్ధంగా అనేక రకాల కాయలు,పండ్లు, కూరగాయలు అందిస్తోందన్నారు.. వీటిని తినడం వల్ల మన శరీరాన్ని వాతావరణానికి అనుగుణంగా మార్చుకోవచ్చునని వివరించారు. ఆకుకూరలు, పీచు పదార్థాలు ఎక్కువగా ఉండే ఆహారాన్ని ప్రత్యేకంగా ఆహారంలో తీసుకోవా లన్నారు. పెరుగు. సీజనల్ పండ్లను కూడా తప్పకుండా తినాలన్నారు. బొప్పాయి, కీరదోస, దోసకాయ, పుచ్చకాయ వంటి అనేక పండ్లలో పోషకాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. 1948సం.లో ప్రపంచ ఆరోగ్య సంస్థ మొదటి ప్రపంచ ఆరోగ్య సమావేశాన్ని నిర్వహించింది. 1950 నుండి అమలులోకి వచ్చేలా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7 ను ప్రపంచ ఆరోగ్య దినోత్సవంగా జరుపుకోవాలని అసెంబ్లీ నిర్ణయించారన్నారు. ప్రజలు మద్య పానానికి, పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని అందరూ గ్రహించాలన్నారు. ఈకార్యక్రమంలో డా.నాగార్జున, యం. పి.హెచ్.ఇ. ఓ కోసూరి లక్ష్మణరావు, హెచ్.విలు బి.రమణ, డి.చిన్నయ్యమ్మ, ఏ.ఎన్‌యంలు ఎన్.వరలక్ష్మి, టి.నూకాలమ్మ, యం.ఎల్. హెచ్.పి.లు ఏ.రమ్య, భవాని, ఎస్. మురళీ, ఎల్.టి సత్యనారాయణ, ఆశలు జి. వసంతకుమారి, జె. జమున, సి.హెచ్. వెంకటలక్ష్మి, ఎఫ్.ఎన్.ఓ. కంచెం పాప, ఆఫీస్ సభార్డనెట్ రమణమ్మ పాల్గొన్నారు.




## అయ్యన్న చొరవతో నర్సీపట్నంలో అభివృద్ధికి శ్రీకారం

### శంకుస్థాపనలతో పండుగ వాతావరణం



నర్సీపట్నం, ఏప్రిల్ 7,ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలో 26వ వార్డులో గచ్చపు వీధి ఒక వర్కు, పివారిపాలెం 1వ వార్డు, బీసీ కాలనీ 2వ వార్డులో 8 పనులు, 28వ వార్డులో 3 సనులు మొత్తం 12 పనులకు సోమవారం శంకుస్థాపన కార్యక్రమం స్పీకర్ అయ్యన్నపాత్రుడు సతీమణి, కౌన్సిలర్ చింతకాయల పద్మావతి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రతి వార్డులో మహిళలు హారతులతో వీధి వీధికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చింతకాయల విజయ్ మాట్లాడుతూ గత పాలకులు పట్టించుకోని 28వ వార్డు ప్రస్తుతం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 నెలల వ్యవధిలోనే 28వ వార్డుకి రూ.1.8కోట్లు, ఒకటి రెండు వార్డులకు రూ.1.50 కోట్లతో 8 వర్కులకు శంకుస్థాపన చేయగలిగామని చెప్పారు. మట్టిరోడ్లకు బదులుగా అన్ని సిసి రోడ్లు, డ్రైన్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. అలాగే నర్సీపట్నం మొత్తం మట్టిరోడ్డు లేకుండా చేయడమే లక్ష్యంగా ముందడు గు వేస్తున్నామని తెలిపారు. రూ.4.50 కోట్లతో పెద్ద చెరువును హైదరాబాద్ ట్యాంక్‌బండ్ తరహాలో అభివృద్ధి చేయనున్నామని వివరించారు. టౌన్ మొత్తానికి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు స్పీకర్ అయ్యన్న పాత్రుడు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో అమరావతి, పోలవరంతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటీని పట్టించు కోలేదని, ప్రజలు వివరించిన సమస్యలను పట్టించుకోకుండా విస్మరించారని ఆరోపించారు. వార్డు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కౌన్సిలర్ చింతకాయల పద్మావతి మాట్లాడుతూ 26వ వార్డు కౌన్సిలర్‌గా గత నాలుగేళ్లలో వీధి లైట్ వేసే స్థితి లేకపోయిందన్నారు. సొంత నిధులతో కొంత అభివృద్ధి చేశామని, చివరకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు సహకారంతో రూ.40 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని తెలియజేశారు. మిగిలిన అన్ని పనులు మూడు నెలల్లో పూర్తవు తాయని ఆమె స్పష్టం చేశారు. ఆసుపత్రి పోస్ట్ మార్టం గదిని మెరుగుపరిచే విషయాన్ని కమిటీ సమావేశంలో ప్రస్తావించినున్నట్టు తెలిపారు. ప్రస్తుతం మిగిలిన అన్ని పనులు సకాలంలో పూర్తి చేయాలని పథకం సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు,ఆయా వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## వేగవంతంగా అర్జీలు పరిష్కరించాలి : నర్సీపట్నం ఆర్డీవో వి.వి.రమణ

నర్సీపట్నం,ఏప్రిల్ 7,ప్రభాతవార్తల్ల



ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని నర్సీ పట్నం ఆర్డీవో వి.వి.రమణ అన్నారు. సోమవారం ఆర్డీవో కార్యాలయంలో ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించారు. అనంతరం ఆర్డీవో మాట్లా డుతూ ఫిర్యాదులను వేగవంతంగా పారదర్శకంగా పరిష్కార మార్గం చూపాలన్నారు. ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపవద్దని చెప్పారు. ఆర్డీవో కార్యాలయ పరిపాలనాధికారి సూర్యనారాయణ, తహశీల్దార్ రామారావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు, లక్ష జరిమానా

అనకాపల్లి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు, లక్ష రూపాయలు జరిమానా విధిస్తు అనకాపల్లి పదవ అదనపు జిల్లా కోర్టు సోమవారం తీర్పు వెలువరిం చినట్లు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. కశింకోట పోలీస్ స్టేషన్‌లో 2019లో నమోదైన హత్య కేసులో నిందితుడు శర్వాణ్ కుమార్ గణపతిపై ఈ మేరకు తీర్పు వెలువడిందని అన్నారు. 2018 జూన్ 8న నిందితుడు శర్వాణ్ కుమార్ గణపతి, మృతుడు కన్నన్ మునిరాజు ఇద్దరూ కంటైనర్ లారీలో కశింకోట హైవే సమీపంలోని కాళీ ప్రసాద్ పెట్రోల్ బంక్ వద్దకు చేరుకున్నారు. అక్కడ భోజనం చేసిన తర్వాత మధ్యాహ్నం 2 గంటల సమయంలో మునిరాజు, శర్వాణ్ కుమార్ కు కితకితలు పెట్టగా, శర్వాణ్ కుమార్ కింద పడిపోయాడు. ఈ ఘటనపై ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగిన తర్వాత లారీ డ్రైవర్లు వారిని విడిపించారు. అనంతరం మునిరాజు పెట్రోల్ బంక్ సమీపంలోని గుట్టపై విశ్రమిస్తుండ గా, ఆవేశంతో శర్వాణ్ కుమార్ అతనిపై కాంక్రీట్ రాయితో దాడి చేసి తలపై తీవ్రంగా గాయపరిచాడు. తీవ్ర రక్తస్రావం కారణంగా మునిరాజును స్థానికులు ఎన్టీఆర్ హాస్పిటల్ తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం విశాఖపట్నం కేజీహెచ్‌కి తరలించగా, జూన్ 9న మునిరాజు మరణించాడని తెలిపారు. కశింకోట పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారని అప్పటి అనకాపల్లి రూరల్ సీఐ జి.రామచంద్రరావు దర్యాప్తు పూర్తిచేసి అభియోగపత్రం దాఖలు చేశారని చెప్పారు. 10వ అదనపు జిల్లా జడ్జి కోర్టు నందు వాదనల అనంతరం న్యాయమూర్తి నందనవనం శ్రీ విద్య నిందితుడికి జీవిత ఖైదు కఠిన కారాగార శిక్ష, రూ.1,00,000 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారని తెలిపారు.

## సాఫ్ట్వేర్ ఉద్యోగి ఆత్మహత్య

నక్కపల్లి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



మండలంలో నక్కపల్లికిచెందిన సాఫ్ట్ వేర్ ఉద్యోగి అప్పుల బాదతో రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన.! సోమవారం రాత్రి కాకినాడ జిల్లా తుని రైల్వేపోలీసులు, కుటుంబ సభ్యులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. నక్కపల్లికి చెందిన కొల్నాటి రమణబాబు(33) సాఫ్ట్వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు.కొద్దిరోజులనుంచి ఇంటి వద్దనుంచే విధులు నిర్వర్తిస్తున్నాడు. వివిధ పరిస్థితులు కారణంగా తను సంపాదించిన జీతాన్ని ఇంట్లో కుటుంబ సభ్యులకు ఇవ్వకుండా అధికంగా ఖర్చు చేసేవాడు. సంపాదించిన దానికంటే ఎక్కువ అవసరాలు రీత్యా అప్పు ల పాలయ్యాడు. చేసిన అప్పులు తీర్చాలని ఒత్తిడికి లోనై ఆదివారం మధ్యా హ్నం నర్సిపట్నం. రేగుపాలెం డౌన్లైన్ (ట్రాక్పై) రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డారు. స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని అతని వద్ద లబించిన సెల్‌ఫోన్ ఆధా రంగా కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. నక్కపల్లిలో ఉండే ఇతని కుటుంబం కొన్నాళ్ల క్రితమే ఉద్దండపురం గ్రామానికి వలస వెళ్లి అక్కడ కాఫీ హెూటల్ నిర్వహిస్తూ జీవిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తుని ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్ ఎస్.జి.శ్రీనివాసరావు స్థానిక విలేకరులకు తెలిపారు.

## 5సం. దాటిన చిన్నారులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి : ఎం.ఇ.ఓకె.వి.వి. సత్యనారాయణదొర

రాజవొమ్మంగి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



రాబోయే విద్యా సంవత్సరానికి ముందుగా అంగన్వాడీ కేంద్రాల్లో 5సం. దాటిన చిన్నారులు వివరాలను తీసుకొని వారంతా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించి చేర్పించాలని రాజవొమ్మంగి మండల విద్యాధికారి 1 కె.వి.వి. సత్యనారాయణ దొర అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. సోమవారం రాజవొమ్మంగి మండల విద్యాశాఖ కార్యాలయంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా యం. ఇ. ఓ మాట్లాడుతూ ఐదోతరగతి పూర్తి చేసుకొన్న విద్యార్థులను ఆశ్రమోన్నత పాఠశాలలో చేర్చే విధంగా చూడాలన్నారు. ప్రతీ పాఠశాలలో విద్యాకమిటీ సమావేశాన్ని నిర్వహించి 2025– 26 సం. లో పాఠశాలలకు కావాల్సిన సౌకర్యాలను గుర్తించి నమోదు చేయాలన్నారు. హడ్కోలో 27 పాఠశాలలకు అవసరమైన పర్నీచర్ ఇవ్వడం జరిగిందని వాటిని రాజవొమ్మంగిలో 8 తేదీన ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి, ఎంపిపి గోము వెంకటలక్ష్మి చేతులు మీదుగా పంపిణీ కార్యక్రమం జరుగుతుందని యం.ఇ. ఓ 2 టి. సూరయ్యరెడ్డి అన్నారు. ఈకార్యక్రమంలో యం.ఇ. ఓలు కె.వి.వి.సత్యనారాయణదొర, టి.సూరయ్యరెడ్డి, అమినాబాద్ కాం ప్లెక్స్ హెచ్.యం. కొప్పు విక్టోరియా ప్రమీలారాణి, జడ్డంగి జడ్పీ పాఠశాల హెచ్.యం.రాజు, సి.ఆర్పీలు డి.శ్రీనివాస్, విష్ణువర్ధన్, సతీష్, మంగరాజు, ఆదినారాయణరెడ్డి, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## మీ రైతు సేవా కేంద్రంలో పంట రుణాల కొరకు దరఖాస్తులు చేసుకోవాలి..

### మండల వ్యవసాయ అధికారి బి.శ్రీనివాసరావు

చింతపల్లి,ఏప్రిల్ 7, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ ఆదేశానుసారం వ్యవసాయ శాఖ ఖరీఫ్ సీజన్ 2025కు గాను రైతులకు కావలసిన పంట రుణాలపై అవగాహన కల్పిస్తూ పంట రుణాల నిమిత్తం దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుం దని మండల వ్యవసాయ అధికారి బి.శ్రీనివాస రావు అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తులను మండలంలో ఉన్న బ్యాంకులకు సమర్పించడం జరుగుతుందన్నారు. రైతులందరూ విధిగా మీ రైతు సేవా కేంద్రంలో పంట రుణాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖకు ఇచ్చిన ఆదేశాల ప్రకారం పంట రుణాల కోసం మొదట ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే వ్యవసాయ శాస్త్రంలో డిగ్రీ పట్టా పొందిన నిరుద్యోగ యువతీ యువకులకు నాబార్డ్ ఆర్థిక సహాయంతో రాయితీలు ఇచ్చి వ్యవసాయ క్లినిక్లు, వర్మి కంపోస్ట్ తయారీ యూనిట్స్, శీతల గదులు నిర్మాణం, వ్యవసాయ ఆధారిత పరిశ్రమల స్థాపనకు కావలసిన సహాయ సహకారం వ్యవసాయ శాఖ ద్వారా అందిస్తామన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తనను నేరుగా సంప్రదించాలని వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు తెలిపారు.

## గిరిజన ప్రాంత అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### ఓట్లు పడకపోయినా గిరిజన ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం.. రూ 1005 కోట్లతో 1069 కిలోమీటర్లు రోడ్డు నిర్మాణం.. గిరి యువత గంజాయి జోలికి పోవద్దు.. పర్యాటక పరంగా యువత ఉపాధి పొందాలి.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



డుంబ్రిగుడ రూరల్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

ఏజెన్సీ ప్రాంతంలో కూటమి ప్రభుత్వానికి ఓట్లు పడకపోయినా గిరిజన ప్రాంత అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి చిత్తశుద్ధితో పనిచేస్తుందని పవన్ కళ్యాణ్ చెప్పారు. మండలంలో ఆయన సోమవారం పర్యటిం చారు. ముందుగా పెదపాడు పీవీటి జి గ్రామం లో సందర్శించారు. ఆ గ్రామస్తులు ఆయనకు దింసా నృత్యం ప్రదర్శిస్తూ ఘనంగా స్వాగతం పలికారు. ఆ గ్రామంలోని గర్భిణీలు బాలింతలకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు.ఆ గ్రామస్తులతో ముఖాముఖి ద్వారా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల భవనం, అంగన్వాడి భవనం, డ్రైనేజీ, తాగునీరు, వంతెన, సామాజిక భవనం, రచ్చబండతోపాటు పని సమస్యలను విన్నవించగా సమస్యలను పరిష్కరిస్తానని హామీని ఇచ్చారు. ఆ గ్రామస్తులు పండించిన చిరుధాన్యాలతో పాటు ఉత్పత్తులను స్టాల్స్‌గా ఏర్పాటు చేసి డిప్యూటీ సీఎంకు వివరిం చారు. అనంతరం అక్కడినుంచి మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో సందర్శించి అడవి తల్లి బాట కార్యక్రమం ద్వారా పీఎం జన్మన్ పిఎంజిఎస్‌వై ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పిఆర్ఆర్ టిఎస్పి పథకాల ద్వారా రూ.1005 కోట్లతో 1069 కిలోమీటర్లు మారుమూల గ్రామాల్లో రోడ్లు నిర్మాణంకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ గిరిజన మారుమూల గ్రామంలో రోడ్లు లేక ఆదివాసి గిరిజనులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, అనారోగ్యాలకు గురైన గర్భిణీలు ప్రసవాలు చేయించుకోవాలన్నా డోలిమోతలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని దీన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కష్టాలను తీర్చడానికి మారుమూల గ్రామాల్లో రోడ్లు నిర్మాణానికి కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పచ్చటి అడవి తల్లికి నమ్ముకుంటే బువ్వ పెడతాదని గిరిజన ప్రాంత అభివృద్ధికి "అడవి తల్లి బాట"పేరుతో శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. గిరిజనుల జీవనశైలి మారాలి అంటే రోడ్డు లేని గ్రామాల్లో రోడ్డు సౌకర్యం కచ్చితంగా కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. గత వైసిపి ఐదేళ్ల పాలనలో కేవలం రూ.99 కోట్లు మాత్రమే రోడ్లకు ఖర్చు పెట్టారని విమర్శించారు. మన్యం ప్రాంతంలో కూటమి ప్రభుత్వానికి ఓట్లు పడకపోయినా పార్టీలకు సంబంధం లేకుండా రోడ్డు నిర్మించడంతోపాటు పలు అభివృద్ధి పనులు చేస్తున్నామని చెప్పారు. ఏజెన్సీ మన్యం వ్యాప్తంగా సుమారు 1170 గ్రామాలకు ప్రస్తుతం రోడ్లు లేవని దశలవారీగా ఆ గ్రామాలన్నింటికీ రోడ్లు నిర్మిస్తామన్నారు. గిరిజనుల నమ్మకాన్ని కొమ్ముచేయమని, మీకు గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని చెప్పారు. అరుకు ప్రాంతంలో టూరిజం బాగా అభివృద్ధి చెందాలి గిరి యువత కూడా టూరిజం పరంగా పెట్టుబడులు పెట్టి ఉపాధి పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలని యువతకు సూచించారు. యువత గంజాయి వ్యసనాలకు బానిసలై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, గంజాయిని సామాజిక ఆర్థిక సమస్యగా చూస్తామన్నారు. ఈ జోలికి యువత వెళ్లకుండా ఉండేందుకుగాను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వికాస్ కార్యక్రమం పేరిట అవగాహన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా లక్ష ఎకరాల్లో కాపీ పంట సాగు చేయడానికి కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తానని చెప్పారు. కాపీ పంట సాగుతో కూడా నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. మూఢనమ్మకాలను నమ్మి చట్టన్ని ఏ ఒక్కరూ చేతుల్లో తీసుకోవద్దని సూచించారు. పర్యావరణానికి, టూరిజానికి ఇబ్బంది కలగకుండా ఉండేవిధంగా చాపరాయి జలపాతంలో బ్రిడ్జి నిర్మిస్తామని రెండు నెలల్లో పనులు ప్రారంభిస్తామని స్పష్టం చేశారు.వచ్చే ఎన్నికల్లో మన్య ప్రాంతమంతా కూటమి పార్టీ జెండాలు రెపరెపలాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర విభజనతో రాష్ట్రం చాలా నష్టపోయిందని మూడు పర్యాయాలు కూటమి ప్రభుత్వానికి అధికారమిస్తే రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తామని చెప్పారు. అధికారం ఇచ్చిన మీకోసం ఒళ్ళుంచి పనిచేస్తామని, మీ ఆశీస్సులు మాకు ఎప్పుడూ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ సుభద్ర, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ,మాజీ మంత్రి మణికుమారి, ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, జిసిసి చైర్మన్ శ్రవణ్ కుమార్, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోనల్ చైర్మన్ దున్నదొర, ఎంపీపీ జడ్పీటీసీలు సిహెచ్ జానకమ్మ,,బి ఈశ్వరి, జిల్లా శాఖ అధికారులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మూఢనమ్మక్కలను విడనాడాలి.. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

### పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ



డుంబ్రిగుడ రూరల్, ఏప్రిల్ 7ప్రభాతవార్త

గిరిజనులు మూడవ నమ్మకాలను నమ్మ వద్దని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. సోమవారం డుంబ్రిగూడ మండలం లో పర్యటించిన ఆయన అడవి తల్లి పాట కార్యక్రమంలో భాగంగా సందర్శించిన ఆయన పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మూడో నమ్మకాలను విడనాడాలని వికాస్ కార్యక్రమం లో భాగంగా పోస్టర్లను ఆయన చేతుల మీదుగా, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూఢనమ్మకాలతో ప్రాణాలు పోగొట్టుకోవద్దని ఆయన సూచించారు. మూడవ నమ్మకం పేరుతో ప్రాణాలు పోగొట్టుకోవడం తప్ప ఎటువంటి ప్రయోజనం లేదని, ఏదైనా వ్యాధి, జ్వరం, మానసిక వ్యాధి వస్తే ఆస్పత్రిలో సంప్రదించాలని వైద్యుల సలహాలు సూచనలు తీసుకోవాలని అంతేకానీ మూఢనమ్మకాలతో ప్రాణాలతో చెలగాటం చేసుకోవద్దని ఆయన అన్నారు. యువత గంజాయికు బానిస కావద్దని, వాటిని బాని సాయి జీవితంలో నాశనం చేసుకోకుండా ఉపాధి వైపు మొగ్గ చూపించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్, జీసెస్ చైర్మన్ శ్రావణ్ కుమార్, జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, స్థానిక సీఐ హిమగిరి, ఎస్సైలు పాపి నాయుడు, గోపాలరావు, తదితరులు పాల్గొన్నారు.

## బంగారంపై తక్కువ వడ్డీపై రుణాలు పొందండి.. బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ అరుణ్ కుమార్

రాజవొమ్మంగి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



జడ్డంగి బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ పరిధిలో బంగారంపై కేవలం నూటికి 0.75 పైసలు తక్కువ వడ్డీకి అందించే రుణాలను పొంది వ్యవసాయాభివృద్ధికి వినియో గించుకోవాలని జడ్డంగి మేనేజర్ అరుణ్ కుమార్ తెలియ జేస్తున్నారు. వాహన రుణ సౌకర్యం కూడా ఉద్యోగులకు ఉందన్నారు. ఫారం 16తో బాటు ఆరు నెలలు జీతం పొందినట్లుగా పే స్లిప్పులు ఇవాలన్నారు. వాహన ఋణంలో నూటికి 0.75 పైసలు వడ్డీ ఉంటుందన్నారు. ఆధార్ కార్డు, పాన్ కార్డును తీసుకొని వచ్చి బ్యాంక్ ఖాతాను నూతనంగా ప్రారంభించాలన్నారు. ఇతర మండ లాల వారికి బ్యాంక్ ఖాతాతో నూతనంగా బంగారంపై రుణాలను ఇస్తున్నట్లు వివరించారు. బ్యాంక్ పరిధిలో 20 వేల ఖాతాలు కొనసాగుతున్నాయని అన్నారు. గత ఏడాది 1200 మంది రైతులకు 5.5 కోట్లు పంట రుణాలను ఇవ్వడం జరిగిందన్నారు. సకాలంలో పంట రుణాలను చెల్లించి తిరిగి పొందవచ్చునని అరుణ్ కుమార్ వివరించారు. మేనేజర్ అరుణ్‌కుమార్, క్యాష్యర్ అప్పన్నబాబు, ఆఫీసర్ చక్రధరరావు పాల్గొన్నారు.



## వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా మాణిక్యం

రాజవొమ్మంగి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

రంపచోడవరం నియోజకవర్గం రంపచోడవరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్‌గా చెరుకుంపాలెం పంచాయితీ అదే గ్రామానికి చెందిన గట్టు మాణిక్యం నియమితులు కావడం జరిగింది. తనకు ఈ అవకాశం కల్పించిన రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు మఠం విజయ్ భాస్కర్, టిడిపి, కూటమి పార్టీల నాయకులకు గట్టు మాణిక్యం కృతజ్ఞతలు తెలిపారు.

## 9న బి.సి రుణ ఇంటర్వ్యూలకు అర్జీ వివరాలతో రండి.. ఎంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

ఈనెల 9న రాజవొమ్మంగి మండల పరిషత్‌లో మండల కమిటీ, బ్యాంకు మేనేజర్లు సమక్షంలో జరిగే బి.సి.,ఓ.సి ఇంటర్వ్యూలను ఆన్‌లైన్‌లో అర్జీ చేసుకొన్న వివరాలతో హాజరు కావాలని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలియజేస్తున్నారు. ఆధార్, రేషన్, కుల, ఆదాయ ధ్రువపత్రాల జిరాక్స్ కాపీలు మూడు సెట్లు తీసుకొని రావాలన్నారు. ఒరిజినల్ ధ్రువపత్రాలు కూడా వెంట ఉండాలని తెలిపారు. ఓ. సి ఐదు రుణాలకు 43 మంది, బి.సి. 34 రుణాలకు 143 మంది అర్జీ చేసుకొన్నట్లు ఎంపిడిఓ వెల్లడించారు.

## నేడు ప్రకృతి వ్యవసాయ అనుబంధ శాఖల సమావేశం

రాజవొమ్మంగి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండల విద్యాశాఖ కార్యాలయంలో మంగళవారం ఉదయం 11 గంటలకు ప్రకృతి వ్యవసాయ అనుబంధ శాఖల సమావేశం ప్రకృతి వ్యవసాయ విభాగం ( ఏ. పి. సి. ఎన్. ఎఫ్ ) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. ఈ సమావేశానికి సర్పంచ్, తహసీల్దార్, ఎంపిడిఓ, మండల విద్యాధికారి, ఆదివి సంక్షేమాధికారి, పశువైద్యాధికారి, వ్యవసాయాధికారి, ఉపాధి హామీ ఏ. పి. ఓ, వెలుగు ఏ.పి.యం., ఏ పి. సి.ఎన్ఎఫ్ వారు పాల్గొంటారని ఎంపిడిఓ వెల్లడించారు.

## గిరిజన విద్యార్థులు ఎందులోనూ తీసిపోరు

### విద్యార్థుల ఆరోగ్యం కోసం కృషి చేస్తున్న జిల్లా యంత్రాంగంకు అభినందనలు

### జిల్లా ఇంచార్జ్ మంత్రి గుమ్మడి సంధ్యారాణి

పాడేరు, అరకు, అరకు రూరల్, డుంబ్రిగూడ, రూరల్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



గిరిజన విద్యార్థులు ఎందులోనూ తీసిపోరని నిరూపిస్తూ 21వేల మంది విద్యార్థులు గత ఐదు నెలలుగా యోగ సాధన చేస్తూ సోమవారం 108 సూర్య నమస్కారాలతో ప్రపంచ రికార్డ్ సాధనకు ముందుకు రావడం హర్షించ దగ్గ విషయం అన్నారు. ఐదు మండలాలకు చెందిన సుమారు 21,850 మంది విద్యార్థులు ఈ



కార్యక్రమంలో పాల్గొనగా అందులో 13,000 పైగా బాలికలు పాల్గొనడం విశేషం అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నాడు ఈ కార్యక్రమం పెట్టడం శుభ పరిమాణం అన్నారు. గిరిజన విద్యార్థుల ఆరోగ్యం గూర్చి జిల్లా యంత్రాంగం కృషి చేస్తున్నందుకు ధన్యవాదములు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ, గత ఐదు నెలల నుండి వసతి గృహంలోని



విద్యార్థులను ఉదయం నాలుగు గంటలకే నిద్ర లేపి యోగ సాధన చేయించడం ద్వారా విద్యార్థులలో పఠనా శక్తి, ఆలోచన శక్తి, శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగు పడిందాన్నారు. సంవత్సరంలో నాలుగైదు సార్లు ఆసుపత్రికి వెళ్లే విద్యార్థులు ఆసుపత్రికి వెళ్ల వలసిన అవసరం లేకుండా పోవడం గమనించామన్నారు. వారి అకాడమిక్ పరంగా, క్రీడా పరంగా అభివృద్ధి చెందడం గమనించామని చెప్పారు. ఇందుకు సహకరించిన పతంజలి శ్రీనివాస్, పాఠశాలల పిఇటిలు, ఉపాధ్యాయులు, గిరిజన సంక్షేమ అధికారులకు అభినందనలు తెలిపారు. అనంతరం శంఖం పూరించి పతంజలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 108 సూర్య నమస్కారలు కార్యక్రమం ప్రారంభించారు. లండన్ ప్రపంచ రికార్డుల యూనియన్ మేనేజర్ చెన్నై నుండి ఈ ప్రపంచ రికార్డ్ గుర్తించడానికి విచ్చేసిన అలిస్ రేనాడ మైదానం మొత్తం కలియ తిరిగి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ డా. అభిషేక్ గౌడ, ఎస్పీ అమిత్ బర్ధర్, సబ్ కలెక్టర్ సౌర్యామన్ పటేల్, ఎఎస్పీ ధీరజ్, ఆర్టీసీ చైర్మన్ దొన్ను దొర, తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను ఉపసంహరించు కోవాలి : సిపిఎం పార్టీ డిమాండ్

పాడేరు,ఏప్రిల్,ప్రభాతవార్త

అధిక ధరలతో సామాన్యుల నడ్డివిరుస్తున్న కేంద్రం ప్రభుత్వం తాజాగా గ్యాస్ గృహ వినియోగ సిలిండర్‌పై రూ.50, పెట్రోల్, డీజిల్ లీటర్‌పై రూ.2లు పెంచుతున్నట్లు, అదే విధంగా ఉజ్వల పథకం కింద వచ్చే సిలిండర్ల ధరలకు కూడా ఈ పెంపు వర్తిస్తుందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడాన్ని సిపిఎం అల్లూరి సీతా రామరాజు జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తోంది. ఇప్పటికే నిత్య అవసరం ధరల పెరుగుదలతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్న సామాన్య, మధ్యతరగతి ప్రజలపై తీవ్ర భారంగా మారుతోంది. వెంటనే పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను ఉసంహరించుకోవాలని డిమాండ్ చేస్తోంది. మోడీ అధికారంలోకి రాకముందు గ్యాస్ 450 రూపాయలు వుంటే ఇప్పుడు తొమ్మిది వందల రూపాయలకు చేరుకుంది. సాధారణ వినియోగ దారులతో పాటు ఉజ్వల పథకానికి కూడా ఈ ధర వర్తిసుందని పేర్కొన్నారు. దీంతో ఒక్కో సిలిండర్‌పై వినియోగదారులు రూ.50 అదనంగా చెల్లించాల్సి వుంటుంది. రూ.850గా ఉన్న 14.2 కేజీల ఎల్‌పిజి సిలిండర్ ధర పెంపుతో రూ.900కి చేరుకుంటుంది. పెట్రోల్, డీజిల్‌పై కూడా 2 శాతం ఎక్సైజ్ సుంకాన్ని పెంచుతున్నారు. మోడీ అధికారం చేపట్టక ముందు లీటర్ పెట్రోల్ ధర 63 రూపాయలు వుంటే ఇప్పుడు 110 రూపాయలకు పెరిగింది. పెట్రోలు డీజిల్ గ్యాస్ ధరలు పెరగటం వలన నిత్యావసర వస్తువుల ధరలు కూడా ఆకాశాన్ని అంటుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధర నాలుగేళ్ల కనిష్ఠానికి చేరుకున్నా గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గడం లేదని సిపిఎం ఆవేదన వ్యక్తం చేస్తోంది. ప్రజలపై ఎనలేని ధరాభారం మోపడమేనా డబల్ ఇంజిన్ సర్కార్ పాలన అని సిపిఎం ప్రశ్నిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉచిత గ్యాస్ పథకం పైన కూడా భారం పడుతుంది.కాబట్టి పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలి. లేకపోతే ప్రజలను కలుపుకొని ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని సిపిఎం హెచ్చరించారు.

## క్షీణదశకు చేరుతున్న పంచాయితీ భవనాలు.... కొత్త భవనాల్లో సేవలు

రాజవొమ్మంగి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



గత ప్రభుత్వంలో సచివాలయ, రైతు సేవా కేంద్రాల ప్రత్యేక భవనాలు నిర్మించడంతో కొత్త భవనాల్లో ప్రజాపాలన ప్రారంభించారు. అప్పటివరకూ పంచాయతీ పాలన సాగిన భవనాలు నేడు నిరుపయోగంగా మారాయి. క్షీణదశకు చేరుకొంటున్నాయి. అమినాబాద్, చికిలింత, వాతంగి, చెరుకుంపాలెం, గడుకుర్తి ఇలా కొన్ని ప్రాంతాల్లో విలువైన స్థలంతో ఉన్న ఈ భవనాలు అన్యాక్రాంతం కాకుండా మహిళా సంఘాలు, (గ్రంథాలయాలు, తాత్కాలికంగా అంగన్వాడీ కేంద్రాలు, కమ్యూనిటీ భవనాలు, సచివాలయ ఉద్యోగులు నివాసాలు ఉండేలా తగుచర్యలు తీసుకోవాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు. ఈవిషయంపై రాజవొమ్మంగి ఎంపిడిఓ ఎల్. యాదగిరేశ్వరరావు ను ప్రభాతవార్త ఫోన్ లో వివరణ కోరగా ఉన్నతస్థాయి అధికారులు దృష్టికి సమస్యను తీసుకొని వెళ్లి పరిష్కరిస్తామని వెల్లడించారు.

## గిరిజన స్వాతంత్ర సమరయోధుల మ్యూజియం పనులను త్వరగా పూర్తి చేయాలి

### కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ డైరెక్టర్ సుమితసింగ్



అరుకు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

లంబసింగి గిరిజన స్వాతంత్ర సమరయోధుల మ్యూజియం నిర్మాణాలు వేగవంతం చేయాలని కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ డైరెక్టర్ సుమిధా సింగ్ అన్నారు. సోమవారం చింతపల్లి మండలంలో ఆమె పర్యటించారు. తొలుత గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల మ్యూజియం నిర్మాణాలను తనిఖీ చేశారు, మ్యూజియం పనులు ఎందుకు నిలిచిపోయాయని గిరిజన సంక్షేమశాఖ ఇంజనీరింగ్ అధికారులను ఆమె ప్రశ్నించగా నిర్మాణాల పనులు జాప్యం కావడంతో తొలి టెండర్ రద్దు చేశామని, మలివిడత టెండర్లు పిలపడం జరిగిందని సమాధానం ఇచ్చారు. టెండర్ల ప్రక్రియ వెంటనే పూర్తి చేసి సకాలంలో నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. రాజుబంద, జల్లూరుమెట్ట పీవీటీజీ గ్రామాలను సందర్శించిన ఆమె అదిమజాతి ఆదివానీ లు నిర్మించుకుంటున్న పీఎం జన్మన్ పక్కా గృహాలను పరిశీలించారు. అర్హులందరికి పక్కా గృహాలు మంజూరు చేయాలని ఆమె ఆదేశించారు. పెదబరుల పంచాయతీ తెరపల్లి గ్రామంలో ఆదివాసీలు సాగు చేస్తున్న కాఫీ తోటలను పరిశీలించారు. కాఫీ మొక్కలు పూత ఆశాజనకంగా ఉండడంతో ఆమె సంతోషం వ్యక్తం చేశారు. అరకు కాఫీకి అంతర్జాతీయ గుర్తింపు లభించిందని, అరకు కాఫీ రుచుల కోసం దేశ, విదేశీ ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారన్నారు. అదివాసీ రైతులు నాణ్యమైన కాఫీని ఉత్పత్తి చేయాల న్నారు. స్థానిక ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు అందుబాటులోనున్న సదుపాయాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధిస్తున్న విధానాన్ని స్వయంగా పరిశీలించి విద్యార్థిని,విద్యార్థులతో మాట్లాడి ఉపాధ్యాయుల బోధనలు ఏవిధంగా అర్థమవుతున్నాయని ప్రశ్నించారు. ఆంగ్ల మాధ్యమ బోధన స్పష్టంగా అర్థమవుతుందా? లేదా? హిందీ బాషలో చూట్లాడగలరా అని ఉపాధ్యాయులు చేసిన ఆంగ్ల మాధ్యమజోదన అర్థమువుతుందని, హిందీలో మాట్లాడలేమని విద్యార్థులు చెప్పారు. విద్యార్థులు విద్యలో రాణించాలని, అదివాసీ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాదించాలన్నారు. దేశ వ్యాప్తంగా ఆదివాసి ప్రాంతాల్లో ఏకలవ్య మోడల్ రెసిడెన్షి య ల్ పాఠశాలలు ద్వారా అదివాసీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తునామన్నారు. కేంద్ర ప్రభుత్వ పదకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో పీవీటిజీ) ఎం. వెంకటేశ్వరరావు, ఏపీ ప్రధాన గురుకులం కార్యదర్శి డాక్టర్. కిశోర్ బాబు, డి టి డబ్ల్యూ నాయుడు, ఎల్ పారామేశ్వరం, ఎంపీడీవో యుఎస్బి శ్రీనివాసరావు,ఎంపీ రమణ, మనోజ్ కుమార్, ఎంఈవో గెమ్మెలి జోడం నాయుడు. ఏపీఆర్, ఈఎంఆర్ ప్రిన్సిపాల్స్ హెచ్ . తరున్ కుమార్, ధర్మయ్య పాల్గొన్నారు.

## ప్రపంచ రికార్డు సాధించిన 108 సూర్య నమస్కారాలు

### 21 వేల 850 మందితో సూర్య నమస్కారాలు

అరకులోయ, అరకు రూరల్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



అరకులోయ డిగ్రీ క్రీడా మైదానంలో 21 వేల 850 మందితో నిర్వహించిన 108 సూర్య నమస్కారాలు ప్రపంచ రికార్డు సాధించింది. ఈ మేరకు ప్రపంచ రికార్డు గుర్తించడానికి విచ్చేసిన అలీస్ రేనాడ్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ప్రపంచ రికార్డు సర్టిఫికేట్‌ను అందుకున్నారు. సుమారు రెండు గంటలపాటు జరిగిన 108 సూర్య నమస్కారాలు అందర్నీ ఆకట్టుకుంటూ ఆలోజింపచేసింది. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రపంచ రికార్డు లక్ష్యంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ నేతృత్వంలో 108 సూర్య నమస్కారాల కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా జరిగింది. గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి 108 సూర్య నమస్కారాలు కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. అధికారుల పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమం విజయవంతం కావడంతో తేడా మైదానం చేపట్టలతో మారు మ్రోగింది. 108 సూర్య నమస్కారాల సమయంలో విద్యార్థినీ, విద్యార్థులను అధికారులు ఆరోగ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. కాగా ఐదు మండలాలకు చెందిన సుమారు 21,850 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనగా అందులో 13,000 పైగా బాలికలు పాల్గొనడం విశేషం అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్ మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నాడు 108 సూర్య నమస్కారాలు కార్యక్రమం నిర్వహించడం శుభ పరిమాణం అన్నారు. గత ఐదు నెలల నుండి వసతి గృహంలోని విద్యార్థులను ఉదయం నాలుగు గంటలకే నిద్ర లేపి యోగ సాధన చేయించడం ద్వారా విద్యార్థులలో పఠనా శక్తి, ఆలోచన శక్తి, శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగు పడిందాన్నారు. సంవత్సరంలో నాలుగైదు సార్లు ఆసుపత్రికి వెళ్లే విద్యార్థులు ఆసుపత్రికి వెళ్ల వలసిన అవసరం లేకుండా పోవడం గమనించామన్నారు. వారి అకాడమిక్ పరంగా, క్రీడా పరంగా అభివృద్ధి చెందడం గమనించామని చెప్పారు. ఇందుకు సహకరించిన పతంజలి శ్రీనివాస్, పాఠశాలల పిఇటిలు, ఉపాధ్యాయులు, గిరిజన సంక్షేమ అధికారులకు అభినందనలు తెలిపారు. అంతకుముందు అనంతరం శంఖం పూరించి పతంజలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 108 సూర్య నమస్కరలు కార్యక్రమం ప్రారంభించారు. లండన్ ప్రపంచ రికార్డుల యూనియన్ మేనేజర్ చెన్నై నుండి ఈ ప్రపంచ రికార్డ్ గుర్తించడానికి విచ్చేసిన అలిస్ రేనాడ్ (ఎంఎస్ అలీస్ రైనాడ్) మైదానం మొత్తం కలియ తిరిగి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ డా.అభిషేక్ గౌడ, ఎస్పీ అమిత్ బర్ధర్, సబ్ కలెక్టర్ సౌర్యామన్ పటేల్, ఎ ఎస్పీ ధీరజ్, ఆర్టీసీ చైర్మన్ దొన్ను దొర, తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి గూంజ్ ఆర్గనైజేషన్ సంస్థ ఆదరణ

### ప్రతినిధులు బెదర కొండబాబు, వి.రమేష్



చింతపల్లి ఏప్రిల్ 7 ప్రభాతవార్త

వికలాంగులకు(ప్రత్యేక అవసరాలు కలిగిన వారు), దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి సైకిల్స్ మరియు పరుపులను సమకూరుస్తున్నట్లు గూంజ్ సంస్థ ప్రతినిధులు భేదర కొండబాబు, వి.రమేష్ తెలిపారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ గూంజ్ ఆర్గనైజేషన్ సంస్థ ద్వారా గ్రామాల్లో రోడ్లు వేయించడం, మంచినీటి వసతిని కల్పించడం, డ్రైనేజీలు శుభ్రం చేయించడం, పంట కాలువలు తీయించటం వంటి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అలాగే గ్రామంలో పారిశుద్ధ్యం మెరుగుపరచడం, ప్రతి ఏ ఏడాది జూన్ మాసంలో పండ్ల మొక్కలను పంపిణీ చేయడం, ప్రతి మూడు నెలలకు ఆహార వస్తువులను పేద ప్రజలకు అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా వారు తమ్మింగుల పంచాయతీ లక్ష్మీపురం గ్రామంలో 100 కుటుంబాలకు నిత్యవసర వస్తువులు, బట్టలు పంపిణీ చేసినట్లు తెలిపారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు,

ఋణగ్రహీత'ల చిరునామా: 1. శ్రీ మోపాడ రాములు నాయుడు, (లేటు కోలా సత్యవతి గారి భర్త మరియు బేబి కోలా భవిష్య యొక్క సహజ సంరక్షకుడు), డి.నెం.1-75, వలందపేట, తాళ్ళవలస, భీమునిపట్నం, తగరపువలస, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 531162. 2. శ్రీమతి జి. దుర్గ, (బేబి కోలా భవిష్య యొక్క సంరక్షకురాలు), ఫ్లాట్ నెం.202, సమీప డి.నెం.8-44-2, ఎస్.నెం.29/11, వార్డు నెం.8, బ్లాక్ నెం.44, రాయల్ అబోడ్స్ అపార్ట్‌మెంట్, తగరపువలస గ్రామం, భీమునిపట్నం, విశాఖపట్నం. హామీదారు : శ్రీమతి జి. దుర్గ, (బేబి కోలా భవిష్య యొక్క సంరక్షకురాలు), ఫ్లాట్ నెం.202, సమీప డి.నెం.8-44-2, ఎస్.నెం.29/11, వార్డు నెం.8, బ్లాక్ నెం.44, రాయల్ అబోడ్స్ అపార్ట్‌మెంట్, తగరపువలస గ్రామం, భీమునిపట్నం, విశాఖపట్నం.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది.11-08-2023న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది. 02-05-2023 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.23,11,880/- (అక్షరాల ఇరవై మూడు లక్షల పదకొండు వేల ఎనిమిది వందల ఎనభై రూపాయలు మాత్రమే) + తేది.03.05.2023 నుండి కాంట్రాక్చ్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.18.10.2023న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది. 22-10-2023న (వార్త : విశాఖపట్నం ఎడిషన్ (తెలుగు) మరియు టైమ్స్ ఆఫ్ ఇండియా: విశాఖపట్నం ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.11-08-2023న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తి వివరములు**

విశాఖపట్నం జిల్లా మరియు భీమునిపట్నం సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, భీమునిపట్నం మున్సిపాలిటీ & మండలం, తగరపువలస గ్రామం, ఎస్.నెం.29/11 లోని 4606 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 3224.20 చ॥గ॥లలో 46.34 చ॥గ॥లు లేదా 38.746 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటాతో గల "రాయల్ అబోడ్స్" మొదటి అంతస్తు నందు 1120 చ॥అ॥ల (కామన్ ఏరియాలతో సహా) మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో గల ఫ్లాట్ నెం.202 ఆస్తి లేటు కోలా సత్యవతి గారి పేరున కలదు. (రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.794/2017, తేది.22.02.2017 ప్రకారం) ఆస్తి హద్దులు: తూర్పు: 30 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం : అమ్మకందారు నెం.1 నుండి 7కు చెందిన భూమి, పడమర: ఇతరులకు చెందిన భూమి, ఉత్తరం : అమ్మకందారు నెం.1 నుండి 7కు చెందిన భూమి. మొదటి అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.202 హద్దులు: తూర్పు: ఖాళీ ప్రదేశం, దక్షిణం : ఖాళీ ప్రదేశం & లిఫ్ట్, పడమర : కామన్ కారిడార్, ఉత్తరం : ఖాళీ ప్రదేశం.

తేది: 04-04-2025 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



**బ్యాంక్ ఆఫ్ బరోడా** Bank of Baroda

(ROSARB) రీజనల్ ఆఫీస్, 10-1-44/10 & 11, పిజే ప్లాజా, నాల్గొవ అంతస్తు, విఐపి రోడ్డు, హోటల్ టైకూన్ ఎదురుగా, విశాఖపట్నం-530003, ఆంధ్రప్రదేశ్, ఫోన్: 79955 65212, ఇ మెయిల్: sarvis@bankofbaroda.com

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

(APPENDIX IV సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము బ్యాంక్ ఆఫ్ బరోడా, ఎస్ఏడి కొత్త రోడ్డు బ్రాంచ్, (ప్రస్తుతం ROSAR బ్రాంచ్‌నకు బదిలీ అయినది) యొక్క అధీకృత అధికార్ అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీత: 1. మెస్సర్స్ ఆల్ఫా కన్‌స్ట్రక్షన్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్స్ : i) శ్రీ పెనుమర్ల యాదగిరి, ii) శ్రీమతి పెనుమర్ల శ్రీదేవి, iii) శ్రీ యలమంచిలి శ్రీకాంత్, iv) శ్రీమతి ఉదయగిరి యల్లేశ్వరి, డి.నెం.13-111-13, ఎఫ్403/3, ఎస్ఆర్ రెసిడెన్సీ, శతాబ్ది నగర్, చినముషిడివాడ, విశాఖపట్నం - 531173. మెస్సర్స్ ఆల్ఫా కన్‌స్ట్రక్షన్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్స్ : i) శ్రీ పెనుమర్ల యాదగిరి, ii) శ్రీమతి పెనుమర్ల శ్రీదేవి, iii) శ్రీ యలమంచిలి శ్రీకాంత్, iv) శ్రీమతి ఉదయగిరి యల్లేశ్వరి, ఎఫ్ 2, 1వ అంతస్తు, కీర్తనాస్ సుందరం ప్యారడైజ్, డి.నెం.25-3-6, ఫ్లాట్ నెం.86, వార్డు నెం.134, బ్లాక్ నెం.25, టి.ఎస్.నెం.935, కంచుమర్తి జయ కృష్ణపురం, రాజమండ్రి, ఆంధ్రప్రదేశ్ - 533100. 2. శ్రీమతి పెనుమర్ల శ్రీదేవి, భర్త : శ్రీ పెనుమర్ల యాదగిరి, మెస్సర్స్ ఆల్ఫా కన్‌స్ట్రక్షన్స్ యొక్క పార్ట్‌నర్, ఎఫ్ఎఫ్-2, సుందరం ప్యారడైజ్, 3వ లైన్, జయకృష్ణ పురం, రాజమండ్రి - 533105. 3. శ్రీ యలమంచిలి శ్రీకాంత్, తండ్రి : శ్రీ వై. నరసింహారావు, మెస్సర్స్ ఆల్ఫా కన్‌స్ట్రక్షన్స్ యొక్క పార్ట్‌నర్, డి.నెం.13-48, దేవరపల్లి, పశ్చిమ గోదావరి జిల్లా - 534313. 4. శ్రీ పెనుమర్ల యాదగిరి, తండ్రి : శ్రీ పి. సుబ్బారావు, మెస్సర్స్ ఆల్ఫా కన్‌స్ట్రక్షన్స్ యొక్క పార్ట్‌నర్, ఎఫ్ఎఫ్-2, సుందరం ప్యారడైజ్, 3వ లైన్, జయకృష్ణ పురం, రాజమండ్రి - 533105. 5. శ్రీమతి ఉదయగిరి యల్లేశ్వరి, భర్త : శ్రీ వై. సతీష్ యతి రాజబాబు, మెస్సర్స్ ఆల్ఫా కన్‌స్ట్రక్షన్స్ యొక్క పార్ట్‌నర్, డి.నెం.13-2-221, 13వ వార్డు, మాచర్ల, గుంటూరు - 522426. హామీదారులు: 1. శ్రీమతి పెనుమర్ల శ్రీదేవి, భర్త : శ్రీ పెనుమర్ల యాదగిరి, మెస్సర్స్ ఆల్ఫా కన్‌స్ట్రక్షన్స్ యొక్క పార్ట్‌నర్, ఎఫ్ఎఫ్-2, సుందరం ప్యారడైజ్, 3వ లైన్, జయకృష్ణ పురం, రాజమండ్రి - 533105. 2. శ్రీమతి ఉదయగిరి యల్లేశ్వరి, భర్త : శ్రీ వై. సతీష్ యతి రాజబాబు, మెస్సర్స్ ఆల్ఫా కన్‌స్ట్రక్షన్స్ యొక్క పార్ట్‌నర్, డి.నెం.13-2-221, 13వ వార్డు, మాచర్ల, గుంటూరు - 522426. 3. శ్రీ పెనుమర్ల యాదగిరి, తండ్రి : శ్రీ పి. సుబ్బారావు, ఎఫ్ఎఫ్-2, సుందరం ప్యారడైజ్, 3వ లైన్, జయకృష్ణ పురం, రాజమండ్రి - 533105. 4. శ్రీ యలమంచిలి శ్రీకాంత్, తండ్రి : శ్రీ వై. నరసింహారావు, మెస్సర్స్ ఆల్ఫా కన్‌స్ట్రక్షన్స్ యొక్క పార్ట్‌నర్, డి.నెం.13-48, దేవరపల్లి, పశ్చిమ గోదావరి జిల్లా - 534313 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.1,11,04,468.28 పై (అక్షరాల ఒక కోటి పదకొండు లక్షల నాలుగు వేల నాలుగు వందల అరవై ఎనిమిది రూపాయల ఇరవై ఎనిమిది పైసలు మాత్రమే) + తేది.07-10-2024 నుండి వర్తించని వడ్డీ + లీగల్ మరియు ఇతర ఛార్జీలు మొ॥నవి. నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది.09-10-2024న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది మరియు తేది.03.11.2024న ది హన్స్ ఇండియా & వార్త దినపత్రికలలో ప్రచురించబడినది.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్సు 2002 నందలి రూలు 8 ప్రకారము తేది.04-04-2025న దిగువ పేర్కొన్న ఆస్తి స్వాధీనత తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి మొత్తం రూ.1,11,04,468.28 పై (అక్షరాల ఒక కోటి పదకొండు లక్షల నాలుగు వేల నాలుగు వందల అరవై ఎనిమిది రూపాయల ఇరవై ఎనిమిది పైసలు మాత్రమే) + తేది.07-10-2024 నుండి వర్తించని వడ్డీ మరియు లీగల్/ఇతర ఛార్జీలు మొ॥నవి, బ్యాంక్ ఆఫ్ బరోడా వారి యొక్క ఛార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకొనుటకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు**

పశ్చిమ గోదావరి జిల్లా, కొవ్వూరు సబ్ డివిజన్, కొవ్వూరు సబ్ రిజిస్ట్రార్, దేవరపల్లి మండలం, దేవరపల్లి గ్రామం మరియు పంచాయితీ పరిధిలో, దేవరపల్లి గ్రామం, 10వ వార్డు, C No.1128/2008/R2 LP No.116/2008/R ఆమోదం పొందిన లే అవుట్ లోని 200 చ॥గ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.39 మరియు అందు డి.నెం.13-48, ఆర్.ఎస్.నెం.838, 839తో గల భవనం యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : 30 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు, దక్షిణం : ప్లాట్ నెం.38, పడమర : పాలకోడేటి పీపుల్ యొక్క భూమి, ఉత్తరం : ప్లాట్ నెం.40.

పైన తెలిపిన ఆస్తి డాక్యుమెంట్ నెం.245/2012, తేది.20.01.2012 ప్రకారం శ్రీ యలమంచిలి శ్రీకాంత్, తండ్రి : శ్రీ యలమంచిలి నరసింహారావు గారి పేరున రిజిష్టరు అయినది.

తేది : 04-04-2025 సం/- చీఫ్ మేనేజర్ / అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ బరోడా




గిరిజనులతో మమేకం అయ్యి సమస్యలు అడిగి తెలుసుకుంటున్న డీసిఎం పవన్ కళ్యాణ్ దృశ్యాలు (పాడేరు, ప్రభాతవార్త)

## నవధాన్యాలు ప్రతి ఇంటికి చిరుధాన్యాలు



పాచిపెంట, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

ప్రతి పంటకు నవధాన్యాలు వేసుకోవాలని అలాగే ప్రతి ఇంట్లో చిరుధాన్యాలు సాగు చేపట్టాలని వ్యవసాయ అధికారి కే.తిరుపతిరావు అన్నారు. మండలంలో మోసూరు గ్రామంలో సోమవారం ర్యాలీలో చేశారు. మండల వ్యవసాయ అధికారి రైతులతో మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన పంటకు పోషకాలను అందించే నేల అవసరమని పిఎండిఎస్ నవధాన్య సాగు చేపట్టడం ద్వారా పంటకు కావలసిన అన్ని సూక్ష్మ మరియు స్థూల పోషకాలను అందించవచ్చని వ్యవసాయ తెలిపారు. అలాగే ప్రతి రైతు కనీసం 10 నుండి 20 సెంట్లు మడిలో చిరుధాన్యాల సాగు చేపట్టాలని కోరారు. చిరు ధాన్యాలను ప్రధాన పంటగా మాత్రమే కాకుండా అంతర పంటలుగా పత్తి మొక్కజొన్నలో సాగు చేసుకోవచ్చని లేదా కంచె పంటగా పంట చుట్టూ రెండు వరుసలలో అయినా సరే వేసుకుంటే సరిపోతుందని తెలిపారు. మొక్కజొన్న తర్వాత సాగు చేపట్టడం ద్వారా భూములు నిర్వీర్యం అవుతాయని వాటిని సారవంతంగా మార్చాలి అంటే పిఎండిఎస్ నవధాన్య ఒక్కటే ఏకైక మార్గమని తెలిపారు. పిఎండిఎస్ నవధాన్యాల సాగు ద్వారా భూమికి కావలసిన సారం లభించడమే కాకుండా పశువులకు అత్యంత విలువైన పశుగ్రాసం అలాగే ఇంటి కోసం ఆకుకూరలు కూడా నవధాన్యాల సాగు ద్వారా అందుతాయని కాబట్టి పాడి పంటలతో పాటుగా మనుషుల ఆరోగ్యం కోసం నవధాన్య సాగును తప్పనిసరిగా రైతులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి తిరుపతి నాయుడు గ్రామ వ్యవసాయ సహాయకులు బాలకృష్ణ రైతులు పాల్గొన్నారు.

## సమస్యలపై సమావేశంలో సభ్యులు ధ్వజం



పాచిపెంట, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

వివిధ సమస్యలపై ప్రజాప్రతినిధులు సమావేశంలో అధికారుల తీవ్ర ధ్వజము ఎత్తారు. మండల కేంద్రమైన పాచిపెంట మండల పరిషత్ కార్యాల యం సమావేశ భవనంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ఎంపీపీ బి.ప్రమీల అధ్యక్షతన జరిగింది. విద్యుత్తు మీటర్లు లేకపోవడం వలన త్రాగునీటి సమస్య ఉత్పన్న అవుతుందని పాంచాలి సర్పంచ్ జి యుగంధర్ విద్యుత్ శాఖ ఏఈని నిలదీశారు. అలాగే క్యారంగి ఎంపీటీసీ సభ్యులు పంచాయతీ పరిధిలో ఐరన్ విద్యుత్ స్తంభము పుట్టపర్తి పడిపోవడం వల్ల విద్యుత్ వైర్లు రోడ్డు మీద వేలాడుతున్నప్పటికీ సంబంధిత విద్యుత్ శాఖ పట్టించుకోవడంలేదని ఆయన ఏఈని నిలదీశారు.. అదే విధంగా గురువు నాయుడుపేట ఎంపీటీసీ సభ్యులు కె రవీంద్ర మాట్లాడుతూ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఏఈని త్రాగునీటి సమస్యపై నిలదీశారు. సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ వేసవి కాలంప్రారంభం కావడం వలన సంబంధిత అధికారులు తాగు నీటి ఎద్దడి లేకుండా ఏర్పాట్లు చేయాలని కోరారు. అదేవిధంగా విద్యుత్ శాఖ ఆర్డబ్ల్యూఎస్ శాఖ నిరంతరం త్రాగునీటి విద్యుత్‌కు అంతరాయం లేకుండా వ్యాసవికాలం అంతా పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీవో బివిజె పాత్రో వైస్ ఎంపీపీ నారాయణమ్మ కే రవీంద్ర పలువురు సర్పంచులు ఎంపీటీసీలు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఆర్ఎల సమస్యలపై తహాశీల్దార్‌కు వినతిపత్రం



కురుపాం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు దశల వారి పోరాటం లో భాగముగా జిల్లా అధ్యక్షులు జి.ఈశ్వరరావు అద్వర్యంలో ఈరోజు కురుపాం తహాశీల్దార్ ఎం. రమణమ్మ వినతిపత్రం అందించారు. సోమవారం జిల్లా అధ్యక్షుడు ఈశ్వరరావు మాట్లాడుతూ పలుసమస్యలు ఉన్నాయన్నారు. పలు డిమాండ్స్ పే స్కేల్స్, ప్రమోషన్లు, అటెండర్లు. రాత్రి కాపలాదారు, వి.ఆర్..ఓ.నామిని వి.ఆర్.ఎ.లను వి.ఆర్.ఎ.లుగా గుర్తించాలిని అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో రైల్వే ఉద్యోగి మృతి..

శృంగవరపుకోట, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

మండలంలోని బొడ్డవరలో నివాసం ఉంటున్న రైల్వే ఉద్యోగి అల్లూరి సీతారామరాజు జిల్లా రోడ్డు ప్రమాదంలో ఆదివారం రాత్రి మృతి చెందారు.ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. మండల శివారు అల్లూరి సీతారామరాజు జిల్లా ముఖద్వారమైన అనంత గిరి మండలం శివలింగపురం రైల్వే స్టేషన్ పరిధిలో రైల్వేలోని ఇంజనీరింగ్ డిపార్ట్ మెంట్‌లో అలజంజలి ప్రసాద్(35) ఉద్యోగం చేస్తున్నాడు. ఈయన ఆదివారం రాత్రి తన ఉద్యోగ విధులు ముగించుకుని తిరిగి బొడ్డవరలో తమ నివాసానికి చేరుకునేందుకు శివలింగపురం నుంచి మోటారు సైకిల్‌పై బొడ్డవర వస్తుండగా కొత్తూరు సమీపంలో ఎస్.కోట నుండి అనంతగిరి వైపు వెలుతున్న ఆటో మోటారు సైకిల్ పై వస్తున్న ప్రసాద్‌ను అకస్మాత్తుగా ఢీకొంది.దీంతో మోటారు సైకిల్‌పై వస్తున్న ప్రసాద్ రోడ్డును బలంగా ఢీకొని తలకు తీవ్ర గాయాలు కావడంతో ఆయన అక్కడకక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. చిన్నారులు ఇద్దరూ పసిపిల్లలు కావడంతో ఆయన భార్య, కుటుంబం సభ్యులంతా తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఘటనకు సంబంధించి అనంతగిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎస్.కోట మీదుగా పవన్ పర్యటన-స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు..



శృంగవరపుకోట, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా అరుకు ప్రాంతంలో పలు కార్యక్రమాలకు శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలకు సంభందించి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ సోమవారం పర్యటించారు. పవన్ ఎస్.కోట మీదుగా పర్యటించడంతో మండలంలోని జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు వీర మహిళలు దారి పొడవునా పార్టీ జెండాలు పట్టుకుని అధినేతకు స్వాగతం పలికారు. ఇటు ఎస్.కోటతో పాటు కొత్తవలస, లకవరపుకోట మండలాల్లో కూడా అధినేత పవన్ కళ్యాణ్ రాక కోసం పార్టీ శ్రేణులు దారి పొడవునా పార్టీ జెండాలుతో స్వాగతం పలికారు.ఇక డిప్యూటీ సిఎం పర్యటనతో ఎటువంటి ఆటంకాలు లేకుండా ఎస్.కోట,కొత్తవలస సర్కిల్ పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

## శివుకు బంగారయ్య మాస్టారికి అవార్డుల పరంపర

నెల్లిమర్ల, ఏప్రిల్ 7, ప్రభాతవార్త




మండలంలోని తంగుడుబిల్లి ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు శివుకు బంగారయ్యకు అవార్డుల పరంపర కొనసాగుతోంది. బోధనలో కొత్త ఒరవడి, శత శాతం ఫలితాల సాధనకు చేస్తున్న కృషి,మరో పక్క ఉదారతతో కూడిన సేవా కార్యక్రమాలు తెలుసుకున్న పలు స్వచ్ఛంద సంస్థలు ఉత్తమ అవార్డులను ప్రకటించి ఘనంగా సత్కరించి ప్రశంసా పత్రాలను అందజేశాయి. విశాఖపట్నానికి చెందిన గ్లోబల్ ఫౌండేషన్ గురుజ్యోతి ఉగాది పురస్కారాన్ని తాజాగా సోమవారం జరిగిన కార్యక్రమంలో అందజేశారు. ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కాసంశెట్టి కృష్ణమూర్తి ఈ పురస్కారం కింద అవార్డును, సర్టిఫికేట్‌ను, బంగారు పతకాన్ని, శాశ్వత షీల్డును అందజేశారు.ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తితో పాటు డాక్టర్ రూత్ మేరీ,డాక్టర్ న్యూటన్ పండు, జ్యోతిష్య బ్రహ్మ కట్టా హరి అతిథులు గా పాల్గొన్నారు. అలాగే ప్రోత్సాహ స్వచ్ఛంద సేవా సంస్థ కూడా బహుముఖ ప్రజ్ఞాశాలి అవార్డును, ప్రతిభా సాంస్కృతిక క్రీడా స్వచ్ఛంద సేవా సంస్థ ఆణిముత్యం ఉగాది జీవిత సాఫల్య పురస్కారాన్ని కూడా బంగారయ్య మాస్టారుకు అందజేయనున్నట్లు తాజాగా ప్రకటించారు.ఈ సందర్భంగా బంగారయ్య మాస్టారును పాఠశాల హెచ్ఎం రొంగలి సత్యం, పాఠశాల సహ ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు. ఈ సందర్భంగా మాస్టారు మాట్లాడుతూ తన కృషి కి తగిన గుర్తింపు లభించడం పట్ల ఆనందంగా ఉందని అన్నారు ఈ అవార్డుల ద్వారా తన బాధ్యత మరింత పెరిగినట్లు భావిస్తున్నానని అన్నారు.

## రామతీర్థంలో ఘనంగా శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం



నెల్లిమర్ల, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

ప్రసిద్ద పుణ్యక్షేత్రం రామతీర్థం రామ స్వామివారి దేవస్థానంలో సోమవారం శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం ఘనంగా జరిగింది.శ్రీరామ నవమి ని పురస్కరించుకుని 9 రోజుల వసంత నవ రాత్రులు ముగిసిన తర్వాత ఆదివారం ఘనంగా సీతారాముల కళ్యాణోత్సవం నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమాలకు ముగింపు ఉత్సవంగా సోమవారం అర్చక స్వాములు శ్రీరామ చంద్రుని పట్టాభిషేక మహోత్సవాన్ని నిర్వహించారు. అలాగే శ్రీరాముని తలపై బంగారు కిరీట ధారణ చేశారు. అంతకు ముందు యాగశాలలో పూర్ణాహుతి నిర్వహించారు. కలశలను ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేశారు. రామాయణంలోని పట్టాభిషేక సర్గ విన్నపం చేశారు. పంచామృతాలతో అభిషేకం చేశారు. ఈ కార్యక్రమాలను ఇవో వై.శ్రీనివాసరావు పర్యవేక్షించగా, అర్చకులు ఖండవిల్లి సాయిరామాచార్యులు, కిరణ్‌కుమార్, గొడవర్తి నరసింహాచార్యులు, పాణంగిపల్లి ప్రసాద్,పవన్‌కుమార్, రామ్‌గోపాల్ తదితరులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## ప్రజా సమస్యలు గాలికి వదిలేసి టూరులో బిజీగా ఉన్న వైసిపి కౌన్సిలర్లు జయప్రకాష్ నారాయణ (జయబాబు)



పార్వతీపురం, ఏప్రిల్7, ప్రభాతవార్త

ప్రజా సమస్యలను గాలికి వదిలేసి వైసీపీ కౌన్సిలర్లు బెంగళూరు వంటి ప్రాంతాల్లో టూర్‌కి వెళ్లి దాక్కుంటున్నారని మాజీ వైస్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ నాయకులు బెలగాం జయ ప్రకాష్ నారాయణ (జయబాబు) అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాయకులు కౌన్సిలర్లతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు ఇటీవల 18 మంది కౌన్సిలర్లతో ఎమ్మెల్యే విజయచంద్ర నాయకత్వంలో పురపాలక కమిషనర్, జేసీలకు చైర్పర్సన్, వైస్ చైర్మన్ లపై అవిశ్వాస పత్రాలు ఇవ్వడం జరిగిందని అధికారుల సమక్షంలో 18 మంది కౌన్సిలర్లు సంతకాలు స్వయంగా పెట్టి పత్రలు అందజేశారని వివరించారు. దానికి జీర్ణించుకోలేని వైకాపాశ్రేణులు నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. దొంగ సంతకాలు చేయించారని ఆరోపణ చేయడం సరికాదని అధికారులు సమక్షంలోనే అంత సంతకాలు పెట్టారని ఆయన అన్నారు. శాసనసభ్యులు విజయ్‌చంద్రపై విశ్వాసం ఉండబట్టే 18 మంది కౌన్సిలర్లు ఊర్లోనే ఉన్నారని ప్రజా సమస్యల పై స్పందిస్తున్నారని వార్డుల్లో పర్యటించి ప్రజల కష్టాలు తెలుసు కుంటున్నారని అన్నారు. కనీసం బడ్జెట్ సమావేశాలు కూడా ఏర్పాటు చేయకుండా భయంతో బెంగతో వైకాపా కౌన్సిలర్లు ఊర్లు పట్టుకొని తిరుగుతున్నారని ఆయన అన్నారు. కౌన్సిలర్ ఆనంద్ మాట్లాడుతూ తను దళితుడిని వైకాపా వర్గాలు టార్గెట్ చేశాయని కౌన్సిలర్ ఆవేదన వ్యక్తం చేశారు. పురపాలక సంఘంలో ఎమ్మెల్యే విజయచంద్ర చేస్తున్న అభివృద్ధి, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నచ్చి తెలుగుదేశం పార్టీలో చేరానని ఆయన అన్నారు. వార్డును అభివృద్ధి చేసుకోవాలంటే అది తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని నమ్మి అందులోకి వచ్చానని, ఎమ్మెల్యే అన్ని విధాల సహక రిస్తూ వార్డు అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తున్నారని ఆయన అన్నారు. తను ఓ కళాశాలలో పనిచేస్తూ కౌన్సిలర్‌గా ఉన్నానని ఆరోపణ చేయడం సరికాదని అది రుజువు చేయాలని ఆయన అన్నారు లేని పక్షంలో న్యాయబద్ధంగా పోరాటం చేస్తారని తప్పుడు ఆరోపణ చేసే వారికి తగిన గుణపాఠం జరిగేలా చేస్తానని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## దిష్టిబొమ్మల మిగిలిపోయిన రైతు బజార్..!



సాలూరు, ఏప్రిల్7, ప్రభాతవార్త

సాలూరు పట్టణ దండిగాం వెళ్ళే రోడ్‌లో రైతులు కోసం ప్రభుత్వ ధనంతో 36 లక్షలతో నిర్మాణం చేపడితే ఒక్క రైతులు తప్పించి అందరూ వాడుకుంటున్నారు. రాత్రి అయితే మందుబాబులకు ఇంకా కొందరు అసాంఘిక ఫోగ్రామ్స్‌కు ఉడ్డాగా నిలిచింది. ఈ రైతు బజార్ ను ప్రజా ప్రతినిధులు అలాగే అధికారులు వినియోగంలోకి తేకపోవడంతో రైతులు పండించిన కూరగాయలు పట్టణంలో జాతీయ రహదారి పక్కన విక్రయాలు జరుపుకుని ఎండలో కష్టపడుతున్నారు. అదేమీ విచిత్రమో తెలీదు కానీ జిల్లాలో అన్ని మున్సిపాల్టీల్లో రైతు బజార్లు నిర్మించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ప్రజలకు తక్కువ ధరకు అందేలా అధికారులు చర్యలు తీసుకున్నప్పటికీ సాలూరులో మాత్రం మున్సిపల్ పాలకవర్గం ఇంకా ఎఎంసీ అధికారులు రైతు బజార్‌ను గాలికి వదిలేసి దిష్టిబొమ్మలా మార్చారనేది మాత్రం పచ్చి నిజం. రైతు బజార్ వాడుకలోకి తెస్తే రైతులకు ఎంత మేలు జరుగుతుందో అలాగే ప్రజలకు కూడా కూరగాయ ధరలు అందుబాటులో ఉంటుందన్నా ఆశలు ఎప్పటికీ తీరుతుందో లేక ఇదే తీరు కొనసాగుతుందో అని పలువురు విమర్శిస్తున్నారు. కొత్త ప్రభుత్వంలో ఆయిన ఈ రైతు బజార్ అందుబాటులోకి తెస్తే రైతులకు ఒక నీడా దొరుకుతుందని ఇంకా ప్రజలకు కూరగాయ ధర అందుబాటులో ఉంటుందని అలాగే ప్రజా ప్రతినిధులకు మంచి పేరు వస్తుందని పట్టణంలో బోలుడుమంది అనుకుంటున్నారు.

## ఆరోగ్యంపై అవగాహన ర్యాలీ

దత్తిరాజేరు, ఏప్రిల్7, ప్రభాతవార్త




మనుషులు రోగాలు బారిన పడకుండా ఆరోగ్య సూత్రాలు పాటించాలని ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డా.కే రఘు తెలిపారు ప్రపంచ ఆరోగ్య దినోత్సవ కార్యక్రమంలో భాగంగా కే.కొత్తవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందితో సోమవారం అవగాహన ర్యాలీ చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం ప్రతి ఒక్కరూ మంచి ఆహార పదార్థాలైన మితాహారం సమతల ఆహారం వ్యాయామం మరియు తగిన విశ్రాంతి తీసుకోవడం ద్వారా జీవితకాలం ఆరోగ్యవంతంగా ఉండటానికి అవకాశం ఉంటుందన్నారు ఈ కార్యక్రమం లో హెల్త్ ఎడ్యుకేటర్ డీవి గిరిబాబు ఎంపిహెచ్ బి.మురళి ఈఓఆర్ శ్రీనివాస రావు సూపర్వైజర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ సేవా తత్పరత

గజపతినగరం, ఏప్రిల్7, ప్రభాతవార్త



ఇప్పటికే గజపతినగరంలో ఎన్నో సేవా, సహాయ కార్యక్రమాలతో అందరి మన్ననలు పొందుతున్న సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ సోమవారం ఓ సహాయ కార్యక్రమంతో గర్భిణీ ప్రాణాలను కాపాడింది. అత్యవసరమైన సమయంలో సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యుడు గర్భిణీ స్త్రీకి రక్తదానం చేసి తమ సేవా తత్పరత ను చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే, నెల్లిమర్ల మారుతి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఓ గర్భిణి స్త్రీ కి డెలివరీ సమయంలో అత్యవసరంగా "బి "నెగెటివ్ బ్లడ్ గ్రూప్ అవసరమైంది. వెంటనే ఆమె కుటుంబ సభ్యులు సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ ను సంప్రదించారు. తమ పరిస్థితిని వివరించారు. తక్షణమే స్పందించిన సహాయస్ఫూర్తి ఫౌండేషన్ తమ సభ్యుల్ని పంపించి "బి" నెగెటివ్ రక్తం కలిగి ఉన్న ఫౌండేషన్ సభ్యుడు పవన్‌ను పంపించారు. పవన్ విజయనగరంలోని బ్లడ్ బ్యాంక్‌కి వెళ్లి రక్తదానం చేశారు. అత్యవసర సమయంలో తమకు ఆసరాగ నిలిచిన సహాయ స్ఫూర్తి ఫౌండేషన్కు ఆ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## కుస్తీలో కిల్లంశెట్టికి రజిత పతకం



గరివిడి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

మండలం లోని కావు శంబాం ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కిల్లంశెట్టి శివ అనే విద్యార్థి రాష్ట్ర స్థాయి అండర్19 విభాగం కుస్తీ పోటీలో రజిత పతకం సాధించాడు. ఇటీవల రాజమహేంద్రవరంలో జరిగిన రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీల్లో ఈ విద్యార్థి ప్రతిభ కనబరిచి పతకాన్ని అందుకున్నాడు. కుస్తీలో ద్వితీయ స్థానంలో నిలిచి రజిత పతకం అందుకున్న శివకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.రాము, వ్యాయామ ఉపాధ్యాయులు ఎం.ఉదయ్ కుమార్, విద్యా కమిటీ చైర్మన్ పి.రామకృష్ణ గ్రామ పెద్దలు అభినందించారు.

## ఉపాధిహామీ పథకం ద్వారా మౌలిక వసతులు

విజయనగరం, ఏప్రెల్ 7, ప్రభాతవార్త

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ఈ పథకం క్రింద వేతనదారులకు పని కల్పించడం ద్వారా వలసను నివారించడమే కాకుండా, కన్వర్జెన్సీ నిధులతో సిసిరోడ్లు, కాలువల నిర్మాణంతోపాటు, రైతులకు ఉపయోగపడేలా చెరువుల అభివృద్ధి, ఫారమ్ ఫాండ్స్, గోకులాల నిర్మాణం, నర్సరీల పెంపకం తదితర కార్యక్రమాలను చేపడుతున్నట్లు వివరించారు. ఉపాధిహామీ పథకాన్ని పెద్ద ఎత్తున ఉపయోగించుకొని ప్రజల జీవన ప్రమాణాలను పెంచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా నీటి యాజమాన్య సంస్థ ద్వారా అమలవుతున్న కార్యక్రమాలపై స్థానిక డిఆర్‌డిఏ సమావేశ మందిరంలో సోమవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఉపాధి వేతనదారులకు పని కల్పన, వంద రోజుల పనిదినాలు, సగటు వేతనం పెంపు, ఫారమ్‌పాండ్స్, ఇంకుడు గుంతలు, గోకులాలు, ఉద్యాన సాగు, పట్టుసాగు, పశుగ్రాసం పెంపకం, నర్సరీలు, కన్వర్జెన్సీ పనులు తదితర అంశాలపై నియోజకవర్గాల వారీగా సమీక్షించారు. సమీక్షా సమావేశంలో డ్వామా పిడి ఎస్.శారదాదేవి, డిఆర్‌డిఏ పిడి ఎ.కళ్యాణచక్రవర్తి, పంచాయితీరాజ్ ఎస్ఈ శ్రీనివాస్, తోటపల్లి ఎస్ఈ స్వర్ణకుమార్, పశుసంవర్ధశాఖ డిడి డాక్టర్ ఎన్.రామారావు, డిఎఫ్ఓ కొండలరావు, వ్యవసాయశాఖ ఎడి అన్నపూర్ణ, డ్వామా ఎపిడిలు, ఏపిఓలు, ఈసిలు, పిఆర్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## నేడు కింజరాపు రామ్మోహన్ రాక

భోగాపురం , ఏప్రిల్ 7 ప్రభాతవార్త

కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఈనెల 8వ తేదీ మంగళవారం భోగాపురం రానున్నారు. ఉదయం 11 గంటలకు ఆయన భోగాపురం ఎయిర్పోర్ట్ పనులను పరిశీలించి జి.ఎం.ఆర్ ప్రతినిధులతో పనుల పురోగతి పై సమీక్షిస్తారు.

## ఆరోగ్యశ్రీ సేవలపై ఎన్టీఆర్ వైద్య సేవ బృందం ఆరా!



గజపతినగరం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

గజపతినగరం ప్రాంతీయ ఆసుపత్రి లో ఆరోగ్యశ్రీ రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై జిల్లా ఎన్టీఆర్ వైద్యసేవ బృందం సోమవారం ఆరా తీసింది. జిల్లా ఆరోగ్యశ్రీ సమన్వయకర్త తుంపిల్లి జనార్ధన రావు ఆధ్వ ర్యంలో గజపతినగరం ఏరియా ఆసుపత్రిని సందర్శించారు. వార్డులో రోగులను కలిసి ఆరోగ్యశ్రీ కింద అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ జగదీష్‌ను కలిసి ఆరోగ్యశ్రీ సేవలపై మాట్లాడారు. రోగులకు మెరుగైన వైద్యం, వసతి సదుపాయాలు, రుచికరమైన భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య మిత్ర చుక్క పైడినాయుడు పాల్గొన్నారు.

## గజపతినగరం చేపల మార్కెట్ స్థలం మార్చండి

### గ్రీవెన్స్‌లో ఐదవ వార్డ్ ప్రజల ఫిర్యాదు

గజపతినగరం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

గజపతినగరం రోజువారి మార్కెట్లో నూతనంగా ఏర్పాటు చేసిన చేపలు మార్కెట్ స్థలాన్ని దక్షిణ భాగం వైపు మార్చాలని, ప్రస్తుత స్థలములో ఏర్పాటు వల్ల తాము అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని గజపతినగరం మేజర్ పంచాయతీ 5వ వార్డు సభ్యులు పెంటపల్లి మహేష్, సునీల్ కుమార్, రమ్య తదితరులు సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. ఇప్పటికే పంచాయతీ, మండల స్థాయి అధికారులకు ఈ సమస్యపై అనేక పర్యాయాలు ఫిర్యాదు చేశామని, వారు స్పందించలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఐదవ వార్డ్ ప్రజలు నివసిస్తున్న బూర్లె వీధిని ఆనుకుని చేపల మార్కెట్ ఉండడంవల్ల దుర్గంధ భరితంగా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. చేపల వ్యాపారులు అక్కడే వ్యర్థాలను పారవేయడంతో పాటు, చేపలు కడిగిన నీటిని కూడా తమ వీధులు వెనక పారవేయడం వల్ల అనేక వ్యాధులు బారిన ఐదవ వార్డు ప్రజలు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్య నుంచి తమ వార్డు ప్రజలకు విముక్తి కలిగించాలని ఫిర్యాదులో కోరారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం

పార్వతీపురం, ఏప్రిల్7, ప్రభాతవార్త:




ఆరోగ్యకరమైన ప్రారంభంతో ఆశాజనకమైన భవి ష్యత్తు నిర్మించుకోవచ్చని ఆరోగ్యమే మహాభాగ్యం అని జిల్లా వైద్యా రోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు అన్నారు. సోమ వారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి ఆరోగ్య కార్యాలయం నుండి జండా ఊపి ప్రారంభించారు. మెరుగైన ఆరోగ్యానికి సంబంధించిన స్లొగన్స్ నినాదాలు చేస్తూ వైద్య సిబ్బందితో కలిసి ర్యాలీ కొనసాగించారు. అనంతరం ఎన్జీఓ హోమ్‌లో సమావేశం నిర్వహించి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ నినాదాన్ని అనుసరించి ప్రారంభం అనగా పుట్టుక నుండే బిడ్డ ఆరోగ్యంగా ఉండాలని అందుకు గాను మాతా, శిశు ఆరోగ్యం పెంపొందించేందుకు కృషి చేయాలనీ, గర్భిణీ, శిశు, బాలింత ఆరోగ్యానికి సంబంధించిన వైద్య సేవలు పక్కగా అందజేయాలని, గర్భిణీ మాతృ సేవలు పొందడం ద్వారా ఆరోగ్యకరమైన బిడ్డకు జన్మ నివ్వడమే ధ్యేయంగా సరైన వివాహ వయస్సు, నిర్దేశించిన క్రమంలో గర్భిణీ ఆరోగ్య తనిఖీలు, ఆసుపత్రి ప్రసవాలు, సాధారణ ప్రసవాలు, శిశు ఆరోగ్య పర్యవేక్షణ,షెడ్యూల్ ప్రకారం టీకాలు ద్వారా ఆరోగ్యకరమైన భవిష్యత్ అందజేయవచ్చని తెలిపారు. పుట్టుక నుండి తుది వరకు మానవుని ఆరోగ్యాన్ని అనేక అంశాలు ప్రభావితం గావిస్తాయనీ, ఆరోగ్య కరమైన జీవనశైలి, ఆహార నియమావళి, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా మెరుగైన ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చని తద్వారా ఆరోగ్య కరమైన సమాజం ఏర్పడి, జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కెవిఎస్ పద్మావతి, జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ టి.జగన్మోహనరావు, డాఎం. వినోద్ కుమార్, పిపి యూనిట్ వైద్యాధికారి డాక్టర్ విజయ్ మోహన్, కార్యాలయ సూపరింటెండెంట్ కామేశ్వరరావు, డెమో యోగీశ్వరరెడ్డి, సన్యాసిరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల సంక్షేమమే అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం : బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన

రామభద్రపురం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



రాష్ట్రంలోని మహిళలందరిని అన్ని రంగా ల్లో అభివృద్ధి పరచడమే ప్రభుత్వ ధ్యేయమని బొబ్బిలి బేబీ నాయన తెలిపారు. మండల కేంద్రంలోని శ్రీ రాంనగర్ కాలనీలో అంగ న్వాడీ కేంద్రాన్ని సోమవారం ప్రారం భోత్సవం చేశారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటికే మహిళా సంక్షేమం కోసంప్రభుత్వం ఎన్నో కార్యక్రమా లు రూపొంది స్తుందని తెలిపారు. గర్భిణులకు సీమంతాలు చేసి పౌష్టికాహార కిట్లు పంపిణీ చేశారు. తెలుగు దేశం పార్టీ నాయకులు చింతల రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు కరణం విజయభాస్కరరావు, ఎంపీటీసీ సభ్యులు భవిరెడ్డి చంద్ర, వసంతుల తిరుపతిరావు, మేజరు పంచాయతీ సర్పంచ్ రవ్వా ఈశ్వరరావు, ఐసీడీఎస్ పీవో రాజ్యలక్ష్మీ, తహశీల్దార్ ఆకుల సులోచనారాణి, ఎంపీడీవో రత్నం, రామభద్రపురం పంచా యతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎం.శ్రీనివాసరావు, డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు చౌక్కావు రామారావు, పాల్గొన్నారు.

### పాడి అభివృద్ధిపై ప్రతీ ఒక్కరూ దృష్టిసారించాలి...

మండలంలోని పాడి అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ దృష్టిసారించాలని ఎమ్మెల్యే బేబీనాయన తెలిపారు. స్థానిక పశువైద్య కేంద్రంలో ఉపాధిహామి నిధులతో నిర్మించనున్న పశువుల తొట్టి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పశువుల ఆసుపత్రి పునఃనిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి హిరణ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే పంచాయతీ కార్యాలయం సమీపంలో కోనేటి సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు.

### కోట శిర్లాంలో లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు

మండల పరిధిలోని కోటశిర్లాం గ్రామంలో నిర్మించిన లక్ష్మీదేవి పేరంటాలు గుడి ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగ దేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మడక తిరుపతినాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు కనిమెరక శంకరరావు, తాడ్డి శ్రీనివాసరావు, నర్సాపురం సర్పంచ్ కోట వెంకటనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి అర్జీకి పరిష్కారం చూపడమే పిజిఆర్ఎస్ ధ్యేయం

### పిజిఆర్ఎస్‌లో వినతులను స్వీకరించిన మంత్రి కొండపల్లి

విజయనగరం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

ప్రజా వినతుల పరిష్కార వేదికకు వచ్చే వినతులకు నాణ్యమైన పరిష్కారం చూపడమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ, సెర్ప్, ఎన్.ఆర్.ఐ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. సోమవారం ప్రజా వినతుల పరిష్కార వేదిక-పిజిఆర్ఎస్‌లో పాల్గొని మంత్రి ప్రజల నుండి వినతులను స్వీకరించారు. అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూ సక్రమమైన పాలననందించాలనే ఉద్దేశ్యంతోనే ప్రజా ప్రతినిధులు కూడా పిజిఆర్ఎస్‌లో పాల్గొని వినతులను పరిశీలించాలని, పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. అందులో భాగంగానే పిజిఆర్ఎస్‌లో పాల్గొంటున్నామని, ప్రతి అర్జీ కి సరైన పరిష్కారం చూపించి, అర్జీ దారు సంతృప్తి చెందేలా రెడ్రస్సల్ చేయడం జరుగుతోందని అన్నారు. ప్రతి నెల వినతులపై ముఖ్య మంత్రి సమీక్షిస్తున్నారని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎక్కువ ప్రాధాన్యత నివ్వడం జరుగుతోందని పేర్కొన్నారు. గతం లో ఎక్కువగా రెవిన్యూ సమస్యలే వచ్చేవని, రెవిన్యూ సదస్సులు నిర్వహించి పరిష్కరించడం తో ఆ వినతులు కొంత మేరకు తగ్గాయని, వ్యవసాయ, సాగునీరు, గ్రామ స్థాయి సమస్యలు ప్రస్తుతం ఎక్కువగా వస్తున్నాయని తెలిపారు.

శ్రీకాకుళం వార్త





## నీటి ఎద్దడి గ్రామాల్లో దాహార్తిని తీర్చండి

### గ్రీవెన్స్‌లో ప్రజలు వినతి

కవిటి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

నీటి ఎద్దడి గ్రామాల్లో దాహార్తిని తీర్చి ఆదు కోవాలంటూ పలువురు ప్రజలు సోమవారం నాడు గ్రీవెన్స్ ఆశ్రయించి వినతిపత్రం అందించారు. కవిటి మేజర్ పంచాయతీ లోని ఎర్రగోవిందపుట్టుగ, పెద్దఎర్ర గోవిం దపుట్టుగ, బల్ల ఎర్రగోవింద పుట్టుగ, లండారిపుట్టుగ పంచాయతీలో బల్లపుట్టుగ తదితర గ్రామాల్లో ప్రజలు దాహంతో అల మటిస్తున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులకు పలుమార్లు విన్నవించినా ఫలితం శూన్యం. కనుక అధికారులు స్పందించి తక్షణం ఈ గ్రామాల ప్రజలకు దాహార్తిని తీర్చాలని కోరారు.

## ఆటో బోల్తా పడి గిరిజన మహిళ మృతి

సీతంపేట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



సీతంపేటలో జరిగే వారపు సంతకు తమ వస్తువులను అమ్ముకోవడానికి రాజన్నగూడకు చెందిన 8 మంది గిరిజనులు ప్రయాణీకుల ఆటోలో వస్తుండగా అక్కన్నగూడ సమీపంలో ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. ఈ సంఘటనలో సవర పెద్ద తిక్కమ్మ (58) గిరిజన మహిళ తీవ్ర గాయాలు తగిలి మృతి చెందినట్లు ఎస్సై అమ్మన్నారావు తెలిపారు. మరో ఏడు మందికి స్వల్ప గాయాలు తగలడంతో వీరిని సీతంపేట ఏరియా ఆసుపత్రికి వైద్యం నిమిత్తం తరలించారు. వీరిలో కొంత మందికి గాయాలు తగలడంతో మెరుగైన వైద్యం నిమిత్తం పాలకొండ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఆటో ప్రమాదం సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## గిరిజన సమస్యలు పరిష్కరించకుంటే పోరాటాలకు సిద్ధం కావాలి

కొత్తూరు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



ఆదివాసీ గిరిజన సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ సోమవారం కొత్తూరు మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు, గిరిజన సంఘం నాయకుల ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ గిరిజన సంఘం నాయకులు సవర జనార్ధన్, ముఖలింగం, జయరాజు, మాట్లాడుతూ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఇటీవల గిరిజన గ్రామాల్లో జరిపిన సమగ్ర సర్వేలో గ్రామాల్లో అనేక సమస్యలు తిష్ట వేసినట్లు వెలుగు చూశాయన్నారు. అనేక గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు లేవు. గిరిజనుల భూములకు రక్షణ కరువైంది. అనేక గ్రామాల్లో సామాజిక భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు లేవన్నారు. అలాగే సాగునీరు, త్రాగునీరు లేక గిరిజన జనం నానా అవస్థలు పడుతున్నారన్నారు. భూఆక్రమణలు అధికంగా ఉన్నాయని గిరిజనుల భూములు గిరిజనేతరులు ఆక్రమిస్తూ అడ్డుకున్న గిరిజనులపై దాడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు తిరిగి గిరిజనులపైనే కేసులు పెడుతున్నారని ఇది తీవ్ర అభ్యంతరమని గిరిజన నేతలు మండి పడుతున్నారు. వీటితో పాటు ఐటీడీఏ లేకపోవడంతో గిరిజన గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గిరిజన గ్రామాలను అభివృద్ధి చేసేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని లేకుంటే గిరిజనులు అందరూ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు సవర ధర్మారావు, శివ, దుర్గారావు, రామారావు, సుంకన్నలతో పాటు అధిక సంఖ్యలో ఆదివాసీ గిరిజన యువత మహిళలు పాల్గొన్నారు.

## నూతన సిరీస్ విడుదల

ఎచ్చెర్ల, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్ నేడు గెలాక్సీ ట్యాబ్ ఎస్ 10 ఎఫ్ఈ, గెలాక్సీ ట్యాబ్ ఎస్ 10ఎఫ్ఈ ప్లస్‌లను విడుదల చేసినట్లు వెల్లడించింది. ఇది ప్రీమియం టాబ్లెట్ డిజైన్‌లో గెలాక్సీ పర్యావరణ వ్యవస్థకు సరికొత్త అంశాలను అందిస్తోంది. గెలాక్సీ ట్యాబ్ ఎస్ 10 ఎఫ్ఈ సిరీస్‌లో ఇప్పటి వరకు అతిపెద్ద స్క్రీన్ మరియు దాని డిస్‌ప్లేను విస్తరించే స్లిమ్మర్ బెజెల్‌తో కూడిన గెలాక్సీ ట్యాబ్ ఎస్ 10 ఎఫ్ఈ ప్లస్ వినోదం నుంచి అధ్యయనం, రోజువారీ పనుల వరకు ప్రతిదానికి ఆహ్లాదకరమైన లీనమయ్యే వీక్షణ అనుభవాన్ని అందిస్తుంది.

## ధర్మాన టీవీఎస్ షోరూం తాళం తెరిచిన కమిషనర్

### -హైకోర్టు తీర్పుతో కార్యకలాపాలు ప్రారంభం

శ్రీకాకుళం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో శ్రీకాకుళం నగరంలోని ధర్మాన టీవీఎస్ షోరూం మళ్లీ తెరుచుకుంది. షోరూంనకు తాళం వేసిన అంశంపై హైకోర్టు జారీ చేసిన స్టే ఉత్తర్వులను అనుసరించి, శ్రీకాకుళం మున్సిపల్ కమిషనర్ బివిడి ప్రసాదరావు స్వయంగా తన సిబ్బందితో కలిసి సోమవారం షోరూం వద్దకు వెళ్లారు. అధికారికంగా తాళం తీసి, షోరూంను తిరిగి ప్రారంభించేందుకు అనుమతి ఇచ్చారు. గత కొద్ది రోజులుగా ఈ షోరూం మూసివేసి మట్టూ రాజకీయ, పరిపాలనా చర్యలు చోటు చేసుకున్న సంగతి తెల్సిందే. ట్రేడ్ లైసెన్స్ దాఖలు చేసినప్పటికీ, మున్సిపాలిటీ సాంకేతిక లోపాలను చూపుతూ ఏప్రిల్ 1 షోరూంకు తాళం వేసింది. దీనిపై ధర్మాన యాజమాన్యం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, న్యాయ స్థానం మున్సిపల్ అధికారుల తీరును తప్పుబట్టి షోరూంను తక్షణమే తెరవాలని ఉత్తర్వులు జారీ చేసింది. కమిషనర్ చర్యతో ధర్మాన టీవీఎస్ సంస్థకు చెందిన షోరూం మళ్లీ కార్యకలాపాలు ప్రారంభించేందుకు సిద్ధమవుతుంది. వ్యాపార కార్యకలాపాల్లో అనవసర జోక్యం, కక్షసాధింపు చర్యలు ఊహించదగినవి కావనే స్పష్టమైన సందేశాన్ని ఈ పరిణామం సూచిస్తోంది. కోర్టు ఆదేశాల ప్రకారం తాము తక్షణమే చర్యలు తీసుకున్నాం. తదుపరి విచారణలో మా వాదనలు సమర్పిస్తామని మున్సిపల్ అధికారులు స్పందించారు. ధర్మాన టీవీఎస్ సంస్థ ఉద్యోగులు మాట్లాడుతూ కోర్టు తీర్పుతో న్యాయం జరిగినట్లు భావిస్తున్నాం. ప్రజలకు నిరంతర సేవలందించేందుకు మేము సన్నద్ధంగా ఉన్నామని తెలిపారు.

## నౌపడ, మరువాడలలో ఉపాధి పనులు ప్రారంభం

సంతబొమ్మాళి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం నౌపడలో టీడీపీ యువ నాయకులు సుగ్గు శాంతి స్వరూప్‌రెడ్డి సోమవారం గ్రామీణ ఉపాధిహామీ పనులను ప్రారంభించారు. నౌపడ ఒరెమ్మిలో భూమిపూజ చేసి వేతనదారులకు పనులు అందించారు. అలాగే మరువాడ పంచాయతీ లో శ్రీరామ్మపుట్ట వద్ద నీలమ్మబట్టీ చెరువులో సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి, దానురాజు ఉపాధి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతి కుటుంబానికి వంద రోజులు పని కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఉపాధిహామీ సిబ్బందికి వీరు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు, వేతనదారులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో ప్రతిభ చూపిన రేగిడి పాఠశాల

సంతబొమ్మాళి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మినిస్ట్రీ ఆఫ్ ఇన్నోవేషన్ సెల్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా న్యూఢిల్లీ వారు అటల్ టింకరింగ్ ల్యాబ్, నీతా ఆయోగ్‌తో సంయుక్తంగా ఆన్‌లైన్‌లో నిర్వహించబడిన స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్ 2024-25 పోటీలలో రేగిడి ఉన్నత పాఠశాల విద్యార్థులు జీవశాస్త్ర ఉపాధ్యాయిని బూరెల్లి ఉమామహేశ్వరి మార్గదర్శకత్వంలో సృజనాత్మకంగా రూపొందించిన నాచురల్ హెయిర్ డై అనే ప్రాజెక్టు జాతీయ స్థాయికి ఎంపిక కాబడి టాప్ 100 ప్రాజెక్టులలో చోటు దక్కించుకుంది. ఈ కార్యక్రమంలో దేశ వ్యాప్తంగా సుమారు లక్ష ప్రాజెక్టులు ఎంపిక కాగా వాటిలో ఫైనల్స్‌లో 100 ప్రాజెక్ట్‌లను ఎంపిక చేశారు. ఆంధ్రప్రదేశ్ నుంచి రెండు ప్రాజెక్టులు ఎంపిక కాగా అందులో రేగిడి ప్రాజెక్ట్ ఒకటి. ఈ ప్రాజెక్ట్ మరింత అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం మొదటి విడత 35వేల రూపాయలు నిధులు విడుదల చేసింది. ఈ ప్రాజెక్టును జులై 29వ తేదీన న్యూఢిల్లీలో ప్రదర్శించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి మాణిక్యంనాయుడు జిల్లా సైన్స్ అధికారి టి.రాజేష్, జిల్లా సైన్స్ ఫోరం ప్రతినిధులు జి.సన్యాసినాయుడు, బూరి వేణుగోపాల్, రేగిడి ఉన్నత పాఠశాల సైన్స్ ఉపాధ్యాయిని ఉమామహేశ్వరిని అభినందించారు. ఈకార్యక్రమంలో సత్యారావు, మీనాకుమారి, బీవీ రమణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకార గ్రామాల్లో విద్యుత్ సమస్యలు పరిష్కరించండి

కవిటి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



మత్స్యకార గ్రామమైన చిన్నకర్రివానిపాలెంలో తీవ్ర విద్యుత్ సమస్యలతో అల్లాడుతున్నామని ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్‌కు సోమవారం వినతిపత్రం అందించారు. కర్రివానిపాలెం గ్రామస్తులు బెందాళం అశోక్‌తో మాట్లాడుతూ ప్రధాన రహదారుల నుంచి గ్రామం వరకు అమర్చిన విద్యుత్ వైర్లు సుమారు పెద్ద క్రితం. సముద్రపు ఉప్పు గాలులతో విద్యుత్ వైర్లు తుప్పుబట్టి నిత్యం తెగి పడుతున్నాయి. దీని వలన తరచూ విద్యుత్ అంతరాయం జరిగి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. తక్షణమే విద్యుత్ సమస్యలు పరిష్కరించాలంటూ కోరారు. ఈ మేరకు ప్రభుత్వ విప్ అశోక్ మాట్లాడుతూ విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

## టీడీపీ వారి దౌర్జన్యాల నుంచి రక్షణ కల్పించండి : తిలక్

### జిల్లా కలెక్టర్, ఎస్పీలను కలిసిన తిలక్



శ్రీకాకుళం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్, టెక్కలి ఆర్డీఓలపై తీవ్రమైన పదజాలంతో దూషించడమే కాకుండా మూలపేట సర్పంచ్ జీరు బాబూరావును పోలీసుల సమక్షంలో చంపేస్తానని బెదిరించిన రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు అనుచరుడు, సంతబొమ్మాళి టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు జీరు భీమారావుపై చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ సీపీ టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేరాడ తిలక్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలను కోరారు. సోమవారం శ్రీకాకుళంలో జరిగిన గ్రీవెన్స్ సెల్‌లో కలెక్టర్, ఎస్పీలను కలిసి వినతిపత్రం అందజేశారు. టీడీపీ నాయకులు గ్రామాల్లో గొడవలు రేపుతూ వైసీపీ నాయకులపై దాడులకు పాల్పడుతూ చంపేస్తామని బెదిరింపు చేస్తున్నారని అంతే కాకుండా అధికారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వివరించారు. భీమారావు కలెక్టర్ ఆర్డీవోపై దుర్భాషలాడడమే కాకుండా పోలీసుల సమక్షంలోనే మూలపేట సర్పంచ్ బాబూరావు చంపేస్తామని బెదిరించారని బాబురావుకు రక్షణ కల్పించి భీమారావుపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే కోటబొమ్మాళి మండలం మహాసాహెబ్‌పేటలో జిరాయితీ భూమి నుంచి రైతుల అనుమతి లేకుండా దౌర్జన్యంగా టీడీపీ నాయకులు రహదారి నిర్మాణం చేపట్టారని నిరుపేద కుటుంబానికి చెందిన వారి భూమిపై రహదారి ఏర్పాటు చేస్తున్నారని దీనిపై తక్షణం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను కోరారు. సంతబొమ్మాళి మండలం జగన్నాథపురం సర్పంచ్ రాములమ్మ పూర్వం నుంచి వున్న తన సొంత స్థలంలో వున్న కొబ్బరి చెట్లును రాజకీయ కక్షతో తొలగించారని, అంతే కాకుండా సర్పంచ్‌పై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని తెలిపారు. ఇంకా నియోజకవర్గంలోని పలు సమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గం నాయకులు పాల్గొన్నారు.

## ఈ నెల 30లోపు ముందస్తు ఆస్తిపన్ను చెల్లించండి

### 5శాతం రాయితీ పొందండి -పాలకొండ కమిషనర్ తుమ్మి జయరాం

వీరఘట్టం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త



2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొత్తం ఆస్తిపన్నును ఏప్రిల్ నెలాఖారులోగా చెల్లించే వారికి మొత్తం పన్నుపై 5 శాతం రాయితీ ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని పాలకొండ నగర పంచాయతీ కమీషనర్ తుమ్మి జయరాం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కమీషనర్ మాట్లాడుతూ ఆస్తిపన్నుదారులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త తెలిపిందని, 2025-26 ఆర్థిక సంవత్సరం మొత్తానికి ఆస్తిపన్నును ఏప్రిల్ 30 నాటికి చెల్లించిన వారికి ఆస్తిపన్నులో 5'% రాయితీ ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం జిఓఆర్‌టి నెం.267 జారీ చేసిందన్నారు. నేటి నుంచి నగర పంచాయతీ కార్యాలయంలో పన్ను చెల్లించి రాయితీ పొందొచ్చున్నారు. ఈ సందర్భంగా నగర పంచాయతీలో 9 సచివాలయముల అడ్మిన్ సెక్రటరీలతో సమావేశం నిర్వహించి పట్టణ ప్రజలకు అవగాహన కల్పించి ప్రజలందరికీ 5% రాయితీ గూర్చి అవగాహన కల్పించి పన్నుదారులు లబ్ధి పొందే విధంగా చూడాలన్నారు.

## ఏరియా ఆసుపత్రిలో అందుబాటులోకి సి.ఆర్మ్ మెషిన్

సీతంపేట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



సీతంపేట ఏరియా ఆసుపత్రిలో గల రోగులకు అవసరమైన సీ.ఆర్మ్ మెషిన్ 12.5 లక్షల రూపాయలు సిఎస్ఆర్ నిధులతో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి యశ్వంత్ కుమార్‌రెడ్డి సమకూర్చినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. సిఆర్మ్ మెషిన్ ద్వారా ఆర్థోపెటిక్ ఆపరేషన్లుకు అవసరమైన ఎక్స్‌రే టెక్నాలజీ ద్వారా ఆధారపడిన ఒక అధునాతన మెడికల్ ఇమేజింగ్ పరికరం అన్నారు. ఇది ప్రధానంగా ఫ్లోరోస్కోపీ సామర్థ్యాల కోసం ఉపయోగించబడతాయని రేడియోగ్రఫీ సామర్థ్యం కూడా కలిగి ఉందన్నారు. రోగులకు వీటి సేవలను అందుబాటులోకి తీసుకు రావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు స్కూల్ విద్యార్థులను తరలిస్తున్న ఆటో బోల్తా

### ఏడుగురు విద్యార్థులకు తీవ్ర గాయాలు



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

స్థానిక హెబ్రాన్ స్కూల్‌కు చెందిన విద్యార్థులను తరలిస్తున్న ఆటో డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా బోల్తా పడింది. సోమవారం ఉదయం పురుషోత్తపురం, ఏఎస్‌పేట నుంచి సుమారు 15 మంది విద్యార్థులను ఆటోలో తరలిస్తున్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ దాటిన తర్వాత లారీని ఓవర్‌టేక్ చేసి అతివేగంగా నడపడంతో ఆటో బోల్తా పడింది. ఆ సమయంలో ఆటోలో విద్యార్థులకు గాయాలు కావడంతో ఒక్కసారిగా హాహాకారాలు మొదలయ్యాయి. వెంటనే స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. ఏడుగురు విద్యార్థులకు గాయాలు కాగా ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. ఏఎస్‌పేటకు చెందిన బొండాన యతిన్ అనే విద్యార్థికి తలపై, చేతిపై బలమైన గాయం కావడంతో మెరుగైన చికిత్స కోసం రిఫర్ చేశారు. మిగిలిన ఆరుగురు విద్యార్థులను స్థానికంగా సరైన వైద్యం అందకపోవడంతో ప్రైవేటు ఆసుపత్రులకు తరలించారు. సంఘటనా స్థలాన్ని, ఆసుపత్రిని సీఐ ఎం.చిన్నంనాయుడు పరిశీలించారు. టౌన్ ఎస్సై ఎం.ముకుందరావు పురుషోత్తపురంనకు చెందిన ఆటో డ్రైవర్ సుగ్గు ఢిల్లేశ్వరరావుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అనంతరం అన్ని ప్రైవేట్ స్కూల్ ఆటో డ్రైవర్లకు, బస్సు డ్రైవర్లకు, యాజమాన్యానికి పిలిచి కౌన్సిలింగ్ ఇచ్చారు. పర్మిట్‌లు, లైసెన్స్‌లు, ఇన్సురెన్స్‌లు చెక్ చేశారు. నిబంధనల ప్రకారం విద్యార్థులను తరలించాలని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఈదుపురం రామమందిర ప్రతిష్టలో వైఎస్సార్ సీపీ నాయకులు పూజలు

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



ఈదుపురం రామ మందిరం పునఃప్రతిష్ట మరియు రామలక్ష్మణ సీత ఆంజనేయ విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పూజలు నిర్వహించారు. ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యేపిరియా సాయిరాజ్, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు నర్తు నరేంద్రయాదవ్, నియోజకవర్గ యువజన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్తు ప్రేమ్‌కుమార్, కాళ్ల దేవరాజుయాదవ్, కాళ్ల సత్యరాజు యాదవ్, బచ్చు జగన్, ప్రియానాయక్, వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి, మాజీ ఎంపీపీ నర్తు చామంతి తదితరులు పూజల్లో పాల్గొన్నారు.

## కొత్తమ్మతల్లి సన్నిధిలో చలివేంద్రం ఏర్పాటు

కోటబొమ్మాళి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



స్థానిక శ్రీకొత్తమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో మెయిన్‌రోడ్డుపై ఆలయ కార్యనిర్వాహణాధికారి వాకచర్ల రాధాకృష్ణ సోమవారం చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రారంభించారు. రోజురోజుకు ఎండలు పెరుగుతున్న దృష్ట్యా అమ్మవారిని దర్శించుకునే భక్తులకు, అలాగే మెయిన్‌రోడ్డులో ప్రయాణించే బాటసారులకు ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.




కంచిలి మండలం పెద్దకొజ్జిరియా గ్రామంలో రాళ్ల చెరువు ఉపాధిహామీ పథకం సోమవారం రాళ్ల చెరువు పనులను ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పొందల ఢిల్లీరావు, మాజీ సర్పంచ్ బొడ్డ రాంకుమార్, డాక్టర్ బొడ్డ హరిబాబు, ఫీల్డ్ అసిస్టెంట్ బొడ్డ రాజశేఖర్ ఆధ్వర్యంలో గ్రామ యువత పాల్గొన్నారు. ప్రభాతవార్త-కంచిలి

## శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

### -జూనియర్ సివిల్ జడ్జి ప్రసన్నలత




కోటబొమ్మాళి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు వారి యొక్క శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని స్థానిక జూనియర్ సివిల్ కోర్టు న్యాయసేవా సంఘం అధ్యక్షురాలు, జూనియర్ సివిల్ జడ్జి బి.ఎం.ఆర్. ప్రసన్నలత అన్నారు. సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జూనియర్ కోర్టులో ప్రత్యేక న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. పుట్టిన బిడ్డలకు వెంటనే అందించవల్సిన ఆరోగ్య సహాయ సహకారాలు ఆహార పోషక అవసారలపై ఆమె అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎల్.శ్రీనివాస్, పి.అర్జునరావు, పి.వాసుదేవరావు, వెంకటరావు, పోలీసులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ ప్రజాగ్రీవెన్స్‌కు 56 వినతులు

సీతంపేట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



సీతంపేట ఐటీడీఏ వైఎస్సార్ శంకరన్ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన ప్రజా గ్రీవెన్స్‌కు 56 వినతులు వచ్చినట్లు పీఓ యశ్వంత్ కుమార్‌రెడ్డి తెలిపారు. త్రాగునీటి అవసరాలు తీర్చాలని పలు గిరిజన గ్రామాలకు చెందిన ఆదివాసీలు వినతులు అందజేశారు. వీటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు పీఓ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ చిన్నబాబు, ఈఈ రమాదేవి, వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరయ్యారు.

## సెల్ఫ్ అసెస్మెంట్ పరీక్షాపత్రాలను స్కూల్ వద్దకే చేర్చాలి

ఆముదాలవలస, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



ఉపాధ్యాయులు ఉదయానికే పాఠశాలకు చేరుకుని ఆ తర్వాత ఆత్రుతగా పరీక్ష ప్రశ్నాపత్రాలు తీసుకోవడానికి వెళ్లి ఉపాధ్యాయులు ప్రమాదాలకు గురైన సందర్భాలు చాలా ఉన్నాయని గతంలో చిత్తూరు జిల్లాలో ఒక ఉపాధ్యాయుడు ప్రశ్నాపత్రాలకు వెళ్లి వస్తుండగా యాక్సిడెంట్‌లో మరణించడం జరిగిందని ఇటువంటి ప్రమాదాలు జరిగిన తర్వాత కూడా అధికారులు దిద్దుబాటు చర్యలు చేపట్టకుండా ఉపాధ్యాయులే మండల విద్యాశాఖ కార్యాలయాలకు, కాంప్లెక్స్ పాఠశాలలకు వచ్చి పరీక్షా ప్రశ్నాపత్రాలు తీసుకు వెళ్లాలని ఆదేశాలు జారీ చేయడం తగదని స్కూల్ పాయింట్ వద్దకే ప్రశ్నాపత్రాలు చేరవేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్వీ రమణమూర్తి, జి.రమణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## త్రాగి వాహనాలు నడిపితే కఠిన చర్య

సీతంపేట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



మద్యం సేవించి ఆటో నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీతంపేట ఎస్సై అమ్మన్నరావు స్పష్టం చేశారు. సోమవారం సీతంపేట వారపు సంత ఆవరణలో ఆటో డ్రైవర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఇటీవల తరచూ ఆటో ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటి వలన అనేక మంది మృత్యువాత పడుతూ వికలాంగులుగా మారుతున్నారని వీటిని నివారించడానికి డ్రైవర్లు వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఘాట్‌రోడ్డులో ఆటో దిగేటప్పుడు సెల్ఫ్ ఆపి ఇంధన ఆదాయం కోసం దృష్టి సారించడం వలన ఆటోలు అదుపు తప్పి ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. అదే విధంగా పరిమితికి మించి ప్యాసింజర్స్‌ను ఎక్కించవద్దని స్పష్టం చేశారు. వాహన చట్టానికి అనుకూలంగా డ్రైవర్లు వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎస్సై సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లో నిలిచిపోయిన ఎన్టీఆర్ ఆరోగ్య వైద్యసేవలు


సంతకవిటి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



రాజాం నియోజకవర్గం వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ తలే రాజేష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నెట్ వర్క్ ఆసుపత్రులకు ఎన్టీఆర్ ఆరోగ్య వైద్యసేవలు నిమిత్తం రూ.3,500 కోట్లు బకాయిలు ఉన్నాయని నెల రోజుల ముందు నుంచే నెట్ వర్క్ ఆసుపత్రుల యాజమాన్యాలు కూటమి ప్రభుత్వంకు నోటీసులు ఇచ్చినా కనీసం పట్టించుకోలేదని దీనిపై ఇప్పటి వరకూ 26 సార్లు లేఖలు అందినా కనీసం స్పందించలేదని అన్నారు. గత ఐదేళ్ల ప్రజారోగ్యానికి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంపూర్ణ భరోసా ఇచ్చారని ఆరోగ్యశ్రీతో దాదాపు 45 లక్షల మందికి రూ.13 వేల కోట్లుకు పైగా లబ్ధి చేకూర్చారని ఆరోగ్య ఆసరా ద్వారా 25 లక్షల మందికి మరో రూ.1,465 కోట్లుకు పైగా ఆర్థిక సాయం అందించి భరోసా ఇచ్చారని, కానీ కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేస్తుందని అన్నారు. చంద్రబాబునాయుడు సామాన్య ప్రజల ఆరోగ్యం అంటే చులకన అని, పేద ప్రజలకు అనారోగ్యం వస్తే లక్షల్లో ఫీజులు చెల్లించే స్తోమత వాళ్లకి వుండదని దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హాస్పిటల్ బిల్లు 1000 రూపాయలు దాటిన ప్రతి పేదవారికి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా ఆపరేషన్ చేసేలా ఆరోగ్యశ్రీ పథకంను తీసుకు వచ్చి కొన్ని లక్షల మంది పేద ప్రజల ఇళ్లలో ఆనందం నింపితే చంద్రబాబునాయుడు ఆరోగ్యశ్రీ పథకంని పూర్తిగా నిర్వీర్యం చేసి పేద ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ ఆరోగ్య వైద్య సేవలు బకాయిలు రూ.3500 కోట్లు చెల్లించి పేద ప్రజలకు ఎన్టీఆర్ ఆరోగ్య వైద్య సేవలు అందేలా చేయాలని డాక్టర్ తలే రాజేష్ కూటమి ప్రభుత్వంని డిమాండ్ చేశారు.

## సంతబొమ్మాళిలో శ్రీసీతారాముల కళ్యాణం

సంతబొమ్మాళి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



శ్రీరామనవమి సందర్భంగా సంతబొమ్మాళి శ్రీరామ మందిరం వద్ద సోమవారం సీతారాములు కళ్యాణం కన్నులపండుగగా జరిగింది. ప్రతి ఏటా మూడు రోజులు పాటు నవమి ఉత్సవాలు జరుగుతాయి. వేద పండితులు సుసరాపు దుర్గారావు సోదరులు ఆధ్వర్యంలో సాయంత్రం 6 గంటలకు రాములోరి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణంలో పలువురు దంపతులు, గ్రామస్తులు కూర్చోగా పండితులు శాస్త్రోక్తంగా సీతారాములు కళ్యాణం జరిపారు. ఈ సందర్భంగా మహా అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. పలు భజన బృందాలతో భజన కార్యక్రమం నిర్వహించారు.

## నేడు విద్యుత్ వినియోగదారుల పరిష్కార న్యాయస్థానం

### -ఏర్పాట్లు పూర్తి చేసిన విద్యుత్‌శాఖ అధికారులు

ఆముదాలవలస, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు మంగళవారం విద్యుత్ వినియోగదారుల పరిష్కార న్యాయస్థానం (క్యాంప్ కోర్ట్) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి యోగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఆముదాలవలస పట్టణ ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న తొగరాం సెక్షన్ కార్యాలయం వద్ద మంగళవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 వరకు కన్స్యూమర్ గ్రీవెన్స్ ఫోరం చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. వినియోగదారులకు విద్యుత్‌పై ఎటువంటి సమస్యలు ఉన్నా నేరేగా తెలియజేసి పరిష్కారం పొందగలరని సూచించారు. క్యాంపు కోర్టు కార్యక్రమం అనంతరం ఆముదాలవలస మండలం తొగరాం గ్రామంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు క్యాంపు కోర్టుపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమాల నిర్వహణకు తగిన ఏర్పాట్లు అధికారులు పూర్తి చేశారు.

8-4pg10.qxd:8-4pg10.qxd 1/1/02 5:57 AM Page 1



# సన్ రైజర్స్‌కు ప్లే ఆఫ్స్ సంక్లిష్టం



## ఇప్పటికే వరుసగా 4 ఓటములు

### మిగిలిన 9లో 8 గెలిస్తేనే ఆరెంజ్ ఆర్మీకి ఛాన్స్

**ఢిల్లీ:** పాట్ కమ్మిన్స్ కెప్టెన్సీలోని సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు ఐపిఎల్-2025 సీజన్‌లో ఓటముల పరంపర కొనసాగుతోంది. గుజరాత్‌పై ఆరెంజ్ ఆర్మీ టాప్ ఆర్డర్ మరోసారి విఫలమైంది. గుజరాత్ టైటాన్స్‌తో ఉప్పల్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా విఫలమైన సన్ రైజర్స్ హైదరాబాద్ 7 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఇది సన్‌రైజర్స్‌కు వరుసగా నాలుగో ఓటమి. హాట్ ఫేవరేట్‌గా, డిఫెండింగ్ రన్నరప్‌గా ఈ 18వ సీజన్‌లో బరిలోకి దిగినా పేలవ ప్రదర్శనతో ప్లే ఆఫ్స్ అవకాశాలను సంక్లిష్టంగా మార్చుకుంది. ప్రస్తుతం హైదరాబాద్ జట్టు పాయింట్ల పట్టికలో పదో స్థానంలో కొనసాగుతోంది. దీంతో సన్ రైజర్స్ ప్లే ఆఫ్ గండాన్ని ఎదుర్కొంటోంది. ఈ జట్టు ఇంకా 9 మ్యాచ్‌లు ఆడాల్సి ఉండగా, వీటిల్లో 8 మ్యాచ్‌లు గెలిస్తేనే ప్లే ఆఫ్‌కు చేరే అవకాశం ఉంటుంది. తొలి మ్యాచ్‌లో 286 పరుగుల భారీ స్కోరు సాధించడం ద్వారా అద్భుత ఆరంభాన్ని ఇచ్చినాకానీ, ఆ తర్వాత ఆడిన 4 మ్యాచ్‌ల్లో 200 పరుగులు కూడా చేయలేకపోయింది. బ్యాటింగ్ వైఫల్యం కారణంగా హైదరాబాద్ జట్టు వరుసగా నాలుగో ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో 286 పరుగుల రికార్డ్ స్కోర్ నమోదు చేసి భారీ విజయం నమోదు చేసిన సన్ రైజర్స్, ఆ తర్వాత లక్నో సూపర్ జెయింట్స్, ఢిల్లీ క్యాపిటల్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్, గుజరాత్ టైటాన్స్ చేతిలో ఘోర పరాజయాలను చవిచూసింది. ప్రస్తుతం సన్ రైజర్స్ హైదరాబాద్ 5 మ్యాచ్‌లు ఆడగా, వాటిలో 1 దాంట్లో విజయం సాధించగా, 4 ఓటమి చెందింది. దీంతో 2 పాయింట్లు, 1.629 నెట్ రన్ రేట్‌తో పాయింట్ల పట్టికలో అట్టడుగున 10వ స్థానంలో కొనసాగుతోంది. ఇక నుండి ఈ జట్టు విజయం వైపు పయనించకపోతే, గత 2024 సీజన్‌లో రన్నరప్‌గా నిలిచినా, ఈ సారి మాత్రం ప్లే ఆఫ్ రేసు నుంచి నిష్క్రమించే ఛాన్స్ ఉంది. లీగ్ దశలో సన్ రైజర్స్ హైదరాబాద్‌కు ఇంకా 9 మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ఎలాంటి సమీకరణంతో సంబంధం లేకుండా ప్లే ఆఫ్స్ చేరాలంటే ఆ జట్టు ఇంకా 8 మ్యాచ్‌ల్లో విజయం సాధించాలి. అప్పుడే 9 విజయాలు 18 పాయింట్లతో ప్లే ఆఫ్స్ బెర్త్ దక్కించుకుంటుంది. ఈ 9 మ్యాచ్‌ల్లో రెండు మ్యాచ్‌లు ఓడినా సన్ రైజర్స్ ప్లే ఆఫ్స్ అవకాశాలు సంక్లిష్టంగా మారుతాయి. ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది.

ఈ జట్టు నెట్ రన్‌రేట్ కూడా దారుణంగా ఉంది. కాబట్టి తదుపరి 9 మ్యాచ్‌ల్లో విజయం సాధించడమే కాకుండా నెట్ రన్‌రేట్ కూడా మెరుగు పర్చుకోవాలి. మరో మూడు మ్యాచ్‌ల్లో ఓడితే మాత్రం సన్ రైజర్స్ హైదరాబాద్ అధికారికంగా ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించనుంది. సన్ రైజర్స్ బ్యాటర్లు చెలరేగితేనే ఆ జట్టుకు విజయాలు దక్కుతాయి.

ముఖ్యంగా ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, నితీష్ కుమార్‌లు బ్యాట్ ఝులిపించాల్సి ఉంది. ఈ నలుగురు ఫామ్‌లోకి వచ్చి భారీ స్కోర్లు నమోదు చేస్తేనే ఇతర ఆటగాళ్ల ఆత్మవిశ్వాసం రెట్టింపు అవుతోంది. భారీ స్కోర్లు నమోదు అయితే బౌలర్లు సైతం సత్తా చాటుతారు. వీలైనంత త్వరగా సన్ రైజర్స్ తమ తప్పిదాలను సరిదిద్దుకొని చెలరేగాలి. లేకుంటే ఈ సీజన్‌లో కూడా ఆరెంజ్ ఆర్మీ అభిమానులకు నిరాశే ఎదురవుతోంది.



## వరల్డ్ బాక్సింగ్ కప్ టోర్నీలో.. భారత్ బాక్సర్లకు 6 పతకాలు

**న్యూఢిల్లీ:** తొలిసారిగా ఆరోజుల పాటు జరిగిన వరల్డ్ బాక్సింగ్ కప్-2025 టోర్నమెంట్ ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో భారత్ ఖాతాలో 6 పతకాలు నమోదయ్యాయి. వీటిలో ఒక స్వర్ణం, ఒక రజతం, 4 కాంస్య పతకాలు ఉన్నాయి. బ్రెజిల్‌లోని ఫాజ్‌డులుగా నగరంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో పురుషుల విభాగంలో 6 గురు బాక్సర్లు ఈ పతకాలను సంపాదించారు. పురుషుల 70 కిలోల విభాగంలో భారత్ బాక్సర్ హితేష్ స్వర్ణ పతకాన్ని దక్కించుకున్నాడు. ఫైనల్లో హితేష్‌తో తలపడాల్సిన ఇంగ్లండ్‌కు చెందిన ఒడెల్ కమారా గాయం బారిన పడటంతో బరిలోకి దిగలేదు. దీంతో వాకోవర్‌తో హితేష్‌కు బంగారు పతకం ఖరారైంది. అలాగే పురుషుల 65 కిలోల విభాగంలో అభినాశ్ జమ్వాల్ రజత పతకాన్ని సంపాదించాడు. ఫైనల్లో అభినాశ్ 0-5తో బ్రెజిల్‌కు చెందిన యురీ రెయిస్ చేతిలో ఓడిపోవడంతో రెండో స్థానం కింద రజత పతకం లభించింది. ఇక సెమీఫైనల్లో పరాజయం పాలైన నలుగురు భారత్ బాక్సర్లు జాదూమణి సింగ్ 50 కేజీల విభాగంలో, మనీష్ రాథోడ్ 55 కేజీల విభాగంలో, సచిన్ సివాచ్ 60 కేజీల విభాగంలో, విశాల్ 90 కేజీల విభాగంలో కాంస్య పతకాలు గెల్చుకున్నారు. ఆరు రోజుల పాటు జరిగిన ఈ వరల్డ్ బాక్సింగ్ కప్ టోర్నమెంట్‌లో 19 దేశాలకు చెందిన 130 మంది బాక్సర్లు పోటీ పడ్డారు.

## ఐ లీగ్ ఛాంపియన్‌గా గోవా ఫుట్‌బాల్ క్లబ్



**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక ఐ లీగ్ 2024-2025 సీజనులో గోవాకు చెందిన చర్చిల్ బ్రదర్స్ ఫుట్‌బాల్ క్లబ్ టాప్ ర్యాంక్ నిలిచి ఛాంపియన్‌గా అవతరించింది. రియల్ కశ్మీర్ ఫుట్‌బాల్ క్లబ్‌తో శ్రీనగర్ వేదికగా జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌ను 1-1 గోల్స్‌తో డ్రా చేసుకున్న గోవా జట్టు 40 పాయింట్లతో అగ్రస్థానంతో లీగ్‌ను ముగించింది. తాజా సీజన్‌లో 22 మ్యాచ్‌లు ఆడిన గోవా ఫుట్‌బాల్ క్లబ్ 11 విజయాలు, 4 పరాజయాలు, 7 డ్రాలు నమోదు చేసుకుంది. ఈ క్రమంలో మొత్తం 45 గోల్స్ చేసిన ఆ జట్టు తన ప్రత్యర్థులకు 25 గోల్స్ ఇచ్చుకుంది. ఈ చివరి మ్యాచ్‌లో గోవా జట్టు తరపున రఫిక్ అమిను (50వ నిముషంలో) ఏకైక గోల్ కొట్టగా, కశ్మీర్ టీమ్ తరపున రామ్‌సంగ ట్లైచున్ (8వ నిముషంలో) గోల్ చేశాడు. ఇక అక్కడే జరిగిన మరో మ్యాచ్‌లో ఇంటర్ కాశీ జట్టు 3-1 గోల్స్ తేడాతో రాజస్థాన్ ఫుట్‌బాల్ క్లబ్‌పై విజయం సాధించింది. ఈ సీజనులో ఇంటర్ కాశీ జట్టు 22 మ్యాచ్‌లు ఆడగా, అందులో 11 విజయాలు, 5 పరాజయాలు, 6 డ్రాలతో 39 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. కాగా మొత్తం 12 జట్లు పోటీపడ్డ ఐ లీగ్‌లో హైదరాబాద్‌కు చెందిన శ్రీనిధి డెక్కన్ ఫుట్‌బాల్ క్లబ్ 9వ స్థానంతో సరిపెట్టుకుంది. ఈ సీజనులో మొత్తం 22 మ్యాచ్‌లు ఆడిన శ్రీనిధి జట్టు 7 విజయాలు, 8 పరాజయాలు, 7 డ్రాలతో 28 పాయింట్లు ఖాతాలో వేసుకుంది. 2021-2022 సీజనులో హైదరాబాద్ శ్రీనిధి మూడో స్థానంలో, 2022-23 సీజనులో రెండో స్థానంలో, 2023-24 సీజనులో రెండో స్థానం పొందగా, ఈ సారి మాత్రం తీవ్ర నిరాశపరిచింది.

## షూటింగ్ ప్రపంచ కప్‌లో.. భారత్ షూటర్ రుద్రాంక్ష్‌కు స్వర్ణం



**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ షూటింగ్ క్రీడా సమాఖ్య (ఐఎస్ఎస్ఎఫ్) ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో భారత్ ఖాతాలో రెండో స్వర్ణ పతకం చేరింది. దీంతో ఇప్పటి వరకూ ఈ టోర్నీలో భారతన రెండు స్వర్ణాలు, ఒక రజతం, ఒక కాంస్యం గెలిచి నాలుగు పతకాలతో రెండో స్థానంలో ఉంది. ఇక టోర్నీ విషయానికి వస్తే అర్జెంటీనాలో జరిగిన పురుషుల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఈవెంట్‌లో భారత్ షూటర్ రుద్రాంక్ష్ బాలా సాహెబ్ పాటిల్ పసిడి పతకాన్ని సొంతం చేసుకున్నాడు. ఎనిమిది మంది షూటర్ల మధ్య ఎలిమినేషన్ పద్ధతిలో జరిగిన ఫైనల్లో 21 ఏళ్ల రుద్రాంక్ష్ 252.9 పాయింట్లు స్కోరు చేసి అగ్ర స్థానాన్ని దక్కించుకున్నాడు. హంగేరీకి చెందిన మార్టన్ పెనీ 251.7 పాయింట్లుతో రజత పతకాన్ని, అర్జెంటీనాకు చెందిన జూలియన్ గుటిరెజ్ 230.1 పాయింట్లతో కాంస్య పతకాన్ని సంపాదించుకున్నారు. ఫైనల్లో పోటీపడ్డ మరో భారత్ షూటర్ అర్జున్ బబూటా 144.9 పాయింట్లతో 7వ స్థానంలో నిలిచాడు. ఓవరాల్‌గా ప్రపంచ కప్ టోర్నీల చరిత్రలో రుద్రాంక్ష్‌కు ఇది ఐదో పతకం కావడం విశేషం. గతంలో అతను రెండుస్వర్ణాలు (2023, కైరో), రెండు కాంస్యాలు (2023, భోపాల్) సాధించాడు. కాగా అంతకు ముందు 47 మంది షూటర్లు పోటీపడ్డ క్వాలిఫయింగ్ రౌండ్‌లో అర్జున్ 643.5 పాయింట్లతో టాప్ ర్యాంక్‌లో, రుద్రాంక్ష్ 633.7 పాయింట్లతో రెండో ర్యాంక్‌లో నిలిచి ఫైనల్‌కు అర్హత సాధించారు. క్వాలిఫయింగ్ రౌండ్‌లో టాప్-8లో నిలిచిన వారు మాత్రమే ఫైనల్లో పోటీపడతారు. ఇక మహిళల 50 మీటర్ల రైఫిల్ త్రీ పొజిషన్ ఈవెంట్‌లో సిఫ్ట్ కౌర్ సామ్రా భారత్‌కు తొలి స్వర్ణ పతకాన్ని అందించింది.

## గుజరాత్ టైటాన్స్ పేసర్ ఇషాంత్ శర్మకు జరిమానా



**న్యూఢిల్లీ:** నగుజరాత్ టైటాన్స్ పేసర్ ఇషాంత్ శర్మకు షాక్ తగిలింది. క్రీడా పరికరాలను అవమానించినందుకు గానూ ఐపిఎల్ అడ్వైజరీ కమిటీ ఇషాంత్‌కు మ్యాచ్ ఫీజులో 25శాతం జరిమానా విధించింది. అలాగే ఓ డీమెరిట్ పాయింట్‌ను కేటాయించింది. తాజాగా సన్ రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో ఐపిఎల్ ప్రవర్తనా నియమావళిని ఇషాంత్ శర్మ ఉల్లంఘించినట్లు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) సోమవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఐపిఎల్‌లోని ఆర్టికల్ 2.2 ప్రకారం లెవల్ 1 తప్పును ఇషాంత్ శర్మ అంగీకరించాడని పేర్కొంది. లెవల్ 1 ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకుగానూ మ్యాచ్ రిఫరీ తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉన్నాడని వెల్లడించింది. కాగా, ఐపిఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.2 ప్రకారం మ్యాచ్ సమయంలో క్రికెట్ పరికరాలు లేదా దుస్తులు, గ్రౌండ్ పరికరాలు దుర్వినియోగం చేసినవారికి జరిమానా విధిస్తారు. సాధారణ క్రికెట్ చర్యలకు విరుద్ధంగా ఉద్దేశపూర్వకంగా వికెట్లను కొట్టడం, తన్నడం, యాడ్ బోర్డులు, బౌండరీ కంచెలు, డ్రెస్సింగ్ రూమ్ తలుపులు, అద్దాలు, కిటికీలు, ఇతర ఫిక్చర్లులకు నష్టం కలిగించే విధంగా ప్రవర్తిస్తే ఈ విధమైన చర్యలు తీసుకుంటారు.

# మార్కెట్లకు రూ.14 లక్షల కోట్ల నష్టాలు


**ముంబై, ఏప్రిల్ 7:** వాణిజ్య యుద్ధ భయాలు మార్కెట్లను కుదిపేశాయి. ట్రంప్ సుంకాల మోత మోగిస్తే, చైనా సైతం ఢీ అంటూ టారిఫ్ సమరంలోకి దూకడంతో ఈ వాణిజ్య భయాలు మరింత తీవ్రమయ్యాయి. దీంతో ప్రపంచవ్యాప్తంగా వృద్ధిపై ఆందోళనలు, మాంద్యం పరిస్థితులు తలెత్తొచ్చన్న భయాలు ప్రపంచ మార్కెట్లలో సునామీలాంటి వాతావరణం నెలకొంది. మన మార్కెట్లూ ఆ సునామీలో కొట్టుకుపోయాయి. రిలయన్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వంటి ప్రధాన షేర్లు నష్టపోగా, కుబేరుల సంపద ఆవిరైపోయింది. మెటల్ స్టాక్స్ తీవ్ర అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఆరంభంలో ఓ దశలో 4 వేల పాయింట్ల నష్టాన్ని చవిచూసిన సెన్సెక్స్ కాస్త కోలుకుని 2,226 పాయింట్ల నష్టానికి పరిమితమైంది.



నిఫ్టీ 742 పాయింట్ల నష్టంతో 22,150 ఎగువన ముగిసింది. చివరికి సెన్సెక్స్ 2226.79 పాయింట్ల నష్టంతో 73,137.90 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 21,743.65 పాయింట్ల కనిష్టానికి చేరి చివరికి 742.85 పాయింట్ల నష్టంతో 22,161.60 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.85.85గా ఉంది. హిందుస్థాన్ యూనిలీవర్ మినహా మిగిలిన షేర్లూ నష్టాల్లో ముగియడం విశేషం. టాటా స్టీల్ 7.73శాతం, ఎల్అండ్‌టి 5.78శాతం, టాటా మోటార్స్ 5.54శాతం, కోటాక్ మహీంద్రా బ్యాంకు 4.33శాతం, ఇన్ఫోసిస్ 3.75శాతం చొప్పున ప్రధానంగా నష్టపోయాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ షేర్లు 3.63శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 3.88శాతం చొప్పున నష్టపోయాయి. బ్యాంకు నిఫ్టీ కూడా 3.19 శాతం నష్టపోయి 49,860 వద్ద ముగిసింది. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బిఎస్ఇలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.14లక్షల కోట్లు ఆవిరై రూ.389 లక్షల కోట్లకు చేరింది. రంగాల వారీగా చూసుకుంటే, మెటల్, రియాలిటీ స్టాక్స్ ప్రధానంగా అమ్మకాల ఒత్తిడి ఎదుర్కోగా, మిగిలిన రంగాల షేర్లూ నష్టాలు చవిచూశాయి.

## ఆ నలుగురి నష్టం రూ.85వేల కోట్లు

**ముంబై, ఏప్రిల్ 7:** ట్రంప్ టారిఫ్ల దెబ్బతో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం కుదేలయ్యాయి. సెకన్ల వ్యవధిలో మార్కెట్లో రూ.లక్షల కోట్ల సంపద ఆవిరైంది. ఈ ప్రభావం దేశీయ కుబేరులపైనా తీవ్రంగానే పడింది. టాప్-4 కుబేరుల సంపద ఒక్కరోజు 10 బిలియన్ డాలర్లకుపైగా అంటే భారత్ కరెన్సీలో దాదాపు రూ.85వేల కోట్లు కరిగిపోయింది. అపర కుబేరుడు ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ కంపెనీ షేర్లు సోమవారం ట్రేడింగ్‌లో భారీగా పతనమయ్యాయి. నిఫ్టీలో ఈ కంపెనీ షేరు విలువ దాదాపు 3.5 శాతం కుంగింది. ఇంట్రాడేలో 7.4శాతం నష్టంతో యేడాది కనిష్టానికి చేరింది. దీంతో అంబానీ వ్యక్తిగత నికర సంపద ఏకంగా 3.6 బిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.30 వేల కోట్లు తగ్గి 87.7 బిలియన్ డాలర్లకు చేరింది. అదానీ గ్రూప్‌నకు చెందిన అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్లు కూడా 5శాతం మేర నష్టపోయాయి. దీంతో ఈ సంస్థ అధినేత గౌతమ్ అదానీ నికర సంపదలో 3 బిలియన్ డాలర్లు ఆవిరయ్యాయి. ప్రస్తుతం



ఆయన మొత్తం ఆస్తుల విలువ 57.3 బిలియన్ డాలర్లకు తగ్గినట్లు ఫోర్బ్స్ పేర్కొంది. ఒపి జిందాల్ గ్రూప్ అధినేత సావిత్రిజిందాల్ నికర సంపద సోమవారం 2.2 బిలియన్ డాలర్ల మేర కుంగి 33.9 బిలియన్ డాలర్లకు చేరింది. ట్రంప్ టారిఫ్ల దెబ్బతో ఐటి షేర్లు భారీగా కుదేలయ్యాయి. దిగ్గజ సంస్థ హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ షేరు విలువ 3.3శాతానికిపైగా కుంగింది. దీంతో ఈ కంపెనీ వ్యవస్థాపకుడు శివ్‌నాడార్ వ్యక్తిగత నికర సంపద 1.5 బిలియన్ డాలర్లు తగ్గి 30.9 బిలియన్ డాలర్లకు చేరినట్లు కూడా ఫోర్బ్స్ వెల్లడించింది.

రూ.20.16 లక్షల కోట్లు కరిగిపోయింది. సెన్సెక్స్ ఒక దశలో 5.22 శాతానికిపైగా



విలువ భారీగా పతనమైంది. బిఎస్ఇ నమోదదిత 725 కంపెనీల షేర్లు సోమవారం

## ఇన్వెస్టర్లకు రూ.45 లక్షల కోట్లు హాంఫట్

**వాషింగ్టన్, ఏప్రిల్ 7:** అమెరికా అధ్యక్షుగడు ట్రంప్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి భారత ఇన్వెస్టర్ల సంపద పెద్ద మొత్తంలో ఆవిరైపోయింది. మన దేశంలో సుమారు రూ.45.57 లక్షల కోట్ల మార్కెట్ విలువ కలిగిపోయినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. జనవరి 20 నాటికి మనదేశంలో రూ.4,31,59,726 కోట్ల మార్కెట్ విలువ ఉండేది. అది కాస్తా రూ.3,86,01,961 కోట్లకు తగ్గింది.. ఇన్వెస్టర్ల భయాలను, మార్కెట్ అస్థిరతను సూచించే విక్స్ సూచి భారీగా పెరిగింది. సోమవారం ఒక్కరోజే ఇన్వెస్టర్ల సంపద పతనమైపోయింది. బిఎస్ఇ నమోదిత కంపెనీల విలువ 4.5 లక్షల కోట్ల డాలర్లకు పడిపోయింది. టాటా స్టీల్, టాటా మోటార్స్ 10 శాతానికిపైగా నష్టపోయాయి. ఇక ఎల్అండ్‌టి, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఇన్ఫోసిస్, అదానీ పోర్ట్స్, టిసిఎస్, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి దిగ్గజ సంస్థల షేర్ల ట్రేడింగ్‌లో యేడాది కనిష్టానికి చేరింది. వీటిల్లో భారత్ ఫోర్జ్, బాటా ఇండియా, బజాజ్ ఆటో, డాబర్ ఇండియా వంటివి ఉన్నాయి. ఏకంగా 517 కంపెనీల షేర్లు లోయర్ సర్క్యూట్‌కు పడడం విశేషం.

## పెరిగిన విదేశీ కరెన్సీ నిల్వలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 7:** మార్చి 28 నాటికి భారతదేశ విదేశీ మారక నిల్వలు 6.596 బిలియన్ డాలర్లు పెరిగి 665.396 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఇది దాదాపు ఐదు నెలల్లో అత్యధిక వారాంతపు లాభం అని ఆర్‌బిఐ డేటా తెలిపింది. ఈ గణనీయమైన పెరుగుదల దాదాపు ఐదు నెలల్లో అత్యధికం. ఇది ఒక కాలం తగ్గుదల తర్వాత జరిగింది. ఆర్‌బిఐ డేటా ప్రకారం.. గత మూడు వారాల్లో ఫారెక్స్ నిల్వలు మొత్తం 20.1 బిలియన్ డాలర్లు పెరిగాయి. తాజా నివేదిక వారంలో దాదాపు 6.6 బిలియన్ డాలర్లు జోడించబడ్డాయి. భారత ఈక్విటీ మార్కెట్ల లో పెట్టుబడిదారుల విశ్వాసం దెబ్బతినడమే దీనికి కారణమని నిపుణులు చెబుతు న్నారు. మార్చి 28 నాటికి, బంగారం నిల్వలు 77.793 బిలియన్ డాలర్లుగా ఉన్నా యని, విదేశీ కరెన్సీ ఆస్తుల విలువ 565.014 బిలియన్ డాలర్లుగా ఉందని డేటా చూపిస్తుంది. ఇదే కాలంలో అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి విలువ 0.6 శాతం పెరిగింది. ఈ పెరుగుదల భారత స్టాక్ మార్కెట్లలో విదేశీ పెట్టుబడుల విశ్వాసం పునరుద్ధరించబడటానికి సంకేతంగా పరిగణిస్తారు. రూపాయి విలువ గణనీయంగా తగ్గకుండా నిరోధించడానికి ఆర్బీఐ జోక్యం చేసుకోవడం వల్ల నిల్వల్లో ఏదైనా తగ్గుదల సాధారణంగా జరుగుతుంది. భారతదేశం ప్రస్తుత ఫారెక్స్ నిల్వలు దాదాపు 10 నుండి 11 నెలల అంచనా వేసిన దిగుమతులను కవర్ చేయడానికి సరిపోతాయని అధికారిక అంచనాలు సూచిస్తున్నాయి. 2023లో భారతదేశం తన విదేశీ మారక నిల్వలకు దాదాపు 58 బిలియన్ డాలర్లు జోడించింది. 2022లో ఇది 71 బిలియన్ డాలర్లుగా ఉంది. 2024లో నిల్వలు 20 బిలియన్ డాలర్లకు పైగా కొద్దిగా పెరిగాయి.



విదేశీ మారక నిల్వలు లేదా ఎఫ్ఎక్స్ నిల్వలు అనేవి ఒక దేశం కేంద్ర బ్యాంకు లేదా ద్రవ్య అధికారం కలిగి ఉన్న ఆస్తులు. ఇవి ప్రధానంగా యుఎస్ డాలర్ వంటి రిజర్వ్ కరెన్సీలలో ఉంటాయి. చిన్న భాగాలు యూరో, జపనీస్ యెన్, పౌండ్ స్టెర్లింగ్‌లలో ఉంటాయి. రిజర్వ్ బ్యాంక్ తరచుగా ద్రవ్యతను నిర్వహించడం ద్వారా కరెన్సీ మార్కెట్లో జోక్యం చేసుకుంటుంది. బలహీనపడుతున్న రూపాయిని అరికట్టడానికి డాలర్లను అమ్మడం, రూపాయి బలపడినప్పుడు డాలర్లను కొనుగోలు చేయడం జరుగుతుంది.

## బ్యాంకుల్లో మహిళల ఖాతాలే ఎక్కువ

**ముంబై, ఏప్రిల్ 7:** దేశీయంగా బ్యాంకు ఖాతాల్లో మహిళల వాటా 39.2 శాతమని ఒక నివేదికలో కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. గ్రామీణ ప్రాంతాలలో అయితే మరింత అధికంగా 42.2 శాతంగా నమోదైనట్లు వెల్లడించింది. 'ఉమన్ అండ్ మెన్ ఇన్ ఇండియా 2024: సెలెక్టెడ్ ఇండికేటర్స్, డేటా' పేరుతో గణాంకాలు, పథకాల అమలు శాఖ నివేదిక విడుదల చేసింది. దీని ప్రకారం మహిళల ఖాతాల ద్వారా మొత్తం బ్యాంకు డిపాజిట్లలో 39.7 శాతం లభిస్తున్నాయి. ఇక కొన్నేళ్లుగా స్టాక్ మార్కెట్లో ప్రజల పెట్టుబడులు పెరుగుతున్నాయి. దీంతో డీమ్యాట్ ఖాతాల సంఖ్య బలపడుతూ వస్తోంది. 2021 మార్చి 31లో నమోదైన 33.26 మిలియన్ డీమ్యాట్ ఖాతాలు 2024 నవంబరు 30కల్లా 143.02మిలియన్లకు చేరాయి. వెరసి నాలుగు రెట్లుపైగా ఎగశాయి. వీటిలో పురుషుల ఖాతాలు భారీగా 26.59 మిలియన్ల నుంచి 115.31 మిలియన్లకు జంప్ చేశాయి. అయితే మహిళల ఖాతాలు కూడా 6.67 మిలియన్ల నుంచి 27.71 మిలియన్లకు పెరిగాయి. 1952లో 17.32 కోట్లుగా నమోదైన మహిళా ఓటర్ల సంఖ్య 2024 కల్లా 97.8 కోట్లకు పెరిగింది. కనీసం ఒక మహిళా డైరెక్టర్ గల డిపిఐఐటి గుర్తింపు పొందిన స్టార్టప్‌లలోనూ పురోగతి కనిపిస్తోంది. 2017లో ఈ తరహా స్టార్టప్‌లు 1,943 నమోదు కాగా, 2024కల్లా 17,405కు పెరిగాయి.




# వాణిజ్యం

## యేడాది కనిష్టానికి టాటా మోటార్స్, రిలయన్స్ షేర్లు

**ముంబై, ఏప్రిల్ 7:** మార్కెట్‌లో భారీ పతనం, మునుపెన్నడూ చూడని ఉత్పాతం, బ్లాక్ మండే..ఇలా మార్కెట్ పరిస్థితిని ఎలా వర్ణించినా తక్కువే. ట్రంప్ టారిఫ్‌ల రూపంలో నొక్కిన ప్యానిక్ బటన్‌కు ప్రపంచ దేశాల మార్కెట్లు విలవిల్లాడుతున్నాయి. వాణిజ్య యుద్ధం, మాంద్యం భయాలతో మార్కెట్లు షేక్ అవుతున్నాయి. మన మార్కెట్లూ అదే బాటలో పయనిస్తున్నాయి. ప్రధానంగా ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు సోమవారం భారీ నష్టాల్లో ట్రేడయ్యాయి. ఇంట్రాడేలో 7.4శాతం నష్టంతో కంపెనీ షేర్లు యేడాది కనిష్టానికి చేరాయి. అంతర్జాతీయ మార్కెట్ల



నుంచి ప్రతికూల సంకేతాలతో రూ.1,115 వద్ద కనిష్టానికి చేరాయి. గతఆరు ట్రేడింగ్ సెషన్లలో నష్టాల కారణంగా రూ.2.26 లక్షల కోట్ల మార్కెట్ విలువ కోల్పోయింది. అమెరికాలోకి దిగుమతి అయ్యే ఆటోమొబైల్ ఉత్పత్తులపై 25శాతం సుంకం విధిస్తామని ట్రంప్ ప్రకటించిన రోజే టాటా మోటార్స్ షేర్లు కుంగాయి. ఈ క్రమంలో టాటా మోటార్స్‌కు చెందిన జాగ్వార్ ల్యాండ్ రోవర్ అమెరికాకు ఎగుమతులను నిలిపివేసిందన్న వార్తలతో సోమవారం భారీగా పతనమయ్యాయి. ఇంట్రాడేలో 10శాతం మేర క్షీణించి రూ.552 వద్ద లోయర్ సర్క్యూట్‌ను చేరాయి. టాటాలకు చెందిన రిటైల్ సంస్థ ట్రెంట్ షేర్లు కూడా భారీ పతనం అయ్యాయి. ఇంట్రాడేలో కంపెనీ షేర్లు 19.2 శాతం పతనమై రూ.4,491 వద్ద కనిష్టానికి చేరాయి. 2020 మార్చి తర్వాత కంపెనీ షేర్లు ఈ స్థాయిలో పతనం కావడం ఇదే తొలిసారి. టాటా గ్రూపునకు చెందిన టిసిఎస్, టాటా స్టీల్, టాటా మోటార్స్, టైటాన్ కంపెనీ, టాటా కన్జ్యూమర్ ప్రొడక్ట్స్, ట్రెంట్ కంపెనీ షేర్లు అమ్మకాల ఒత్తిడి కారణంగా ఉమ్మడిగా రూ.1.28 లక్షలకోట్ల మార్కెట్ విలువను కోల్పోయాయి. నాల్కో, భారత్ ఫోర్జ్, ప్రీమియర్ ఎనర్జీస్, టాటా టెక్నాలజీస్, కెపిఐటి టెక్నాలజీస్, ఎల్అండ్‌టి, ఎన్ఎండిసి వంటి స్టాక్స్ యేడాది కనిష్టానికి చేరాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.